SSR02A230

ప్రజాశక్తి

ఆగస్టు 15, 2002

55వ స్వాతంత్ర్య
దినోత్సవ
ప్రత్యేక సంచిక

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : వెలగా వెంకటప్పయ్య
అలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 9392055065

ఆగష్టు 25వ తేది నుండి నూతన భవనంలోకి ప్రారంభం

సంపూర్ణ హృదయ సంరక్షణ

డా. ఎ.పూర్ణానంద్

ఎం.డి.డి.యం (కార్డియాలజి)

కన్సల్‌టేషన్ కార్డియాలజిస్ట్

డా. ఎ. నీరజ

ఎం.బి.బి.ఎస్. డి.ఎ.

Ph: 0866- 439964
433036, 441797

PURNA HEART INSTITUTE

పూర్ణా హార్ట్ ఇనిస్టిట్యూట్

కోవెలమూడివారి వీధి, స్వాతి వారపత్రిక ఆఫీసు దగ్గర, సూర్యారావుపేట, విజయవాడ-2.

- ★ 24 Hours Emergency Services
- ★ ICCU
- ★ Pacemaker
- ★ Ventilator Support
- ★ 2-D Echo Cardiography with Color Doppler
- ★ Treadmill Test
- ★ Cardiothoracic Services

For Complete Cardiac Care

SSR03A230 H=10-8
W=7-7



స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

వరుణ్ బజాజ్ సర్వీస్ సెంటర్లో

మీకు అచ్చివచ్చిన పాత బజాజ్ వాహనాన్ని కొత్తదానిలా మార్చుకోండి. మా ప్రత్యేక గ్యారంటీ రిపేరుతో

సర్వీస్ ఆదివారం కూడా

సండే సర్వీస్

- అత్యాధునిక ఆటోమేటెడ్ వర్క్‌షాప్
- ప్లానెట్ బజాజ్ సర్వీస్ స్టేషన్
- ప్రత్యేక డిస్కౌంట్లతో ఏన్యువల్ మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ సౌకర్యం
- క్విక్ రిపేర్ సర్వీస్ సౌకర్యం
- బ్రేక్ డౌన్ సర్వీస్ సౌకర్యం బజాజ్ సర్వీస్ ఇంజనీర్ పర్యవేక్షణలో
- ఉచిత పొల్యూషన్ సర్టిఫికెట్ (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపుతో)
- ఓపెన్ పెయింటింగ్
- గ్యారంటీ ఇంజన్ ఓవరాల్
- నాణ్యమైన ఒరిజినల్ బజాజ్ స్పేర్స్

వరుణ్ మోటార్స్

అధీకృత బజాజ్ డీలర్స్

సర్వీస్ సెంటర్: డా॥ వై.వి. రావ్ రోడ్, పిచ్చయ్య వీధి, లబ్బీపేట, విజయవాడ. ఫోన్: 486488-89

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

నరసరావుపేట పురపాలక సంఘం

నరసరావుపేట, గుంటూరుజిల్లా.

వార్డు మెంబర్లు

(1) శ్రీమతి నాగిశెట్టి విజయలక్ష్మి, (2) శ్రీమతి మోదుగుల మల్లేశ్వరి (3) తోట సాంబశివరావు (4) షేక్ చింతపల్లి సైదా (5) కోట మురళీమోహనరావు (6) పూజల చౌదయ్య (7) కొత్తూరు రామసుబ్బారాయుడు (8) శ్రీమతి గుంజి రాఘవమ్మ (9) శ్రీమతి కంచర్ల ఝాన్సీలక్ష్మి (10) రావెళ్ళ లక్ష్మీనారాయణ (11) కుంకం చినకోటేశ్వరరావు (12) రెబ్బా విఘ్నేశ్వరరావు (13) గుంటూరు త్రిపురసుందరి (14) కుంచాల అంకమ్మ (15) శ్రీమతి తన్నీరు రాజ్యం (16) వల్లెపు కృపారావు (17) షేక్ గౌస్ (18) సన్నిధి ఆంజనేయులు (19) షేక్ సైదావలి (20) సానా వెంకట రమణమ్మ (21) సకిల ఉమాదేవి (22) నేలటూరి మురళి (23) చిరుమామిళ్ళ చంద్రశేఖర్ (24) దేవినేని కిషోర్‌కుమార్ చౌదరి (25) శ్రీమతి వాసిరెడ్డి విజయలక్ష్మి (26) శ్రీమతి మదీనా మస్తాన్‌బి (27) తిరువేదుల అల్లూరయ్య (28) కోనంకి మత్తయ్య (29) శ్రీమతి కనరాతి లక్ష్మీనారాయణ (30) కాకర్ల సాంబశివరావు (31) కోవూరి శివప్రసాద్ (32) కొత్తూరి హనుమంతరావు.

కో-ఆప్షన్ మెంబర్లు

(1) భూమిరెడ్డి తిరుపతిరెడ్డి (2) యర్రబోయిన వెంకయ్య (3) శ్రీమతి మందపాటి మరియమ్మ

శ్రీమతి గోనుగుంట జోగేశ్వరమ్మ, చైర్‌పర్సన్

షేక్ సైదావతి, వైస్ చైర్మన్

సి.ఎన్. రఘుప్రసాద్, ఎం.టెక్., మున్సిపల్ కమిషనర్, నరసరావుపేట

శుభాకాంక్షలతో...

విజయవాడ-గుంటూరు-తెనాలి-మంగళగిరి పట్టణాభివృద్ధి సంస్థ -విజయవాడ

ఉడా ఆమోదములేని అనధికార లేఅవుట్‌లలో ప్లాటు కొనుగోలు చేయుటలో ఇబ్బందులు

- అనధికార లేఅవుట్‌లో భవన నిర్మాణము అనుమతించబడదు.
- 1987 సం॥ తదుపరి వేయబడిన అనధికార లే అవుట్‌లను క్రమబద్ధం చేయుటకు ఆస్కారంలేదు.
- మాస్టర్ ప్లానులో భూమి నివాస ఉపయోగముగా లేనిదే లే అవుట్‌కు అనుమతి లభించదు.
- మాస్టర్ ప్లానులో స్థలము ఇతర ఉపయోగముగా ఉంటే ప్రభుత్వము వారు భూ ఉపయోగము మార్పును ఆమోదిస్తేనే లేఅవుట్ ఆమోదించబడును. ఇందుకై రుసుము చెల్లించవలసి వస్తుంది.
- ప్లాటునకు నిబంధనల ప్రకారము కావలసిన వెడల్పుతో రోడ్డు లేకపోవుట వలన ఆ ప్లాటు కొనుగోలుదారులు ప్లాటులో కొంతభాగము రోడ్డు వెడల్పు చేయుటకు నష్టపోవలసి వస్తుంది.
- అనధికార లే అవుట్‌లో కన్వర్షన్ ఛార్జీలు, రోడ్డు వేయుటకు అగు వ్యయము మరియు ప్లాటులో 10 % ఖాళీ స్థలము ఖరీదును కూడా ప్లాటు కొనుగోలుదారే భరించవలసి ఉంటుంది.
- గృహ నిర్మాణ నిమిత్తము లోన్ సౌకర్యము లభించదు. కావున ఉడాచే ఆమోదించబడిన లే అవుట్‌లోని ప్లాటునే కొనండి.

పూర్తి సమాచారమునకై

ఉడా గైడెన్స్ సెల్‌ను సంప్రదించండి

ఫోన్ నెం.573936

డా॥ జె. సురేష్‌బాబు, I.A.S., ఉపాధ్యక్షులు

OPP
111

అభివృద్ధిపథంలో

రాజుపాలెం - లక్ష్మీపురం గ్రామపంచాయతి

చీమకుర్తి మండలం, ప్రకాశంజిల్లా.

శ్రీమతి కడియం భాగ్యం
సర్పంచ్



శ్రీ యర్రగుంట్ల చంద్రశేఖరరావు
ఉపసర్పంచ్



శ్రీ ఎన్. బాబూరావు
పంచాయతి కార్యదర్శి

సభ్యులు

శ్రీమతి పున్నపు సుజాత
శ్రీమతి గోగినేని విజయలక్ష్మి
శ్రీ జొన్నలగడ్డ సుబ్బారావు
శ్రీ కడియం లింగయ్య
శ్రీ గుంటూరు కోటేశ్వరరావు
శ్రీ పమిడి వెంకటేశ్వర్లు
శ్రీమతి పమిడి సుబ్బులు
మద్దుమాల రాములమ్మ
శ్రీ ధర్మవరపు శరారావు

అభివృద్ధి పనులు

- సుమారు రు. 30లక్షలతో తారురోడ్లు నిర్మాణం.
- వెలుగుపథకం క్రింద రు. 50లక్షలో సిమెంట్ రోడ్ల నిర్మాణం.
- 20లక్షల రూపాయలతో పైలెట్ ప్రాజెక్టు క్రింద వాటర్ స్కీమ్ చేపట్టుట.
- దాదాపు రు. 4లక్షలతో పంచాయతి కార్యాలయం మరమ్మతులు చేపట్టుట, పై అంతస్తు నిర్మించుట.
- ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయసహకారాలతో పంచాయతిని అభివృద్ధి పథంలో నడపటం.

వాటర్‌షెడ్ పథకాల అమలులో నూతనాధ్యాయానికి శ్రీకారం

క్షామపీడిత ప్రాంత అభివృద్ధి పథకము (D.P.A.P.)

సమగ్రగ్రామాభివృద్ధికి సగర్వంగా సమర్పిస్తుంది

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనోపాధుల పథకము (A.P.R.L.P.)

పథక ముఖ్య ఉద్దేశాలు

- ★ గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి ప్రధాన స్థానం
- ★ నూతన మార్గదర్శక సూత్రాలతో వాటర్‌షెడ్ల అమలు
- ★ స్త్రీలు, అల్పాదాయ, బడుగు వర్గాల అభివృద్ధికై ప్రత్యేక దృష్టి
- ★ జనజాగరణ, శిక్షణా కార్యక్రమాలకు పెద్ద పీట
- ★ నూతన కార్యక్రమాలు, విధానములను ప్రవేశపెట్టడానికి వీలు
- ★ గ్రామస్థాయిలో ఇతర శాఖల సమన్వయంతో సమగ్రాభివృద్ధి



అమలు చేస్తున్న ఇతర పథకాలు:

- ★ క్షామ పీడిత ప్రాంత అభివృద్ధి పథకము (D.P.A.P.)
- ★ ఉపాధి హామీ పథకము (E.A.S.)
- ★ సమగ్ర బంజరు భూముల అభివృద్ధి పథకము (I.W.D.P.)
- ★ గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి (R.I.D.F.)
- ★ పనికి ఆహార పథకము (FOOD FOR WORK)
- ★ నీరు–మీరు (NEERU-MEERU)

ఆర్. కరికాల్ వళవన్, ఐ.ఏ.యస్

కలెక్టర్ మరియు ఛైర్మన్

కదలి రండి - కలసి శ్రమిద్దాం - ప్రగతి సాధిద్దాం

జీవనోపాధుల పథక ఫలాలను జాతికి అందిద్దాం.

క్షామపీడిత ప్రాంత అభివృద్ధి పథకము (D.P.A.P.)

ప్రకాశంజిల్లా, ఒంగోలు.



ఎన్.వి. జయంత్‌బాబు, యస్.యఫ్.యస్.

ప్రాజెక్ట్ డైరెక్టర్

విషయసూచిక

1. కాషాయ చరితం ! కుతంత్ర భరితం
తెలకపల్లి రవి 3
2. సమస్యలు పెంచిన సంస్కరణలు
సిహెచ్.నరసింగరావు 6
3. భారత రాజ్యాంగంలో రాష్ట్రపతి విశిష్టత
రాజేందర్ సచార్........... 12
4. పాలకుల విధానాలతో తొలగని కరువులు
సారంపల్లి మల్లారెడ్డి........ 14
5. జాతీయ ప్రయోజనాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వ విదేశాంగ విధానం
ఎస్.వెంకట్రావు 19
6. చైనా నుండి ఏం నేర్చుకోవాలి ?
ఎస్.వినయకుమార్ 22
7. హిందూత్వ రాజకీయం-గుజరాత్ గాయం
జ్వాలాముఖి 25
8. భగత్‌సింగ్ ఎక్కడ? సావర్కర్ ఎక్కడ?
కె.గడ్డెన్న.................... 32
9. భారతదేశ చరిత్ర, సంస్కృతికి మైనారిటీల సేవలు
అస్గర్ అలీ ఇంజనీర్ 34
10. ప్రపంచీకరణ-ప్రత్యామ్నాయాలు
అఖిలేష్ చంద్ర ప్రభాకర్ ... 39
11. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో మతతత్వం
హసన్ అబ్దుల్లా............. 46
12. పుల్లరి ఉద్యమ సారధి కన్నెగంటి 54
13. మత సామరస్యానికి ప్రతీక పరిటాల 59
14. కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర 61

ప్రజాశక్తి సాహితీ సంస్థ తరపున ప్రచురణకర్త, ముద్రాపకుడు : వి. కృష్ణయ్య, సంపాదకులు : వి.శ్రీనివాసరావు, ముద్రణ : ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, డోర్ నెం. 27-28-12, గవర్నర్‌పేట, విజయవాడ, ఎడిటోరియల్ : ✆ 576277, మేనేజర్ : 579071, ఫ్యాక్స్ : 576978, **E-mail : vja@prajasakti.com**
PRAJASAKTI, VIJAYAWADA, Regd.No. AP/VJA/41/41/2000, RNI Regd. No.15795/68,

ముందుమాట

నేడు 55వ స్వాతంత్ర్యదినం. భారత స్వాతంత్ర్యోద్యమ ఆశయాలయిన సార్వభౌమత్వం, స్వావలంబన, స్వయం సమృద్ధి, సెక్యులరిజం, సంక్షేమం, సమైక్యత, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మున్నెన్నడూ లేనంతగా ప్రస్తుత బిజెపి పాలనలో ప్రమాదంలో పడ్డాయి. స్వాతంత్రోద్యమంతో ఎటువంటి సంబంధం లేని శక్తులు, జాతిపిత మహాత్మాగాంధీనే పొట్టన పెట్టుకున్న శక్తుల ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వం నుండి భిన్నమైన అనుభవాన్ని ఆశించజాలం.

90వ దశకంలో సరళీకరణ విధానాలు ప్రారంభమైన నాటి నుండి స్వాతంత్ర్య ఫలాలకు ప్రమాదమేర్పడింది. ఆర్థిక స్వావలంబన ప్రమాదంలో పడింది. ప్రపంచీకరణ పేరుతో మన ఆర్థిక వ్యవస్థ ద్వారాలను విదేశీ బహుళ జాతి సంస్థల కోసం బార్లా తెరిచారు. స్వావలంబనకు పునాదిగా ఉన్న ప్రభుత్వరంగాన్ని తెగనమ్మడం బిజెపి పాలనలో వూపునందుకుంది. ప్రింట్ మీడియాలో సైతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు. బ్రిటీష్ వారి దోపిడీకి వ్యతిరేకంగా ఆనాడు పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని ఈనాడు విదేశీ పెట్టుబడుల పాదాల చెంత పెడుతున్నారు. స్వాతంత్ర్యోద్యమ విలువల్లో ప్రధానమైన లౌకికతత్వం నేడు తీవ్ర ప్రమాదంలో పడిపోయింది. ఫాసిస్టు సిద్ధాంతాలను ఆరాధించే శక్తుల పాలన నేడు కొనసాగుతున్నది. దేశ విభజన సమయం నాటి నుండి నేటి వరకు దేశంలో అనేక మత కొట్లాటలు జరిగాయి. కాని తాజాగా గుజరాత్‌లో ప్రభుత్వమే పథకం ప్రకారం ముస్లిం మైనారిటీలపై దాడులు చేసి, హతం చేసిన ఘోర పరిస్థితి మన కళ్ళముందుకు కన్పిస్తున్నది. ఈ హిందూ మతోన్మాద శక్తులు దేశ సమైక్యతను, భిన్న మతాలకు, భిన్న జాతులకు, చెందిన ప్రజల మధ్య సఖ్యతను విచ్ఛిన్నం చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ప్రజలెన్నుకున్న పార్లమెంటును సైతం ఈ శక్తులు ఎంతమాత్రం ఖాతరు చేయడం లేదు. 'పోటా'లాంటి నిరంకుశ చట్టాలను తీసుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తున్నారు. ఈ మతోన్మాద శక్తులు అధికారంలో కొనసాగడానికి తెలుగుదేశంలాంటి పార్టీలు స్వార్థ ప్రయోజనాలనాశించి అండదండలిస్తున్నాయి. ఈ ప్రమాదాలు మరింత భయానకంగా మారడానికి దోహదపడడమే కాకుండా, అవే సరళీకృత విధానాలను రాష్ట్రంలో సైతం ఉధృతంగా అమలు పరుస్తూ ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వం. ఇటువంటి ప్రమాదకర వాతావరణంలో స్వాతంత్ర్య దినాన్ని జరుపుకుంటున్నమనం ఆనాటి విలువలను పునరుద్ధరించేందుకు కంకణధారులం కావాలి. ఈ కర్తవ్యాన్ని ప్రజలందరికీ తెలియ చెప్పేందుకు 'ప్రజాశక్తి' ఏటా మాదిరిగానే ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నది. ఈ సంచికను మీరింతా ఆదరించగలరని ఆశిస్తున్నాం. విశేషంగా ప్రకటనలిచ్చి ప్రోత్సహించిన ప్రకటనకర్తలకు, ఇతోధికంగా సహకరించిన అధికారులు, అనధికారులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం

- ఎడిటర్

తెలకపల్లి రవి

ఇదే భారతం! వ్యథా పూరితం!!

కాషాయ చరితం! కుతంత్ర భరితం!!

"ఈ రోజున భారత దేశం ఫాసిస్టు పూర్వదశలో వుండే పరిస్థితులను ఎదుర్కొంటున్నది. రాజకీయ కేంద్రం అనేది కుప్పకూలిపోయింది. కాంగ్రెస్ పార్లమెంటులో మైనార్టీగా మారింది. మిగిలిన చీలిక గ్రూపులన్నీ అప్రధానమైనవిగా మారి ఫాసిస్టు పథకానికి మద్దతు తెల్పే పాత్ర నిర్వహిస్తున్నాయి."

ప్రముఖ మేధావి ఐజాజ్ అహ్మద్ రాసిన ఈ వాక్యాలు భారత దేశంలో నేటి పరిస్థితిని సూటిగా ప్రతిబింబిస్తున్నాయి. 'రోదించే ప్రియ మాతృదేశమా' అనే పేరుతో జులైలో రాసిన వ్యాసంలో ఆయన గత ఆరునెలలలో చోటు చేసుకున్న తీవ్ర పరిణామాలను వరసగా పేర్కొన్నారు. అంతదాకా వెళ్ల నవసరం లేకుండా ఈ కొద్ది రోజుల ఘటనలు చూస్తే చాలు.

మొదటిది– నూతన రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్లోలిత గుజరాత్ రాష్ట్రంలో పర్యటించి రావాలని నిర్ణయించుకున్నారు. అలాగే అక్కడ ఎన్నికలు ముందుగా జరపాలని రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వం వేసిన పాచికను ఎన్నికల కమీషన్ అమలు జరిపేందుకు దాదాపు నిరాకరించింది. ఇంకో వైపున మధ్య ప్రదేశ్‌లో సతీసహగమన దురంతం పునరావృతమైంది. అన్నిటిని మించి పెట్రోల్ బంకుల కుంభకోణం వాజ్‌పేయి సర్కారును కుదిపేస్తోంది. కవలపన్ని రక్షణ కుంభకోణం గుట్టు రట్టు చేసిన తెహల్కా విలేకరులపై బూటకపు కేసుల బనాయింపు శరవేగంతో సాగుతున్నది. గత నెలలో రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఏకాభిప్రాయానికి తూట్లు పొడచి ఎన్‌డిఎ అభ్యర్థికి పట్టం కట్టిన కాంగ్రెస్ ఇతర లౌకిక ప్రతిపక్షాలు ఈ సారి ఉపరాష్ట్రపతిగా వేరే అభ్యర్థిని నిలబెట్టి పోరాడాయి. కాశ్మీర్‌లో ఎన్నికలు తమ తనిఖీలో జరపించాలని అమెరికా డిమాండు చేయగా ప్రభుత్వం సూటిగా తోసిపుచ్చలేక సన్నాయి నొక్కులు నొక్కుతున్నది.

ఇది మన స్వాతంత్ర్యం యాభై నాలుగో వార్షికోత్సవ సందర్భం కూడానని గుర్తు చేసుకుంటే ఈ పరిణామాల దశకు దిశకు గల ప్రత్యేక ప్రాధాన్యత అర్థమవుతుంది. ఇందులో రెండు అంశాలు ప్రత్యేకంగా గమనించదగినవి. దేశ ప్రథమ పౌరుడు తన అధికార పర్యటన జరపడాన్ని కూడా నియంత్రించడానికి సంఘ పరివార్ చేస్తున్న ప్రయత్నం. యాభై అయిదేళ్లలో ఎన్నడూ లేని విధంగా మన అంతర్గత వ్యవహారాల్లో తల దూర్చేందుకు అమెరికా బరితెగించడం. దేశానికి దేశాధినేతకు కూడా స్వాతంత్యం దెబ్బ తింటున్న పరిస్థితికి ఇంతకు మించిన ఉదాహరణలు అక్కర లేదు.

1999 ఏప్రిల్‌లో పతనమైన వాజ్‌పేయి ప్రభుత్వం ఆరు నెలలు ఆపద్ధర్మ పాలన వెలగబెట్టి సెప్టెంబరులో మళ్లీ అధికారం చేపట్టింది. కేవలం 23.7 శాతం మాత్రమే ఓట్లు వచ్చినా లౌకిక పార్టీల అవకాశవాదం ఫలితంగా బిజెపి కూటమి పాలన చేయగలుగుతున్నది. మొదట్లో ఎన్‌డిఎ అజెండా అంటూ నాటకం నడిపి తన రహస్య అజెండాను అమలు జరిపింది. తర్వాత బాహాటంగానే స్వంత అజెండాను రుద్దడం మొదలు పెట్టింది. లౌకిక సూత్రాలపై కనీవినీ ఎరుగని దాడి చేయడమే కాక పాలనా యంత్రాంగంలోని అన్ని విభాగాలలోకి ఆర్‌ఎస్‌ఎస్ చొచ్చుకువచ్చింది. మొదట క్రైస్తవలపై మొదలైన దాడులు గుజరాత్‌లో ముస్లింలపై నరమేధంతో పరాకాష్టకు చేరాయి. స్వదేశీ మంత్ర జపం చేస్తూనే ప్రపంచీకరణ విధానాలతో విదేశీ కంపెనీలకు ద్వారాలు తెరవడం ప్రయివేటీకరణ, సరళీకరణ అమలు జరపడం తారాస్థాయికి చేరింది. ఆఖరుకు ఇప్పటి వరకు అనుమతించని పత్రికా రంగంలోకి కూడా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను రానివ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఒకవైపున ఎన్రాన్ దివాళా అనేక పాఠాలు నేర్పుతున్నా కుంభకోణాల పరంపర గుబులు రేపుతున్నా వాజ్‌పేయి సర్కారు నిస్సిగ్గుగా ఆ విధానాలనే కొనసాగిస్తోంది. సాంస్కృతిక రంగంలో సామ్రాజ్యవాదచొరబాటు మన సామాజిక విలువలను దేశీయ సంస్కృతిని చిన్నాభిన్నం చేస్తుంటే హిందుత్వ భజన చేసే శక్తులే అందుకు ఆధ్వర్యం వహించడం వింత గొల్పుతుంది. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యమూ అతి దారుణమైన మౌఢ్యమూ సహజీవనం చేస్తున్న స్థితి. జాతీయోద్యమ స్వప్నాలకు తూట్లు పొడుస్తున్నది. నేరస్త శక్తుల విజృంభణ, మానవ హక్కుల ఉల్లంఘన, సామాజిక న్యాయంపై దాడులు, స్త్రీలపై దురన్యాయాలు అన్నీ నిరాఘాటంగా సాగిపోతున్నాయి. రాజ్యాంగాన్నే తిరగదోడాలని చేసే సంఘపరివార్ ఫెడరల్ సూత్రాలను తుంగలో తొక్కుతున్నది. ఇక దేశ ఆర్థిక పరిస్థితి చూస్తే అప్పుల అగాథంలో కూరుకుపోయింది. దారిద్ర్య రేఖ దిగువన ప్రజల పరిస్థితి పరమ దుర్భరంగా తయారైంది. గ్రామీణ భారతం కునారిల్లుతున్నది. యుఎన్‌డిపి ఇటీవల ప్రకటించిన 173 దేశాల జాబితాలో ఈ రెండవ పెద్ద జనాభా గల దేశం 124 వ స్థానంలో వుంది! దేశ జనాభాలో 23 శాతం పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నట్టు అది తెల్పింది.

1999 ఏప్రిల్‌లో పతనమైన వాజ్‌పేయి ప్రభుత్వం ఆరు నెలలు ఆపద్ధర్మ పాలన వెలగబెట్టి సెప్టెంబరులో మళ్లీ అధికారం చేపట్టింది. కేవలం 23.7 శాతం మాత్రమే ఓట్లు వచ్చినా లౌకిక పార్టీల అవకాశవాదం ఫలితంగా బిజెపి కూటమి పాలన చేయగలుగుతున్నది. మొదట్లో ఎన్‌డిఎ అజెండా అంటూ నాటకం నడిపి తన రహస్య అజెండాను అమలు జరిపింది. తర్వాత బాహాటంగానే స్వంత అజెండాను రుద్దడం మొదలు పెట్టింది. లౌకిక సూత్రాలపై కనీవినీ ఎరుగని దాడి చేయడమే కాక పాలనా యంత్రాంగంలోని అన్ని విభాగాలలోకి ఆర్‌ఎస్‌ఎస్ చొచ్చుకువచ్చింది. మొదట క్రైస్తవలపై మొదలైన దాడులు గుజరాత్‌లో ముస్లింలపై నరమేధంతో పరాకాష్టకు చేరాయి. స్వదేశీ మంత్ర జపం చేస్తూనే ప్రపంచీకరణ విధానాలతో విదేశీ కంపెనీలకు ద్వారాలు తెరవడం ప్రయివేటీకరణ, సరళీకరణ అమలు జరపడం తారాస్థాయికి చేరింది.

రాజకీయంగా దేశంలో అత్యున్నతమైన స్థానాలన్నిటా తనకు అనుకూలమైన వారిని సంఘ పరివార్ ప్రతిష్టించగలిగింది. రాష్ట్రపతిగా కలాం, ప్రధానిగా వాజ్‌పేయి, ఉపరాష్ట్రపతిగా భైరాన్‌సింగ్ షెకావత్, స్పీకర్‌గా శివసేన ప్రతినిధి మనోహర్ జోషి - ఇలా తొలి నాలుగు స్థానాలలో బిజెపి అనుకూలురు ప్రతిష్టితులై వున్నారు. (వీరిలో కలాం వ్యవహారసరళిని మాత్రం ఇంకా చూడాల్సి వుంటుంది) ఎల్.కె.అద్వానీని ఉప ప్రధానిగా అసలైన నిర్ణేతగా చేసింది. వాస్తవానికి ఆయన దాదాపు ప్రధానిగానే వ్యవహరించడం కనిపిస్తున్నవాస్తవం. పక్కన పెట్టినట్టు చెప్పిన అయోధ్యను విహెచ్‌పి ద్వారా మళ్లీ రంగం మీదకు తెచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాన్ని కూడా తోసిపుచ్చి ప్రధాని ప్రతినిధి వారి నుంచి ఆలయ నిర్మాణ సామగ్రి స్వీకరించారు. గుజరాత్ ఘటనల తర్వాత గోవారాజధాని పనాజిలో జరిగిన కార్యవర్గ సమావేశంలో వాజ్‌పేయి అచ్చమైన ఆర్‌ఎస్‌ఎస్ భాషలో ముస్లింలపై ధ్వజమెత్తారు. దేనికీ →

పశ్చాత్తాప పడవద్దని మన బాటనే సాగిపోదామని అద్వానీ నూరిపోశారు. తాజా సంస్థాగత మార్పుల అనంతరం వెంకయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఒంటరిగా అధికారంలోకి రావడమే లక్ష్యమని ఆ పార్టీ నేతలు ప్రకటించారు! డిసిప్లిన్, డెడికేషన్, డిటర్మినేషన్, డైనమిజం –అంటూ నాలుగు డిలు ప్రకటించారు కాని నిజానికి మరో మూడు 'డి' లు కలపాల్సింది- డిసెప్షన్(వంచన), డిస్ట్రక్షన్(విధ్వంసం), డెత్‌డాన్స్(మృత్యు కేళి) అని! వింత ఏమిటంటే ఇంత జరుగుతున్నా ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు మిత్ర పక్షాలు అనే వాటిలో ఆవగింజంతైనా స్పందన లేకపోవడం. నవీన్ పట్నాయక్ బిజెడి పాలిస్తున్న ఒరిస్సా అసెంబ్లీపై సంఘపరివార్ దాడి చేసినా చలనం లేకపోయింది. గుజరాత్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేసి ప్రచారం పొందాలనుకున్న చంద్రబాబు నాయుడు హెచ్చరికలను చీపురు పుల్లలా తీసేసినా, మమతా బెనర్జీ బెదిరింపులపై నిమ్మకు నీరెత్తినట్లుండిపోయినా చేయగలిగిందేమీ లేకపోయింది. మతోన్మాద శక్తిని బలపరచడానికి ద్రవిడ పార్టీలు పోటీ పడటం, ఉత్తర ప్రదేశ్ సింహాసనం అప్పగిస్తే చాలు కేంద్రంలో బేషరతుగా బలపరుస్తానని బిఎస్‌పి హామీ పడటం బిజెపికి కొమ్ములు తెచ్చింది. అందుకే అటు మిత్ర పక్షాలను బేఖాతరు చేయడమే కాదు;ఇటు పార్టీలోనూ బలహీనులను పక్కన బెట్టి కరోడాలకు పట్టం కట్టింది.

s విద్యారంగాన్ని కాషాయికరించడం, మీడియా పైనా ,కళా సాంస్కృతిక రంగాలపైనా దాడులు, పోటా వంటి నిరంకుశ చట్టాలు, భాషా రాష్ట్రాల విభజనతో సహా వాజ్‌పేయి ప్రభుత్వం అనేక తిరోగమన చర్యలు చేపట్టింది. అయితే దాని నిర్వాకాలు గమనించిన దేశ ప్రజలు అవకాశం వచ్చిన ప్రతిచోటా ఓడిస్తూనే వచ్చారు. ఎన్నికలు జరిగిని అన్ని రాష్ట్రాలలో పరాజయమే ప్రాప్తించింది. దేశంలో ఒక్క గుజరాత్ తప్ప మరే పెద్ద రాష్ట్రంలోనూ దాని పాలన లేని పరిస్థితి. అక్కడ రాక్షస రాజ్యాన్ని ప్రపంచమంతా చూడగలిగింది. ఆఖరుకు అయోధ్య వివాద కేంద్ర బిందువైన ఉత్తర ప్రదేశ్‌లోనూ ఓడిపోయింది. ఈ తీర్పుల నుంచి సరైన పాఠాలు తీసుకోవడానికి బదులు బిజెపి దాన్ని నడిపించే ఆర్‌ఎస్‌ఎస్ అసలు సిసలు హిందూత్వ అజెండాకు తిరిగి పోవడం తమ పాలిట తారక మంత్రమని భావించాయి గనకే పైన చెప్పిన మార్పులు చేర్పులు చోటు చేసుకున్నాయి. వాజ్‌పేయి వంటి ముసుగులు కూడా లేకుండా నేరుగా అద్వానీ నాయకత్వంలో రాజకీయ రథయాత్ర పునరారంభమవుతున్నది. గుజరాత్‌లో పరమ దుర్మార్గంగా జాతి హత్యాకాండ సాగించడం ద్వారా హిందువులలో సెంటిమెంట్లు రెచ్చగొట్టడం తప్ప బిజెపికి మరో విధంగా గెలవగలననే నమ్మకం లేదనేది స్పష్టమే. అందుకే ఆ ఆర్తనాదాలు వినిపిస్తుండగానే ఆదరాబాదరాగా ఎన్నికలు జరిపి విజయం సాధించాలని విషపూరిత పథకాలు వేసింది. ఇందుకు అంగీకరించకపోతే ఎన్నికల సంఘంపైనా దాడి జరగడం తథ్యం. వాస్తవానికి స్వాతంత్ర్యానంతర భారతంలో మరే ప్రభుత్వమూ ఇంత అడ్డగోలు పాలనకు పాల్పడి వుండదు. ఇన్ని ఆరోపణలూ ఎదుర్కొనలేదు. విభిన్నమైన విలక్షణమైన బిజెపికే ఆ ఘనత దక్కింది.

దేశంలో విధానాలకు భిన్నమైన విదేశాంగ విధానం ఎప్పుడూ వుండదు. స్వతంత్ర భారతం స్వావలంబనకు ఎంతగానో దోహదపడిన సోవియట్ యూనియన్ సోషలిస్టు శిబిరం దెబ్బతిని సామ్రాజ్య వాద ఏకధృవ పెత్తనం ప్రబలిన ప్రపంచంలో వుంటున్నాం. ఇలాటప్పుడు మరింత దృఢంగా స్వతంత్రతను అలీన విధానాన్ని కాపాడుకోవలసి వుండగా వాజ్‌పేయి సర్కారు అందుకు పూర్తి భిన్నమైన వంథా చేపట్టింది. అమెరికాతో మరింతగా అంటకాగడం పనిగా పెట్టుకుని ఆసియాలో దాని జూనియర్ భాగస్వామి స్థాయికి దేశాన్ని దిగజార్చింది. యునైటెడ్ ఫ్రంట్ హయాంలో ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలు మెరుగుపడగా వాటిని దిగజార్చి ఉద్రిక్తత పెరగడానికి తన వంతు పాత్ర పోషించింది. 1998 మే 11-13 అణ్వస్త్ర పరీక్షలతో మొదలుపెట్టి నేటి వరకు ఏదో రకంగా సరిహద్దులలో సైన్యం మోహరింపు సాగుతూనే వున్నది. గత డిసెంబరు 13 న పార్లమెంటుపై టెర్రరిస్టు దాడి అనంతరం సరిహద్దులో 8 లక్షల మంది సైనికులను మోహరించింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచంలో ఇంత పెద్ద సైనిక సమీకరణ ఎప్పుడూ లేదు. ఈ మోహరింపు ఏదో విధంగా కొనసాగుతూనే వుంది. రెండు దేశాల వద్ద అణ్వస్త్రాలు వున్న పరిస్థితిలో యుద్ధం చేయడం అంత తేలికకాదని తెలిసీ వాజ్‌పేయి సర్కారు కావాలనే ఉద్రిక్తత పెంచి ప్రచారం పొందాలని చూస్తోంది. దేశ భద్రత రక్షణ గురించి ఎంతగా చెబుతున్నా వాస్తవంలో భద్రత దెబ్బతింటున్నదే గాని పెరగడం లేదని ఇటీవల అమర్‌నాథ్ యాత్రీకులపై దాడితో సహా అనేక ఘటనలు నిరూపిస్తున్నాయి. మతాల మధ్య దేశాల మధ్య ఉద్రిక్తతలు పెంచే దాని విధానాలు ఎన్నటికి భద్రత తీసుకురాలేవన్నది గమనించాల్సిన విషయం. అణుబాంబు సృష్టికర్తను రాష్ట్రపతి పీఠంపై కూచోబెట్టడంలోనూ ఇలాటి సంకేతమే ఇమిడివుంది.

హిందూత్వ ఫాసిస్టు పోకడలు ఇంత ప్రమాదకరంగా ముంచుకొస్తున్నా వామపక్షాలు మినహా మిగిలిన లౌకిక పార్టీలు తగువిధంగా మేల్కోవడం లేదు. ఎన్‌డిఎతో చేరిన పక్షాలు అవమానాలు దిగమింగి అంటకాగుతున్నాయి. ఇప్పటికీ దేశంలో గణనీయమైన ప్రజా పునాది కలిగిన కాంగ్రెస్ చిత్తశుద్ధితో కూడిన లౌకిక విధానాల కోసం నిలబడలేకపోతున్నది. తనదైన అంతఃకలహాలు, అవకాశవాదం దాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఇక సమాజ్‌వాది పార్టీ కూడా రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా సూత్ర రహితంగా వ్యవహరించి పీపుల్స్ ఫ్రంట్‌కు హాని కలిగించింది. ఈ పార్టీలకు ఆర్థిక విధానాలలో బిజెపితో పెద్ద విభేదాలూ లేవు.

ఈ వాతావరణంలో ఒక్క వామపక్షాలు మాత్రమే ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజల ముందుండి పోరాడుతున్నాయి. రాష్ట్రపతి ఎన్నికలలో ఒంటరిగానే అవి చేసిన పోరాటం చివరకు అందరి మన్నన పొందింది. ప్రపంచ చరిత్రలోనే అపూర్వంగా పశ్చిమ బెంగాల్ లెఫ్ట్ ఫ్రంట్ ఈ ఏడే రజతోత్సవం జరువుకోగలిగింది. ప్రవంచీకరణ విధానాల ప్రవమాదకర పర్యవసానాలను గురించి సదా హెచ్చరిస్తున్న వామపక్షాలు అందుకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటోన్ముఖం చేస్తున్నాయి. కరాళ కాషాయ వ్యూహాల కారుచీకటిలో కాంతిరేఖలేమైనా వుంటే అవే. లౌకిక ప్రజాతంత్ర సంప్రదాయాలకు పెట్టింది పేరైన ఈ దేశంలో సంఘ పరివార్ హిందూత్వ హింసానలం, క్షుద్రరాజకీయం ఎల్లకాలం సాగదు. వరుసగా అనేక రాష్ట్రాలలో ఓడిపోయిన బిజెపికి దేశవ్యాపితంగానే భంగపాటు కలిగితే ఆశ్చర్య పోవనవసరం లేదు. అందుకు లౌకిక పార్టీలు కలిసి రాకపోతే వాటివెనక వున్న ప్రజానీకమైనా చేవచూవుతారు. జీవితానుభవమే వారిని కదిలిస్తుంది. అటు అవినీతికి ఇటు మతోన్మాదానికి కూడా ప్రతిరూపంగా తయారైన ప్రతీప శక్తిని తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని దేశ సమైక్యతను కాపాడుకోవడమే నేటి కీలక కర్తవ్యం. ✤

ఈ వాతావరణంలో ఒక్క వామపక్షాలు మాత్రమే ప్రత్యామ్నాయ విధానాలతో ప్రజల ముందుండి పోరాడుతున్నాయి. రాష్ట్రపతి ఎన్నికలలో ఒంటరిగానే అవి చేసిన పోరాటం చివరకు అందరి మన్నన పొందింది. ప్రపంచ చరిత్రలోనే అపూర్వంగా పశ్చిమ బెంగాల్ లెఫ్ట్ ఫ్రంట్ ఈ ఏడే రజతోత్సవం జరుపుకోగలిగింది. ప్రపంచీకరణ విధానాల ప్రమాదకర పర్యవసానాలను గురించి సదా హెచ్చరిస్తున్న వామపక్షాలు అందుకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటోన్ముఖం చేస్తున్నాయి. కరాళ కాషాయ వ్యూహాల కారుచీకటిలో కాంతిరేఖలేమైనా వుంటే అవే.

వేమూరి మాలకొండయ్య
1వ వార్డు

బెల్లంకొండ వెంకయ్య
2వ వార్డు

పోకల వెంకటసుబ్బారావు
ప్రతిపక్షనేత, 3వ వార్డు

పోకల అనురాధ
4వ వార్డు

పి.ఎస్.బాబు
5వ వార్డు

చక్కా లీలావతి
6వ వార్డు

కొండేటి బబర్ రంగారావ్
7వ వార్డు

పల్లపాటి డేవిడ్
8వ వార్డు

షేక్ షహీనా
వైస్ ఛైర్మన్, 9వ వార్డు

ప్రగతిపథంలో ఒంగోలు పురపాలక సంఘం

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి
ఎం.పి., ఒంగోలు.


శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి
ఎం.ఎల్.ఎ., ఒంగోలు

శ్రీ యెక్కలి తులసీరావు
ఛైర్మన్, ఒంగోలు పురపాలకసంఘం

ఒంగోలు పురపాలక సంఘం నందు 2001-2002 సంవత్సరం నందు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు

- భవనముల క్రమబద్ధీకరణ కింద వసూలు చేసిన నిధులతో యిప్పటివరకు రూ. 87.52 లక్షల విలువ కలిగిన పనుల నిర్మాణము పూర్తి చేయుట జరిగింది. మరియు రూ. 0.35 లక్షలతో చేపట్టిన పనులు నిర్మాణంలో ఉన్నవి. మరియు రూ. 66.00 లక్షల విలువ కలిగిన పనులు ప్రారంభించవలసి ఉంది.
- స్వర్ణజయంతి షహరీరోజ్‌గార్ యోజన పథకం కింద రాబడిన రూ. 32 లక్షల గ్రాంటుతో మొత్తం 36 డ్రెయిన్ పనులు చేపట్టగా అందులో రూ. 16.45 లక్షల విలువ కలిగిన 20 పనులు పూర్తి చేయుట జరిగినది. మరియు రూ. 15.55 లక్షలు విలువ కలిగిన డ్రెయిన్ పనులు నిర్మాణదశలో ఉన్నవి.
- కరువు నిధులతో ఇప్పటివరకు రూ. 28.00 లక్షలు విలువ కలిగిన పనులు పూర్తి చేయడమైనది. మరియు రూ. 42.00 లక్షల పనులు జరుగుచున్నవి.
- ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదల సదుపాయాల పథకము కింద పేదలకు నీటి సరఫరా, మురుగునీటి పారుదల, పారిశుద్ధ్యం, రోడ్లు, వీధి దీపాలు కలిపించుటకు చర్యలు తీసుకొనుచున్నాము.

ఇట్లు
(సం॥) కె. వేమారెడ్డి, కమిషనర్,
ఒంగోలు మున్సిపాలిటీ.

ముద్దెల రోజ్‌మేరి
10వ వార్డు

నిమ్మకాయల వెంకటేశ్వర్లు
11వ వార్డు

పెండ్యాల సుబ్బారావు
12వ వార్డు

కొఠారి రామచంద్రరావు
13వ వార్డు

చావలి కృష్ణ
14వ వార్డు

దాచర్ల పద్మావతి
15వ వార్డు

పోతూరి పుల్లయ్యచౌదరి
16వ వార్డు

స్వర్ణశ్యామ్ సాగర్
17వ వార్డు

అనంత మల్లికార్జునరావు
18వ వార్డు

చావలి శివకుమారి
19వ వార్డు

బంగారుశెట్టి రమేష్‌చంద్రబాబు
20వ వార్డు

దుబ్బుగొట్టు బ్రహ్మయ్య
21వ వార్డు

వాకా బ్రహ్మారెడ్డి
22వ వార్డు

ఈదర వెంకట సురేష్‌బాబు
23వ వార్డు

గొల్లపూడి లక్ష్మి
24వ వార్డు

జాజూరి వెంకటలక్ష్మి
25వ వార్డు

చౌటూరి లక్ష్మేశ్వరరావు
26వ వార్డు

పోలూరి జానకి
27వ వార్డు

పెనాక మాధవరావు
28వ వార్డు

పాలూరి కాంతమ్మ
29వ వార్డు

పాలేటిపూడి శేషమ్మ
30వ వార్డు

ఆరిగ శైలజ
31వ వార్డు

గోపిరెడ్డి రామలక్ష్మి
32వ వార్డు

షేక్ కమర్ బాషా (ఖాజా)
కో-ఆప్షన్ మెంబర్

అన్న వెంకటరత్నం
కో-ఆప్షన్ మెంబర్

కత్తుల శివశంకర్
కో-ఆప్షన్ మెంబర్

సమస్యలు పెంచిన సంస్కరణలు

సిహెచ్.నరసింగరావు

దేశాభివృద్ధికి తిరుగులేని వైద్యంగా పాలకులు విపరీత ప్రచారం చేసిన ఆర్థిక సంస్కరణలు- ఆచరణలో వినాశకర విధానాలుగా రుజువయ్యాయి. అభివృద్ధిని హరించివేసి, ఉపాధిని ఊడగొట్టే ప్రగతి నిరోధక సాధనాలుగా తేలిపోయాయి. అనేక చేదు అనుభవాలు వాటి దుష్ఫలితాలకు ఉదాహరణలుగా ఉన్నాయి. మొదటిదశ సంస్కరణలను ఆనాటి ఆర్థికశాఖామంత్రి మన్మోహన్‌సింగ్ ప్రవేశపెట్టారు. ప్రారంభంలో సంస్కరణలకు సానుకూలంగా విపరీత ప్రచారం జరిగింది. రెండేళ్ళలో ఆర్థిక పరిస్థితి భిన్నంగా మారుతుందని, ద్రవ్యంలోటు తగ్గుతుందని, ద్రవ్యోల్బణం తలెత్తదని ఆశలు, భ్రమలు కల్పించారు. ప్రభుత్వరంగ పరిశ్రమలు తెల్ల ఏనుగుల్లా దేశ సంపదని హరిస్తున్నాయని, అవి దేశాభివృద్ధికి తోడ్పడటం లేదని నిందించారు. ప్రభుత్వరంగాన్ని ప్రైవేటుపరం చేస్తామని, తద్వారా ఖాయిలా పరిశ్రమలను నడిపిస్తామని ఆశలు రేకెత్తించారు. ఇవన్నీ సవ్యంగా జరగటానికి వీలుగా కార్మిక చట్టాలను మార్చాలన్నారు. ఈ ప్రచారం, ప్రయత్నాలు మొదలెట్టి ఇప్పటికీ పదకొండేళ్ళు గడిచాయి. కానీ, ప్రారంభంనాటి హామీలేవీ నెరవేరలేదు. వాగ్దానాలన్నీ వట్టి భ్రమలుగా, బూటకాలుగా మిగిలాయి. సంస్కరణలను ప్రారంభించిన కాంగ్రెస్ హయాంలో ఏవైతే సమస్యలు ఉన్నాయో అవి ఇప్పటికీ కొనసాగుతున్నాయి. పైగా అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. రెండేళ్ళలో అద్భుత ఫలితాలు చూపుతాయని ప్రచారం చేసిన సంస్కరణలు పదకొండేళ్ళయినా... దేశ ఆర్థికపరిస్థితి మెరుగుపడకపోగా, అధ్వానస్థితికి చేరింది. ద్రవ్యోల్బణం పెరిగింది. విదేశీ అప్పులు, ఆర్థికలోటు పెరిగాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు దేశ ఆర్థిక పరిస్థితిని అప్పుల ఊబిలోకి నెట్టాయి. ఒకటో దశ సంస్కరణలు ముగిసి, రెండోదశలో ఆర్థిక సంస్కరణలు వేగంగా అమలు జరపుతున్నా ఫలితాలు తిరకాసుగానే ఉన్నాయి.

షరతుల విషవలయంలో దేశం!

ఈ సంస్కరణలకాలంలోనే మన విదేశీ మారక నిల్వలు తరిగిపోవటంతో 90 టన్నుల బంగారాన్ని రెండుసార్లు తాకట్టు పెట్టాల్సి వచ్చింది. ప్రపంచబ్యాంకు అప్పులు, షరతుల విషవలయంలో దేశం చిక్కుకుంది. అప్పుకోసం ప్రపంచబ్యాంకు వద్దకు వెళితే, మనపై అది మూడు షరతులు విధించింది. అవి:

1. విదేశీ వస్తువుల మీద, దిగుమతులపైనా పన్నుల ఎత్తివేయాలి లేదా బాగా తగ్గించాలి. విదేశీ సంస్థలు మనదేశంలో పెట్టుబడులు పెట్టుకొనే అవకాశం కల్పించాలి.

2. మనదేశంలోని ప్రభుత్వరంగాన్ని ప్రైవేటీకరించాలి.

3. కార్మికచట్టాలను మార్చాలి.

విదేశీ సరుకులను పన్నుల్లేకుండా దేశంలోకి స్వేచ్ఛగా అనుమతించటంవల్ల మన దేశ పరిశ్రమలకు ప్రమాదం వాటిల్లింది. ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలన్నిటికీ ఈ ముప్పు తీవ్రతరం అయింది. ఉదాహరణకు: ఎరువుల రంగం (ఫెర్టిలైజర్స్)లో మనదేశంలో టన్ను డి.ఎ.పి. 150 డాలర్లు ఉంటే, అమెరికాలో 240 డాలర్లకు ఉండేది. కానీ మనదేశానికి దిగుమతి చేసే టన్ను డి.ఎ.పి.ని 140 డాలర్లకు కూడా తగ్గించింది. దీంతో మనదేశంలోని ప్రభుత్వ ప్రైవేటురంగ పరిశ్రమలు కూడా డిఎపి రేటును తగ్గించి నష్టాలకు అమ్మాల్సివచ్చింది. దీన్నే డంపింగ్ అంటాం. ఇక్కడ ఉన్న ధర కన్నా తగ్గించి మన సరుకులు అమ్ముడుకాకుండా విదేశీయుల తమ సరుకులను అమ్ముకోవటం దీని ప్రధాన ఉద్దేశం. ఈ పరిస్థితి ఇప్పటికే అనేకరంగాల్లో కొనసాగుతోంది. మన ఎగుమతులకు సంబంధించి ధనిక దేశాలు ద్వంద్వనీతి అవలంబిస్తున్నాయి. ఇటీవలకాలంలో మన దేశం నుంచి అమెరికాకి ఎగుమతి అయిన ఉక్కు (స్టీల్)పై ఆ దేశం, టన్నుకు 30శాతం అదనంగా పన్ను విధించింది. ఒకవైపున ప్రైవేటీకరణ పేర ఏ దేశమైనా ఏ దేశంలోనైనా సరుకులు తేలిగ్గా అమ్ముకోవచ్చునని చెబుతూనే, తద్విరుద్ధమైన నిబంధనలు అమలు చేస్తున్నారు. బలమైన దేశాలు తమ సరుకులను విదేశాల్లో డంపింగ్ చేస్తూ, వర్ధమాన దేశాల సరుకులను తమ దేశంలోకి రాకుండా అడ్డుకోగలుగుతున్నాయి. ఇందువల్ల ఈ విధానాలు పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడకపోగా పరిశ్రమల పతనానికి (డీ ఇండస్ట్రియలైజేషన్) దారితీస్తున్నాయి. ప్రభుత్వ రంగంలో రెండోదశ సంస్కరణల పేరుతో పరిశ్రమల ప్రైవేటీకరణ వేగవంతం చేయటానికి మన పాలకులు పూనుకున్నారు. దీనికోసం ఒకమంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసి (డిపార్టుమెంట్ ఆఫ్ డిజిన్వెస్టిమెంట్స్), దానికి మాటలు తీపిగా చెప్పే అరుణ్ శౌరిని కేబినేట్ మంత్రిగా నియమించింది. వారానికొకసారి సమావేశమవ్వటం, ఏ పరిశ్రమలో ఎన్ని వాటాలు అమ్మాలో నిర్ణయించటం ఈ మంత్రిత్వశాఖ పని. డిజిన్వెస్టిమెంట్ పేరుతో జరిగేదంతా ప్రైవేటీకరణపేర ప్రజలధనాన్ని చౌకగా పెట్టుబడిదారులకు అప్పగించటమే దీన్లో కీలకాంశం. ప్రభుత్వం ప్రజల ఆస్తికి కేర్‌టేకర్‌గా, ట్రస్టీగా వ్యవహరించి, ఆ ఆస్తులను కాపాడాల్సి ఉంది. కానీ ఆ ఆస్తులను అమ్మటమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అది దీనికో సిద్ధాంతాన్ని కూడా రూపొందించింది. 'పరిశ్రమలను నడపటం ప్రస్తుతం బాధ్యత కాదు. ప్రభుత్వం కేవలం పాలనా వ్యవహారాలకు మాత్రమే పరిమితం కావాలి'. ఇదీ ఈ సిద్ధాంత సారాంశం. ఆర్థిక సంస్కరణలను మనకన్నా ముందు వేగంగా అమలు→

ప్రైవేటీకరణపేరుతో 5000 కోట్ల విలువైన ఆస్తులున్న బాల్కో కంపెనీని కారుచౌకగా 500 కోట్లకు స్టెరిలైట్ కంపెనీకి కట్టబెట్టిన అనుభవం మనకు విదితమే. ఇటీవల ఇదే యాజమాన్యానికి బ్రహ్మాండమైన లాభాలు వస్తున్న విశాఖలోని హిందుస్థాన్ జింక్‌ను కట్టబెట్టారు. మారుతీ ఉద్యోగ్‌ని పూర్తిగా జపాన్‌కి చెందిన సుజుకి పరం చేశారు. ఈ చర్యల సారాంశం శ్రీకృష్ణ తులాభారంలోని 'భలే చౌకబేరము'లా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టటమే. సంస్కరణల అమలుతో 'విదేశీ పెట్టుబడులు కుప్పలుతెప్పలుగా వస్తాయని చేసిన హడావిడి ఉత్తుత్తి మాటలేనని తేలిపోయింది.

55వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణాసంస్థ

గుంటూరు రీజియన్



"భద్రతే మా ధ్యేయం"

గిన్నీస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించిన ఆర్.టి.సి. బస్సులలోనే ప్రయాణం చేయండి

ప్రయాణీకులు ఏ గ్రామం నుండైనా తమ యొక్క దూర ప్రయాణపు టికెట్లను ముందుగా ఈ నెంబర్లకు ఫోన్‌చేసి రిజర్వు చేసుకొనవచ్చును.

వ.నెం.	బస్‌స్టేషన్	టెలిఫోన్ నెంబరు
1.	గుంటూరు	226820
2.	తెనాలి	28501
3.	రేపల్లె	22244
4.	బాపట్ల	24044
5.	పొన్నూరు	42244
6.	చిలకలూరిపేట	53097
7.	నర్సరావుపేట	23636
8.	సత్తెనపల్లి	32244
9.	మాచర్ల	22244
10.	వినుకొండ	72244

అభివృద్ధికి, భద్రతకు, నమ్మకానికి, నాణ్యమైన, మర్యాదకర సేవలందించే ఆర్.టి.సి. బస్సులలో ప్రయాణం చేయండి

సంస్థ అందిస్తున్న వివిధ రాయితీలు

- పదవ తరగతివరకు చదివే ఆడపిల్లలకు, 12 ఏళ్ళలోపు బాల బాలికలకు ఉచిత బస్ సౌకర్యం
- అంగ వికలురకు ఛార్జీలో 50% రాయితీ
- స్వాతంత్ర్య సమరయోధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం
- జర్నలిస్టులకు 2/3 వంతు రాయితీ
- హైస్కూలు మరియు కాలేజి విద్యార్థులకు 3/4 వంతు రాయితీ
- క్యాట్ కార్డ్ మీద 10% రాయితీ
- నెలవారీ సీజన్ టికెట్‌పై 20 రోజుల ఛార్జీతో నెలరోజుల ప్రయాణం
- దూరప్రయాణ టికెట్‌పై, సిటిబస్‌లలో ఉచిత ప్రయాణం
- హైదరాబాద్ ప్రయాణీకులకు, దిగిన తర్వాత రెండు గంటలవరకు సిటీబస్‌లలో ఉచిత ప్రయాణం
- టెలిఫోన్ రిజర్వేషన్, హోమ్ డెలివరీ సౌకర్యం

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

పి.వి.డి. జయశంకర్‌ప్రసాద్ - రీజినల్ మేనేజర్, గుంటూరు

చేసిన దేశాలు ఇప్పుడు పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి దేబిరిస్తున్నాయి. ఇలాంటి అనుభవాలు అనేకం యూరప్, ఆసియన్ టైగర్స్ దేశాల్లో కళ్లకు కడుతూనే ఉన్నాయి. ప్రైవేటు సంస్థలపైన, విదేశీ సంస్థలపైనా ఆధారపడి తమ ఆర్థిక వ్యవస్థ నడపటంవల్ల అవి కుప్పకూలి పోవటం తాజా ఉదాహరణలే. వాటి గుణపాఠాలను తలకెక్కించుకోవటానికి మన పాలకులు సిద్ధంగా లేరు. కానీ మనదేశంలో ప్రభుత్వరంగం పునాదులు పటిష్టంగా ఉండటంవల్లే మన ఆర్థికవ్యవస్థ అలాంటి తాకిళ్ళను తట్టుకోగలిగిందని మన పాలకులు శిరసావహించే ప్రపంచబ్యాంకే చెప్పింది. ఇన్ని గుణపాఠాలు ఉన్నా మన ఆర్థిక వ్యవస్థను విదేశీ, స్వదేశీ ప్రైవేటు యజమాన్యాలకు కట్టబెట్టాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయించటం సామ్రాజ్యవాద దేశాలవద్ద లొంగుబాటు వైఖరి తప్ప మరేం కాదు. అందువల్లే వారికి అనుగుణమైన విధానాలను మన పాలకులు అమలు చేస్తున్నారు.

కారుచౌకగా ప్రజాధనం ప్రైవేటుపరం!

ప్రైవేటీకరణపేరుతో 5000 కోట్ల విలువైన ఆస్తులున్న బాల్కో కంపెనీని కారుచౌకగా 500 కోట్లకు స్టెరిలైట్ కంపెనీకి కట్టబెట్టిన అనుభవం మనకు విదితమే. ఇటీవల ఇదే యాజమాన్యానికి బ్రహ్మాండమైన లాభాలు వస్తున్న విశాఖలోని హిందుస్థాన్ జింక్‌ను కట్టబెట్టారు. మారుతీ ఉద్యోగ్‌ని పూర్తిగా జపాన్‌కి చెందిన సుజుకి పరం చేశారు. ఈ చర్యల సారాంశం శ్రీకృష్ణ తులాభారంలోని 'భలే చౌకబేరము'లా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టటమే. సంస్కరణల అమలుతో 'విదేశీ పెట్టుబడులు కుప్పలుతెప్పలుగా వస్తాయని చేసిన హడావిడి ఉత్తుత్తి మాటలేనని తేలిపోయింది. 11ఏళ్ళ సంస్కరణల అనంతరం కూడా విదేశాల నుంచి వచ్చిన పెట్టుబడులు నామమాత్రమే. వచ్చిన కొద్దిగానైనా అడుగిడింది వినియోగసరుకుల్లోకి మాత్రమే! ఇందులో తక్షణం లాభాలు గడించుకోవటానికి అవకాశం ఉంటుంది కనుక దీనికే పెట్టుబడులు పరిమితమయ్యాయి. మన సాఫ్ట్‌డ్రింకుల ఉత్పత్తుల్లోకి పెప్సీ, కోకోకోలా ప్రవేశించి ప్రచారార్భాటాలతో వినియోగ దారులను ఆకట్టుకున్నాయి. దేశవాళీ డ్రింకులను అదృశ్యం చేశాయి. స్వదేశీ డ్రింకులు లేకుండా పోయాక వాటిదే ఇష్టారాజ్యమయింది. విపరీతమైన లాభాలను ఆర్జిస్తున్నాయి. రూ.9.50 అమ్మే కోకోకోలా డ్రింకులో ముడిసరుకు 60పైసలు మాత్రమే! కేవలం నీటిలో గ్యాస్, సుగంధద్రవ్యాలు కలిపి అమ్ముకుంటూ వేలకోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారు. మందులరంగంలో రూ.12ల ముడిసరుకు వినియోగించి దానిద్వారా ఉత్పత్తి అయ్యే మందులను రూ.100లకు పైగా అమ్ముతున్నారు. టూత్‌పేస్ట్‌కు రూ.4లు ఖర్చు చేసి రూ. 12లకు అమ్ముతున్నారు. ఇదే మార్కెట్ మాయాజాలం! అంకుల్ చిప్స్ వంటి వాటి ద్వారా జరుగుతున్న దోపిడీ కూడా ఇలాటిదే. ఆకర్షణీయమైన అల్యూమినియం ప్యాక్‌లో ఒక పెద్ద బంగాళాదుంప (రూ. 50పైసల విలువ ఉంటుంది) ముక్కలుగా చెక్కి ఉప్పూకారం కలిపి.రూ.10లకుపైగా అమ్ముతున్నారు. విదేశీ పెట్టుబడులు వచ్చింది, ఇదిగో ఇలాటి వాటిలోకే! ఇవేమీ దేశ అభివృద్ధికి ఉపయోగపడే పరిశ్రమలు కాదు. మనదేశంలోని లేని పరిశ్రమ ఒక్కటి కూడా ఈ సంస్కరణలవల్ల రాలేదు. మనదేశంలో ఇదివరకున్న సంస్థలే విదేశీ మార్కెట్ మాయాజాలానికి

తట్టుకోలేక బహుళజాతి సంస్థలకు అమ్ముడైపోయాయి. ప్రభుత్వ విధానాలు ఆ విధంగా వారికి తోడ్పడ్డాయి. మనదేశంలో లేని టెక్నాలజీని మనం దిగుమతి చేసుకోవచ్చు. కానీ, ఇంతవరకు అటువంటి దాఖలాలు లేవు. పైగా మనం గత 50 ఏళ్ళుగా అభివృద్ధి చేసుకున్న టెక్నాలజీని విదేశీ పోటీని తట్టుకోలేక నాశనం చేసుకోవల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఉదా: షిప్పింగ్ పరిశ్రమల్లో షిప్పులను మనం నిర్మించడం కంటే విదేశాలనుంచి దిగుమతి చేసుకోవటం చౌక అనే పేరిట షిప్పులు దిగుమతి చేసుకుంటున్నాం. మన షిప్పింగ్ పరిశ్రలను పూర్తిగా మూతపెడుతున్నాం. దీంతో మన టెక్నాలజీ నిరుపయోగమై, నిర్వీర్యమవుతోంది. సొంత టెక్నాలజీ నాశనమయ్యాక విదేశాలు ఎంత ధర పెంచినా మనం దిగుమతి చేసుకోకతప్పని దుస్థితి ఏర్పడుతుంది.

ఉగ్యోగాల కోత... ఉపాధిపై వేటు

విదేశీ పరిశ్రమలు రావటం ద్వారా, స్వదేశీ పెట్టుబడిదారులు కొత్త పరిశ్రమలు ప్రారంభించటం ద్వారా దేశంలో ఉపాధి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోందని గతంలో కాంగ్రెస్, నేడు ఎన్డీఏ ప్రభుత్వం అనేక ఆశలు రేకెత్తించాయి. అయితే, వాస్తవానికి ఉపాధి పెరగటం వట్టి బూటకమని ఈకాలంలో రుజువయింది. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసిన బిజెపి- ఆ హామీని అటకెక్కించటంతోపాటు నేడు ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏటా 2శాతం తగ్గిస్తానని బడ్జెట్లోనే ప్రతిపాదించింది. ప్రభుత్వరంగాన్ని ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించటం, విఆర్‌ఎస్‌లను ప్రోత్సహించటం ద్వారా దేశంలో ఉద్యోగుల సంఖ్య లక్షలాదిగా తగ్గిపోతోంది. ఆధునీకరణపేర ఉద్యోగాలు కుదించటానికి డౌన్ సైజింగ్ నినాదాన్ని చేపట్టారు. ప్రైవేటు యాజమాన్యాలు చేపట్టిన పరిశ్రమల్లో సగానికి పైగా ఉద్యోగులను తగ్గిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కొత్తగా నియామకాలు లేవు. పదవీవిరమణ, అనారోగ్యం వంటి కారణాలతో ఖాళీ అయిన పోస్టులను నింపకుండా, వాటిని రద్దు చేసే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. నిరుద్యోగం ప్రధాన సమస్యగా ఉన్న మనదేశంలో ఉపాధి కల్పించకపోగా ఉన్న ఉపాధిని హరించటం ఏవిధంగా దేశాభివృద్ధికి తోడ్పడుతుంది? ఇదేనా →

విదేశీ పరిశ్రమలు రావటం ద్వారా, స్వదేశీ పెట్టుబడిదారులు కొత్త పరిశ్రమలు ప్రారంభించటం ద్వారా దేశంలో ఉపాధి ఇబ్బడిముబ్బడిగా పెరుగుతోందని గతంలో కాంగ్రెస్, నేడు ఎన్డీఏ ప్రభుత్వం అనేక ఆశలు రేకెత్తించాయి. అయితే, వాస్తవానికి ఉపాధి పెరగటం వట్టి బూటకమని ఈకాలంలో రుజువయింది. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసిన బిజెపి- ఆ హామీని అటకెక్కించటంతోపాటు నేడు ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల్లో ఏటా 2శాతం తగ్గిస్తానని బడ్జెట్లోనే ప్రతిపాదించింది. ప్రభుత్వరంగాన్ని ప్రైవేటు యాజమాన్యాలకు అప్పగించటం, విఆర్‌ఎస్‌లను ప్రోత్సహించటం ద్వారా దేశంలో ఉద్యోగుల సంఖ్య లక్షలాదిగా తగ్గిపోతోంది. ఆధునీకరణపేర ఉద్యోగాలు కుదించటానికి డౌన్ సైజింగ్ నినాదాన్ని చేపట్టారు.

శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం



ఇంద్రకీలాద్రి - విజయవాడ

ఫోన్ : 0866 - 423600, 425744

స్వర్ణ శిఖరం

భక్తజనులకోరికపై కరుణామృతవర్షిణి కామితార్థప్రదాయిని, కనకవర్ణశోభిని అయిన బెజవాడ కనకదుర్గాదేవి **ఆలయశిఖరానికి బంగారుపూతతో కవచాన్ని ఏర్పాటుచేయాలని దేవస్థానం వారు నిర్ణయించారు.** అత్యంతశుభప్రదము ఐశ్వర్యప్రదమూ అయిన ఈ దివ్యకార్యక్రమానికి ఆస్తిక జనులైన అమ్మవారి భక్తులందరూ ధనంరూపంలో, బంగారం రూపంలో సహాయసహకారాల్ని అందించి కనకదుర్గాదేవి కరుణా కటాక్షాల్ని పొందవలసిందిగా కోరుతున్నాం. వివరాలకు కార్యనిర్వహణాధికారిని స్వయంగాగానీ, ఫోన్ద్వారాగానీ, ఆఫీస్వేళల్లో సంప్రదించండి.

శాశ్వత అన్నదాన పథకం

అన్నేశ్రితాని భూతాని అన్నంప్రాణమితిశృతిః
తస్మాదన్నం ప్రదాతవ్యం అన్నంహి పరమం హవిః

బోధాయనధర్మసూత్రం॥

అన్న దానాత్పరం దానం నభూతం నభవిష్యసి', అన్నం పరబ్రహ్మ స్వరూపం. అని వేదాలు పురాణాలు, ఉపనిషత్తులు, ధర్మశాస్త్రాలు మనకి బోధిస్తాయి. అలాగే అన్నదానానికి మించినదానం మరొకటి లేనేలేదని పెద్దలు చెప్తారు. అందువల్ల బెజవాడ దుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులందరికీ నిత్యం అన్నదానం చెయ్యాలనే సత్సంకల్పంతో దేవస్థానంవారిచే శాశ్వత అన్నదానం ట్రస్ట్ని ఏర్పాటుచేయటం జరిగింది. కావున అమ్మవారి భక్తులందరూ ఈ అన్నదాన మహా యజ్ఞంలో ధనవస్తు రూపేణా పాలుపంచుకోవలసిందిగా కోరుతున్నాం.

1.	శాశ్వత అన్నదానం 8 మందికి సంవత్సరంలో ఒకరోజు	1,116 - 00
2.	శాశ్వత అన్నదానం 35 మందికి సంవత్సరంలో ఒకరోజు	5,116 - 00
3.	శాశ్వత అన్నదానం 10 మందికి సంవత్సరంలో ఒకరోజుకు చెల్లించిన వారికి శ్రీ అమ్మవారి సిల్వర్ కోటేడ్ ప్రతిమ ఉచితంగా ఇవ్వబడును.	1,201 - 00

అన్నదాన విరాళాలకు ఆదాయపుపన్ను మినహాయింపుకలదు.

సూచన : దాతలు చెల్లించిన సొమ్ము 1 సంవత్సరం తర్వాత వచ్చిన వడ్డీతో మాత్రమే అన్నదానం జరిపించబడును.

గమనిక : ఈ శాశ్వత అన్నదానం ట్రస్ట్కి విరాళాలు అందించిన వారికి ఆదాయపు పన్ను మినహాయింపుకూడా వుంది.

విరాళాలు ఇచ్చేదాతలు ఈక్రింది వివరాల్ని పంపవలసిందిగా కోరుతున్నాం

1. చెల్లించినవారి పూర్తిపేరు చిరునామా 2. అన్నదానం ఎవరిపేరున జరుపవలసింది
3. సంవత్సరంలో ఏ రోజున జరపాలి తేదీ 4. అన్నదాతగోత్రం 5. విరాళం మొత్తం.

తమ విరాళములను కార్యనిర్వాహణాధికారి శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడవారి పేరున డి.డి.ద్వారాగాని, ఎం. ఓ. ద్వారాగాని పంపవచ్చును.

సి.హెచ్. మోహనరావు
B.Sc. L.L.B
జాయింటు కమీషనరు
మరియు కార్యనిర్వహణాధికారి

సంస్కరణల సారం? ఈ సంస్కరణల్లో మరో ముఖ్యమైన భాగం: కార్మికచట్టాల్లో మార్పులు. భారతదేశంలో నేడున్న కార్మిక చట్టాలు చాలా హక్కులను కల్పిస్తున్నాయని విదేశీ కంపెనీల వాదన. కార్మికులకు సమ్మె చేసే హక్కు ఉండరాదని, ఇష్టంలేని కార్మికులను తొలగించే హక్కు (హైర్ అండ్ ఫైర్) యాజమాన్యాలకు ఉండాలని బహుళ జాతి సంస్థలు మన దేశ పాలకులపై ఒత్తిడి తెస్తున్నాయి. ప్రపంచబ్యాంకు ఇదే విషయాన్ని తన షరతుల్లో పేర్కొంటోంది. అందుకే ఇప్పుడున్న కార్మికచట్టాలను సమూలంగా మార్చాలనేది పాలకుల, పెట్టుబడిదారుల డిమాండ్‌గా వస్తోంది. ఈ పార్లమెంటు సమావేశాల్లో ఎలాగైనా చట్టాలను మార్చుతామని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. అయినా కార్మికుల నుంచి, ప్రజల నుంచి ప్రతిఘటన ఎదురవుతుందనే భయంతో అది వారికి సాధ్యం కాలేదు. అయినా తమ గుంపు మెజార్టీతో ఎలాగైనా ఈ బిల్లును గట్టెక్కించి బహుళజాతి సంస్థల మెప్పుపొందాలని బిజెపి ఆరాటపడుతోంది. వాస్తవంగా బడ్జెట్‌తో సంబంధం లేకపోయినా బడ్జెట్ ప్రకటన సందర్భంగా కార్మికచట్టాల్లో మార్పులు చేస్తామని ప్రకటించారు. ఔట్ సోర్సింగ్‌ని ప్రోత్సహిస్తామని నిర్దేశించింది. ఔట్‌సోర్సింగ్ అంటే కీలకమైన ఆపరేషన్ స్థానాల్లో మినహా మిగతా మెయింటెనెన్స్, సెక్యూరిటీ, క్యాంటిన్ తదితర విభాగాల్లో అన్నిచోట్లా క్యాజువల్, కాంట్రాక్టు కార్మికులను వినియోగించే హక్కు యాజమాన్యాలకు కల్పించే విధంగా నేటి చట్టాలను మార్చాలని ప్రభుత్వ ఆలోచన. దీనిద్వారా తక్కువమంది పర్మినెంట్ కార్మికులను ఉపయోగించుకొని కార్మికుల ఐక్యశక్తిని బలహీనపర్చటం, ఎక్కువమంది కాంట్రాక్టు కార్మికులను ఉపయోగించి ఉద్యోగభద్రత లేకుండా కార్మిక పోరాటాల్లోకి రాకుండా చేయటం ఉద్దేశం. ఇప్పటికే కార్మికచట్టాల్లో మార్పులు చేసి కనీసం 100 మంది లేదా 10శాతం ఉంటే గాని యూనియన్ ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా చేశారు. గతంలో ఎంతపెద్ద పరిశ్రమలో అయినా ఏడుగురితో యూనియన్‌ను ఏర్పాటు చేసుకునే హక్కు ఉండేది. పారిశ్రామిక వివాదాల చట్టం (1947)లో మార్పులు తెచ్చి, తమ ఇష్టం లేకుంటే కంపెనీని యాజమాన్యం లాకౌట్ చేయటం, మూసివేయటం హక్కు కల్పించాలని ప్రయత్నిస్తోంది. ఇప్పుడు 100 మంది పనిచేసే పరిశ్రమల్లో కూడా లాకౌట్, మూసివేత జరగాలంటే ప్రభుత్వ అనుమతి ఉండాలి. ఇప్పుడు ప్రవేశపెట్టే చట్ట సవరణవల్ల 1000మంది పని చేసే పరిశ్రమలు కూడా ప్రభుత్వ అనుమతితో సంబంధం లేకుండా లాకౌట్ విధించవచ్చు. ప్రైవేటురంగంలో నూటికి 95 పరిశ్రమలు ఈ కోవకే చెందుతాయి. ఈ విధంగా చట్టాలు పెట్టుబడిదారులకు చట్టాలుగా మార్చే వైఖరిని బిజెపి ప్రభుత్వం చేపట్టింది.

అడుగడుగునా అవినీతి!

ఆర్థిక సంస్కరణల్లో అంతర్లీనంగా అవినీతి చోటు చేసుకుంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన పెట్రోబంకులు, గ్యాస్ డీలర్‌షిప్పుల అవినీతి, దీనికి ముందు బిజెపి అవినీతి భాగోతాలూ ఇందులో భాగమే. డీలర్ షిప్పుల కుంభకోణంలో అర్హతలు లేకుండా ప్రభుత్వ సిఫార్సుల పేర బంకులు కేటాయించటానికి కేంద్రంలోని అధికార పార్టీకి లక్షలాది రూపాయలు ముడుపులు ముట్టాయి. గతంలో అనేక పరిశ్రమల వాటాలను కూడా చౌకగా ప్రైవేట్ యజమానులకు అప్పగించటంలో కూడా కమీషన్లు పెద్దఎత్తున ముట్టాయి. ఇటీవల టెలికాం స్కాంలో సుఖ్‌రాంపై హైకోర్టు విధించిన శిక్ష దీనికొక తార్కాణం. ఇలా ప్రైవేటీకరణ పేరుతో పి.వి. నర్సింహారావు హయాంలోని గానీ, బిజెపి హయాంలో గానీ అనేకమంది మంత్రులు కోట్లాది రూపాయలు గడించారని ఆధారాలున్నాయి. తెహల్కా పరిశోధన ద్వారా రక్షణరంగంలో బయటపడిన అవినీతి అనేక ఇతరరంగాల్లో చోటు చేసుకోవటంలో ఆశ్చర్యం లేదు. ప్రభుత్వసంస్థ అయిన కంట్రోలర్ ఆడిటింగ్ జనరల్ (కాగ్) తన నివేదికల్లో ప్రభుత్వ సంస్థల వాటాల విక్రయంలో జరుగుతున్న అవకతవకలను పలుమార్లు ఎత్తిచూపింది. అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. సంస్కరణలను వేగవంతంగా అమలు చేస్తామని నేటికీ వాదిస్తున్నారు. వాస్తవాలను గుర్తించటానికి నిరాకరిస్తున్నారు. ఒక మాటలో చెప్పాలంటే ఏ కోణం నుంచి పరిశీలించినా సంస్కరణలు పూర్తిగా విఫలం చెందాయి. సంస్కరణల సారాంశాన్ని అర్థం చేసుకోవటానికి, ఫలితాలద్వారా ఒక అంచనాకు రావటానికి 11 ఏళ్ళు తక్కువ కాలమేమీకాదు. కానీ, ప్రజలను వంచించి, సామ్రాజ్యవాదుల సేవ చేయటమే పరమార్థంగా పెట్టుకున్న మన పాలకులు- మరో రెండేళ్ళలో అద్భుత ఫలితాలు వస్తాయంటూ ప్రజలను నమ్మింపచూస్తున్నారు. కనీసం 11 ఏళ్ళలో వచ్చిన ఫలితాలను సమీక్షించటానికి సిద్ధం కావటం లేదు. సమీక్షిస్తే తమ లోపాలు బయటపడతాయని, గుట్టు రట్టవుతాయని వారి భయం. కాబట్టి, వినాశకర సంస్కరణలను నిలువరించటానికి ప్రజా ప్రతిఘటన ఒక్కటే సరైన మార్గం. ఇదే నేటి తక్షణ కర్తవ్యం.

ఆర్థిక సంస్కరణల్లో అంతర్లీనంగా అవినీతి చోటు చేసుకుంది. ఇటీవల వెలుగులోకి వచ్చిన పెట్రోబంకులు, గ్యాస్ డీలర్‌షిప్పుల అవినీతి, దీనికి ముందు బిజెపి అవినీతి భాగోతాలూ ఇందులో భాగమే. డీలర్ షిప్పుల కుంభకోణంలో అర్హతలు లేకుండా ప్రభుత్వ సిఫార్సుల పేర బంకులు కేటాయించటానికి కేంద్రంలోని అధికార పార్టీకి లక్షలాది రూపాయలు ముడుపులు ముట్టాయి. గతంలో అనేక పరిశ్రమల వాటాలను కూడా చౌకగా ప్రైవేట్ యజమానులకు అప్పగించటంలో కూడా కమీషన్లు పెద్దఎత్తున ముట్టాయి.

ప్రత్యామ్నాయం ఉంది

అయితే ఈ సంస్కరణలు మినహా గత్యంతరం లేదని, ప్రత్యామ్నాయ విధానాలు లేవని పాలకులు చెబుతూ వస్తున్నారు. దీనికొక సిద్ధాంతం కూడా రూపొందించారు. దాని పేరు 'టీనా'. 'దేరీజ్ నో ఆల్టర్నేటివ్... ప్రత్యామ్నాయం లేదు' అనేది వారి వాదన. వాస్తవంగా ప్రత్యామ్నాయం ఉందని, తమకున్న అతి తక్కువ అధికారాలతో పశ్చిమ బెంగాల్ వామపక్ష ప్రభుత్వం రుజువు చేసింది. రాష్ట్రంలో ఒక్క సంస్థనూ ప్రైవేట్‌పరం చేయకుండానే అభివృద్ధిని చూపించింది. ప్రజలపై భారం మోపకుండానే జీవన ప్రమాణాలు పెంచింది. కొనుగోలుశక్తిని వృద్ధి చేసింది. ఇది ప్రధానంగా భూసంస్కరణలు అమలు చేయటంవల్లే సాధ్యమైంది. పశ్చిమ బెంగాల్‌లో 12 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచటంద్వారా గ్రామీణప్రాంతంలో నేడు అభివృద్ధి సాధ్యమైంది. అక్షరాస్యత, ఉపాధి అవకాశాలూ ఇతర రాష్ట్రాలకన్నా మెరుగ్గా ఉన్నాయని కేంద్ర పాలకులే అంగీకరిస్తున్న వాస్తవం. భూసంస్కరణలు అమలు చేయటంతో పాటు దేశంలో అపారంగా ఉన్న సహజ వనరులను సవ్యంగా వినియోగించుకోవటంద్వారా దేశ ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చు. మన పాలకులు మనకు ఆదర్శంగా చూపిస్తున్న అభివృద్ధి చెందిన దేశాలన్నీ గతంలో భూసంస్కరణలను అమలు చేసినవే. మనదేశంలో మాత్రం పెట్టుబడిదారీవర్గం భూస్వాములతో మిలాఖత్ అయి భూసంస్కరణలు అమలు జరపకుండా అడ్డుకుంటోంది. ఇది అభివృద్ధికి ప్రధానమైన ఆటంకం. ఎన్ని సంస్కరణలు చేపట్టినా భూపంపకం జరక్కుండా అభివృద్ధి చెందటమనేది అసాధ్యం. పాలకవర్గం చేస్తే చిట్కాలన్నీ ప్రజలను మోసం చేయటానికే. కనుక ప్రజలు చైతన్యంతో ఈ విధానాలను తిప్పికొట్టి ప్రజా అనుకూలమైన విధానాలను సాధించాలి. అందుకోసం పోరాడాలి. ✤

బాలకార్మికులను ఆదుకొందాం - బంగారు భవిష్యత్ కల్పిద్దాం

5-14 సంవత్సరాలలోపు బాలకార్మికులచే పని చేయించుకున్న యజమానులకు రూ. **20**వేలు జరిమానా, జైలు శిక్ష చట్టరీత్యా విధించబడును. బాలకార్మికులను ఉచితంగా చదివించుటకు బ్రిడ్జిస్కూళ్లు, ఐ.ఎల్.ఓ. ప్రాజెక్టు స్కూళ్లు ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ అవకాశమును ఉపయోగించుకొని బాలకార్మికుల తల్లితండ్రులు తమ పిల్లలను పనికి గాక బడికి పంపించవలసిందిగా కోరటమైనది.



కె.వై.ఎల్.ఎన్.ఆచారి
సహాయ కార్మిక అధికారి,
మార్కాపురం, ప్రకాశం జిల్లా

11

భారత రాజ్యాంగంలో రాష్ట్రపతి విశిష్టత

రాజీందర్ సచార్
ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి

భారత రాజ్యాంగం శాసనసభ, కార్యనిర్వహణ, న్యాయవ్యవస్థలకు నిర్దిష్ట బాధ్యతలు కేటాయించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 52 దేశప్రథమ పౌరునిగా రాష్ట్రపతి ఉండాలని ఆదేశిస్తోంది. ఆర్టికల్ 53 ఈ విషయాన్ని మరింత విపులీకరిస్తూ "భారత సమాఖ్య కార్యనిర్వహణాధికారం రాష్ట్రపతి చేతిలో ఉంటుంది. రాజ్యాంగం ఆదేశం మేరకు ఈ అధికారాన్ని తన కింద బాధ్యుల సలహాల మీదట కానీ, ప్రత్యక్షంగా రాష్ట్రపతి గానీ నిర్వహించవచ్చు." అని చెపుతోంది. రాజ్యాంగం ఆమోదించినప్పుడు ఆర్టికల్ 74 ఇలా చెప్పింది. "రాష్ట్రపతి నేతృత్వాన పనిచేసే మంత్రివర్గం, దానికి నేతగా ప్రధాని ఉండాలి". ఈ వివరణలన్నీ రాష్ట్రపతి అధికారాల పట్ల కొంత ఆసక్తికి, కొన్ని సందర్భాలలో వివాదాస్పద వ్యాఖ్యానాలకు దారితీశాయి. చారిత్రకంగా పరిశీలిస్తే భారత రాజ్యాంగం బ్రిటిష్ రాజ్యాంగాన్ని పోలి ఉంటుంది. భారత రాజ్యాంగం పనితీరుపై సమగ్ర అధ్యయనం చేసిన ఆస్టిన్ తన రచనలో స్వాతంత్ర్యానికి పూర్వం రూపొందించిన మోతీలాల్ నెహ్రూ నివేదిక, తేజ్‌బహదూర్ సప్రూ నివేదిక, కె.ఎం.మున్షీ రూపొందించిన ముసాయిదా రాజ్యాంగాలను కూడా ప్రస్తావించారు. ఈ రచయిత భారత రాష్ట్రపతి అధికారాల గురించి వ్యాఖ్యానిస్తూ రాష్ట్రపతి దేశానికి నామమాత్రపు అధినేత అనీ, ప్రధాని నిజమైన అధినేత అనీ అభిప్రాయపడ్డారు.

ముసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్‌కు సమర్పిస్తూ పరిషత్ అధ్యక్షులు అంబేద్కర్ 1948, నవంబరు 4న రాష్ట్రపతి పాత్రపై సమగ్రమైన ప్రకటన చేశారు. ఈ ప్రకటన సారాంశం ఇలా ఉన్నది. 'ముసాయిదా రాజ్యాంగం భారతదేశ అధినేతగా రాష్ట్రపతి ఉండాలని ప్రతిపాదిస్తోంది. దేశాధినేత అమెరికా అధ్యక్షుడిని పోలిన పేరుతోనే ఉన్నప్పటికీ అమెరికా అధ్యక్షుని, భారత అధ్యక్షునికీ మధ్య అధికారాలలో పొంతన లేదు. అలాగే ఇరుదేశాల ప్రభుత్వాలు, వాటి నిర్వహణ మధ్యకూడా సామ్యం లేదు. ముసాయిదాలో ప్రతిపాదించిన రాష్ట్రపతి స్థానం ఇంగ్లాండ్ రాజ్యాంగంలోని రాజు పాత్రను పోలి ఉంటోంది. అక్కడ రాజు దేశానికి అధినేత మాత్రమే కానీ ప్రధాన కార్యనిర్వహణాధికారి కాదు. మనముందు రెండు ప్రత్యామ్నాయాలు ఉన్నాయి. తక్కువ బాధ్యతలతో స్థిరమయిన ప్రభుత్వాన్ని రూపొందించటమా లేక అస్థిరమయినప్పటికీ బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని రూపొందించటమా అన్నవి ఈ ప్రత్యామ్నాయాలు. అమెరికా రాజ్యాంగం పరిమితమైన బాధ్యతలతో స్థిరమయిన ప్రభుత్వాన్ని ప్రతిపాదిస్తుంటే ఇంగ్లాండ్ రాజ్యాంగం సాపేక్షంగా అస్థిరమైనప్పటికీ బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని సూచిస్తోంది' అని అంబేద్కర్ ఇంగ్లాండ్ రాజ్యాంగంపై ప్రధానంగా



ఆధారపడటానికి గల మౌలిక కారణాన్ని వివరించారు.

భారత్ గణతంత్ర రాజ్యంగా అవతరించిన తర్వాత రాష్ట్రపతి అధికారాలకు సంబంధించిన కీలకమైన ప్రశ్న తలెత్తింది. ప్రధాని మంత్రిమండలి తరపున చేసిన సిఫార్సును రాష్ట్రపతి తిరస్కరించవచ్చా అన్నదే ఆ ప్రశ్న. ఈ ప్రశ్న తొలిసారిగా 1951, సెప్టెంబరులో ప్రథమ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్, నెహ్రూ మంత్రివర్గం తీసుకువచ్చిన హిందూకోడ్ బిల్లును ఆమోదించేందుకు సందేహించటంతో ఈ ప్రశ్న తలెత్తింది. ఇదేవిషయాన్ని ఆయన నెహ్రూకు రాసిన ఉత్తరంలో ప్రస్తావిస్తూ " రాజ్యాంగం మూలంలోనే రాష్ట్రపతి ఎటువంటి అధికారాలూ కలిగి ఉండరాదన్న కోణం నుండి రూపొందింది" అని నిస్సంకోచంగా తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ అంశాన్ని పరిశీలించిన ప్రథమ అటార్నీ జనరల్ శెతల్వాడ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ " ఈ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత ఇంగ్లాండ్ తరహా రాజ్యాంగం నమూనాలో రంగంలోకి వచ్చిన రాష్ట్రపతి స్పష్టంగా దేశానికి రాజ్యాంగ పరంగా అధిపతి మాత్రమే. పార్లమెంట్‌కు నిజమైన జవాబుదారీ పార్లమెంటే" అన్నారు. హిందూకోడ్ బిల్లును తాను తిరస్కరించవచ్చా అన్న సందేహానికి సమాధానమిస్తూ శెతల్వాడ్ రాజ్యాంగ అధిపతిగా రాష్ట్రపతి మంత్రివర్గ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. అప్పటినుండీ 1974 షంషేర్ సింగ్ కేసు వరకూ ఈ వివాదం నడుస్తూనే ఉన్నది. షంషేర్‌సింగ్ కేసులో తీర్పు ఇచ్చిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ క్రిష్ణయ్యర్ రాష్ట్రపతి అధికారాలు, పరిమితుల గురించి వ్యాఖ్యానిస్తూ " రాజ్యాంగ ఆదేశాల ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్‌లు మంత్రిమండలి నిర్ణయాలకు లోబడి తమ రాజ్యాంగ అధికారాలు నెరవేర్చాలి. ఏవో కొన్ని ప్రత్యేక సందర్భాలలో మాత్రమే ఇందుకు మినహాయింపు ఉంటుంది" అన్నారు. ఈ అంశాన్ని వివరిస్తూ క్రిష్ణయ్యర్ రాష్ట్రపతి అధికారాలపై తక్కువ అంచనా కూడదని హెచ్చరించారు. భారత రాజ్యాంగంలో రాష్ట్రపతి అతీతమైన వ్యక్తేమీ కాదు. పార్లమెంట్‌లో మెజారిటీకి ఆయన ప్రతినిధి. (మెజారిటీ పార్టీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది కనుక). ఆయన రాజకీయాలకు అతీతంగా ఉంటూనే అన్ని రాజకీయ పార్టీలతోనూ సంప్రదింపులు జరుపుతుంటారు. ఆయన విచక్షణాపూరితమైన జోక్యం సుపరిపాలనకు దోహదం చేయాలి. ఆయన కొన్ని జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలలో మంత్రిమండలి, చట్టసభ తనను సంప్రదించాలని కోరవచ్చు. కొన్ని సందర్భాలలో సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వాలను ప్రోత్సహించవచ్చు. హెచ్చరికలు చేయవచ్చు. 74వ అధికరణాన్ని సక్రమంగా క్రియాశీలకంగా వ్యాఖ్యానించేటట్లయితే జాతీయ ప్రాధాన్యత కల అంశాలలో రాష్ట్రపతి నిరంతరం ప్రధాని నేతృత్వంలోని మంత్రిమండలితో తన అభిప్రాయాలు పంచుకోవచ్చు. ఈ క్రమంలో ఆయన ఉన్నత వ్యక్తిత్వం రాజకీయంగా వాస్తవిక పాలనకు దోహదం చేయాలి. క్లుప్తంగా చెప్పాలంటే రాజుకు వలెనే రాష్ట్రపతి రాజ్యాంగపరంగా త్రిశంకు స్వర్గంలో ఉన్న వ్యక్తి కాదు. నిజానికి ఆయనకు పర్యవేక్షణ, పరిశీలన బాధ్యతలు భారత రాజ్యాంగం ఆదేశిస్తోంది. విమర్శకులు ఇంగ్లాండ్‌లో రాజు లేక రాణి రాజకీయాలకు అతీతంగా ఉంటూనే అధికారాన్ని, →

ప్రభుత్వాలను ప్రభావితం చేయగలగటం అన్న అంశంపై భిన్నాభిప్రాయాలతో ఉన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి ఇటువంటి స్వతంత్ర పాత్ర పోషించటమంటే రాజ్యాంగ పరంగా ప్రత్యర్థి శిబిరాన్ని ఏర్పాటు చేయటం కానే కాదు. స్థూలంగా రాష్ట్రపతి ప్రధాని నేతృత్వాన గల మంత్రిమండలి నిర్ణయాలు శిరసావహించాలి. అయితే దీనికి కొద్దిపాటి మినహాయింపులు కూడా ఉన్నాయి. ఈ మినహాయింపులు వ్యక్తిగతమయినవి కాక సమకాలీన పరిణామాలను వస్తుగతంగా పరిశీలించి దేశహితం అన్న కోణం నుండి చూడటం ద్వారా అమలు జరిపే విచక్షణతో. కూడినవిగా ఉండాలి. రాష్ట్రపతి అధికారాలు పిడివాదానికి లోబడినవి కాదు. క్రియాశీలకంగా ఉండాల్సినవి. " అన్నారు.

రాష్ట్రపతి అధికారాల గురించి ఇంత స్పష్టంగా రాజ్యాంగం ఘోషిస్తున్నప్పటికీ ఎమర్జెన్సీ కాలంలో మంత్రిమండలి నిర్ణయాలతో రాష్ట్రపతి ఏకీభవించకపోయినప్పటికీ వీసమెత్తు భిన్నాభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేయకుండా ఉండేందుకు గాను ఏకంగా రాజ్యాంగ సవరణకు పూనుకొన్నది. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 74వ అధికరణాన్ని సవరించి ఈ వాక్యాలు చేర్చింది. "... తన బాధ్యతలు నిర్వర్తించే క్రమంలో (మంత్రిమండలి) నుండి వచ్చే తగిన సలహాపైనే ఆధారపడాలి" అని పేర్కొనటం ద్వారా రాష్ట్రపతి క్రియాశీలక జోక్యాన్ని తిరస్కరిస్తూ రబ్బరు స్టాంపు అన్న వాడుక వెలుగు చూడటానికి దోహదం చేసింది. అదృష్టవశాత్తూ ఎమర్జెన్సీ తర్వాత వచ్చిన జనతా ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణలోని నియంతృత్వ అంశాలను తిరస్కరిస్తూ తిరిగి రాష్ట్రపతి అధికారాలను యథాతథ స్థితికి తెచ్చింది. ఇదే 44వ రాజ్యాంగ సవరణ. అయితే 42వ రాజ్యాంగ సవరణకు వచ్చినంత ప్రచారం 44వ సవరణకు రాలేదు. 44వ రాజ్యాంగ సవరణ ప్రకారం "రాష్ట్రపతి మంత్రిమండలిని తన నిర్ణయాన్ని మరోసారి పరిశీలించమని సూచించవచ్చు. ఈ సూచన సాధారణ రూపంలోనైనా ఉండవచ్చు లేక నిర్ధిష్ట అంశాల ప్రాతిపదికగానైనా ఉండవచ్చు. ఈ విధంగా మంత్రిమండలి పునఃపరిశీలన తర్వాత ఆమోదానికి వచ్చిన నిర్ణయాలకు రాష్ట్రపతి విధిగా తన అంగీకారం తెలపాలి." ఈ సవరణ ప్రజాస్వామిక స్ఫూర్తిని కాపాడటంలో ఎంతో ఉపకరించింది. ఈ సవరణ పరిధిలోనే జ్ఞానీ జైల్‌సింగ్ రాజీవ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోస్టల్ బిల్లు వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యంపై ఎక్కుపెట్టిన దాడి అని భావించనందువల్లే పున:పరిశీలన నిమిత్తం పంపగలిగారు. ఈమధ్యకాలంలో 1997లో గుజ్రాల్ ప్రభుత్వం కూడా రాజకీయ భాగస్వాముల ఒత్తిడి మేరకు ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలనకు సిఫార్సు చేసినా పున:పరిశీలన అధికారంతో దాన్ని రాష్ట్రపతి నివారించగలిగారు. 1998లో బీహార్‌లో రాష్ట్రపతి పాలన విధింపు అంశం కూడా ఈ చర్చకు దారితీసినా అప్పటి ఎన్‌డిఏ ప్రభుత్వం మరింత మొండిగా వ్యవహరించటంతో క్రియాశీలక రాష్ట్రపతి నారాయణన్ తన అభ్యంతరాలను వ్యక్తం చేస్తూనే రాజ్యాంగం ప్రకారం వ్యవహరించారు. ఆ సందర్భంగా నేను రాసిన ఒక వ్యాసంలో "పథకం ప్రకారం పాలక పక్షం నారాయణన్‌కు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచారం రాజ్యాంగం ఆదేశించిన పరిమితులు అధిగమిస్తోంది. బీహార్‌లో రాష్ట్రపతి పాలన విధింపు నిర్ణయాన్ని పున:పరిశీలించాలన్న రాష్ట్రపతి సూచన ప్రభుత్వానికి ఆశ్చర్యం కలిగించిందంటే రాజ్యాంగ మౌలిక సమస్యల పట్ల ఎన్‌డిఏ ప్రభుత్వానికి గల అమాయకత్వాన్ని అది సూచిస్తోంది తప్ప మరోటి కాదు." అని రాశాను. నిజానికి అప్పట్లో రాష్ట్రపతి ఈ అంశంపై తన నిర్ణయాన్ని బహిరంగంగా ప్రకటించక ముందే బిజేపీ మంత్రులు ఈ ప్రచారాన్ని ప్రారంభించటం ద్వారా రాష్ట్రపతి స్వతంత్ర ఆలోచనపై అన్యాపదేశంగా ఆంక్షలు విధించేందుకు ప్రయత్నించటం అభిలషణీయం కాదని పలువురు నిపుణులు పేర్కొన్నారు. ఈ మధ్యకాలంలో నారాయణన్ తీసుకున్న నిర్ణయాలు స్పష్టంగా రాష్ట్రపతి తన పరిధిలో క్రిష్ణయ్యర్ వ్యాఖ్యానించినట్లు పర్యవేక్షణతోపాటు పరిశీలనాత్మకమైన క్రియాశీలక పాత్ర పోషించగలరని రుజువు చేశాయి. న్యాయ వ్యవస్థలో తగిన సంఖ్యలో దళితులు లేరని నారాయణన్ వ్యక్తీకరించిన అభిప్రాయం అమెరికా సుప్రీంకోర్టు జనాభాలో గణనీయమైన సంఖ్యలో ఉన్న వారికి న్యాయవ్యవస్థ ఆచరణాత్మక ప్రాతినిధ్యం కల్పించకపోతే అది సమన్యాయపాలన కాబోదు అని చేసిన వ్యాఖ్యలకు సమాంతరంగా ఉన్నది.

రాజకీయాలతో అంతగా సంబంధం లేని నూతన రాష్ట్రపతి కలాం సైతం తన తొలి అధికార పర్యటనకు గుజరాత్‌ను ఎంచుకోవటం ద్వారా బిజేపీ శిబిరంలో ఆందోళనకు కారణమయినప్పటికీ ఆయన సంధించిన తొలి క్షిపణి సరైన దిశలోనే ఉన్నది. బిజేపీ సాధ్యమైనంత త్వరగా గుజరాత్ ఎన్నికల తంతును ముగించుకోవాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో తొలుత ఎన్నికల సంఘం, తర్వాత రాష్ట్రపతి గుజరాత్ పర్యటించాలన్న నిర్ణయం రాష్ట్రపతిగా రూపాంతరం చెందిన సాత్వికుడయిన శాస్త్రవేత్త కూడా రాజ్యాంగం నిర్దేశించిన పరిమితుల మేర అధికారాలు చెలాయించగల శక్తివంతుడేనని తొలి సంఘటన నిరూపించటం భారత ప్రజాస్వామ్యానికి మంచిరోజులు ఉన్నాయన్న ఆశాభావానికి తావిస్తున్నాయి.

చివరిగా చెప్పాల్సిన ముఖ్యమైన అంశం ఒకటి ఉన్నది. రాజకీయ పార్టీలు తమ పోరాటాన్ని రాష్ట్రపతి నిర్వహించాలని ఆశించటం సరయినది కాదు. రాజకీయ కొలిమిలో తమకు కావాల్సిన ఆయుధంగా రాష్ట్రపతిని మలచాలనుకోవటం అభిలషణీయం కాదు. రాష్ట్రపతి రాజ్యాంగ పరిమితుల మేరకైనా జాతికి ప్రతినిధి. భారతీయ ఆలోచనా ధోరణిలోనే మన కోరికలు మరొకరు తీరిస్తే బాగుంటుందనే ధోరణి ఉన్నది. అదేవిధంగా తమ సమస్యల పరిష్కారానికి దైవసమానులయిన ఎవరో పోరాడి పెడతారనే తత్వం కూడా దీన్నుండి వచ్చినదే. ఈ తరహా ఆలోచనా ధోరణి ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. రాష్ట్రపతికి ఎన్నికయిన ప్రజాప్రతినిధుల నిర్ణయాలను సైతం కాదని అపరిమితమయిన అధికారాలు ఇవ్వాలన్న సూచనకు సమాధానమిస్తూ రాజ్యాంగపరిషత్‌లో అంబేద్కర్ చేసిన హెచ్చరికను గుర్తుకు తెచ్చుకోవటం ఇక్కడ సముచితంగా ఉంటుంది. "ఇప్పుడు చేయబోయే హెచ్చరిక ఏయితర దేశానికంటే కూడా భారత దేశానికి సరిగ్గా వర్తిస్తోంది. భారతీయ తాత్విక చింతనలో మనం చెప్పుకునే భక్తి, లేదా మోక్షమార్గం, హీరోయిజం భారత రాజకీయాలలో పోషిస్తున్న విస్తృత పాత్ర మరే దేశంలోనూ పోషించటం లేదు. మతం పరిధిలో భక్తి ముక్తికి మార్గమయితే కావచ్చు. కానీ రాజకీయాలలో భక్తి, హీరోయిజం నిస్సందేహంగా నియంతృత్వానికి నాంది అవుతాయి". తాజాగా ముగిసిన రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా పాలక బిజేపీ ముందుకు తెచ్చిన కలాం అభ్యర్థిత్వం ప్రధానంగా ఆయన దేశానికి చేసిన సేవలకు సూచికగా అనేకంటే ప్రజల్లో ఆయన పట్ల గల హీరోయిజం భావనపైనే ఆధారపడిందని విశ్లేషించటం సత్యదూరం కాదు. దీనికి తోడు బిజేపీ రాజకీయ తత్వంలో ముక్తికి, భక్తికి అగ్రాసనమే. ఈ నేపథ్యంలో మరో స్వాతంత్ర్యదినోత్సవాన్ని జరుపుకోబోతున్న నగటు భారతీయుడే రాజ్యాంగాన్ని కాపాడాలన్నా ప్రజాస్వామిక స్ఫూర్తిని కాపాడాలన్నా కేంద్రబిందువు అవుతాడనేది చారిత్రక సత్యం. ✤

> **అదృష్టవశాత్తూ ఎమర్జెన్సీ తర్వాత వచ్చిన జనతా ప్రభుత్వం 42వ రాజ్యాంగ సవరణలోని నియంతృత్వ అంశాలను తిరస్కరిస్తూ తిరిగి రాష్ట్రపతి అధికారాలను యథాతథ స్థితికి తెచ్చింది. ఇదే 44వ రాజ్యాంగ సవరణ. అయితే 42వ రాజ్యాంగ సవరణకు వచ్చినంత ప్రచారం 44వ సవరణకు రాలేదు. 44వ రాజ్యాంగ సవరణ ప్రకారం "రాష్ట్రపతి మంత్రిమండలిని తన నిర్ణయాన్ని మరోసారి పరిశీలించమని సూచించవచ్చు. ఈ సూచన సాధారణ రూపంలోనైనా ఉండవచ్చు లేక నిర్ధిష్ట అంశాల ప్రాతిపదికగానైనా ఉండవచ్చు. ఈ విధంగా మంత్రిమండలి పునఃపరిశీలన తర్వాత ఆమోదానికి వచ్చిన నిర్ణయాలకు రాష్ట్రపతి విధిగా తన అంగీకారం తెలపాలి."**

పాలకుల విధానాలతో తొలగని కరువులు

సారంపల్లి మల్లారెడ్డి

2002-03 సంవత్సరానికిగాను రాష్ట్రంలోని 836 మండలాలను కరువుమండలాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆగస్టు 1న జరిగిన మంత్రివర్గ సమావేశం ఈ నిర్ణయం తీసుకుని, సహాయ చర్యల నిమిత్తం రు. 810 కోట్ల రూపాయలను కేంద్రాన్ని కోరింది. అలాగే మరో 15 లక్షల టన్నుల బియ్యాన్ని అందచేయాలని కూడా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. 2001 ఖరీఫ్ నుండి కరువుపేర 'పనికి ఆహారం' పథకం క్రింద కేంద్రం నుండి రాష్ట్ర ప్రభుత్వం 31.5 లక్షల టన్నుల బియ్యం ఉచితంగా పొందింది. నూతన ఆర్థిక విధానాల అమలుతో ఈ కరువులు మరింత వేగంగా ముందుకు వస్తున్నాయి. కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లోపిస్తున్నదని ప్రముఖ మేధావులు, పరిశీలకులు ఆందోళనలు వెలిబుచ్చుతున్నారు. దేశంలో హరిత విప్లవ సారధిగా పనిచేసిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త డా॥స్వామినాధన్ మాటల్లో చెప్పాలంటే "ప్రభుత్వాలకు కరువు నివారణకు దీర్ఘకాలిక పథకాలంటూ లేవు. కరువు నెత్తిమీదకొచ్చినప్పుడు తాత్కాలిక చర్యలతోను, తక్షణ ఉపశమన చర్యలతోను కాలం గడిపి చేతులు దులుపుకుంటున్నారు". టెక్నాలజీ అత్యంతవేగంగా అభివృద్ధి పొందిన నేటి యుగంలో కరువులను నివారించడం ఏమంత కష్టసాధ్యమైన చర్యలుకాకపోయినప్పటికి, నేడు కోట్లాదిమంది కరువులకుగురై జీవితాలు చాలిస్తున్నారు. గ్రామీణ భారతదేశం ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నది. వ్యవసాయోత్పత్తులలో గతంలో సాధించిన ప్రగతిని కూడా నిలబెట్టుకోలేక పోతున్నాం.

వర్షాభావ పరిస్థితులకు లోనైన వ్యవసాయ రంగం నేడు ప్రభుత్వ విధానాల వలన సంక్షోభంవైపు ప్రయాణిస్తున్నది. గ్రామాలనుండి పట్టణాలకు వలసలు పెరిగాయి. కొన్ని పట్టణాలలో వలసల ఒత్తిడి పెరిగి అక్కడ పనులు దొరకక, తిరిగి గ్రామాలకు వెళ్ళలేక ఆందోళనకు గురైన



ప్రజలు కోట్లలోనున్నారు. కరువున్నట్టు ప్రభుత్వం ప్రకటించినా ప్రభుత్వం బకాయివసూళ్ళకు, విద్యుత్ బిల్లుల చెల్లింపులకు చేస్తున్న నిర్బంధం వలన ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. విద్యుత్ అధికారులు నిర్బంధ వసూళ్ళ వలన వరంగల్ జిల్లా బచ్చన్నపేట మండలం మన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన రాములు గత నెల 26న ఆత్మహత్య చేసుకున్నాడు. అతను రెండెకరాల రైతు - 2002 సంవత్సరం జనవరి నుండి ఆగస్టు 12 నాటికి 98 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని పత్రికలు తెలిపాయి - పత్రికల దృష్టికిరాకుండా జరిగిన రైతులు, ఇతర వర్గాల ప్రజల ఆత్మహత్యలు మరెన్నో ఉన్నాయి. గత దశాబ్దకాలంలో వచ్చిన ఈ కరువులు ఈ విధంగా ఉన్నాయి.

కరువు నిబంధనలు

కరువు మండలాలుగా ప్రకటించడంలోనే ఆ శాస్త్రీయత ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 1950 కాలం నాటి వర్షపు కొలతల ప్రాతిపదికగా వర్షపాతాన్ని లెక్కించి, సాధారణ వర్షపాతంకన్నా 20 శాతం తక్కువ వర్షంపడిన మండలాలను కరువు మండలాలుగా ప్రకటిస్తున్నారు. 1950లో కరువు గుర్తింపుకు కేంద్రం రూపొందించిన మార్గదర్శకాలకు 1981లో కొన్ని సవరణలు చేశారు. తిరిగి 1997లో రాష్ట్ర మంత్రివర్గం ఎ.వి.ఎస్.రెడ్డి సూచించిన సవరణలను శాసనసభలో పెట్టి ఆమోదించింది. దాని ప్రకారం రాష్ట్రాని రెండు జోనులుగా విభజించారు. (1) సంవత్సరంగా 750 మి.మీటర్లలోపు వర్షపాతం పడింది. (2) 750 మి.మీ. పైన వర్షం పడింది - ఈ విభజన ప్రకారం విత్తనం వేసిన మొదటి 20 రోజులు సాధారణ వర్షపాతం కన్న 50 శాతం తక్కువ పడితే డ్రైస్పెల్‌గా గుర్తిస్తారు. వర్షపు రోజు అనగా 2.5 మి.మీటర్ల వర్షం పడాలి. రెండువర్షపురోజులకుమధ్య 28 రోజుల వర్షంరాక పోతే

సంవత్సరం	కరువు ప్రకటిత మండలాలు	కేటాయింపులు (రూ.కోట్లలో)
1991-92	220	30
1992-93	176	36
1993-94	279	62.50
1994-95	383	64.50
1995-98	920	140
1999-2000	688	29.23
2001-02	921	30
2002-03	836	159
	(కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటన)	

'తేలికపాటి కరువు' గాను, అదే వర్షాభావ పరిస్థితి 42 రోజులవరకు ఉంటే "మధ్యస్తకరువు"గాను, 43 రోజులు వర్షాభావ పరిస్థితి ఉంటే "తీవ్రకరువు"గా గుర్తించాలి - ఈకరువు నిబంధనలను కూడా ప్రభుత్వం పాటించినట్లు లేదు. (పట్టిక చూడండి)

మహబూబ్‌నగర్‌లో జూన్ 1నుండి జూలై 24 వరకు సాధారణ వర్షపాతం కన్నా 40 శాతం తక్కువ పడింది. కాని ఆగస్టు 1-8 తేదీల మధ్య సాధారణ వర్షపాతం కన్నా అదనంగా 37 శాతం పడింది. కాని వేసిన వంటలు అప్పటికే ఎండిపోయాయి. కాని నేటి (8ఆగస్టు)కి లెక్కలువేస్తే మహబూబ్‌నగర్‌లో సాధారణ వర్షపాతంకన్నా 20శాతం మాత్రమే లోటుగా ఉంది. రెండు మాసాలు వర్షాలులేక పంటలుపోయినా ఆగస్టు వర్షాలవలన నష్టం పూడిందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. గత 9వారాలలో (జూన్1నుండి ఆగస్టు 8) రాష్ట్రంలో 37 శాతం మాత్రమే లోటు వర్షపాతంగా నమోదైంది. ఖరీఫ్ పంటలు 42 శాతం మాత్రమే వేసారు. దీనిని బట్టి ప్రస్తుత గణాంక విధానం అశాస్త్రీయమైనదని చెప్పవచ్చు. కరువు ప్రకటనానంతరం చేపట్టాల్సిన సహాయ చర్యలేమీ చేపట్టలేదు. ప్రధాని ప్రకటించి 12 సూత్రాల కరువు సహాయక చర్యల అమలు లేదు.

బెంగాల్ కరువు

ప్రస్తుత కరువు 1943-44లో వచ్చిన బెంగాల్ కరువును దృష్టికి తెస్తున్నదని నిపుణులు అంటున్నారు. నాడు దేశాన్ని ఆంగ్లేయులు పరిపాలిస్తున్నారు. వారు దేశ సంపదను దోచుకుపోతున్నరోజులు. నాటి కరువు గురించి రజనీ పామిదత్తు వివరణ చూడండి.

"ఈక్షామం మానవ కృతమైన క్షామం" బెంగాల్‌లో ధాన్యం కొరత. ఆ కొరతను అధిగమించటానికి దిగుమతి, న్యాయమైన పంపిణీద్వారా ఏర్పాటుచేసి అందరికీ ఆహారం ఇవ్వవచ్చు - కాని బెంగాల్ జనాభాలో మూడవ భాగం కరువుకు బలైంది. ఉన్న ధాన్యం నిలవంతా పెద్ద →

శుభాకాంక్షలతో...

ప్రగతిపథంలో కంచికచర్ల గ్రామ పంచాయతి

కంచికచర్ల మండలం,
కృష్ణాజిల్లా.

మంగినేని ప్రభావతి 1వ వార్డు

మంగినేని ప్రభావతి
1వ వార్డు

గొర్రెపాటి రాజారావు ఉపసర్పంచ్, 2వ వార్డు

గొర్రెపాటి రాజారావు
ఉపసర్పంచ్, 2వ వార్డు

మాడుగుల పద్మావతి
3వ వార్డు

శేషం ముత్తయ్య
4వ వార్డు

నీలా తులశమ్మ 5వ వార్డు

నీలా తులశమ్మ
5వ వార్డు

దొడ్డా మృత్యుంజయప్రసాద్
6వ వార్డు



శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు
యం.ఎల్.ఎ., నందిగామ



స్వర్గీయ దేవినేని వెంకటరమణ
మాజీ మంత్రివర్యులు



శ్రీమతి గద్దే సరస్వతి
సర్పంచ్

అభివృద్ధి చేసిన కార్యక్రమములు :

- ★ రూ. 20 లక్షలతో అంతర్గత రోడ్లకు గ్రావెల్, మండలనిధులు 10 లక్షలతో 3 సిమెంట్ రోడ్ల నిర్మాణం
- ★ రూ. 1.5 లక్షలతో డ్రైనేజీ అభివృద్ధి,
- ★ రూ. 6లక్షలతో పనికి ఆహారపథకములో గ్రామములో పక్కారోడ్లు

శ్రీ కోట నాగేశ్వరరావు
గ్రామకార్యదర్శి

భవిష్యత్తులో

- ★ పంచాయతి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం రూ. 10 లక్షలతో ప్రతిపాదనలు పంపడమైనది.
- ★ శివాలయం వీధి, పెద్దబజారు, వసంతనగర్‌లలో సిమెంట్ రోడ్లకు ప్రతిపాదనలు
- ★ మంచినీటి పైపులైన్లు పునరుద్ధరణకు 3 కోట్లకు ప్రతిపాదనలు పంపాము

మరసకట్ల నిరమ్మ
18వ వార్డు

దొడ్డా దాను
17వ వార్డు

కుర్రా చినవీరభద్రరావు 16వ వార్డు

కుర్రా చినవీరభద్రరావు
16వ వార్డు

బత్తుల విజయలక్ష్మి
15వ వార్డు

ఒంటిపులి వెంకటేశ్వరరావు 14వ వార్డు

ఒంటిపులి వెంకటేశ్వరరావు
14వ వార్డు

కె. పెద ఆదినారాయణ 13వ వార్డు

కె. పెద ఆదినారాయణ
13వ వార్డు

మురుమూరి పాండురంగారావు 7వ వార్డు

మురుమూరి పాండురంగారావు
7వ వార్డు

దేవిరెడ్డి శివరాధాకుమారి
8వ వార్డు

నన్నపనేని లక్ష్మీనారాయణ 9వ వార్డు

నన్నపనేని లక్ష్మీనారాయణ
9వ వార్డు

నాయని నాగమణి 10వ వార్డు

నాయని నాగమణి
10వ వార్డు



వేమా వెంకటరావు
11వ వార్డు

దాసరి రామారావు
12వ వార్డు

15

జమిందారులు, వ్యాపారస్తులు దాచారు – లంచాలకు మరిగిన నిరంకుశ ఉద్యోగులు, ఆ నిల్వలను వారి నుండి బలవంతంగా లాగడం మాని, ధరలు పెంచేందుకు తోడ్పడ్డారు – తద్వారా కోట్ల ప్రజల జీవితాలతో చెలగాటమాడారు. కలకత్తాలో 1942 జనవరిలో మణుగు బియ్యం 1 కిలో రు.6 ఉండగా, 1942 నవంబరుకు పదకొండు రూపాయలకు పెరిగింది. 1943 ఫిబ్రవరి, ఏప్రిల్ నెలలో రు.24లకు, మేలో రు.30, జులైలో రు.35, ఆగస్టులో రు.38లు, అక్టోబర్‌లో 40కి పెరిగిపోయింది. గ్రామ ప్రాంతాలలో మణుగు బియ్యం ధర రు.50 నుండి రు.100 వరకు పెరిగింది. క్షామపు రోజుల్లో అపరిమితంగా బియ్యం దొరికేవి, కాని మణుగు ధర రు.100లకు పెరిగింది. (మణుగు = 40 శేర్లు) ఇందుమూలంగా పెద్ద, పెద్ద షావుకార్లు దొంగవర్తకంతో ఈ క్షామపు రోజుల్లో రు.150 కోట్ల లాభం సంపాదించారు–

మొట్ట మొదట క్షామ పిశాచికి బలైన వారు 5 ఎకరాల కన్నా తక్కువ పొలం గల నాటికి 75 శాతం గల రైతు కుటుంబాలు. 1943 నాటికి 75 శాతం కుటుంబాలకు బియ్యం నిల్వలు లేవు – నిరుపేద రైతులను దిగమ్రింగి తర్వాత మధ్యతరగతి వారిని దెబ్బ తీసింది. క్షామ ఫలితంగా రైతులు మరింత పేదవారయ్యారు – భూమి పెద్ద భూస్వాముల క్రింద వడ్డీ వ్యాపారస్తుల క్రింద కేంద్రీకృతమైంది"

రైతులపై మూడు రకాల భారాలు మోపారు. ఇంత కరువులోను తమ భాగం లాక్కోవడానికి ఆయా శక్తులు కృషి చేశాయి. ప్రభుత్వ భూమిపన్ను, ఇతర పన్నులు రైతుపై పడ్డాయి. రెండవది రైతు కొనుక్కొనే ఆ కాస్తాకి సరుకులపై పరోక్ష పన్నులు పెంచారు. – ప్రభుత్వ పన్ను కాక మూడవది భూస్వామికివ్వవలసిన గుత్తా ఒకటి పడింది" ఒక్క బెంగాల్‌లోనే క్షామం వలన 35 లక్షల మంది చనిపోయినట్లు ప్రొఫెసర్ కె.పి. చటోపాధ్యాయ విచారణ ప్రకారం తేలింది. ప్రభుత్వం నియమించిన క్షామ విచారణ కమిటి 15 లక్షలుగా తేల్చింది. నాటి ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీరు జి.ఆడమ్స్, విలియమ్స్"ఇలా నీటి వనరులు క్షీణింప చేయడం పాతకాలంలోనే కాక ఇంతవరకు కూడా సాగుతూనే ఉంది. 1930లోనే ఒక ప్రభుత్వ నివేదిక మాటల్లో భూమి సేద్యం చేయక బీడుపడ్డుంది కేవలం క్రూరమృగాలు ఉండవలసిన అడవులుగా మారుతున్నాయి"

పై అనుభవం పరిశీలిస్తే నేడు తిరిగి అవే పరిస్థితులు ద్యోతకమవుతున్నాయి – కేంద్ర ప్రభుత్వ ఆహార గిడ్డంగులలో 4.60 కోట్ల ఆహార ధాన్య నిల్వలు పేరుకున్నాయి. కాని గ్రామీణ ప్రాంతంలో పేదలు పస్తులుంటున్నారు. నేడు దేశంలో 40 కోట్ల మంది పస్తులతో జీవితాలు సాగిస్తున్నారు. అర్ధాకలి కాక పస్తులతో మరణించిన ఘటనలు అనేకం. ప్రపంచబ్యాంకు విధానాలు, బహుళ జాతి సంస్థల ప్రవేశంతో, వారి లాభాల కొరకు గత చరిత్ర పునరావృతం అవుతున్నది – ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారం భరించలేనంతగా పెరిగింది. 1997లో నీటి తీరువా 3 కోట్లు పెంచారు. వ్యవసాయ ఉపకరణాలు, విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, విద్యుత్ ఛార్జీలు, ఇనుము, సిమెంటు వగైరాలు 1995 నుండి 4 నుండి 5 రెట్లు పెంచారు – ప్రత్యక్ష-పరోక్ష పన్నుల భారం మోయలేనంత పెరిగింది – నిత్యావసర సరుకుల ధరలు పెంచారు. చీకటి వ్యాపారం బాగా పెరిగింది. కోస్తా జిల్లాలలో కౌలు దోపిడీ హెచ్చుగా ఉంది. ఎకరాల భూమిలో 30 బస్తాల దిగుబడి వస్తే, ఆ భూమి కౌలు రేటు 28 బస్తాలుంది – కౌలు రైతుకు మిగిలేది రుణమే.

నీటి వనరులు :

అన్నింటికన్నా ముఖ్యమైనది, ప్రధానమైనది, కరువు నివారణకు శాశ్వతంగా

తేదీ నుండి	తేదీ వరకు	లోటు వర్షపాతం (శాతంలో)
3-7-02	10-7-02	94
11-7-02	17-7-02	75
18-7-02	24-7-02	58
25-7-02	31-7-02	52
1-8-02	7-8-02	35
1-6-02	7-8-02	-37
	(మొత్తం వర్షాకాలం)	

ఉపకరించే సాగునీటి సమస్య పరిష్కారం కావడం లేదు – ప్రపంచ బాంకు అధినేతలు రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి వైముఖ్యత తెలియజేశారు – వారిని ప్రసన్నం చేసుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ, మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణానికి స్వస్తి పలికింది. ప్రస్తుత కరువులో కూడా 2002 జూన్ నెలలో గోదావరికి వచ్చిన వరదల వలన 400 టిఎమ్‌సిల నీరు వృధాగా సముద్రం పాలైంది. నిర్మాణం పూర్తయిన ప్రాజెక్టుల నీటి వినియోగంలో అనుసరిస్తున్న విధానం వలన కృష్ణానదీ నీటిలో 100 టిఎమ్‌సిల వరకు వృధాగా సముద్రంలో కలిసాయి. ఏటా గోదావరి వలన రు.2000 కోట్ల పంటలు నష్టపోతున్నాయి.

రాష్ట్రంలోని గోదావరి, కృష్ణా, పెన్నా వంటి 37 చిన్న నదుల ద్వారా లభ్యమగు నీరును ప్రాజెక్టుల ద్వారా వినియోగంలోకి తీసుకురాగలిగితే నేడు సాగులోనున్న 2.70 కోట్ల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పించవచ్చు. రాష్ట్రంలో వర్షపు నీటిద్వారా ఏటా 8631 టిఎంసిల నీరు లభ్యమగుతున్నదని ప్రభుత్వం చెబుతున్నది. అందులో 41 శాతం ఆవిరికాగా 40 శాతం మాత్రం భూమిపై కొట్టుకుపోతున్నది. 9 శాతం భూమిలోకి ఇంకుతున్నది. మిగిలిన పదిశాతం భూమిలో తేమగా ఉంటుంది. ఆ విధంగా 40 శాతం భూమిపై కొట్టుకుపోయే నీరు నదుల్లోకి, చెరువుల్లోకి చేరుతుంది. ఆ నీరు 3452 టిఎంసిలుగా గుర్తించారు. రాష్ట్ర వాటాగా నీటి పంపిణీపై వేసిన ట్రిబ్యునల్స్ 75 శాతం నిశ్చిత జలాధారాలుగా 2746 టిఎంసిలు వినియోగించుకోవచ్చని తీర్పిచ్చాయి. నేటికీ మనరాష్ట్రం 1800 టిఎంసిల నీటినే వినియోగించుకుంటున్నది. మిగిలిన మన హక్కు కలిగిన నీటిని వినియోగంలోకి తేగలిగితే కరువులు రాష్ట్రం దరిదాపుకు రావు. ఆ నీరంతా వరదల రూపంలో వెళ్ళి అత్యధిక నష్టం కలిగిస్తున్నది.

ఆ నీటిని దుర్వినియోగం చేస్తే అటు వరదల నష్టం నివారించడమే కాక, ఇటు కరువు నష్టాన్ని రాకుండా చేయవచ్చు – ఇంతకాలం నమ్మకంగా పండిన కృష్ణా డెల్టా కూడా కరువులకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. నాగార్జునసాగర్ నీటిని హైడల్ ఉత్పత్తికి వాడడం వలన ఎండాకాలం ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజికి వస్తున్నది –జూన్, జులై నెలలు వర్షాలు లేక సాగర్ కింద గల గుంటూరు, నల్గొండ, ప్రకాశం, ఖమ్మం, కృష్ణా జిల్లాలే కాక, ప్రకాశం బారేజి క్రిందకల కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల భూములకు సకాలంలో నీటిని అందించలేని పరిస్థితి ఏర్పడింది – ఆలస్యంగా నాటు వేస్తే ఎకరా దిగుబడి 5 నుండి 10 బస్తాలు తగ్గడమే కాక ధాన్యం ధర కూడా క్వింటాలు రు.50 నుండి 80 వరకు తగ్గి కొనుగోలు చేస్తున్నారు. ఈ విధంగా వందల కోట్ల నష్టం వాటిల్లుతున్నది.

కరువు నష్టం అంచనా :

కరువు నష్టం అంచనా వేయడంలో ప్రభుత్వం శాస్త్రీయతను పాటించడం లేదు. పంటలు వేసి నష్టపోయిన పెట్టుబడి మాత్రమే సేకరిస్తున్నారు – ఆ విధంగా 1997-98లో రు.2562కోట్లు, 1999-2000లో రు.2566 కోట్లు, 2001-02లో రు.2246 కోట్ల నష్టం జరిగినట్లు ప్రకటించారు.

వాస్తవానికి ఈ సంవత్సరం ఒక్క వేరుశనగ పంట లెక్కవేస్తే పంటవేయని 25 లక్షల ఎకరాలలో రావాల్సిన ఆదాయం ఎకరాకు రు.4000 అంచనా వేసినా రు.1000 కోట్ల నష్టం వాటింది. అలాగే వేసిన వేరుశనగ 12.50 లక్షల ఎకరాలలో పెట్టిన పెట్టుబడి ఎకరాకు రెండువేలు, రావాల్సిన ఆదాయం ఎకరాలకు రు.4000 కలిపి మొత్తం ఎకరాలకు నష్టం రు.6000గా లెక్కవేస్తే మొత్తం 750 కోట్లు నష్టం. ఈ విధంగా వేరుశనగ పంట నష్టం మొత్తం రు.1750 కోట్లు. ఆ పద్ధతిన అన్ని పంటలకు లెక్క వేయాలి. ఆ విధంగా ఏటా వేల కోట్ల నష్టం కలుగుతున్నది. అమెరికాలో పంట వేయకున్నా ఆ భూమిపై రైతుకు వచ్చే పూర్తి ఆదాయాన్ని ప్రభుత్వం చెల్లిస్తున్నది. కాని ఇక్కడ జరిగిన నష్టాన్ని కూడా సరిగా అంచనా వేయడం లేదు. కరువు ప్రాంతాలలో భూములు వదులుకొని వెళ్ళిపోయే పరిస్థితి ఏర్పడింది – మెట్ట ప్రాంతాలలోను, సాగునీటి సౌకర్యం లేని వెనుకబడిన ప్రాంతాలలో రైతులు, వ్యవసాయ కార్మికులు, ఈ రంగంతో సంబంధం గల ఉపవృత్తుల వారు ఉపాధి కోల్పోయి నానా అవస్థలు పడుతున్నారు. వ్యవసాయ

→

కరువు మండలాలు

జిల్లా	మొత్తం మండలాలు	ప్రకటించిన కరువు మండలాల సంఖ్య
శ్రీకాకుళం	38	10
విజయనగరం	34	13
విశాఖపట్టణం	43	31
తూర్పుగోదావరి	59	20
పశ్చిమగోదావరి	46	17
కృష్ణా	50	50
గుంటూరు	57	52
ప్రకాశం	56	52
నెల్లూరు	46	45
చిత్తూరు	66	37
కడప	51	43
అనంతపురం	63	26
కర్నూలు	54	35
మహబూబ్‌నగర్	64	55
రంగారెడ్డి	37	35
హైదరాబాద్	16	-
మెదక్	45	44
నిజామాబాద్	36	36
ఆదిలాబాద్	52	30
కరీంనగర్	57	24
వరంగల్	51	51
ఖమ్మం	46	45
నల్గొండ	59	55
మొత్తం	1125	836

కార్మికులు కరువు వలన కోట్లాది పని దినాలు కోల్పోతున్నారు. వస్తున్న కరువులు మన అవసరాల గురించి హెచ్చరికలు చేస్తున్నా పాలకులు మాత్రం జాగ్రత్తగా సమస్యను పక్కదారి పట్టిస్తున్నారు. నిరుపయోగమైన పథకాలకి వేలకోట్ల వ్యయం చేస్తున్నారు. నీరు-మీరు, వాటర్ షెడ్స్, ఇంకుడుగుంతల కింద గత రెండు సంవత్సరాలుగా రు.1500 కోట్ల వ్యయం జరిగింది. ఫలితం 10 శాతం కూడా లేదు. తెలంగాణా, రాయలసీమ జిల్లాలలో ప్రారంభించిన ప్రాజెక్టులు ఎక్కడివక్కడే ఉన్నాయి - చివరకు బావుల ద్వారా వ్యవసాయం చేద్దామన్నా విద్యుత్ సరఫరా లేదు. స్వాతంత్ర్యం తరువాత ఇరిగేషన్ వనరులకై ప్రభుత్వం తెచ్చిన దానితో సమానంగా రైతులు స్వంత డబ్బు వెచ్చించి 25 లక్షల ఎకరాలకు బావుల కింద ఇరిగేషన్ సౌకర్యం కల్పించుకున్నారు. కాని వాటికి విద్యుత్ సరఫరా కాలేదు. బొగ్గు గనుల వద్ద థర్మల్ పవర్ స్టేషన్ల నిర్మాణానికి గల అవకాశాలను నిర్లక్ష్యం చేస్తూ, ప్రాజెక్టుల నీరు వృధా అయ్యేలాగా హైడల్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇస్తున్నారు. నేడు రాష్ట్రం 42 వేల కోట్ల రుణంలో కూరుకుపోయింది. అయినా పాలకులు ఉత్పత్తి రంగాన్ని నిర్లక్ష్యం చేసి అనుత్పాదక రంగంపై పెట్టుబడులు గుమ్మరిస్తున్నారు. శాశ్వత కరువులకు స్వాగతం పలుకుతున్నారు.

కనీసం కరువు సహాయ చర్యలను పరిశీలిస్తే కేంద్రం నుండి 'పనికి ఆహారం' పథకం కింద ఇంతవరకు 31.5 లక్షల టన్నుల బియ్యం ఉచితంగా వచ్చినప్పటికి వ్యవసాయ కార్మికులకు పని కల్పించలేకపోతున్నారు. 135 కోట్ల పని దినాలు కల్పించాలి - 'పనికి ఆహార పథకం' 'పాలకుల ఆహారం' పథకంగా మారింది - ఇప్పటికీ ప్రభుత్వ బాకీలు , విద్యుత్ బాకీలు నిర్బంధ వసూళ్ళు చేస్తూనే ఉన్నారు. పంట నష్ట పోయిన వారికి ఎలాంటి పరిహారం ఇవ్వలేదు. కనీసం విద్యార్థుల ఫీజులు కూడా రద్దు చేయలేదు. మంచినీటి సరఫరాకు రు.25 కోట్లు కేటాయించారు. అయినా ఒక్కో జిల్లాకు అన్ని సహాయ కార్యక్రమాల కింద రు.1 కోటి చొప్పున విడుదల చేశారు. కరువు ప్రకటన వెలువడగానే ప్రతి జిల్లాకు ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని నియమించి అతని ద్వారా సహాయ చర్యలు ప్రారంభించాలి. వ్యవసాయ కంటింజెన్సీ పథకం లేదా తక్కువ కాలంలో పంటలు పండే విత్తనాలు మండల స్థాయిలో అందుబాటులో పెట్టాలి - కోట్లాది ఎకరాల భూమి బీళ్ళుగా మారింది - ప్రస్తుత కరువు పాలకులసృష్టి తప్ప వేరుగాదు - ఉన్న వనరులను సద్వినియోగం చేయడం ద్వారా శాశ్వత కరువు నివారణ చేయవచ్చు - ఆహార నిల్వలను పంపిణీ సక్రమంగా చేసి కరువు రక్కసి నుండి ప్రజలను రక్షించవచ్చు. ఇందుకు పాలకులకు చిత్తశుద్ధి అవసరం. కానీ ప్రభుత్వం ఆ వైపు కృషి చేయకపోవడానికి గల కారణాలను పరిశీలించాలి. ప్రపంచబ్యాంకు ఆదేశాల మేరకు రాష్ట్రంలో వ్యవసాయం కార్పోరేటీకరణ చేయాలి. ప్రస్తుత కరువుల వలన పేద రైతాంగం భూములు కోల్పోతారు.. భూకేంద్రీకరణ చేసి బహుళజాతి సంస్థలకు లాభాలు సంపాదించి పెట్టి వ్యవసాయాధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి వారికి లాభాలు కట్టబెట్టే విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నది. కరువుల నివారణకు శాశ్వత చర్యలేవీ చేపట్టడం లేదు. నూతన ఆర్థిక విధానాలు, సంస్కరణలు మరిన్ని కరువులు సృష్టించే దిశగా సాగుతున్నాయి. అందుకే కరువు ప్రభుత్వాల సృష్టి తప్ప ప్రకృతి వైపరీత్యం కాదు. కరువు నివారణ కున్న వనరులను సద్వినియోగం చేస్తే వాటిని రాకుండా నివారించవచ్చు. అందుకు తగిన చిత్తశుద్ధి కావాలి.

❖

మహాత్ముడు మళ్ళీ పుడితే..



నిశ్శబ్దాన్ని భగ్నం చేసిన నా
నవ్వు
అమ్మని సంతోషపెట్టిన బోసి
నవ్వు
నాన్న కోటేరుకెదురొచ్చిన
అమ్మనవ్వు
తెలియని తనంలోనే
నా సొంతం చేస్కొన్న
నా నవ్వు, ఇప్పుడు
లాఫింగ్ క్లబ్బులో
ప్లాస్టిక్ ఎపెదాలెట్టుకొని
సంబర పడ్తుంటే, కడుపులో
దేవినట్లాయె
ఒరే ఓటేసూ...
పొర్లి పొర్లి ఎడ్వాడాన్కి
పేషెంట్ కావాల్నట్రా
వాడికీ,
సరిహద్దు రేఖమీద
శవపేటికల మీదున్నంత ప్రేమ
ఈ దేశం మీద
నా దేహం మీద లేనందుకే
నా ఈ దుఃఖమంతా
నీ సాచ్చిగా చెప్తున్నా
మారేసూ...
మస్జిగాని నవ్వొకటి
నట్టింటొకొచ్చి
మురిపిస్తుంటే
నోటమాట లేదు
కంటిచూపు లేదాయె
కుర్సీయే పరాయిదైనప్పుడు
కూర్చున్నోడు మాత్రం,
స్వదేశీయుడెట్లవుతాడు!!!
గుజరాత్ దేహం మీది గాయం
పక్కన నవ్వుతుంది
'హేరామ్'
నీ పిచ్చిగానీ
'మహాత్ముడు మళ్ళీ పుడ్తే' మాత్రం
దేశభక్తుల్ని చూసి
వెంటనే సచ్చిపోడూ!!?

- సైదులు ఐనాల

With Best Compliments...

GAS AND GENERAL TRADERS

L P G D I S T R I B U T O R

3rd Line, Brodipet, GUNTUR - 522 002

Grams : "**SELWELL**"

Telephone : 0863-231185, 235343.

Fax : 230769

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

అభివృద్ధిపథంలో

వేటపాలెం గ్రామపంచాయతి

వేటపాలెం మండలం, ప్రకాశంజిల్లా.

సయ్యద్ షమీమ్
సర్పంచ్

మాజేటి పాండురంగారావు
ఉపసర్పంచ్

ఎల్. సాంబశివరావు
పంచాయతి సెక్రటరీ

గ్రామపంచాయతి పాలకవర్గసభ్యులు

శ్రీమతి ముంగర రమాదేవి, షేక్ ఖాశిబుడా, షేక్ ఖాదిర్‌బాషా, శ్రీమతి నాసిక్ శివాలక్ష్మి, యర్రవరపు సాంబయ్య, భోగిరెడ్డి సుబ్బారెడ్డి, కొర్నెపాటి శరభయ్య, రొండా పేరిరెడ్డి, జాగాబత్తుని శ్రీనివాసులు, దేవరకొండ శాంతయ్య, కర్పూరపు ప్రసాద్, శ్రీమతి తేళ్ళ ఎమిలమ్మ, శ్రీమతి షేక్ దిల్‌షాద్, శ్రీమతి షేక్ కరిమూన్, మున్నంగి అరుణ్‌కుమార్

గ్రామపంచాయతిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు :

1. వేటపాలెం గ్రామప్రజల మంచినీటి కొరకు రు.1కోటితో పైలట్‌ప్రాజెక్టు కార్యరూపంలోవుంది,
2. గ్రామపంచాయతిలోని షాపింగ్‌కాంప్లెక్స్‌కు అదనంగా రూములు నిర్మాణం రు.1.25లక్షలు
3. చేపలు, మాంసం మార్కెట్‌నందు రు.1.లక్షతో షెడ్డునిర్మాణము
4. గ్రామములో రు.2.లక్షలతో కొత్తగా రోడ్లు నిర్మాణము
5. జన్మభూమి నిధులతో కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపమునుండి సెంటర్ వరకు సిమెంట్ సైడు కాలువ నిర్మాణము అమలులో వున్నది.

గ్రామపంచాయతి సిబ్బంది

సిహెచ్. సత్యనారాయణ, జూ॥ అసిస్టెంట్
వి. రామారావు శానిటరీ ఇన్‌స్పెక్టర్
ఆర్. సుబ్బారావు అటెండర్
టి. కోటేశ్వరరావు బిల్లు కలెక్టర్
కె. చెంచయ్య బిల్లు కలెక్టర్

అమెరికా ప్రాపకానికై పాట్లు, అలీన విధానానికి తూట్లు

జాతీయ ప్రయోజనాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వ విదేశాంగ విధానం

ఎస్. వెంకట్రావు

ఏ దేశ విదేశాంగ విధానమైనా దాని ఆంతరంగిక విధానానికి అనుగుణంగానే ఉంటుంది. స్వాతంత్ర్యానంతరం మన విదేశాంగ విధానం నిలకడగా ఏనాడూ లేదు. పాలకవర్గాల ప్రయోజనాలకనుగుణంగా అది సామ్రాజ్యవాదులకు ఒక్కోసారి అనుకూలంగానూ, ఒక్కోసారి ప్రతికూలంగానూ ఉంటూ వచ్చింది. మన ప్రభుత్వాలు పశ్చిమ దేశాలతో కొన్ని సార్లు దోస్తీకి వెంపర్లాడితే మరికొన్ని సార్లు ఆ దేశాల విధానాలకు వ్యతిరేకంగా ఇతర వర్ధమాన దేశాలతో కలిసి పోరాడాయి. సామ్రాజ్యవాదులతో దోస్తీ, రాజీ అనే పాలకుల ద్వంద్వ స్వభావం మన విదేశాంగ విధాన చరిత్రలో అడుగడుగునా కనిపిస్తుంది. స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో పాలకులు బ్రిటిష్ సామ్రాజ్యవాదులను సంతృప్తి పరిచే పిరికి విధానాన్ని అనుసరించారు. తరువాత ప్రపంచం సామ్రాజ్యవాద, సోషలిస్టు శిబిరాల మధ్య నిలువునా చీలివున్న పరిస్థితుల్లో భారత పాలకుల విధానంలో కూడా కొత్త ఒరవడి ఆరంభమయ్యింది. సామ్రాజ్యవాద కూటమితో నిమిత్తం లేకుండా సాగిపోయే అవకాశాలు ఏర్పడ్డంతో 1950 దశకం ఆరంభం నుండి భారత ప్రభుత్వం సైనిక కూటములకు వ్యతిరేకంగా, శాంతికి అనుకూలంగా, వలస దేశాల ప్రజల జాతీయ విముక్తి పోరాటాలకు మద్దతిచ్చే విదేశాంగ విధానాన్ని అంటే అలీన విధానాన్ని అనుసరించింది. భారత దేశమే కాదు ప్రపంచంలో నూతనంగా విముక్తి పొందిన అనేక దేశాలు ఇదే విధానాన్ని అనుసరించాయి. 1962లో చైనాతో యుద్ధం సందర్భంగా మినహా 90వ దశకం వరకు భారత ప్రభుత్వం ఈ విధానాన్నే అనుసరిస్తూ వచ్చింది. 1990 నుండి మళ్లీ మన విదేశాంగ విధానం సామ్రాజ్యవాదులతో రాజీపడే మార్గం పట్టింది. పివి నరసంహారావు ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఈ రాజీ విధానం ఇప్పుడు వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో సామ్రాజ్యవాదుల ముందు ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదుల ముందు సాగిలపడే వరకు వెళ్లింది.

యశ్వంత్ సిన్హా

ఏ విదేశాంగ విధానమైనా జాతీయ ప్రయోజనాలను నెరవేర్చుతోందా లేదా అన్న దాన్ని బట్టి అది సరైనదో కాదో నిర్ణయిస్తాం. అంతర్జాతీయ సంబంధాల్లో మన దేశ ప్రయోజనాలు ఎప్పుడు నెరవేరుతాయి? మొదటిది, ఇరుగు పొరుగు దేశాలతో మనకు మంచి స్నేహ సంబంధాలున్నప్పుడు మన దేశానికి ఆ సంబంధాలే శ్రీరామరక్ష అవుతాయి. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు లేనప్పుడు మన రక్షణ వ్యయం తగ్గుతుంది. ఆ మేరకు మన విలువైన వనరులను రక్షణ రంగంనుండి విద్య, ఆరోగ్యం, అభివృద్ధివైపు మళ్లించ గలుగుతాం. ఈ రీత్యా చూసినప్పుడు మన విదేశాంగ విధానం ఇరుగుపొరుగు దేశాలతో సత్సంబంధాలు పెంపొందేట్లుండాలి. ఇక రెండవది, మన విదేశాంగ విధానం ఏకధృవ ప్రపంచానికి అంటే అమెరికా ఆధిపత్యానికి గండికొట్టేదిగా ఉండాలి. అప్పుడే మన జాతీయ స్వావలంబననూ, స్వాతంత్ర్యాన్ని నిలుపుకోవడం సాధ్యమవుతుంది. మన దేశంలో చిచ్చుపెట్టడానికి, దేశ సార్వభౌమాధికారాన్ని కాలరాయడానికి అమెరికా నేతృత్వంలోని సామ్రాజ్యవాదులు సాగించే కుట్రలను కూడా అప్పుడే ఎదుర్కోగలం. ఈ జాతీయ ప్రయోజనాన్ని అలీన విధానం ఎంతో చక్కగా నిర్వర్తిస్తుంది గనుకనే స్వాతంత్ర్యానంతరం మన పాలకులు అనేక అనుభవాల అనంతరం దాన్ని మన విదేశాంగ విధానంగా చేపట్టారు.

వర్ధమాన దేశాల్లో ఆర్థికంగానూ, సాంకేతికంగానూ పటిష్టమైన భారత దేశం అలీనోద్యమంలో భాగస్వామిగావడం ఇతర వర్ధమాన దేశాలకు కొండంత అండనిచ్చింది. అందువల్లనే అలీనోద్యమానికి అది నాయకత్వ స్థానంలో నిలవగలిగింది. ఈ విధానం అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ట పెంచడమే కాదు సామ్రాజ్యవాదుల జోక్యం దారీతనం నుండి దేశానికి రక్షణగా కూడా నిలిచింది. ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాల వృద్ధికి కూడా ఈ విధానం దోహదం చేసింది. ఆ విధంగా చూసినప్పుడు అలీన విధానం, ఇప్పుడు కొందరు చెబుతున్నట్లు కేవలం సామ్రాజ్యవాద వ్యతిరేక భావ సంబంధమైన విషయం మాత్రమే కాదు. అది మన జాతీయ ప్రయోజనాలకు రక్షణ దుర్గం.

కాని మన పాలకులు ఈ రక్షణ దుర్గాన్ని ధ్వంసం చేస్తున్నారు. నిజానికి భారత పాలక వర్గాలు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు ఒత్తిళ్లకు తలొగ్గి నూతన ఆర్థిక విధానాలకు శ్రీకారం చుట్టడంతోనే అలీన విధానానికి తిలోదకాలివ్వడం ప్రారంభించారు. 1991లో అధికారంలో ఉన్న పివి నరసింహారావు ప్రభుత్వం అమెరికా ముందు దాసోహం అనడం ఆరంభించింది. ఇరాక్‌పై అమెరికా దాడిని ఖండించకపోగా మన దేశంలో అమెరికా విమానాలు ఇంధనం నింపుకోడానికి అనుమతివ్వడం జరిగింది. క్యూబాపై అమెరికా ఆంక్షలను ఎదిరించలేకపోయింది సరికదా అమెరికా ఒత్తిడి మేరకు ఆ దేశంతో వాణిజ్య సహకారాన్ని తగ్గించింది. పివి నరసింహారావు హయామంతా అమెరికాను ఎదిరించలేకపోవడం అనే ధోరణి స్పష్టంగా కొనసాగింది. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ హయాంలో ఈ ధోరణిలో పెద్దగా మార్పు లేకపోయినా, ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలు ఏర్పాటు చేసుకోడానికి మాత్రం మంచి ప్రయత్నం జరిగింది. జ్యోతిబాసు నేతృత్వంలో జరిగిన రాయబారం బంగ్లాదేశ్‌తో నదీజలాల ఒప్పందానికి దారితీయగా ఆ దేశంతో →

బిజెపి నాయకత్వంలోని ఎన్డీఎ అధికారంలోకి వచ్చిన తరువాత మన విదేశాంగ విధానంలో తీవ్రమైన మార్పు వచ్చింది. ఈ మార్పు మంచికోసమైతే అందరూ సంతోషిద్దురు. కాని బిజెపి ప్రభుత్వం మన పురోగామి, అలీన విదేశాంగ విధానాన్ని పూర్తిగా వెనక్కు మళ్లించడం ప్రారంభించింది. ఎన్డీఎ ప్రభుత్వం పేరుకు ఎన్డీఎ అయినా ప్రధాన నిర్ణయాధికారం బిజెపిదే. బిజెపి అనేది ఈ దేశాన్ని మధ్యయుగాల మతతత్వ ఛాందస రాజ్యంగా మార్చడానికి కంకణం కట్టుకున్న ఆర్ఎస్ఎస్ యొక్క రాజకీయ విభాగం మినహా మరొకటి కాదు.

ఉద్రిక్తతలు చాలా వరకు తగ్గాయి. అంతకు ముందున్న సమస్యలు పక్కనబెట్టి నేపాల్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్‌తో కూడా మంచి సంబంధాలకు కృషి జరిగింది. ఫలితంగా ఈ దేశాలన్నిటితో సుహృద్భావ సంబంధాలేర్పడ్డాయి కూడా. వీటితో బాటు పాకిస్తాన్‌తో కూడా ఉద్రిక్తతలు తగ్గించుకుని సంబంధాల మెరుగుకు కృషి జరగడంతో దక్షిణాసియా దేశాల కూటమి - 'సార్క్' - పటిష్టతకు మంచి అవకాశాలేర్పడ్డాయి. అదే సమయంలో రాజీవ్‌గాంధీతో ప్రారంభమై పివితో ఊపందుకున్న భారత్-చైనా సంబంధాలను కూడా మరింత అభివృద్ధి పరిచేందుకు యుఎఫ్ ప్రభుత్వం మంచి కృషి చేసింది.

బిజెపి నాయకత్వంలోని ఎన్డీఎ అధికారంలోకి వచ్చిన తరువాత మన విదేశాంగ విధానంలో తీవ్రమైన మార్పు వచ్చింది. ఈ మార్పు మంచికోసమైతే అందరూ సంతోషిద్దురు. కాని బిజెపి ప్రభుత్వం మన పురోగామి, అలీన విదేశాంగ విధానాన్ని పూర్తిగా వెనక్కు మళ్లించడం ప్రారంభించింది. ఎన్డీఎ ప్రభుత్వం పేరుకు ఎన్డీఎ అయినా ప్రధాన నిర్ణయాధికారం బిజెపిదే. బిజెపి అనేది ఈ దేశాన్ని మధ్యయుగాల మతతత్వ ఛాందస రాజ్యంగా మార్చడానికి కంకణం కట్టుకున్న ఆర్‌ఎస్‌ఎస్ యొక్క రాజకీయ విభాగం మినహా మరొకటి కాదు. అందువల్ల ఎన్డీఎ ఆర్థిక, రాజకీయ విధానాలతోబాటు దాని విదేశాంగ విధానం కూడా ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతానికి బందీగా మారింది.


జస్వంత్‌సింగ్

ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహం ప్రకారం భారత దేశాన్ని హిందూ మత సిద్ధాంతంపై నడిచే ఆదిమ రాజ్యంగా మార్చాలంటే దేశ ప్రజలందరిలో మతతత్వం వ్యాపింపజేయాలి. దానికిగాను ఈ దేశంలోని మైనారిటీలపై ద్వేషాన్ని, మతతత్వంపై ఆధారపడ్డ హిందూ జాతీయతా వాదాన్ని రెచ్చగొట్టాలి. ఇది జరగాలంటే దేశంలోపల మైనారిటీ ప్రజలపై విద్వేషభావం రెచ్చగొడితే చాలదు. అంతర్జాతీయంగా ముస్లిం రాజ్యాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం ద్వారా మన దేశంలో తను సాధించదలచుకున్న లక్ష్యం సాధించ వచ్చు. ఇక హిందువుల్లో మత జాతీయ వాద దురహంకారం రెచ్చగొట్టాలంటే భారత దేశం గొప్ప దేశం అన్న భావం వారిలో కలుగజేయాలి. దేశాన్ని అణ్వస్త్ర రాజ్యంగా మార్చడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు. ఇక దేశంలోనూ, అంతర్జాతీయంగానూ కమ్యూనిజం, సోషలిజం భావాలకు వ్యతిరేకంగా ప్రజలను నిలపడం ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యాల్లో మరొక అంశం. దీనికిగాను అది దేశంలో కమ్యూనిస్టు పార్టీలకు, కమ్యూనిస్టు సిద్ధాంతానికి వ్యతిరేకంగా నిత్యం ప్రచారం చేస్తుంది. అంతర్జాతీయంగా సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం ద్వారా, మరో మాటలో చెప్పాలంటే భారత దేశాన్ని సోషలిస్టు వ్యతిరేక కూటమిలో భాగస్వామిని చేయడం ద్వారా అది ఈ లక్ష్యాన్ని నెరవేర్చుకోగలదు. అందుచేతనే బిజెపి, దాని పూర్వ అవతారమైన జనసంఘ్ మన అలీన విదేశాంగ విధానాన్ని నిత్యం వ్యతిరేకిస్తూ వచ్చాయి. ఆర్‌ఎస్‌ఎస్ యొక్క మతతత్వం, కమ్యూనిస్టు వ్యతిరేకత దాన్ని సామ్రాజ్యవాదానికి మిత్రునిగా మార్చింది. నిజానికి ఈ సామ్రాజ్యవాద అనుకూలత వల్లనే ఆర్‌ఎస్‌ఎస్ భారత స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనకపోగా ఆ పోరాటానికి అడుగడుగునా వెన్నుపోటు పొడుస్తూ వచ్చింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో అన్ని సందర్భాల్లోనూ లాలూచీ పడుతూ వచ్చింది. మొత్తంగా చూసినప్పుడు ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహంలోని నాలుగు అంశాలు- సామ్రాజ్యవాద అనుకూలత, ముస్లిం వ్యతిరేకత, అణ్వస్త్రాలు, కమ్యూనిస్టు వ్యతిరేకత. ఈ నాలుగు అంశాలూ ఎన్డీఎ విదేశాంగ విధానంలో మనకు అడుగడుగునా కనిపిస్తాయి. భారత దేశం ఇంతకాలం అనుసరిస్తూ వచ్చిన పురోగామి అలీన విదేశాంగ విధానంలో మూడు ముఖ్యమైన అంశాలున్నాయి. అవి సామ్రాజ్యవాద జోక్యానికి వ్యతిరేకత, సోషలిస్టు శిబిరంతో మైత్రి, ఇరుగుపొరుగు దేశాలతోనూ, వర్ధమాన దేశాలతోనూ స్నేహ సహకారం. ఆర్‌ఎస్‌ఎస్ విధానం ఈ మూడు అంశాలకు వ్యతిరేకమే. అందువల్లనే ఎన్డీఎ అధికారంలోకి రాగానే మన విదేశాంగ విధానాన్ని పూర్తిగా వెనకపట్టు పట్టించడం ప్రారంభించింది. వీటిలో ప్రధాన అంశాలను పరిశీలిద్దాం.

సామ్రాజ్యవాదులకు బంటుగా భారత దేశాన్ని మార్చే యత్నం

భారత దేశాన్ని దక్షిణాసియాలో అమెరికాకు ప్రాంతీయ బంటుగా మార్చడానికి ఈ నాలుగేళ్లుగా ఎన్డీఎ ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదు. భారత్‌కు అమెరికా సహజ మిత్రురాలని ప్రధాని వాజ్‌పేయి అధికారం చేపట్టిన కొద్దినాళ్లకే ప్రకటించారు. అమెరికా ఆధ్వర్యంలోని "ప్రజాస్వామిక వ్యవస్థల కూటమి"లో భారత్‌ను భాగస్వామిగా ఎన్డీఎ ప్రభుత్వం మార్చింది. అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ యుద్ధోన్మాదంతో ప్రారంభించిన "జాతీయ క్షిపణి రక్షణవ్యవస్థ" (ఎన్‌ఎండి)కు ప్రపంచంలో తొలిసారిగా బాహాటంగా మద్దతిచ్చింది వాజ్‌పేయి ప్రభుత్వమే. ఆఫ్ఘన్ యుద్ధంలో అమెరికా కోరక పోయినా దానికి భారత దేశంలో అన్ని రకాల సదుపాయాలు కల్పించడానికి ఈ ప్రభుత్వం అత్యుత్సాహంతో ముందుకు వచ్చింది. అయితే అమెరికా వాజ్‌పేయి ప్రభుత్వ సేవలను తిరస్కరించడం వేరేవిషయం అనుకోండి. అయినా అమెరికా యుద్ధ నౌకలు కావలసినప్పుడల్లా భారతీయ ఓడరేవుల్లో లంగరు వేస్తున్నాయి. అవి ఈ దేశ రహస్య సమాచారాన్ని సేకరిస్తున్నట్లు పత్రికల్లో వార్తలు వచ్చిన సంగతి విదితమే. అంతర్జాతీయంగా ఇప్పటివరకు అనేక జాతీయ విముక్తి పోరాటాలకు భారత్ మద్దతిస్తూ వచ్చింది. అయితే అమెరికా ఒత్తిడి మేరకు ఇప్పుడు వాటికి మద్దతు ఉపసంహరించడమో లేక ఉపేక్ష వహించడమో చేస్తోంది. సహరావి రిపబ్లిక్కుకు గుర్తింపును రద్దు చేసింది. పాలస్తీనా విమోచనా సంస్థకు గుర్తింపు కొనసాగిస్తున్నా ఇజ్రాయిల్‌తో దోస్తీ పెంచుకుంటోంది. పాలస్తీనా ప్రజలపై అమెరికా అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణాలను తగిన రీతిలో ఖండించకుండా మౌనం వహిస్తోంది. అంతేకాదు అమెరికాకు ఈ ప్రాంతంలో బంటుగా వ్యవహరించే క్రమంలో ఆ దేశంతో సైనికంగా కూడా మిలాఖత్ అయ్యేందుకు అనేక ఒప్పందాలు చేసుకుంది. సంయుక్త సైనిక విన్యాసాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. 1995లో ఈ మేరకు కుదిరిన ఒప్పందం ప్రకారం అమెరికాతో ఉమ్మడి శిక్షణ, సమాచార మార్పిడి కార్యక్రమాలను బలోపేతం చేస్తోంది. దేశ రక్షణకు అత్యంత ముఖ్యమైన మన గూఢచారులకు అమెరికాలో శిక్షణ నిస్తున్నారు. మరో వైపు విదేశాల్లో కుట్రలు కుయుక్తులకు పాల్పడే అమెరికా గూఢచారి సంస్థ ఫెడరల్ బ్యూరోకు భారత్‌లో కార్యాలయాలు తెరుచుకునేందుకు అనుమతి మంజూరు చేసింది. ఈ చర్యల వల్ల ఇప్పుడు భారత దేశ ఆర్థిక, పారిశ్రామిక రంగంమీదనే కాకుండా అత్యంత కీలకమైన భద్రతా వ్యవస్థమీదకూడా అమెరికా పట్టు సాధించే ప్రమాదం ఏర్పడింది.

అమెరికా మధ్యవర్తిత్వానికి ఆహ్వానం

భారత దేశానికి ఇక్కడ ఏ ఆపద వచ్చినా, ఇతర దేశాలతో ఏ సమస్య వచ్చినా, దేశంలో ఏ ఘటన జరిగినా వాజ్‌పేయి గారు అమెరికాకు ఉత్తరాలు రాయడం, వారికి విజ్ఞప్తులు చేయడం పరిపాటి అయింది. పోఖ్రాన్‌లో అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించగానే చైనాను దృష్టిలో ఉంచుకుని ఈ పరీక్షలు నిర్వహించామంటూ వాజ్‌పేయి అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్‌కు ఉత్తరం రాయడం, అమెరికా ఆ ఉత్తరాన్ని బయటకు లీక్ చేయడంతో చైనా ఆగ్రహం చెందడం మనకు తెలిసిందే. కార్గిల్ ఘర్షణ →

సందర్భంగా అమెరికా జోక్యానికి వాజ్‌పేయి ప్రభుత్వం పదే పదే విజ్ఞప్తి చేయడం ద్వారా భారత్, పాక్ వ్యవహారాల్లో అమెరికా మధ్యవర్తిత్వానికి వాజ్‌పేయి ప్రభుత్వం తెరతీసింది. అప్పటినుండి ప్రతి నెలా అమెరికా దాని తైనాతీ దేశమైన బ్రిటన్ నుండి ఎవరో ఒక నాయకుడు అటు పాకిస్తాన్, ఇటు భారత దేశం సందర్శిస్తూ భారత్, పాక్ సంబంధాల్లో కలుగ జేసుకుంటూనే ఉన్నారు. ఫలితంగా సిమ్లా ఒప్పందం ప్రకారం ఈ రెండు దేశాల మధ్య పరిష్కారం కావలసిన, రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైన కాశ్మీర్ సమస్య అంతర్జాతీయ సమస్యగా మారింది. ఇదే అదునుగా భావించి అమెరికా కాశ్మీర్‌ను స్వతంత్ర రాజ్యంగా మార్చాలన్న తన చిరకాల వాంఛను నెరవేర్చుకోడానికి పావులు కదపడం ప్రారంభించింది. నిత్యం కాశ్మీర్ సమస్యలో అమెరికా జోక్యం చేసుకోవడం, అన్ని రకాల అంతర్జాతీయ వేదికల మీద ఈ అంశాన్ని లేవనెత్తడం ఈ కుట్రలో భాగమే. అమెరికా నమ్మిన బంటు అయిన పాకిస్తాన్ ఈ విషయంలో అమెరికాకు అన్ని విధాలా సహకరిస్తుండగా పాకిస్తాన్‌ను అడ్డం పెట్టుకుని అమెరికా ఆడుతున్న నాటకాలకు వాజ్‌పేయి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. చివరికి కాశ్మీర్ అంతర్జాతీయ ఎజెండాలో ఉందని, కాశ్మీర్ ఎన్నికలకు అంతర్జాతీయ పరిశీలకులను ఆహ్వానించాలని అమెరికా విదేశాంగ మంత్రి కోలిన్ పావెల్ న్యూఢిల్లీ వచ్చి బహిరంగ ప్రకటన చేస్తే వాజ్‌పేయి ప్రభుత్వం ఆ ప్రకటనను ఖండించ లేకపోయింది.

దేశ రక్షణకు అత్యంత ముఖ్యమైన మన గూఢచారులకు అమెరికాలో శిక్షణ నిస్తున్నారు. మరో వైపు విదేశాల్లో కుట్రలు కుయుక్తులకు పాల్పడే అమెరికా గూఢచారి సంస్థ ఫెడరల్ బ్యూరోకు భారత్‌లో కార్యాలయాలు తెరుచుకునేందుకు అనుమతి మంజూరు చేసింది. ఈ చర్యల వల్ల ఇప్పుడు భారత దేశ ఆర్థిక, పారిశ్రామిక రంగంమీదనే కాకుండా అత్యంత కీలకమైన భద్రతా వ్యవస్థమీదకూడా అమెరికా పట్టు సాధించే ప్రమాదం ఏర్పడింది.

పొరుగు దేశాలతో కయ్యం

వాజ్‌పేయి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాకిస్తాన్‌తోనే కాకుండా ఇరుగుపొరుగు దేశాలన్నిటితో భారత్ సంబంధాలు దెబ్బతిన్నాయి. శ్రీలంక సమైక్యతకే భంగం కలిగిస్తున్న ఎల్‌టిటిఇ అనుయాయులను వాజ్‌పేయి తన ప్రభుత్వంలో చేర్చుకున్నారు. నేపాల్ ప్రజలతో సంబంధాలు బెడిసి కొట్టడంతో అక్కడ పెద్దఎత్తున భారత్ వ్యతిరేక ఆందోళనలు చెలరేగుతున్నాయి. బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఘర్షణలు జరిగాయి. చైనా భారత్‌కు నెంబర్ వన్ శత్రువని స్వయంగా రక్షణ మంత్రే ప్రకటించడం, చైనాను దృష్టిలో పెట్టుకునే పోఖ్రాన్ అణు పరీక్షలు జరిపినట్లు వాజ్‌పేయి అమెరికా అధ్యక్షునికి ఉత్తరం రాయడంతో చైనాతో మెరుగుపడుతున్న సంబంధాలు కాస్తా వెనుకపట్టు పట్టాయి, లేదా ప్రతిష్టంభనలో పడ్డాయి. అన్నిటికీ మించి వాజ్‌పేయి ప్రభుత్వం వెనుకనున్న ఆర్‌ఎస్‌ఎస్ యొక్క పాకిస్తానీ వ్యతిరేకత ఆ దేశంలో యుద్ధోన్మాదం రెచ్చగొట్టే వరకు వెళ్లింది. పాక్ ప్రజల్లో భారత్ వ్యతిరేకత రెచ్చగొట్టడంద్వారా ముషరఫ్, భారత్ ప్రజల్లో పాక్ వ్యతిరేకత రెచ్చగొట్టడం ద్వారా ఆర్‌ఎస్‌ఎస్ రెండు దేశాల్లోనూ యుద్ధోన్మాదాన్ని పెంచిపోషిస్తున్నాయి. ఆ విధంగా రెండు ప్రభుత్వాలు ఒకదానికి మరొకటి సహకరించుకుంటున్నాయి. నిజానికి ఈ ఉన్మాదాన్ని రెచ్చగొట్టడానికే పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో నిర్మూలించడంలో వాజ్‌పేయి ప్రభుత్వం ఉపేక్ష వహిస్తోందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

వినాశకర అణ్వస్త్ర విధానం

ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతానికి అనుగుణంగానే వాజ్‌పేయి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు మాసాలకే పోఖ్రాన్‌లో అణు పరీక్షలు జరిపి అప్పటి వరకు భారతదేశం అనుసరిస్తూ వచ్చిన అణు విధానానికి తిలోదకాలిచ్చింది. అణ్వస్త్రాలు ఎప్పుడు కావాలంటే అప్పుడు తయారు చేసుకునే అవకాశాన్ని, హక్కును తన చేతుల్లో ఉంచుకుంటూనే అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలన్నది భారతదేశం అప్పటి వరకు అనుసరిస్తూ వచ్చిన విధానం. దాని వల్ల శాంతి కాముక దేశాల్లోనూ, ప్రజల్లోనూ భారత్ ప్రతిష్ట ఇనుమడించింది. అదే సమయంలో తాము అణ్వస్త్రాలు తయారు చేస్తే దక్షిణాసియాలో అణు పోటీ ప్రారంభమవుతుందని, విలువైన వనరులను రక్షణ రంగంలో మరింతగా ఖర్చు చేయాల్సి వస్తుందని మన నాయకులకు తెలుసు కనుకనే వారు అణ్వస్త్రాల తయారీకి, మోహరింపునకు దూరంగా ఉన్నారు. నిజానికి 1964లోనే భారత్ తొలి అణుపరీక్షలు నిర్వహించింది. పాకిస్తాన్‌కూడా మనకు ధీటుగా అణుపరీక్షలు చేయాలనుకున్నా అప్పుడు దానికా సామర్థ్యం లేక ఏమీ చేయలేకపోయింది. తరువాత అది అణుసామర్థ్యం సమకూర్చుకున్నా అంతర్జాతీయ విమర్శలకు, ఆంక్షలకు జడిసి సాహసం చేయలేకపోయింది. ఫలితంగా సంప్రదాయంగా ఉన్న దక్షిణాసియాలో సైనికంగా పాకిస్తాన్‌మీద భారత్‌దే పైచేయిగా ఉండేది. కాని బిజెపి ప్రభుత్వ అణు పరీక్షలు, భారత సైన్యంలో అణ్వస్త్రాలు మోహరించాలన్న దాని నిర్ణయం మనకున్న ఈ అనుకూలతను ఒక్క దెబ్బతో చెరిపేసింది. పోఖ్రాన్ పరీక్షలు జరిగిన కొద్ది రోజులకే పాకిస్తాన్ కూడా అణుపరీక్షలు జరిపింది. అది కూడా తన ఆయుధా గారాల్లో అణ్వస్త్రాలు మోహరించడం, వాటిని మోసుకుపోయే ఆధునిక క్షిపణులు అభివృద్ధి చేయడం ప్రారంభించింది. దాంతో ఇప్పుడు భారత్, పాక్ రెండూ అణ్వస్త్ర దేశాలైనాయి. ఈ దేశాల మధ్య ఏరకంగా యుద్ధం ప్రారంభమైనా చివరకది అణుయుద్ధానికి దారితీస్తుందన్న భయం ఈ రెండు దేశాలకూ, ప్రపంచ దేశాలన్నిటికీ పట్టుకుంది. దీన్ని ఆసరాగా చేసుకునే పాకిస్తాన్ కాశ్మీర్‌లోకి ఉగ్రవాదులను పంపడాన్ని ముమ్మరం చేసింది. అణుబాంబుల వల్ల రెండు దేశాల బలం సమానం కావడం, అణ్వస్త్ర భయంతో ప్రపంచ దేశాలు భారత్ పాక్ సరిహద్దులపై దృష్టి సారించడమే గత మూడు సంవత్సరాలుగా భారత్‌లోకి ఉగ్రవాదుల ప్రవేశం ముమ్మరం కావడానికీ, కాశ్మీర్ సమస్య అంతర్జాతీయంగా అందరి నోళ్లలో నానడానికీ కారణం. ఆ విధంగా ఆర్‌ఎస్‌ఎస్ అణువిధానాన్ని ఎన్డీఎ ప్రభుత్వం తు.చ తప్పక అమలు పరచడం వల్ల మన దేశానికి అన్ని విధాలా అనర్థాలే జరిగాయని గత మూడేళ్ల అనుభవం తెలుపుతోంది.

అలీన విధానమే అనుసరణీయం

భారతదేశం నిన్నటి వరకు అనుసరిస్తూ వచ్చిన అలీన విధానం, ఇరుగు పొరుగు దేశాలతో స్నేహ సంబంధాలు ఏర్పరుచుకునే వైఖరి మన దేశ ప్రయోజనాలరీత్యా గాని, ప్రజలందరి ప్రయోజనాల రీత్యా గాని ఎంతో ఉపయోగకరమైనది. సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడం వల్ల, వర్ధమాన దేశాలకు నాయకత్వం వహించడం వల్ల దేశానికి ప్రతిష్ట పెరుగుతుందన్న ఉద్దేశంతో మాత్రమే ఈ విధానం మంచిదని అనడంలేదు. మన దేశ నిజమైన రక్షణకూ, అభివృద్ధికి కూడా ఆ విధానమే శరణ్యం. కాని ఎన్డీఎ ప్రభుత్వం ఆ విధానాన్ని తిరగదోడి దేశాన్ని సామ్రాజ్యవాదుల ముఖ్యంగా అమెరికా జూనియర్ భాగస్వామిగా మార్చే ప్రయత్నం చేస్తోంది. ఆర్థిక రంగంలో లొంగుబాటు అన్ని రంగాల్లోనూ లొంగుబాటుకు దారితీస్తుంది. లొంగుబాటు విధానాల వల్ల మనం మన దేశ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోలేం. అమెరికాముందు మోకరిల్లే వాజ్‌పేయి విదేశాంగ విధానం ఇప్పుడు కాశ్మీర్‌ను మన దేశం నుండి విడగొట్టే ప్రమాదాన్ని తెచ్చింది. ఈ విధానాలు ఇలాగే కొనసాగితే ఇతర ప్రాంతాలను, చివరికి ఈ దేశాన్ని కూడా మనం ఈ విధంగా నిలుపుకోలేం. అందువల్ల ఈ రోజు సామ్రాజ్యవాద వ్యతిరేక, అలీన విదేశాంగ విధానానికి తిరిగి మన దేశాన్ని మళ్లించడం అనేది ఒక దేశభక్తయుత కర్తవ్యం. ఎన్డీఎ విధానాలకు వ్యతిరేకంగా మరో స్వాతంత్ర్య పోరాటం నిర్వహించడం ద్వారా మాత్రమే మనం ఆ కర్తవ్యాన్ని నిర్వర్తించగలం.

చైనా నుండి ఏం నేర్చుకోవాలి?

చైనా అధ్యక్షులు
జియాంగ్ జెమిన్

ఎస్.వినయకుమార్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధినేత చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేడు చైనా వైపు దృష్టి సారిస్తున్నారు. చైనా మాదిరిగా భారతదేశం కూడా అభివృద్ధి సాధించాలని, ఆ అభివృద్ధి ఫలాలు తమకు దక్కాలని ఉవ్విళ్లూరుతున్నారు. చైనా సందర్శనకు బృందాల వెనక బృందాలుగా వెళ్లివస్తున్నారు. చంద్రబాబు నాయుడు మరో అడుగు ముందుకేసి ఎమ్మెల్యేలను దశదశలుగా చైనాతో పాటు ఆసియా దేశాల పర్యటనకు పంపిస్తున్నారు. ఇప్పటికి రెండు బృందాలు వెళ్లి వచ్చాయి. సిపిఎం సభ్యులు మినహా తెలుగుదేశం, బిజెపి, కాంగ్రెస్ సభ్యులు ఇలా వెళ్లివచ్చిన వారిలో ఉన్నారు. పదిరోజుల పర్యటనలో భాగంగా రెండు మూడు రోజులు వీరు చైనాలో గడిపి వస్తున్నారు. ఆ సమయంలో చైనాలోని రోడ్లు, ఫ్లైఓవర్లు, చారిత్రక స్థలాలను చూసి పరవశించడం తప్ప ఆ దేశాన్ని అధ్యయనం చేయడానికి అర్థం చేసుకోవడానికి వీలు కాదు. ఇలా వెళ్లి వచ్చిన బృందాల్లో అనేకం చైనాలోని మౌలిక అంశాలను విస్మరిస్తున్నాయి. చైనా పురోగతికి కారణభూతమైన వ్యవసాయ సంస్కరణల వైపు కావాలనే అవి దృష్టి సారించడం లేదు. 'కుండలో అన్నం కుండలో ఉండాలి బిడ్డడు మాత్రం దుక్కలా ఉండాలి' ఇదీ వారి ధోరణి.

1949లో చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో అక్కడ విప్లవం జయప్రదం కాగానే వ్యవసాయ భూములను ప్రభుత్వపరం చేశారు. మొదట సమిష్టి కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, అందులో ఎదురైన సమస్యలను గమనించి భూమిని కుటుంబాల వారిగా కేటాయించే పద్ధతిని అనుసరిస్తున్నారు. భూమిపై భూస్వాముల యాజమాన్యం రద్దు కావడంతో అప్పటివరకు ఉన్న ఫ్యూడల్ సంబంధాలు బద్దలయ్యాయి. క్రమంగా ప్రజల కొనుగోలుశక్తి పెరిగింది. ఈ స్థితి పారిశ్రామిక అభివృద్ధికి అవకాశం కల్గించింది. భారతదేశం కూడా చైనాలా అభివృద్ధి చెందాలని భావించే వారు అక్కడ అమలు చేసిన వ్యవసాయ సంస్కరణల గురించి పట్టించుకోరు. చైనాలో ప్రతి గ్రామంలోనూ భూమిని విభజించి ఆ ముక్కలను ప్రతి ఏటా రైతులకు కేటాయిస్తారు. ఆ భూమికి రైతు లీజు చెల్లించాలి. ప్రతి ఏడాది ఒకేముక్క రావాలని లేదు. కొన్నిచోట్ల భూమిని వేలం వేస్తారు కూడా. రైతులు చెల్లించే లీజు ధనంతో గ్రామకమిటి గ్రామానికి కావాల్సిన పౌర సౌకర్యాలను, అభివృద్ధి పనులను చేపడుతుంది. ఎక్కడా భూమిని వృధాగా ఉంచకుండా ఏదో ఒక పంట వేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమల ఆవరణల్లో సైతం పంటలు వేస్తారు. అధునాతన వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తారు. పొలాల్లో ఎక్కడా పశువులు కన్పించవు. అలాగే మేలైన వంగడాల కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిశోధనలు చేస్తుంటారు. రైతులు తమ ఉత్పత్తులను సహకార రంగంలోని మార్కెటింగ్ సంస్థలకు అమ్ముకొంటారు. లేదా రైతులే స్వయంగా సంతల్లో అమ్ముకోవచ్చు. మధ్య దళారులు ఉండరు కనుక ధరల విషయంలో రైతును దోపిడీ చేసేవారు ఉండరు. భారతదేశంతో పోల్చితే వ్యవసాయం నుండి రైతులకు లభించే ఆదాయం చైనాలో చాలా ఎక్కువ. మనదేశంలో మాదిరిగా అక్కడి పల్లెలు కనీస సౌకర్యాల లేమితో, దారిద్ర్యంతో కన్పించవు. పల్లెల్లో సైతం రెండు మూడు అంతస్తుల అపార్టుమెంట్లు, పరిశుభ్రమైన విశాలమైన రోడ్లు కన్పిస్తుంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే మన దేశంలోని పల్లెలకు, చైనాలోని పల్లెలకు పోలిక ఉండదు. పంటల దిగుబడి కూడా అక్కడ చాలా ఎక్కువ. మన దేశంలో సగటున హెక్టారుకు 2915 కిలోల ధాన్యం పండితే, అక్కడ 6331 కిలోల ధాన్యం లభిస్తుంది. అలాగే మొక్కజొన్న మన దగ్గర 1594 కిలోల దిగుబడి ఉంటే అక్కడ 4481 కిలోల దిగుబడి ఉంటుంది. వేరుశెనగ మన దగ్గర 988 కిలోలు కాగా చైనాలో 2574 కిలోలు. ప్రత్తిమన దగ్గర 321 కిలోలు లభిస్తే చైనాలో 943 కిలోల దిగుబడి లభిస్తుంది. గోధుమలు, చెరుకులో మాత్రం చైనా వెనుకబడి ఉంది. గోధుమలు, చక్కెర వినియోగం ఆ దేశంలో ఎలాగూ తక్కువే. 1998 లెక్కల ప్రకారం చైనాలో ఆహార ధాన్యాలు 49 కోట్ల టన్నులు పండగా మన దేశంలో 5.7 కోట్ల టన్నులు పండాయి.

చైనా మూడు లక్ష్యాలను నిర్ణయించుకుంది. (1) ఉత్పత్తి శక్తుల అభివృద్ధి (2) చైనా సంస్కృతిని అభివృద్ధి. (3) చైనా ప్రజల మౌలిక అభివృద్ధి, చైనా అభివృద్ధి ప్రణాళికా బద్ధమైనది. మార్కెట్ శక్తుల ఇష్టాయిష్టాలకు లోబడి పని చేసేది. అభివృద్ధి ఫలితాలు మన దేశంలోలా కొందరికే దక్కవు.

విద్యారంగంలో ప్రయివేటు సంస్థలకు అక్కడ అవకాశం ఇవ్వడం లేదు. పాఠశాల స్థాయి వరకు ఉచిత విద్య లభిస్తుంది. పాఠశాల విద్య తర్వాత టెక్నికల్ స్కూళ్ళు ఎక్కువగా ఉంటాయి. వీటితో పాటు డిగ్రీ కళాశాలల్లో యూనివర్సిటీల్లో చేరే వారు కొంత ఫీజులు భరించాల్సి ఉన్నా వాటిని కొంతమేర గ్రామ కమిటీలు భరిస్తాయి. కొంత డబ్బు తల్లిండ్రులు భరిస్తారు. ఇది తల్లిదండ్రులకు ఏ మాత్రం భారంగా ఉండదు. అలాగే వైద్య రంగంలోనూ ప్రయివేటు పెట్టుబడులను అనుమతించడం లేదు. బీమా పథకాల ద్వారా ప్రజలందరికీ ఆధునిక వైద్యం దాదాపు ఉచితంగా లభిస్తుంది. కొన్ని కేసుల్లో మాత్రం నామమాత్రంగా రోగుల నుండి డబ్బును తీసుకొంటారు. చిన్న చిన్న టౌన్లలో సైతం ఏడెనిమిది అంతస్తుల ఆస్పత్రులు కన్పిస్తుంటాయి. అవి మన కార్పోరేట్ ఆస్పత్రులకు ఏ మాత్రం తీసిపోవు. ధరల విషయంలో చైనాకు మనకు పోలికే లేదు. విదేశీ ఎగుమతులపై ఆధారపడే పెట్రోల్, డీజిల్ వంటి వాటి ధరలు తప్ప ఏ సరుకుల ధరలు పెరగవు. దశాబ్దాల తరబడిగా ధరలు స్థిరంగా ఉన్నాయి. రకరకాల పన్నులు, మధ్యవర్తుల లాభాలు వంటివి లేవు కనుక అన్ని వస్తువులు చౌకగా లభిస్తాయి. ఫలితంగా ప్రతి ఒక్కరికీ స్వంత ఇల్లు, ఇంట్లో ఫోన్, టివి వంటి సౌకర్యాలుంటాయి. రెండేళ్ల క్రితం చైనాను సందర్శించినప్పుడు పల్లె ప్రాంతంలో ఒక వ్యవసాయ ఆధార పరిశ్రమ - కార్మికుడిని కలిసి మాట్లాడాను. బీరు ఉత్పత్తి కోసం బార్లీ గింజలు శుద్ధి చేసే పరిశ్రమలో అతను సంచులకు కుట్లు వేసే అన్‌స్కిల్డ్ కార్మికుడు. ఆయన భార్య కూడా ఉద్యోగి. వారికి స్వంత ఇల్లు, ఇంట్లో ఫోన్, టీవి, ఒక మోటార్‌సైకిల్ వంటి సౌకర్యాలన్నీ ఉన్నాయి. తనకూ తన భార్యకు లభించే జీతంలో ఇంటి ఖర్చులు పోను ప్రతినెలా సగం

→

వేతనం మిగులుతుందని అతను చెప్పాడు. మేము కలిసిన చాలా మంది ఇలాగే చెప్పారు. మిగులు ఇలా ఉంటుంది కనుక చైనాలో ఆంతరంగిక టూరిజం చాలా ఎక్కువ. ఈ మిగులుతో షేర్లు కూడా కొంటుంటారు. బీజింగ్‌లోని పర్యాటక స్థలాల్లో, బీజింగ్‌కు 70 కిలోమీటర్ల దూరంలోని గ్రేట్‌వాల్‌పై చైనీయులే అత్యధిక సంఖ్యలో కన్పిస్తుంటారు. సువిశాలమైన చైనాలో ప్రతి వ్యక్తీ తమ జీవిత కాలంలో ఒక్కసారైనా బీజింగును దర్శించాలని కోరుకుంటాడు. ప్రభుత్వం కూడా దానిని ప్రోత్సహిస్తుంది. మొదటిసారి బీజింగ్‌ను సందర్శించే వారికి ప్రభుత్వం నుండి రాయితీ లభిస్తుంది.

విద్యుత్ ఉత్పత్తిలో, వినియోగంలో చైనా మనకంటే ఎంతో ముందుంది. మన దేశంలో గంటలకు 448 శతకోటి కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంటే చైనాలో 1167 శతకోటి కిలోవాట్లు ఉత్పత్తి అవుతోంది. బీజింగ్‌లాంటి నగరంలో ప్రతి ఇంటికి ఏ.సి. మెషిన్లు కన్పిస్తుంటాయి. మన దగ్గర కరెంటు ఛార్జీలు పెంచుతూ పోతున్నారు. విద్యుత్ కొరత నానాటికీ పెరుగుతోంది. అక్కడ విద్యుత్ ఉత్పత్తి డిమాండ్‌ను మించి ఉంటోంది. కరెంట్ పోవడం వారెరుగరు. విద్యుత్ వినియోగాన్ని పెంచడానికి గ్రామీణ ప్రాంతాల్లో కొంతకాలం క్రితం కరెంట్ ఛార్జీలు తగ్గించారు. చైనాలో ఉక్కు ఉత్పత్తి మనకంటె ఐదురెట్లు ఎక్కువ. రసాయనిక ఎరువుల్లో మనకంటె రెట్టింపు ఉత్పత్తి అవుతోంది. సెల్‌ఫోన్ల వినియోగంలో అమెరికాను మించిపోయింది చైనా. జాతీయ సగటు ఉత్పత్తిలో చైనా బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించింది. గత ఐదేళ్లుగా దాని అభివృద్ధి 8.3 శాతంగా ఉంది. ఆ కారణంగా అమెరికా, జపాన్, జర్మనీ, బ్రిటన్ తర్వాత ఫ్రాన్సుతో సమానంగా చైనా ఐదవ స్థానంలో ఉంది. గత ఇరవై ఏళ్లలో చైనా జాతీయ సగటు ఉత్పత్తి దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. అక్కడ వ్యవసాయంలో గణనీయమైన అభివృద్ధిని సాధిస్తుండగా వ్యవసాయ రంగంలో పని చేసే వారి సంఖ్య 71 శాతం నుండి 50 శాతానికి తగ్గింది. ప్రపంచ వాణిజ్యంలో చైనా వాటా 0.9 శాతం నుండి 3.5 శాతానికి పెరిగింది. భారత్ వాటా 0.6 శాతం మాత్రమే. చైనాలో 1978లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు లేవు. కాని 2000 నాటికి అవి 40 వేల కోట్ల డాలర్లకు చేరాయి. ఈ పెట్టుబడులు ఎక్కువగా విదేశాల్లో స్థిరపడ్డ చైనీయుల నుండి వచ్చినవే. ప్రవాస భారతీయులు కూడా భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్నప్పటికీ, వారిలో ఎక్కువ మంది ఇంజనీరింగ్, వైద్య వృత్తుల్లో ఉన్నారు. వారు పరిమిత పెట్టుబడులు మాత్రమే పెట్టగలరు. సహజంగానే వారు తమ పెట్టుబడులకు భద్రత, ఎక్కువ ఆదాయం ఆశిస్తారు. భద్రత దృష్ట్యా డాలర్ మార్కెట్‌లోనే తమ మిగులును మదుపు చేయడానికి ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఫలితంగా ప్రవాస భారతీయుల నుండి ఆశించిన మొత్తంలో మనకు పెట్టుబడులు అందడం లేదు.

భారతదేశంలోని కార్మిక చట్టాల వల్లే విదేశీ పెట్టుబడులు రావడం లేదని కొందరు వాదిస్తుంటారు. అది ఒక అపోహ, దుష్ప్రచారం మాత్రమేనని మనదేశ రెండవ జాతీయ కార్మిక కమిషన్ సైతం పేర్కొంది. చైనా కార్మిక చట్టాలు చైనా అంతటికీ వర్తిస్తాయి. కొన్ని ప్రాంతాలకు, జోన్లకు లేదా పరిశ్రమలకు మినహాయింపులనేవి ఏవీ ఉండవు. చైనాలో పరిశ్రమల స్థాపనకు స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. నియామకాలు, ఉద్యోగులతో నేరుగా గానీ, ఉద్యోగ సంఘాలతో గానీ చేసుకొనే ఒప్పందాలు, రిట్రెంచ్‌మెంట్, కనీస అలవెన్సుల చెల్లింపు వంటి వాటిపై విపులమైన నిబంధనలున్నాయి. చైనాలో పరిశ్రమ నెలకొల్పిన

వారు తమ ఇష్ట ప్రకారం వ్యవహరించవచ్చు అన్న ఊహ పూర్తిగా తప్పు. అయినప్పటికీ చైనాలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతున్నాయన్నది గమనించాల్సిన విషయం. చైనాకు వస్తున్న పెట్టుబడిలో 50 శాతం మాన్యుఫాక్చరింగ్ సెక్టార్‌కు వెళ్తున్నాయి. దీనివల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. కొత్త పరిశ్రమలు వస్తున్నాయి. భారతదేశంలో అలాకాదు. ఇదివరకే నడుస్తున్న పరిశ్రమల్లో వాటాలు కొనడానికి విదేశీ పెట్టుబడులు వస్తున్నాయి. పరిశ్రమల స్థాపనకు అవసరమైన రవాణా సదుపాయాలు, విద్యుచ్ఛక్తి, నీరు తదితర ప్రాథమిక సౌకర్యాల విషయంలో చైనా ఎంతో ముందుంది. వీటన్నింటినీ మించి భారతదేశంలోలా అవినీతి జాఢ్యం చైనాకు లేదు. అక్కడ అవినీతి పరులను కఠినంగా శిక్షిస్తున్నారు. అవినీతి వ్యతిరేక ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. మన దేశంలో అవినీతి ఏ స్థాయికి పాకిందో ప్రత్యేకంగా వివరించాల్సిన అవసరం లేదు. ఐఎమ్ఎఫ్, ప్రపంచ బ్యాంకు వంటి సంస్థలు చైనాను శాసించలేకపోతున్నాయి. వాటి సిఫారసులను షరతులుగా అవి అమలు చేయడం లేదు. తనకు ప్రయోజనం కలిగించే అంశాలను మాత్రమే అది అమలు చేస్తుంది.

ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకొనే భారత్ కన్నా చైనాలో అధికార వికేంద్రీకరణ ఎక్కువ. గ్రామ, పట్టణ స్థాయి కమిటీలు కూడా స్వేచ్ఛగా నిర్ణయాలు చేస్తాయి. వాటిని అమలు చేస్తాయి. మన దగ్గర అలాంటి అవకాశం లేదు. స్థానిక సంస్థలు ప్రతిదానికీ రాష్ట్ర ప్రభుత్వంపై ఆధారపడాలి. అనుమతుల కోసం ఎదురు చూడాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం ముందు అలాగే పడిగాపులు గాయాలి. చంద్రబాబు నాయుడి లాంటి ముఖ్యమంత్రి అయితే అన్ని అధికారాలను తన గుప్పెట్లో ఉంచుకున్నారు. హైదరాబాద్ నిజాంకు లెక్క తెలియని భార్యలుండేవారట. అలాగే చంద్రబాబు అధ్యక్షుడిగా లెక్కకు మించిన కమిటీలు, బోర్డులు ఉన్నాయి. అవి చంద్రబాబు లేకుండా సమావేశాలు కాలేవు. అధికారికంగా నిర్ణయాలూ చేయలేవు. వాటిని సమావేశపర్చడానికి ముఖ్యమంత్రికి తీరుబడి లేదు. చైనాలో విదేశీ పెట్టుబడుల వ్యవహారాలు చూసుకోవడానికి ప్రతి పట్టణంలో విదేశాంగ కార్యాలయాలున్నాయి. పాస్‌పోర్టులు కూడా అక్కడ లభిస్తాయి.

1978లో అప్పటివరకు ఎదురైన అనుభవాలను సమీక్షించి చైనా సంస్కరణలు చేపట్టింది. చైనా కమ్యూనిస్టు పార్టీ 11వ కేంద్ర కమిటీ 3వ ప్లీనరీ ఆ సంస్కరణలను ఆమోదించింది. చైనా అభివృద్ధి కోసం, అక్కడిజీవన ప్రమాణాల మెరుగుదల కోసం తమ వనరులన్నీ ఉపయోగించుకోవడంతో పాటు మానవ జాతి సాధించిన విజయాల న్నింటినీ వారు ఉపయోగించుకోదలిచారు. చైనా నాయకుల మాటల్లో చెప్పాలంటే "చైనా ప్రత్యేకతలతో మేము సోషలిజానికి వెళ్లే మార్గాన్ని కనుగొన్నాం. మార్క్సిజం సిద్ధాంతాన్ని ఆచరణలో అమలు చేస్తున్నాం. మేము పెట్టుబడిదారీ విధానానికి తిరిగి వెళ్లడం లేదు. చైనాలో సోషలిజం ప్రాథమిక దశలో ఉంది. ఈ దశలో ఉత్పత్తి శక్తులను అభివృద్ధి చేయవలసి ఉంటుంది. సోషలిస్టు మార్కెట్ వ్యవస్థ అన్నది మౌలిక సూత్రం. ఇందులో ప్రభుత్వరంగం కీలకంగా ఉంటుంది. మార్కెట్ ఎకానమీ పెట్టుబడిదారీ వ్యవస్థకే పరిమితమైన అంశం కాదు. సోషలిస్టు మార్కెట్ ఎకానమీ కూడా ఉంటుంది".

చైనా మూడు లక్ష్యాలను నిర్ణయించుకుంది. (1) ఉత్పత్తి శక్తుల అభివృద్ధి (2) చైనా సంస్కృతి అభివృద్ధి. (3) చైనా ప్రజల మౌలిక అభివృద్ధి, చైనా అభివృద్ధి ప్రణాళికాబద్ధమైనది. మార్కెట్ శక్తుల ఇష్టాయిష్టాలకు లోబడి పని చేసేది. అభివృద్ధి ఫలితాలు మన దేశంలోలా కొందరికే దక్కవు. భూసంస్కరణలతో పాటు పారిశ్రామిక రంగంలోనూ ఇతర రంగాలలోనూ చైనా అనుసరిస్తున్న విధానాలను పరిగణనలోకి తీసుకోకుండా చైనా తరహా అభివృద్ధిని మనమూ సాధించాలంటే అది అయ్యే పని కాదు. ✤

With Best Compliments... ☎ 430665 (H) 439180 (R)

డాక్టర్ జాస్తి సత్యనారాయణ, M.B.B.S., D.Ortho

(Reg. No. 15869)

ఎముకలు, కీళ్ళు, పోలియో శస్త్ర వైద్య నిపుణులు

కమలా ఆర్థోపెడిక్ నర్సింగ్ హోమ్

డోర్‌నెం. 29-19-51, డోర్నకల్ రోడ్, వీధి రాజయ్య మేడ దగ్గర,
(కొత్త వంతెన బస్‌స్టాపు వద్ద), సూర్యారావుపేట, విజయవాడ-2

ESTD:1949

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

THE GUNTUR CO-OPERATIVE URBAN BANK LIMITED

ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.

H.O బ్రాడిపేట 3వ లైను గుంటూరు ✆ 230737

B.O పట్టాభిపురం, గుంటూరు ✆ 236220, కొత్తపేట, గుంటూరు ✆ 212859

ఆర్.అగ్రహారం, గుంటూరు ✆ 218427, చంద్రమౌళినగర్, గుంటూరు ✆ 327480

ఎస్.పి.పి. రోడ్, రోటరీ క్లబ్ వీధి, పొన్నూరు ✆ 45422, చిలకలూరిపేట ✆ 56928, సత్తెనపల్లి ✆ 34074

టెర్మ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లు 1-8-02 నుండి

30 రోజుల నుండి 45 రోజుల వరకు	6%
46 రోజుల నుండి 90 రోజుల వరకు	7%
91 రోజుల నుండి 180 రోజుల వరకు	8%
181 రోజుల నుండి 12 నెలలలోపు	9%
12 నెలల నుండి 23 నెలల వరకు	10%
24 నెలల నుండి 35 నెలల వరకు	11%
36 నెలలు ఆపైన	12.1%

(72 నెలలకు రెట్టింపు అగును)

Senior Citizensకు ఒక సంవత్సరం దాటిన Term Depositsపై 0.5% Extra సౌకర్యము కలదు

కొమ్మినేని సీతయ్య, ఛైర్మన్ — టి.లక్ష్మీనారాయణ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

హిందూత్వ రాజకీయం గుజరాత్ గాయం

జ్వాలాముఖి

ప్రభూ! ప్రతియుగంలోనూ
నీ సందేశప్రవక్తల్ని
ఈ నిర్దయ ప్రపంచంలోకి
మళ్లీమళ్లీ పంపుతూనే వున్నావు-
'ప్రతి ఒక్కరినీ క్షమించండి
ఒకరినొకరు ప్రేమించండి
మీలోని చెడును తరమండి'
అంటూ ఆ-దివ్య సందేశకులు
ప్రబోధం చేస్తూనే పోయారు
గాంధాంధకారంలో సైతం
వారెల్లప్పుడూ ఆరాధింపబడ్డారు
సగౌరవంగా మననం చేయబడ్డారు
కానీ! మనం వారిని బయటినుండే
మూసిన తలుపుల వెలుపలే
రిక్త నమస్కారాలతో పంపివేశాం
ఈ మధ్య కాలంలో కాళరాత్రి మాటున
నిస్సహాయుల్ని నిర్దాక్షిణ్యంగా
హత్య చేసే ఒక రహస్య ద్వేషాన్ని
భయంకరంగా చూసి ఉలికిపడ్డాను
'అధికారం' దుర్వినియోగం
అయినందుకు
నవరింపబడే అవకాశం లవలేశం
లేనందుకు
'న్యాయం' నిశ్శబ్దంగా ఏడుస్తూనే వుంది
కొందరు యువకులు మానసికోన్మాదంతో
బండరాయికి తలబాదుకోవడం
చూశాను
నా గొంతు జీరపోయింది
నా పిల్లంగోవిలో సంగీతం లేదు
చంద్రవిహీనమైన కాళరాత్రి
నా ప్రపంచాన్ని ఖైదుచేసింది
పీడకలలోకి నిర్దాక్షిణ్యంగా నెట్టబడ్డాను
'నీ ప్రాణవాయువును విషాక్తం చేసినవారిని
నీ వెలుగును తరిమికొట్టిన ధూర్తులను
నీవు అక్కున చేర్చుకొని క్షమించినట్లేనా?'

1931-32 మధ్య కాలంలో బ్రిటీషు పాలకుల నిర్బంధకాండ తీవ్రమైనప్పుడు, రవీంద్రుడు మానసిక వేదనతో దేవుడిని సంబోధిస్తూ పరోక్షంగా పాలకుల్ని నిలదీస్తూ పై కవితను రాశాడు.

ఈ కవితను ఉటంకిస్తూ లోక్‌సభ సభ్యుడు మధుసూదన్ మిస్త్రి, మాజీ యం.పీ. నవీన్ రవానీ, మాజీ మేయరు వాజీలాల్ కందార్, నయామార్గ్' సంపాదకుడు ఇంద్రకుమార్ జానీ, జి.పి.సి.సి. ప్రతినిధి జె.బి.వెూమిన్, అయిదుగురూ, గుజరాత్ మారణకాండ సందర్భంలో ప్రధాని వాజ్‌పేయికి బహిరంగ లేఖ రాస్తూ ఇంకా ఇలా అన్నారు. ఆనాటి వాతావరణమే ఇంకా నెలకొనివుందని, ఆ హానికరమైన దుస్థితిని తొలగించడానికి తాము చేసే దైవప్రార్థనలో ప్రధానిని కూడా చేరమని కోరుతూ హిందీలో కవితా పంక్తుల్ని రాశారు.

"శవాలమీద నెత్తురోడుతున్న గోడల
ఆలయాన్ని నీవు స్వీకరించకూడదు ఓ రామా!
అలా విద్వేష ప్రచారంతో దేశాన్ని విభజించిన
ఆలయంలోకి పొరపాటున కూడా వెళ్లవద్దు ఓ రామా!"

ఇంత జరిగాక కూడా అయోధ్య రామజన్మభూమి ఆలయాన్ని జాతీయ విశ్వాసంగా భావిస్తారా? అలా అయితే మీరు సంఘపరివారానికి మొదటి స్వయం

సేవకులవుతారు కాని దేశానికి కారు - కాబట్టి మా ప్రశ్న ఆలకించండి -

'సోక్రటీసుకు విషాన్నిచ్చిన వారుగా
జీసెసును సిలువనెక్కించిన వారుగా
ఏముఖంతో 'న్యాయం' మాట్లాడగలరు?
గాంధీని పిస్తోలు గుళ్లతో నేలకూల్చిన
వారుగా "మీరేమి 'న్యాయం' చేయగలరు
చెప్పండి?"

వారు ప్రధానినే అలా ఎందుకు ప్రశ్నించారు? వాజ్‌పేయి మతసామరస్యవాది అని, పెద్ద మనిషని చాలా ప్రచారం జరిగింది. దానివల్ల అల్ప సంఖ్యాకవర్గాల్లో సానుకూలత ఏర్పడింది. ఈ కారణంగా ఆయన జాతీయోద్యమకాలంలో నిర్వహించిన పాత్ర (అప్రూవర్) 'కట్టుకథ'గా మూలకు పడింది.

గుజరాత్ మారణకాండ తర్గాక, వాజ్‌పేయి నైనితాల్ వెళ్తూ పత్రికల వారికి హిందీలో ఆశుకవితను వినిపించారు - ఆ వార్త అన్ని పత్రికల్లో మర్నాడు చోటు చేసుకుంది. 'ఆంధ్రప్రభ' దినపత్రిక (31 మార్చి 2002) ఆధారంగా ఆ హిందీ ఆశుకవితను ఇలా అనువదించాను.

'పాట పాడను నేను
ముసుగు తొలగిన ముఖాలు
లోతైన గాయాలు
పటాపంచలు అద్భుతాలు
భయపెట్టే నిజాలు
ఏదో దిష్టితగిలింది
గాజునగరం ముక్కలయ్యింది -
నా వారి ఉత్సవ మేళాలో
ప్రేమలు నోచుకోలేదు
వెన్నుపోటు కత్తిలా నెలవంక
సరిహద్దు రేఖ దూకి దాటివెళ్లాడు రాహువు
విముక్తి క్షణాల్లో బందీని
పాటపాడను నేను....."

అపూర్వ పుస్తక సేక...
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
అలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం
Cell : 9392055...

ఈ ఆత్మాశ్రయ కవితలో కనిపించే నిర్వేదం అనేక రకాలుగా సాపేక్షకం - ముస్లిం సోదరుల చాంద్రమాన చిహ్నమైన చంద్రుని ('పీట్‌మే ఛురాసా చాంద్') "వెన్నుపోటు పొడిచిన కత్తితో" పోల్చడం అసందర్భం-సామాజిక సంక్షోభంలో స్వగతాలు అనూహ్య ప్రతిధ్వనుల్ని సృష్టిస్తాయి - సంఘపరివారానికి గోవిందాచార్య ద్వారా "ముఖౌటా" (ముసుగు)గా పేర్కొనబడిన వాజ్‌పేయి ప్రతి కీలక సందర్భంలోనూ అధిక ప్రసంగం చేస్తూనే వున్నారు.

"ఇస్లాము మతంలోనే ఏదో లోపం వుందని" ఒక సందర్భంలో అన్నారు - "ముస్లిముల ఓట్లు తమకు అక్కర్లేదని" మరోసారి అన్నారు. లౌకిక వాతావరణాన్ని కాపాడవలసిన ప్రధాని వాజ్‌పేయి అలా అసందర్భ ప్రలాపం చేయడం తగని పని.

గుజరాత్ గాయాలు ఇంకా కొనసాగుతున్న తరుణంలో 'రాష్ట్రీయ స్వయం సేవక సంఘం" వారు బెంగుళూరు మహాసభల్లో చేసిన తీర్మానం "మెజారిటీ హిందువులకు అనుకూలంగా వుంటేనే ముస్లిం మైనారిటీలకు భద్రత సాధ్యం" అనేట్లు హెచ్చరించింది.

"మెజారిటీ హిందువులకు తలవొగ్గి వుండకపోతే ఆజన్మాంతం (గుజరాత్ శిబిరాల్లోలాగా) రిలీఫ్ క్యాంపుల్లోనే జీవితం గడపాల్సి వస్తుందని" విశ్వహిందూ పరిషత్తు వారు హెచ్చరించారు.

రాజ్యాంగంలో 21వ అధికరణం పౌరుల ప్రాణరక్షణకు పూచీనిస్తుంది. రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసి ప్రధాని పదవిని స్వీకరించిన వాజ్‌పేయి, ముస్లిం మైనారిటీల ప్రాణాలకు హెచ్చరికలు వస్తున్నా వాటిని ఖండించకపోగా తాను వారి విశ్వాసాలను తప్పుపట్టే ధోరణికి వెళ్ళడం రాజకీయ విజ్ఞత కాదు.

గోద్రాలో సబర్మతీ ఎక్స్‌ప్రెస్ బోగి (ఎస్-6) దగ్ధం కావడం, నిరపరాధులు మరణించడం వెనుకగల గాథలు అనేక రకాలుగా ప్రచారంలో వున్నాయి. కరసేవకుల దురాగతాల పరిణామమే అదని రూఢీ అవుతూ వుంది. ఆ రైలు బోగి బయటి దాడివల్లగాక లోని మంటలవల్లే దగ్ధం అయిందని "జాతీయ మానవ హక్కుల సంఘం" (ఎన్‌హెచ్‌ఆర్‌సి) వారు ప్రాథమిక రిపోర్టును వెల్లడి చేశారు. ఈ సంఘటన జరిగాక హోంమంత్రి అద్వానీ "ఎక్కడైనా ఏమైనా జరగవచ్చు"ని జరగబోయే దారుణాలకు ఆ సందర్భంలో గ్రీన్ సిగ్నలిచ్చేట్లు మాట్లాడడం బాధ్యతారాహిత్యం – గోద్రా రైలుబోగీ దగ్ధకాండ వల్లే తర్వాతి పరిణామాలు జరిగాయని వకాల్తా పుచ్చుకొని ప్రధాని వాజ్‌పేయి మాట్లాడారు. విచారణలో ఏ ఫలితమూ తేలకుండానే బాధ్యులు అలా మాట్లాడడం "రాజ్యధర్మమా"? ఆ రైలు బోగీలో కరసేవకులు చేసిన ఆగడాలు బలవంతంగా ముస్లిం ప్రయాణీకులచే అనిపించిన "జైశ్రీరాం నినాదాలు", స్టేషన్‌లో బండి ఆగినపుడు క్యాంటీన్ వారిపై చేసిన జబర్దస్తీలు, స్త్రీలపై అఘాయిత్యాలు ఈ వైపరీత్యానికి నెట్టాయని పత్రికలు రాశాయి – "మెయిన్ స్ట్రీం" ఆ పత్రికలో వివరాలు వచ్చాయి.

ఇందుకు భిన్నంగా "సందేశ్" పత్రిక హిందూ స్త్రీలపై అఘాయిత్యం జరిగిందని, వారు శిధిల శవాలై "కాలోల్" దగ్గర పడివున్నారని రాసింది. దాన్ని విశ్వ హిందూపరిషత్ వారు మతోన్మాదాన్ని రెచ్చగొట్టడానికి రాష్ట్ర మంతటా ప్రచారం చేశారు. అది 'ఫిబ్రవరి 28 నాటి భారత్ బాంద్' దాడులకు పురిగొల్పింది. గోద్రా రైలు బోగి (ఎస్6) దగ్ధాన్ని స్థానిక ముస్లిములు వెంటనే ఖండించారు కూడా. గోద్రా రిలీఫ్ క్యాంపువారు నాటి సంఘటనలన్నీ సాక్ష్యాధారాలతో చెబుతున్నారు. కరసేవకుల అఘాయిత్యాన్ని వెల్లడి చేస్తున్నారు.

గోద్రా రైలు బోగి దగ్ధకాండ నెపంతో ప్రణాళికా బద్ధంగా 72 గంటల పాటు సంఘ పరివారం వారు వేలాది మందిని పోగుచేసుకొని దాడులు నిర్వహించారు.

గుజరాత్‌లో గోద్రా రైలు బోగి దగ్ధం నెపంతో తర్వాత జరిగింది మతకల్లోలం కానేకాదు. ఎక్కడా ముస్లిములు ప్రతిఘటించలేదు. వారు ప్రాణరక్షణ చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ధన, మాన ప్రాణ రక్షణలో వారికెలాంటి "ముందు జాగ్రత్తలు" లేవు. అందుకు భిన్నంగా సంఘ పరివారంవారు అలగా జనాన్ని రెచ్చగొట్టి పథకం ప్రకారం దాడులు నిర్వహించారు. ఈ దాడులు ముస్లిం మతస్థుల్ని నిర్మూలించడానికి జరిగిన అకాండ తాండవం– దీన్ని "జినోసైడ్" అంటారు. అన్యమతస్థుల నిర్మూలనాదాడులు అవి.

ఇజ్రాయిల్‌లో యూదుమూకలు పాలస్తీనా అరబ్బులపై ఇలాంటి దాడులే చేశారు. ధన, మాన ప్రాణాల్ని హరించారు. ఆసిడ్ దాడులు, రసాయనిక ఆయుధాల వినియోగాలు, అసంఖ్యాకంగా ఇళ్లను, జనావాసాలను దగ్ధం చేశారు. స్త్రీలను సామూహికంగా చెరిచారు. పిల్లల్ని, స్త్రీలను, పురుషులను మంటల్లో తోశారు. అందువల్లే అక్కడ పాలస్తీనా జాతుల్లో "ఆత్మహత్యా దళాలు" తయారయ్యాయి. వారి ఆకస్మిక దాడులకు భీతిల్లిన యూదులు "అరాఫత్"ను దిగ్బంధం చేశారు. అతడిని దేశాధినేత పదవి

గుజరాత్‌లో గోద్రా రైలు బోగి దగ్ధం నెపంతో తర్వాత జరిగింది మతకల్లోలం కానేకాదు. ఎక్కడా ముస్లిములు ప్రతిఘటించలేదు. వారు ప్రాణరక్షణ చేసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. ధన, మాన ప్రాణ రక్షణలో వారికెలాంటి "ముందు జాగ్రత్తలు" లేవు. అందుకు భిన్నంగా సంఘ పరివారంవారు అలగా జనాన్ని రెచ్చగొట్టి పథకం ప్రకారం దాడులు నిర్వహించారు. ఈ దాడులు ముస్లిం మతస్థుల్ని నిర్మూలించడానికి జరిగిన అకాండ తాండవం– దీన్ని "జినోసైడ్" అంటారు. అన్యమతస్థుల నిర్మూలనాదాడులు అవి.

నుండి తొలగించాలని కోరుతున్నారు.

ఇజ్రాయిల్ తరచూ వెళ్లి వచ్చిన సంఘపరివారం వారు – ఇజ్రాయిల్ యూదుల దాడుల పద్ధతులను బాగా అధ్యయనం చేసిన వారు, శిక్షణ పొందినవారు గుజరాత్ దాడులకు నాయకత్వం వహించి, అక్కడి పద్ధతిలాగే సామాన్య జనాన్ని తమ దాడుల్లోకి వచ్చేట్లు పురికొల్పారు – అందుకు ఆశలు చూపారు.

ఇక్కడ ఆదివాసుల్ని, దళితుల్ని దాడుల్లోకి దించారు సంఘపరివారం వారు – ఎత్తుకపోగలిగే ఆస్తుల్ని వారిని ఎత్తుకుపొమ్మన్నారు. కోర్కెలు తీర్చుకోమ్మన్నారు – సామూహిక మానభంగాల్ని ప్రోత్సహించారు.

'జైశ్రీరాం' నినాదాలతో "మారో లూటో జలావో" లాంటి ప్రోత్సాహక కేకలతో జనసమూహాల్ని నడిపారు. సంఘపరివారంవారు పరుగెత్తే వారి కాళ్లకు "పైపుల్ని" విసిరి పడగొట్టేవారు. ఆ తర్వాత దాడి చేసేవారు – మనుషుల్ని ముక్కలుగా కోసేవారు – రసాయనాలతో, గ్యాసు సిలెండర్లతో సృష్టించే భయంకరమైన ఆకాశమెత్తు జ్వాలల్లో అలా ఖండఖండాలుగా తెగిపడిన కళేబరాలను, అంగాలను విసిరేవారు – స్త్రీలను నగ్నంగా ఊరేగించేవారు – సామూహిక మానభంగాలూ చేసేవారు – ఆ తర్వాత ముక్కలుగా కోసి మంటల్లో వేసేవారు –

ఈ దాడుల్లో ఆనవాళ్లు మిగులకుండా మనుషుల్ని తగులబెట్టేవారు – ఈ దాడుల్లో గాయపడి బతికి బయటపడ్డవారి సంఖ్య చాలా తక్కువ – పిల్లల్ని నేలకుకొట్టి చంపిన సందర్భాలున్నాయి – కత్తులు, బల్లాలు, త్రిశూలాలు (ఎక్కువ) పైపులు ఆయుధాలుగా వాడారు. ఎక్కడా ప్రతిఘటన లేదు.

లారీలలో గ్యాసు సిలెండర్లు తెచ్చేవారు – ఆరునెలలమందే నిర్వహించిన సర్వేలో ధృవపడిన ముస్లిం ప్రాంతాల్ని పద్ధతి ప్రకారం దాడులకు గురిచేశారు. మారుమూల ప్రాంతాలు కూడా వెదకి చంపారు. నియోజకవార్గాల వారీగా ఓటర్ల జాబితా తీసుకొని దాడులు నిర్వహించారు. ఒక్కొక్క దాడిలో అయిదువేల నుండి ఇరువైవేల దాకా జనాలు పాల్గొనేవారు. త్రిశూలాలు, తలరిబ్బన్లు, కుంకుమ బొట్లు తల్వార్లతో నాయకులు ప్రోత్సాహక నినాదాలు చేసేవారు.

దాడిలో మొదట లూటీ జరిగేది – ఎత్తుకపోగలిగే వస్తువుల్ని టీవీ, రేడియో, కుట్టుమిషన్లు పాత్ర సామాగ్రి, బట్టలు, నగదు, ఆభరణాలు, మున్నగు వాటిని మొదట లూటీ చేసేవారు. ఈలోగా చిక్కిన స్త్రీలను వయోభేదం లేకుండా చెరిచేవారు – పిల్లల్ని పెద్దల్ని పరుగెత్తలేక చిక్కిన వారిని నరికి మంటల్లోకి తోసేవారు – ఇళ్లు, దుకాణాలు, ఫ్యాక్టరీలు, మసీదులూ, దర్గాలు, వర్కుషాపులు వాటిని దగ్ధం చేసేవారు – మనుషుల్ని నరికి మంటల్లో తోసేవారు – చావు భీతిలో పడ్డవారిచేత "జైశ్రీరాం" అనిపించేవారు. కూలిన మసీదుల్లో ఆంజనేయ విగ్రహాలు పెట్టేవారు – 'జైశ్రీరాం' అంటూ గోడలమీద రాసేవారు – దారిపోడుగునా కాలిన, కూలిన దుకాణాలు, ఇళ్ళు ఫ్యాక్టరీలు, ఫ్లాట్లు, హోటళ్లు అహ్మదాబాదులో కనిపిస్తాయి. హోటలుపేరు దుకాణంపేరు హిందూ పేరుగా వున్నా దాని యజమాని ముస్లిమని తెలుసుకొని జాబితాలో టిక్కు పెట్టుకొని వెదకివెదకి దగ్ధం చేసేవారు. హిందువుల ఇళ్ల సమూహంలో నక్కినట్లు వున్న ముస్లిం ఇళ్లను వెదకి దగ్ధం చేసేవారు – మూడో, నాలుగో అంతస్తుల్లో వున్నా సరే ముస్లిం ఇళ్లను వెదకి నాశనం చేసేవారు.

జడ్జి ఖాద్రి ప్రాణ రక్షణ కోసం, తోటి జడ్జీలను ఆర్థిస్తూ వదిళ్ల పిల్లికూనలా సకుటుంబంగా తిరిగి ప్రాణాలు కాపాడుకున్నాడు

అపూర్వ పుస్తక సేకరణ

– పోలీసులు కిమ్మినాస్తిగా వుండిపోయారు – కొన్ని సందర్భాల్లో పరుగెత్తుతున్న బాధితుల్ని తప్పుదారి పట్టించి హంతకులపాలిట పడేట్లు చేసేవారు. ముఖ్యమంత్రి పోలీసుల్ని చూసీచూడనట్లు వుండమన్నారట ఈ దాడులకాలంలో –

ఈ దాడుల్లో రెండువేలపైనే ప్రాణాలు పోయాయి. కోట్లాది ఆస్తి దగ్ధం అయింది. చెరచబడిన స్త్రీలు బతికి బయటపడ్డవారు చాలకొద్దిమంది – పరుగెత్తగలిగిన వారు, పొలాల వెంటపడి రోజులతరబడి ఆకులలములు చెట్లు బెరడ్లు తినివున్నారు. మెత్తటి బంకమట్టిని పిల్లలకు తినిపించి బతికించారు. పదినుండి పాతికేళ్లలోపు వున్నవారు చురుకైనవారు పరుగెత్తి ప్రాణాలు కాపాడుకోగలిగారు. శక్తి సామర్థ్యాలున్నవారు సైతం ఏం జరుగుతున్నదో తెలియక అల్లరిమూకలకు చిక్కి ప్రాణాలు కోల్పోయారు.

ఈ దాడుల్లో గర్భస్థ శిశువుల్ని పొట్టలు కోసి పిండాల్ని బయటకు తీసి ముక్కలుగా కోసి మంటల్లో వేసిన కిరాతకాలు వున్నాయి. ఆ విషయాన్ని 'హర్షమందిర్ వ్యాసం" అన్ని పత్రికల్లోనూ వెల్లడి చేసింది. సజీవ దహనాలు జరిగాయి – పసికందులు అలా ఎందరో బలయ్యారు.

ఈ ముస్లిం జాతి నిర్మూలన హత్యాకాండ (జినో సైడు)లో సంఘపరివారువారు ఇజ్రాయిల్ యూదుల్లాగే రెండు లక్ష్యాలతో దాడి చేశారు.

(1) ముస్లిముల్ని మానసికంగా నైతికంగా దెబ్బతీసి తద్వారా హతశేషుల్ని లొంగదీసుకోవడం. అందుకోసం స్త్రీలను సామూహిక మానభంగాలకు గురిచేశారు. పిల్లల్ని చంపి ముందుతరాలు లేకుండా చేశారు. కుటుంబంలో ఎవ్వరూ మిగులకుండా చూశారు. ఎవరైనా మిగిలితే వారు కుంగి కృశించి పోయేట్లు సర్వ నాశనం చేశారు.

(2) ఆర్థికంగా ముస్లిములను శాశ్వతంగా దెబ్బతీయడానికి వారి స్థిరచరాస్తుల్ని దగ్ధం చేశారు. నివాస స్థలాల్ని, ఇళ్లను నాశనం చేశారు. ఆదాయ మార్గాల్ని షాపులు, ఫ్యాక్టరీలు, వాహనాలు, హోటళ్లు నేలమట్టం చేశారు. తోపుడు బళ్లు, లారీలు, టెంపోలు, ఆటోలు, స్కూటర్లు, కార్లు వందల సంఖ్యలో తగులబెట్టారు. రసాయనాలు, గ్యాసు సిలెండర్ల (కంపెనీల సాయంతో)తో మంటల్ని క్షణాల్లో పుట్టించి దహనకాండ నిర్వహించారు. పాడి పశువులని తీసుకెళ్లారు లేదా వదిలేశారు. ఊళ్లలో ముస్లిముల పొలాలకు "సాగునీరు" లేకుండా కట్టడి చేశారు. ముస్లిముల జీవన సమరం సాధించిందంతా నాశనం అయింది.

సుప్రసిద్ధ సూఫీ కవి "వలీ గుజరాతీ" సమాధిని నేలమట్టం చేసి దాని ఆనవాళ్లు లేకుండా చేశారు. ఈ దాడుల్లో మనుషుల, ఆస్తుల, ఆనవాళ్లు లేకుండా దహనకాండలో తగలేయడం, సాక్ష్యాధారాలు దొరక్కుండా జాగ్రత్త పడడం వ్యూహం –

గుల్మర్గ్ సొసైటీలో వున్న 12 ఫ్లాట్ల మీద గుంపులతో పైబడి దాడి చేశారు. మాజీ ఎంపి అహసాన్ జాఫ్రి అనే అడ్వకేటు వయసు దాటినవాడు, చైతన్యం వున్నవాడు. అతని నివాసం హౌసింగు సొసైటీ నందులో వుంటుంది. ఒక చిన్న గల్లి వరుసగా రెండతస్థుల ఇళ్లున్నాయి. అవన్నీ ఫ్లాట్లు. ఈ జాఫ్రి నరేంద్రమోడి ఉప ఎన్నికలో వ్యతిరేక ప్రచారం చేశాడని కసితో వేలాది మంది వచ్చి పైబడ్డారు. కాంగ్రెసువాడు. ఉదయం నుండి సాయంత్రం దాకా ఫోన్లు చేస్తూపోయాడు. పోలీసు యంత్రాంగం భయం లేదని హామీ ఇస్తూ



పోయింది. చివరకు ముఖ్యమంత్రి మోడీ సాయంత్రం ఫోన్లో దొరికితే "ఇంకా బతికి వున్నందుకు" ఆశ్చర్యపోయాడట. వచ్చిన మూకలు అక్కడ చేరిన ఆశ్రితుల్ని దాడిచేసి తరిమేశాయి. చంపేశాయి. వారు పరుగెత్తారు. ఆడవారినేమీ చేయవద్దని తానే బయటకి వచ్చి మూకలతో మాట్లాడుతుండగా మొదట అతన్ని పట్టుకొని చేతి వేళ్లు, కాళ్లు, ఆతర్వాత చేతులు, ఆతర్వాత తలను తల్వార్‌లతో నరికారు. ఆ తర్వాత ఆ తలతో ఫుట్‌బాల్ ఆడారు. ఆ తర్వాత మంటల్లో వేశారు. ఈ దుర్భర దృశ్యాల్ని డాబామీద నీళ్లటాంకుల పక్కన నక్కిన వారు చూసి చెప్పారు. ఇకనైనా ఈ హత్యాకాండ చాలించమని అహసాన్ జాఫ్రి భార్య సర్వంకోల్పోయి (టి.వి.లో) చెప్పింది. 24-6-2002 నాడు వెళ్లి చూసినప్పుడు అక్కడ ఉన్న ఒక బోహ్రా లేడీ టీచరు అన్ని విషయాలు చెప్పింది. ఆ సందు పరుగెత్తడానికి వీలు లేనిది. ఆ సందులో "నేల్ పాలిష్" చిన్న సిసాలు వందలాది పడివున్నాయి. అందులో రసాయనాలు తెచ్చి దుండగులు వాడినట్లు, తద్వారా దగ్ధకాండ సాగినట్లు చెప్పారు.

ఒక ఊళ్లో డైరీ ఫారం స్థాపకుడైన సలీం ఆదాడుల్లో అందర్నీ (17మందిని) కోల్పోయాడు. అతనితోపాటు ఆయన ఊరుచూశాం. అతడు తన కాలిన ఇంటికి మొదటిసారి వచ్చాడు. తన కుటుంబ వ్యక్తుల ఆనవాళ్లను వెదికాడు. కాలిన బూడిదల్లో దొరికిన వాటిని భద్రపరుచుకొన్నాడు. "తల వెంట్రుకలు" దొరికితే తీసి దాచుకున్నాడు.

నరోడా పాటియా మెయిన్ రోడ్డుకు దగ్గరిలో వున్న పొడవాటి సందు – పక్కన ఒక ఫ్యాక్టరీ ఎత్తైనగోడ. వెనక ఖాళీ ప్రదేశం. ఇక్కడ వందలాది నిరుపేద ముస్లిములుండేవారు. వారి ఇరుకు సందుల్లో దగ్గర దగ్గర ఇళ్లున్నాయి. కాయకష్టం చేసేవారు. హిందువులు కూడా వున్నారు. ఇక్కడే చాలామంది చనిపోయారు. ఇళ్లు తగులబడ్డాయి. హిందువుల ఇళ్లు సురక్షితంగా వున్నాయి.

ఇక్కడే "కౌసర్" అనే 17 సం॥ అమ్మాయి పొట్టచీల్చి గర్భంలో పిండం తిసి ముక్కలుగా కోసి మంటల్లో వేశారట. ఆమె తండ్రి (75 సం॥) షా ఆలం రిలీఫ్ క్యాంపులో కలిశాడు. కూలిన కాలిన బతుకుల గురించి వివరిస్తూ ఇక మీదట ఎలా బతకాలని ప్రశ్నించాడు.

మూసీ నదిలాగా ఎండిన నదీ పరీవాహక ప్రాంతంలా సబర్మతీ నదీ పరీవాహక ప్రాంతం వుంది. దాని ఒడ్డునే గాంధీ ఆశ్రమం వుంది. దాడుల సందర్భంగా బాధితులు ఆశ్రయం కోరివస్తే లోనికి రానీయలేదు నిర్వాహకులు. దాని పవిత్రత, ప్రశాంతత చెడుతుందని వారి అభిప్రాయం. ఆ తర్వాత మేధాపాట్కర్ లాంటివారు వచ్చి ఆశ్రమంలో సభపెడితే దానిమీద సంఘపరివారంవారు దాడిచేసి ఆమె మీద చేయిచేసుకున్నట్లు సమాచారం తెలిసింది.

ఈ సబర్మతి నదీ పరీవాహక ప్రాంతాన్ని ఆనుకొని వరసగా నిరుపేదల ఇళ్లు మురికి వాడల్లాగా వున్నాయి. హిందూ ముస్లిములు కలిసే వున్నారు. ఆ ప్రాంతాన్ని కాజేయాలని చూస్తున్న ఒక పటేలు ఆసామి ఆ మురికివాడను ఖాళీ చేయించి ఫైవ్‌స్టార్ హోటలు కట్టాలని చిరకాలవాంఛ. అక్కడ హిందువుల్ని పురికొల్పాడు. దుండగులువచ్చారు. ముస్లిముల ఇళ్లు నేలమట్టం అయ్యాయి. సబర్మతీ పరీవాహక ప్రాంతంలోకి నీళ్లు వచ్చేట్లు చేసి షికారు బోట్లు

తిప్పాలని ఆలోచనలున్నాయట. మురిగిన్న మున్సిపాలిటీ కల.

చావగా మిగిలినవారు, ఆసిడ్ దాడులకు గురై వళ్లంతా బొబ్బలెక్కినవారు, సర్వం కోల్పోయిన వారు రిలీఫు క్యాంపులు చేరారు. "షా ఆలం రిలీఫ్ క్యాంపు పెద్దది. ఇదివరకు 20 వేల దాకా వుండేవారు. ఇప్పుడు 5వేలు ఉన్నారు. ఇదొక దర్గా - పక్కా భవనాలున్నాయి. అక్కడే అందరి ఆశ్రయం. యునిసెఫ్ వారు రేకులతో మరుగుదొడ్లు నిర్మించారు. అలాగే నీటి నిలువల కోసం సింటాక్సు ట్యాంకులు పెట్టారు. అక్కడ చేరినవారు కొందరు తమవారికోసం గాలిస్తున్నారు. భయంకర దృశ్యాలు చూసి తన వాళ్లను కోల్పోయి మూగవోయినవారున్నారు. ఆసుపత్రిలో అయిదు పడకలున్నాయి. వారికి ప్రత్యేక డ్యూటీ డాక్టర్లు, వస్తున్నారు. చికిత్సలు జరుగుతున్నాయి. మందులిస్తున్నారు. ఈ క్యాంపుల్లో కాన్పులుకూడా జరిగాయట.

శ్రీరాముని మర్యాద పురుషోత్తమునిగా తులసీదాస్ భావించారు. వాల్మీకి "రామో విగ్రహ వాన్ ధర్మః" అన్నాడు. అలాంటి రాముని భక్తులు మత విభజనతో దేశమంతా రావణకాష్టం సృష్టించడం దానికి ముస్లింలను ఆహుతి ఈయడం దుర్మార్గం. డేగదాడికి తప్పించుకొని పావురం శిబి చక్రవర్తిని ఆశ్రయించింది. డేగ తన ఆహారాన్ని కావాలనింది. శిబి చక్రవర్తి పావురం బరువుకు సరిపోయేట్లు తన అంగాల్ని కోసి తక్కెట్లో తూచాడు. అయినా సరిపోలేదు. ఆ తర్వాత తానే తక్కెట్లోకి ఎక్కి తూచాడు. అప్పుడు దేవతలు (అగ్ని - దేవేంద్రుడు) ప్రత్యక్షమై శిబి చక్రవర్తి దానశూరతను సత్యసంధతను, త్యాగశీలతను మెచ్చుకొని ఆశీర్వదించారు. ఇంతటి పరోపకార గుణగాథలున్న హిందూ సంస్కృతినిలా తక్కువగా ప్రదర్శించడం సంఘపరివారానికే చెల్లింది. నిజానికి సంఘపరివారానికి హిందూ ప్రాతినిధ్యం లేదు. వారు హిందువులందరి ప్రతినిధులుకారు. వ్యాపార వర్గాలు కొన్ని వారి వెంటవున్నాయి. అందులో గుజరాత్ "పటేళ్లు" కొందరున్నారు. అలాగే బనియాలు వారి రాజపోషకులు. "వైష్ణవ జనతో... పీడ్ పరాయీజాణరే" అంటూ "పరదుఃఖ దుఃఖిత్వాన్ని" ప్రబోధించిన గుజరాతీ భక్త కవి నరసీమెహతా ఒక ఆదర్శం - అతని గీతాన్ని గాంధీ ప్రార్థనా గీతంగా స్వీకరించాడు. అలాగే జైనులున్నారు. వారి విశ్వాసం అహింస - ఇంతటి ఔన్నత్య వారసత్వంవున్న గుజరాత్‌లో "హిట్లరు ఫాసిస్టు బుద్ధి" అకాండ తాండవం చేయడం సిగ్గుచేటు. అలాగే స్వామి నారాయణ్ విశ్వాసంవుంది. ఆశారాం ప్రవచనాలున్నాయి. ఆయన మతసామరస్య పిలుపును ఆ సందర్భంలో ఎవరూ ఖాతరు చేయలేదట. మామూలు సందర్భాల్లో ఆయన ప్రసంగాలకు వేలాది జనం వస్తారు. అన్నీ పనికి రాకుండా పోయాయి. మతోన్మాదం మనిషిని మృగం చేస్తుంది.

మొదట రిలీఫ్ క్యాంపులు 102 దాకా ఉన్నట్లు అందులో, 1,09,759 మంది ఆశ్రయం పొందినట్లు, ఇప్పుడవి 11 శిబిరాలుగా 11,415 మందితో వుంటున్నట్లు, ఇంతవరకు 13 కోట్ల 74 లక్షలు ఖర్చయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే క్యాంపుల్లో శరణార్థులు చాలా వున్నారు. ప్రభుత్వం శరణార్థులకు ఈయాల్సినంత "రాషన్" ఈయడంలేదు. మృతుల కీయాల్సిన "లక్ష నష్ట పరిహారం" వారి కుటుంబాలందరికీ అందలేదు. కొందరికి మాత్రమే 40 వేల నగదు, 60 వేల బాండ్లు అందాయి. ఇళ్లు, వాకిళ్లు, షాపులు, జీవనాధారాలు పోయినవారికి నష్టపరిహారం

'జైశ్రీరాం' నినాదాలతో "మారో లూటో జలావో" లాంటి ప్రోత్సాహక కేకలతో జనసమూహాల్ని నడిపారు. సంఘపరివారంవారు పరుగెత్తే వారి కాళ్లకు "పైపుల్ని" విసిరి పడగొట్టేవారు. ఆ తర్వాత దాడి చేసేవారు - మనుషుల్ని ముక్కలుగా కోసేవారు - రసాయనాలతో, గ్యాసు సిలెండర్లతో సృష్టించే భయంకరమైన ఆకాశమెత్తు జ్వాలల్లో అలా ఖండఖండాలుగా తెగిపడిన కళేబరాలను, అంగాలను విసిరేవారు - స్త్రీలను నగ్నంగా ఊరేగించేవారు - సామూహిక మానభంగాలూ చేసేవారు - ఆ తర్వాత ముక్కలుగా కోసి మంటల్లో వేసేవారు .

సరిగా అందలేదు. సర్వేలు జరుగుతున్నాయి. హతుల్ని తప్పిపోయిన వారుగా (మిస్సింగ్) జాబితా ప్రకటించి నష్టపరిహారం చెల్లించే బాధ్యతనుండి ప్రభుత్వం తప్పుకుంటున్నది. శిబిరాలు ఎత్తివేయాలని వత్తిడి తెస్తూవుంది.

భయభీతావహులైన శరణార్థులు తమ పూర్వనివాసాలకు పోవడానికి ఇష్టపడడంలేదు. సర్వం కోల్పోయిన వారు మృతుల కుటుంబాల వారు నాటి భీభత్సాల్ని జ్ఞప్తికి తెచ్చుకొని భయపడుతున్నారు. ఆకస్మిక ఎన్నికల ప్రకటన, కెపిఎస్ గిల్ అర్థాంతరంగా వెళ్లిపోవడం వారిని అభద్రతాభావానికి గురి చేస్తున్నాయి. వారిది దినదినగండం నూరేళ్లాయుషు అయింది.

"జమాతియా ఇస్లామి ఉలేమా" లాంటి సంస్థలు వారికి పునరావాసం కల్పించడానికి ఇళ్లు కట్టిస్తున్నాయి. రిలీఫ్ క్యాంపులు నిర్వహిస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయి. ఎవరి ప్రయోజనాలు వారికున్నాయి.

శిబిరాల్లో వున్న వారికి నిర్వాహకులు "కిట్లు" ఇస్తున్నారు. వంట సామాగ్రి, దినుసుల సామాగ్రి, బట్టలు, స్టౌలు, బకెట్లు, పాత్రలు, తువ్వాళ్లు, సబ్బులు, కప్పుకోవడానికి పరచుకోవడానికి బెడ్‌షీట్లు, గొంగళ్లు ఇస్తున్నారు. జీవనాధారానికి, "తోపుడు బళ్లు" చేసి ఇస్తున్నారు. ఇవన్నీ స్వచ్ఛంద నిర్వాహక సంస్థల ద్వారా ఈయబడుతున్నాయి.

షా ఆలం, బాపూనగర్ అమన్‌చౌక్- దరియా ఖాన్ గుంబజ్, మున్నగు శిబిరాల్లో వున్నవారి గాథలు హృదయవిదారకాలు.

ఒక మహిళ "నన్నీ దేశంలో స్త్రీగా, అందునా ముస్లిముగా ఎందుకు పుట్టించావు దేవుడా"! అని విలపిస్తూ వుంది. వికలాంగుడైన భర్తను పిల్లను మోస్తూ దుండుగులపాలిట బడకుండా పరుగెత్తుకొని వచ్చి శిబిరం చేరింది. ఒక పదేళ్ల అమ్మాయి చాలా ఉత్సాహంకలది. తన కళ్ళెదుటే తల్లిని కోల్పోయిన దాన్ని, ముఖ్యంగా బొమ్మలు తగులబడడాన్ని జ్ఞప్తికి తెచ్చుకొని చెదిరిపోతూవుంది. తండ్రి భార్యను రక్షించుకోలేక పోయినందుకు తెలిసినవారే దాడి చేయించినందుకు విలపిస్తున్నాడు. హంతకుల్ని గుర్తించి పేర్లు రాసి పోలీసు స్టేషన్లో ఇచ్చినా నేరస్థుల్ని పట్టడంకానీ, ఎఫ్.ఐ.ఆర్.లు రాయడం గానీ ,జరగడంలేదని శరణార్థులు చెప్పారు. ఎందుకని వారు నిలదీస్తే వారిని ఏవో ఆరోపణలపై పట్టుకెళ్తున్నారని, తల్లులు భార్యలు ఏడుస్తున్నారు. దుండగులను ప్రోత్సహించిన అధికార్లకు ప్రమోషన్లు రావడం "రాజ్యం" చేస్తున్న దుర్మార్గం. గుజరాత్ దాడుల్లో రాజ్యం భాగస్వామి అయింది. ప్రోత్సహించింది. ముఖ్యమంత్రి అన్ని విధాలా దోషి. అయినా హీరోగా చెలామణి అవుతున్నాడు.

ఒక శిబిరంలో ఒక కొజ్జా, తల్లిదండ్రులు పోయిన పిల్లల్ని చూస్తూ వుంది. ఒక శిబిరంలో అందర్ని కోల్పోయిన రెండేళ్ల పాపవుంది. ఆ పాపను కిందికి వేసి కొట్టబోగా ఎవరో లాక్కొని పరుగెత్తితెచ్చి శిబిరంలో వేశారు. ఆ పాప వచ్చిన వారందరిలో తనవారిని వెదుకుతూ వుంది. ఇది "సంక్షేమరాజ్య" నిర్వాకం.

"SPRAT" (సొసైటీ ఫర్ ది ప్రమోషన్ ఆఫ్ రేషనల్ థింకింగ్) సంస్థకు చెందిన జవహర్ మొదట మాకు విషయ అవగాహన కలిగేట్లు జరిగిన సంఘటనల్ని ఉద్విగ్నంగా వివరించి కన్నీళ్లు తెప్పించాడు. (30.5.2002)

మతోన్మాద (ఎన్‌డిఎ) ప్రభుత్వాన్ని సమర్థిస్తున్న తెలుగుదేశ ప్రభుత్వం పాలనలో వున్న ఆంధ్రప్రదేశ్ నుండి 28 మంది రచయితలు కళాకారులు వెళ్లగా, అందులో గోవిందు ఫొటో గ్రాఫరు ప్రతి మానవీయ ఘట్టాన్ని కెమెరాలోకి ఎక్కించాడు. కొన్ని →

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

డాక్టర్ ఎస్. సుధాకర్ M.B.B.S

డాక్టర్ మోటూరు ఉష M.B.B.S

ప్రసూతి, శస్త్ర చికిత్స వైద్యశాల

లాప్రోస్కోపిక్ సర్జికల్ సెంటర్

స్కానింగ్, లేబొరేటరీ కలవు

ప్రజా వైద్యశాల

29-14-41, ప్రకాశం రోడ్డు, సూర్యారావుపేట,

విజయవాడ - 2. ఫోన్ : 432368

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

అభివృద్ధి పథంలో

పెదపులిపాక గ్రామపంచాయతీ

పెనమలూరు మండలం కృష్ణాజిల్లా

శ్రీమతి దాసరి జలజాక్షి, సర్పంచ్

శ్రీమతి దాసరి జలజాక్షి, సర్పంచ్

శ్రీ ముసునూరు నాగేశ్వరరావు, ఉపసర్పంచ్

వార్డు మెంబర్లు

ముసునూరు షణ్ముఖరావు, గుంటూరు విశ్వేశ్వరరావు, అట్లూరి కోటేశ్వరి, కొణతం శివనాగభవానీ, బైపన ప్రసాద్, పులిపాక నల్లయ్య, గొడవర్తి ఝాన్సీ, పులిపాక భారతి, గుండెమెడ కోటేశ్వరరావు, ముసునూరి నాగేశ్వరరావు.

అభివృద్ధి పనులు .

ఆలపాటి వెంకటేశ్వరరావు
ఎం.పి.టి.సి.

గూడవల్లి రత్నకిషోర్
జూ. అసిస్టెంట్

✦ పనికి ఆహార పథకం క్రింద ఎస్.సి. కాలనీలో డ్రెయిన్స్ పూడిక తీయడం. ✦ ఎస్.సి. కాలనీలో 100 మీటర్ల సిమెంట్ రోడ్డుకు ఎం.పి.గారి నిధుల నుండి రు. 75వేలు మంజూరు. ✦ బి.సి., ఎస్.సి., కాలనీలకు పైప్‌లైన్ ఎక్స్‌టెన్షన్ రూరల్ వాటర్ సప్లై క్రింద లక్ష వరకు మంజూరు ✦ ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్ క్రింద చేతిపంపులు వేయుట. ✦ మార్కెట్ యార్డువారి సహకారంతో పులిపాక - చోడవరం డొంక నిర్మాణం లక్ష రూపాయలు మంజూరు ✦ పులిపాక -తాడిగడప - యనమలకుదురు డొంక నిర్మాణానికి రు. 50 వేలు మంజూరు ✦ నిరంతరం గ్రామ ప్రజలకు నీటికి ఇబ్బందిలేకుండా చూడటం

అట్లూరి రంగారావు
ట్యాంక్ వాచ్‌మెన్

రాధాకృష్ణ
అటెండర్

సందర్భాల్లో మేము నిశ్చేష్టులమై నడయాడే వినికిళ్లమయ్యాము.

అహ్మదాబాద్ నగరంలో ఒంటెల బళ్లు చేతులతో ఇద్దరు కలిసి లాగే సామాగ్రి బళ్లు "హథ్‌గాడీ"లు జాస్తిగా కనిపించాయి. రాజస్థాన్ నుండి వచ్చిన స్త్రీలు హథ్‌గాడీలు లాగుతూ కనిపించారు.

నగరం మధ్యలో "ఉత్తి చేతులు జోడించిన శిల్పం" వుంది. అది గాంధీ "హేరాం" తుదిశ్వాసను తెలిపే కైమోడ్పు కావచ్చు. మతోన్మాద ఘట్టాలకు క్షమించమని చెప్పే సంస్కార చిహ్నం కావచ్చు. ఆ ముకుళిత హస్తాలు ముడుతలు పడి కనిపించాయి. గాడ్సే మతోన్మాదానికి గాంధీ మరోసారి బలైన దృశ్య శిల్పం. నగర సౌందర్యాలన్నీ నతమస్తకాలై విలపిస్తున్నట్లు కనిపించాయి.

ఒక ఊళ్లో డైరీ ఫారం స్థాపకుడైన సలీం ఆదాడుల్లో అందర్నీ (17మందిని) కోల్పోయాడు. అతనితోపాటు ఆయన ఊరుచూశాం. అతడు తన కాలిన ఇంటికి మొదటిసారి వచ్చాడు. తన కుటుంబ వ్యక్తుల ఆనవాళ్లను వెదికాడు. కాలిన బూడిదల్లో దొరికిన వాటిని భద్రపరుచుకొన్నాడు. "తల వెంట్రుకలు" దొరికితే తీసి దాచుకున్నాడు. ఆ ఊళ్లో వుండే 12 ఇళ్ల ముస్లిముల వాడ సర్వనాశనమైంది. అతడు మృత్యు శేషంగా మిగిలాడు. ఆ ఊరికి చిరునామా ఇచ్చినవాడు చిరునామా లేనివాడిగా మిగిలాడు.

అన్ని పాపాలు చేసి కాశీయాత్ర చేసినట్లు అన్ని ఘోరాలూ సాగించి రామకోటి రాసినట్లు, పిల్లి రుద్రాక్ష పిల్లి అయినట్లు సంఘపరివారంవారు, గుజరాత్ ఘోరాల అపఖ్యాతి నుండి బయటపడడానికి, చెడిన పేరును తిరిగి తెచ్చుకోవడానికి, అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా ఎన్నుకున్నారు. కె.ఆర్ నారాయణన్ అడుగులకు మడుగులొత్తనట్లే, అబ్దుల్‌కలాం కూడా "రబ్బరు స్టాంపు"గా వుండిపోడు. తోసుకువస్తున్న రాజకీయ వైరుధ్యాల్లో అందరూ మేల్కొంటారు. ఆట కట్టిస్తారు. సామాన్యుడు అసామాన్యంగా మారే కాలం పుంజుకుంటూ వుంది. నడిచే చరిత్ర కాలాన్ని తిరుగుబాటుగా చేస్తుంది.

పావెల్ కాశ్మీరును అంతర్జాతీయ ఎజెండాలోకి తోశాడు. ముషర్రఫ్ వాదన గెలిచింది. కాశ్మీరు ఎన్నికలు అంతర్జాతీయ పర్యవేక్షణలో జరగాలనే మాట ముందుకు వచ్చింది. సంస్థల్నికాక, వ్యక్తుల్ని పర్యాటకులుగా రానిస్తాం అంటూ ప్రభుత్వం వీధిగుమ్మం మూసి దొడ్డిదారి తెరిచింది. సంఘపరివారం దేశభక్తి అభినయాలు, హిందూత్వ దాష్టికాలు ఆటకట్టే సమయంలో మతోన్మాదం "డిజిన్వెస్టుమెంటు"లో పడింది. గుజరాత్ హిందూ రాష్ట్ర ప్రయోగం బొగ్గులేరుకునే దుర్దశకు చేరుకుంటూంది.

గుజరాత్ సరిహద్దు రాష్ట్రం-వర్తకుల ఇష్టారాజ్యం - క్షీణిస్తున్న బట్టలమిల్లులు, పని కోల్పోతున్న మిల్లు కార్మికులు, కాలం చెల్లిన కార్ఖానాలు, నిరుద్యోగ యువత, ఎడారులు, నీటి ఎద్దడి, కరువులు, భూకంపాలు, నిలువు దోపిడీలో చిక్కిన పీడితులు, వ్యాపార వర్గాల మోసాలు, కాయకష్టం చేసే వారిని మౌలికంగా ఆలోచించేట్లు చేస్తాయి. ఇన్నాళ్లూ మతోన్మాదుల ప్రభావంతో ఆర్థికేతరంగా ఆలోచించడానికి అలవాటుపడ్డవారు, మతం మంటల్లో సర్వం కోల్పోయినవారు అనివార్యంగా ఆర్థికంగా ఆలోచిస్తారు. ఆలస్యంగానైనా సంఘటిత పడతారు. అది జరిగిన్నాడు మతోన్మాదుల ఆటకడుతుంది. బట్టల మిల్లుల సంక్షోభం పెరుగుతుంది. - పనికావాలి-గిట్టుబాటు రావాలి. ఊపిరిపోసుకోవాలి. బతకాలి, ధరలు తగ్గాలి మున్నగు అంశాలు బాధితుల్ని పునరాలోచనల్లోకి నెట్టుతాయి. ఆలోచనల పరిధి విస్తృతం అవుతుంది. మనుగడపోరాటం మంటలు రేపుతుంది.

చావగా మిగిలినవారు, ఆసిడ్ దాడులకు గురై వళ్లంతా బొబ్బలెక్కినవారు, సర్వం కోల్పోయిన వారు రిలీఫు క్యాంపులు చేరారు. "షా ఆలం రిలీఫ్ క్యాంపు పెద్దది. ఇదివరకు 20 వేల దాకా వుండేవారు. ఇప్పుడు 5వేలు ఉన్నారు. ఇదొక దర్గా - పక్కా భవనాలున్నాయి. అక్కడే అందరి ఆశ్రయం. యునిసెఫ్ వారు రేకులతో మరుగుదొడ్లు నిర్మించారు. అలాగే నీటి నిలువల కోసం సింటాక్సు ట్యాంకులు పెట్టారు. అక్కడ చేరినవారు కొందరు తమవారికోసం గాలిస్తున్నారు. భయంకర దృశ్యాలు చూసి తన వాళ్లను కోల్పోయి మూగవోయినవారున్నారు. ఆసుపత్రిలో అయిదు పడకలున్నాయి. వారికి ప్రత్యేక డ్యూటీ డాక్టర్లు వస్తున్నారు. చికిత్సలు జరుగుతున్నాయి. మందులిస్తున్నారు. ఈ క్యాంపుల్లో కాన్పులుకూడా జరిగాయట.

1920నుండి గుజరాత్‌లో మతోద్రిక్తతలున్నాయి. మనుగడ పోరాటాలు వ్యాపార పోటీలు మతపరంగా సాగాయి. గాంధీ ఆదర్శాలు సమకాలీన సమస్యలను పరిష్కరించలేకపోయాయి. దేశ విభజన తర్వాత 1951లో సంఘపరివారం గుజరాత్‌లో పట్టుకై ప్రాకులాడింది. కాంగ్రెస్‌ను పాతతరం వీడింది. '1968లో హిందూ ధర్మ రక్షణ సమితి' ఏర్పడింది.

1969 నుండి ప్రతి ఐదు పదేళ్లకు మతకల్లోలాలు చెలరేగాయి. ఆర్థిక సంక్షోభంలో "ఎమర్జన్సీ"కి ముందు, తర్వాత జయప్రకాష్ ఉద్యమంతో సంఘపరివారం పుంజుకుంది. మొరార్జీ పోయాడు. మైదానం దొరికింది. కాంగ్రెస్ అవినీతిలో పడింది. 1981-85 మధ్య కాలంలో చెలరేగిన "రిజర్వేషను వ్యతిరేక ఉద్యమం" ఆ తర్వాత 1986-88లో వచ్చిన "గుజరాతీ అస్మిత", సంఘ పరివారానికి పట్టు నిచ్చింది. 1989లో "రామశిలాపూజ" "ఇటుకల సేకరణ" 1990లో అద్వానీ రథయాత్ర సోమనాథ్ నుండి బయల్దేరడం, 1993లో గుజరాత్ మతకల్లోలాల్లో 200 మంది ప్రాణాల బలి, సూరత్‌లో ఆరునెలలపాటు సాగిన మతకల్లోలాలు, ముస్లిములపై దాడులు, మానభంగాలు, వీరోచిత చర్యలుగా ముందుకు వచ్చి సంఘపరివారం హిందూరక్షకులుగా స్థిరపడ్డారు మధ్యతరగతిలో - అదే కాంగ్రెసుకు ప్రత్యామ్నాయం అయింది. మతాలవారీగా "సమాజ విభజన" (పోలరైజేషన్) జరిగింది. 1991లో 26 స్థానాల్లో 20స్థానాలు బీజేపీకి లోక్‌సభలో దక్కాయి. 1995లో ఒకసారి 1998లో ఒకసారి శాసనసభ బీజేపీ వశం అయింది. 1998లో శంకర్‌సింగ్ వాఘేలా ముఖ్యమంత్రి అయ్యాడు. అతడి నిష్క్రమణ తర్వాత కేశుభాయి పటేల్ - ఆ తర్వాత నరేంద్రమోడీ - ఆర్.ఎస్.ఎస్. ప్రచారకుడు-బ్రహ్మచారి "హిందూరాష్ట్ర" "ఎజెండాను" ఆచరణలో పెట్టాడు. ముస్లిములను లొంగదీసుకోవడానికి దాడుల్ని ప్రోత్సహించాడు.

ఈ క్రమంలో పటేలు, బనియాలు, క్షత్రియులు బీజేపీ వెనుక చేరారు. వ్యాపార ప్రయోజనాన్ని బీజేపీ కాపాడింది. దళారీ వ్యాపారం, ముఖ్యంగా నల్లడబ్బు చెలామణి, షేర్‌మార్కెట్టు, హవాలా, కొత్తసంపన్న వర్గాలకు ప్రపంచీకరణ వల్ల ఊతమిచ్చాయి. తరచూ జరిగే మతకల్లోలాలు మైనారిటీ వర్గాలను శాశ్వత సంక్షోభంలోకి నెట్టాయి.

దేశంలో మొత్తంగా 8 శాతం ఆదివాసీలున్నారు. కాని గుజరాతులో వారు 15 శాతం వున్నారు. వారిని సంఘపరివారం తన పట్టులోకి కొంతలో కొంత తేగలిగింది. వారే మొన్నటి మారణకాండ సమూహాల్లో చేరారు. వారు చాలా మిలిటెంట్లు-విధేయులు దేన్నీ నమ్మరు - నమ్మితే వదలరు. వారిని క్రిస్టియన్ల ప్రాబల్యంలోకి పోనీయకుండా క్రైస్తవమత ప్రచారానికి అడ్డువేశారు. "డాంగ్" జిల్లాలో 40 దాకా దాడులు చేశారు. భీతావహం సృష్టించారు సంఘపరివారం వారు. ఒరిస్సాలో కూడా ఆదివాసుల్ని ఇదే పద్ధతిలో "నిర్మాణం" చేశారు. ఆ క్రమంలోనే క్రిస్టియన్ ఫాదర్ గ్రాహంస్టేయిన్సును పిల్లలతో సహా కారులో దగ్ధం చేసి ఫాదర్లకు భీతావహం సృష్టించారు. ఇతరత్రా సిస్టర్లను చెరిచారు.

దళితులు విడిగా సంఘటితపడే

స్థాయికి ఎదగలేదు. కులాల ప్రత్యేక ఉనికిలో అందరూ ఒకటికావడం కష్టం. మతం కారణంతో రెచ్చిపోయి ఉద్రేక కాలంలో ఒకటి కాగలరు. గుజరాత్ ముస్లిములపై జరిగిన దాడుల్లో దళితులూ పాల్గొనడం వైపరీత్యం. కులం వారిని ఒకటి చేయజాలదు, చేసినా చేదే మిగులుతుంది.

గుజరాత్‌ను హిందూరాష్ట్ర ప్రయోగంలో రాటు దేల్చడానికి ఆదివాసుల్ని తన ప్రాబల్యంలోకి తెచ్చుకున్నారు. అవసరమైనప్పుడు వారిని తాత్కాలికంగానైనా ముస్లిములకు వ్యతిరేకంగా వాడుకునేట్లు చేశారు. ఆ విధంగా మొన్న ఫలితం సాధించారు. తెగల పగల్ని బాగా వుపయోగించుకోగలిగారు. ఎంతటి దరిద్రులైనా ఆర్థికాంశాలమీద ఒకటి కాలేకపోతున్నారు. వారు ఒకటికానంతవరకు సమస్య అలాగే వుంటుంది. కరువు కాటకాలు, ప్రకృతి బీభత్సాలు వారిని సుదూర భవిష్యత్తులోనైనా ఏకం చేయగలగుతాయి. వామపక్షాల వారు ఆర్థిక పోరాటాల్ని నిరంతరం కొనసాగించి విస్తృతం చేయాలి.

పశ్చిమతీరం ద్వారా వివిధ తెగలు, మధ్య యుగాల్లో పశ్చిమాసియా నుండి భారతదేశంలో ప్రవేశించి వుంటాయి. వారి మధ్య వైరుధ్యాలు, స్థానికంగా, మతాల వారీగా భిన్నం కావడం వల్ల పెరిగివుంటాయి. అందుకే మహారాష్ట్రల్లో కొందరు తీవ్రమైన ముస్లిం వ్యతిరేకులు – అలాగే గుజరాత్‌లో వున్నారు.

మొదట హిందూ మహాసభ, ఆ తర్వాత ఆర్.ఎస్.ఎస్. మహారాష్ట్రలోనే జన్మించాయి. సావర్కర్ (హిందూమహాసభ నిర్మాత 1928లో హిందూత్వ సిద్ధాంతం ప్రతిపాదించినవాడు) ఆ తర్వాత హెగ్డేవర్ (ఆర్.ఎస్.ఎస్. స్థాపకుడు) ఆ తర్వాత గోల్వాల్కర్ (ఆర్.ఎస్.ఎస్. అధినేత) ఆ తర్వాత బాల్‌థాకరే (శివసేన) మహారాష్ట్ర నుండే వచ్చారు. తెగలవైరం మతాల వైరంగా మారింది.

శివాజీ ఔరంగజేబుల వైరం, రాజ్యపరంగా గాక, మతపరంగా స్థిరపడ్డాయి. సంత్‌జ్ఞానేశ్వర్ తిలక్ లాంటివారి ఆలోచనలకు సామరస్య భావనకు తావులేకుండా పోయాయి. పాక్షికదృష్టి కసిగా ప్రబలింది. ఆర్థికపోరాటాలే పరిష్కారాలు.

1939లో ఆర్ఎస్ఎస్ అధినేతగా వున్న గోల్వాల్కర్, "మనము–మనజాతి" అనే ఆలోచనను రూపొందించాడు. హిందువుల ఆలోచనలకు మార్గదర్శకంగా "బంచ్ ఆఫ్ థాట్స్" రాశాడు. అతని "జాతి సిద్ధాంతం" ఇక్కడ ఆలోచించదగినది – అది హిందువులు కాని వారిని శాశ్వతంగా "అభారతీయులు"గా రెండో తరగతి పౌరులుగా సూత్రీకరించింది.

– **"హిందుస్థాన్‌లో వుండే విదేశీ తెగలు, జాతులు హిందూ సంస్కృతి భాషల్ని తమవిగా స్వీకరించాలి. హిందూ మత ఔన్నత్యాన్ని, జాతిని, గొప్పదనాన్ని ఆమోదించి పాటించడం నేర్చుకోవాలి. తద్భిన్నంగా వుండడానికి వారికి హక్కులేదు. వీరు ప్రత్యేక అస్తిత్వాన్ని వదులుకోవాలి. హిందూజాతిలో కలిసి పోవాలి. వారు ఈ దేశంలో వున్నా వారికి ప్రత్యేక ప్రతిపత్తి అనేది వుండదు. అలా కోరరాదు. ప్రత్యేక పౌరహక్కులు వుండవు. వారంతా హిందూజాతికి లోబడి అప్రధానంగా తక్కువ స్థాయిలో వుండాలి"**

'హిందూ రాజ్యం' ఆర్.ఎస్.ఎస్. అంతిమలక్ష్యం – "అఖండ భారతం" దాని ఆశయం – జంబూద్వీపాన్ని వశం చేసుకోవడం దాని ప్రతిజ్ఞ. ఆ మేరకే సంఘపరివారం 75

సంవత్సరాలుగా పనిచేస్తూ వుంది. ఆదివాసుల్లో, గిరిజనుల్లో, స్త్రీలలో, కార్మికరంగంలో, రైతుల్లో, యువతలో, విద్యార్థుల్లో వివిధ సంఘాలున్నాయి. చరిత్రను తిరగతోడి "హిందూ సెంటిమెంటు"ని రెచ్చగొట్టి ఆర్ఎస్ఎస్ వారు తమ బలాన్ని పుంజుకుంటున్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ పాతాళహోమం సాధించిన ఫాసిస్టు విజయం.

ఇలాంటి ఆలోచనలతోనే "పునరుద్ధరణవాదా"న్ని (రివైవలిజం) వైదిక సనాతన ధర్మాన్ని తన "ఆనందమఠ్" నవలలో ప్రచారం చేసిన వాడు బంకించంద్ర – ఆయన "వందేమాతరం గీతం" ఆర్.ఎస్.ఎస్. వారికి ప్రాణం – గతాన్ని పొగిడి వర్తమానాన్ని అవహించి భవిష్యత్తును పొందడం వారి వ్యూహం – అదే వారి హిందూత్వం. దానికి మానవ సంస్కారంలేదు.

ఆ మేరకే వివిధ సంఘాల్ని స్థాపించి చాలాకాలంగా ముందుకు సాగుతున్నారు. ఇది అర్థం కానంతవరకు వారి విషయం అర్థం కాదు. వారిదాడులు ఒక నిర్దిష్ట లక్ష్యంతో సాగాయి. 'హిందూరాష్ట్ర' పటిష్టీకరణలో భాగంగానే గుజరాత్‌దాడులు పరమత అదుపు కోసం సాగాయి. ఇంకా సాగుతాయి కూడా – హిట్లరు వారసులు ఆర్ఎస్ఎస్ వారు.

నేను రెండోసారి (జూన్ 22–27) ఒక కవి సమ్మేళనంలో పాల్గొనడానికి అహ్మదాబాద్ పోయాను. అక్కడి వారు కొందరు "మృత్యువుకు వ్యతిరేకంగా భయానికి వ్యతిరేకంగా కవిత" శీర్షికతో 25 జూన్ నాడు కవిసమ్మేళనం నిర్వహించారు. హిందీ, తెలుగు, ఉర్దూ గుజరాత్ కవులు పాల్గొన్నారు. గుజరాతీ కవయిత్రి సరూప్ బెన్ దీనిని నిర్వహించారు.

గుజరాత్‌లో హిందూత్వవాదులు మృత్యుభయాన్ని ముస్లిములపై కురిపించారు. దాన్ని ప్రతిఘటించాలి. జాతి దురహంకారంతో విర్రవీగిన హిట్లర్‌కు పతనం తప్పలేదు.

కవితోటి మానవుల్ని పట్టించుకునే సంస్కృతికి చెందిన వాడు. ఇదే మాట చెబుతూ కవిత చదివాను కవి సమ్మేళనంలో

"గాంధీ గుండెను దూసుకెళ్ళిన
గాడ్సే తుపాకీ గుళ్ళు
అంతటితో ఆగలేదు
ఏనాడూ చల్లారలేదు
'అఖండ భారతం' కల చూస్తూనే వున్నాయి
హిందూత్వ దుర్మార్గం శాసిస్తూనే వున్నాయి'

ఇలా సాగిన కవితను హిందీ చేసి చదివాను. రవీంద్రుడు సంభావించినట్లుగా "భయం లేని బుద్ధిని, తల ఎత్తుక తిరిగే ఆత్మ విశ్వాసంతో మానవత్వ స్థాపనకోసం" అక్షరయుద్ధం చేయకతప్పదు. సెక్యులరిజం ప్రజాస్వామ్యానికి ప్రాణం – దానిలక్ష్యం సోషలిజం.

ప్రతి విషయాన్ని దాని సమగ్రతలో చూడడం శాస్త్రీయ దృక్పథం – కేవలం కనిపించే సంఘటనలను ఒట్టి ఒక ఆవేశానికి లోను కావడం బలహీనత – ప్రజాస్వామిక వాదులు, వామపక్షాలవారు, లౌకిక వ్యవస్థను కోరేవారు ఒకటిగా ఆలోచించాలి. "జినోసైడ్" దుర్మార్గాల్ని ప్రతిఘటించడానికి దీర్ఘకాలిక కార్యక్రమం చేపట్టాలి – ప్రజాస్వామ్యం పటిష్టంకానంతవరకు "సెక్యులరిజం" వేళ్లూనదు – భిన్నాభిప్రాయాల సహజీవనం ప్రజాస్వామ్య యుగ లక్షణం – దీన్ని భగ్నం చేయడానికి "ప్రపంచీకరణ" ద్వారా "సామ్రాజ్యవాదం" దేశం నాలుగు చెరగులా వ్యాపిస్తూ వుంది" "స్వచ్ఛందసంస్థలు" విషయాన్ని రాజకీయేతరంగా వర్గేతరంగా చిత్రించడానికి సాంఘిక వినయాన్ని ప్రచారం చేస్తున్నాయి.

ఈ తరుణంలో కష్టజీవులతో మమేకం చెందేవారు ఇంటా బయట బాధ్యతతో ప్రవర్తించి మతోన్మాదుల్నీ సామ్రాజ్యవాదుల్ని ప్రతిఘటించాలి – ❖

భగత్ సింగ్ ఎక్కడ? సావర్కార్ ఎక్కడ?

కె గడ్డెన్న

"ఒక స్వాతంత్ర్య సమరయోధునిగా వీర్‌సావర్కార్‌కు దక్కాల్సిన గౌరవం దక్కలేదు. స్వాతంత్ర్య సంగ్రామంలో భగత్‌సింగ్, చంద్రశేఖర్, అజాద్ అసఫ్, ఖుల్లహ్‌లతో సమానంగా సావర్కార్ సేవలందించాడు. ఆయన కేవలం హిందూత్వవాదులకు మాత్రమే గాక యావత్ జాతికి ప్రేమాస్పదుడుగా మారలేదు".

– (మే 4న అండమాన్‌నికోబార్ విమానాశ్రయాన్ని సావర్కార్ విమానాశ్రయంగా నామకరణం చేస్తూ కేంద్ర హోం మంత్రి అద్వానీ...)

స్వాతంత్ర్యోద్యమ చరిత్ర గురించి తెలియని వారు అద్వానీ పలుకులు వింటే నిజమేకాబోలు అనుకుంటారు. సావర్కార్‌కు ఏదో జరగరాని అన్యాయం జరిగిపోయిందను కుంటారు. చరిత్ర గురించి ఏ మాత్రం పరిజ్ఞానం వున్నా అద్వానీ తెచ్చిన పోలిక ఎంత అసంబద్ధమైనదో ఇట్టే గ్రహిస్తారు. సామ్రాజ్య వాదులను తొడకొట్టి సవాల్ చేసిన విప్లవ కిశోరం భగత్‌సింగ్ ఎక్కడ ? క్షమాబిక్ష కోరుతూ బ్రిటీష్ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్న వీర్‌సావర్కార్ ఎక్కడ? మాతృభూమి దాస్యశృంఖలాల్ని ఛేదించేందుకు సామ్రాజ్యవాదులపై కొదమ సింగంలా పోరాడి 24ఏళ్ళ ప్రాయంలోనే ఉరికంబమెక్కిన ధీరుడు భగత్ సింగ్. సామ్రాజ్య వాదులతో అడుగడుగునా రాజీ పడిన భీరుడు సావర్కార్. నా జీవితంలో దేవుణ్ణి ఎన్నడూ తలచుకోలేదు. దేవుడనేవాడుంటే నా దేశస్తులనుభవిస్తున్న కష్టనష్టాలను చూస్తూ ఎందుకు వూరుకుంటున్నాడు. అటువంటి దేవుణ్ణి ఈ ఉరి కంబం మీదనుంచి తలచుకుని పిరికిపందగా మారదలచుకోలేదని స్పష్టంగా ప్రకటించిన గొప్ప విప్లవ కారుడు భగత్‌సింగ్. జాతీయవాదాన్ని మతభావ జాలంతో సమ్మిళితం గావించేందుకు ప్రయత్నించిన మతవాది ఈ వీర సావర్కార్. మంత్రాలకు చింతకాయలు రాలవని, సత్యం, అహింస, సత్యాగ్రహాలతో సామ్రాజ్యవాదం పోదని, విప్లవం ద్వారానే ఈ దేశానికి, ఈ జాతికి విముక్తి అని భావించి హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీని భగత్ సింగ్ స్థాపించగా, సావర్కార్ హిందూత్వ వాదాన్ని స్వీకరించిన తరువాత బ్రిటీష్ వారి అడుగులకు మడుగులొత్తే వైఖరి తీసుకున్నాడు. కొంత మంది బంధువులు ఎంతగా ప్రాధేయపడినప్పటికీ బ్రిటిష్ వారికి క్షమించమని లేఖ రాసేందుకు తిరస్కరించినవాడు భగత్‌సింగ్. ఎవరూ అడక్కుండానే బ్రిటీష్ ప్రభుత్వానికి క్షమాభిక్ష కోరుతూ లేఖ రాశాడు సావర్కార్. ఇలా వివరించుకుంటూ పోతే పెద్ద ఉద్గ్రంథమే అవుతుంది. ఇక్కడ గమనించాల్సిన అంశమేమిటంటే ఏ విషయంలోనూ భగత్‌సింగ్‌కు సావర్కార్ సరితూగడు. సావర్కార్‌ను వీరుడు, శూరుడు అని ప్రచారం చేసే సంఘపరివార్ నేతలు 1913 నవంబర్ 14న భారత ప్రభుత్వ హోంసభ్యునికి వి.డి. సావర్కార్(ఖైదీ నెం, 32778) పెట్టుకున్న దరఖాస్తు విషయాన్ని ఉద్దేశపూర్వకంగానే విస్మరిస్తున్నారు. ఇది దాచేస్తే దాగని సత్యం. ఆ రోజు సావర్కార్ రాసిన ఆ దరఖాస్తులోని ముఖ్యమైన వివరాలు ఇలా వున్నాయి. "1911 జూన్‌లో నేను ఇక్కడకు వచ్చినప్పుడు మిగిలిన నా పార్టీ ఖైదీలతోపాటు నన్ను కూడా ప్రధాన కమిషనర్ కార్యాలయానికి తీసుకువెళ్ళారు. అక్కడ నన్ను 'డి' తరగతికి చెందిన అంటే ప్రమాదకర ఖైదీగా వర్గీకరించారు. మిగిలిన వారిని 'డి' తరగతి కింద వర్గీకరించలేదు. ఆ తరువాత ఒంటరి ఖైదీగా నేను ఆరు మాసాలు గడిపాను. మిగిలిన ఖైదీలు అలా చేయలేదు. ఆ కాలంలో నా చేతులు నెత్తురు కారుతున్నప్పటికీ పీచుతో తాళ్ళు పేనవలసి వచ్చేది. ఆ తరువాత నన్ను నూనె గానుగ దగ్గర పెట్టారు. జైల్లోకెల్లా అత్యంతకఠినమైన పని ఇది. ఈ మొత్తం కాలంలో నా ప్రవర్తన ఎంతో మంచిగా వున్నప్పటికీ ఈ ఆరుమాసాలు ముగింపులో సైతం నన్ను జైలు బయటకు పంపలేదు. నాతో వచ్చిన ఇతర ఖైదీల పరిస్థితి వేరుగా వున్నది. ఆనాటి నుండి ఈ నాటివరకు నా నడవడికను సాధ్యమైనంత మంచిగా మలచుకునేందుకే ప్రయత్నిస్తున్నాను. ప్రమోషన్‌కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు నేను ఓ ప్రత్యేక తరగతికి చెందిన ఖైదీని గనుక నాకు ప్రమోషన్ ఉండదని చెప్పారు. ఎప్పుడైనా మేము మంచి ఆహారం కోసం లేదా ప్రత్యేకమైన ఆదరణ కోసం అడిగినపుడు –మీరు సాధారణ ఖైదీలు మాత్రమే. ఇతరులు ఏమి తింటారో మీరూ అదే తినాలి– అని మాతో అనేవారు. అయ్యా ఆ రకంగా ప్రత్యేకమైన అసౌకర్యాలకోసమే ప్రత్యేకమైన ఖైదీలుగా వున్నాము.

ఈ కేసులో వున్న అత్యధికులను బయటికి పంపుతున్నప్పుడు నన్ను కూడా విడుదల చేయమని కోరుతున్నాను. కొందరిని పది పన్నెండుసార్లు బయటకు పంపారు. కాని నన్ను మాత్రం ఒక్కసారి కూడా వారితో పంపలేదు.

నేను గనుక భారతీయ చెరసాలలో వున్నట్లయితే ఈ పాటికి మంచి రెమిషన్‌ను సంపాదించివుండే వాడిని. ఇంటికి మరిన్ని ఉత్తరాలు రాసుకుంటూ వుండే వాడిని. ఇంటికి వెళ్ళి రావటం కూడా జరిగేది. నేను భారతీయ చెరసాల మాదిరి సౌకర్యాలు పొందలేక పోతున్నా. వలన నిబంధనల ఖైదీగానూ సౌకర్యాలు పొందలేక పోతున్నా. కనుక ఇతర ఖైదీల మాదిరిగానే నన్ను కూడా భారతీయ చెరసాలకు పంపటమో లేక దేశాంతరవాస శిక్ష పడినవానిగా భావించటమో చేయడం ద్వారా దయచేసి నేనిప్పుడున్న అసంగత పరిస్థితికి స్వస్తి చెప్పగలరు. నేనేమీ ప్రత్యేకమైన ఆదరణను అడగటం లేదు. రాజకీయ ఖైదీగా ఆ మాత్రాన్ని ప్రపంచంలోని

"భగత్‌సింగ్ ధైర్య సాహసాల్ని అంచనా వేయడం అసాధ్యం. అతను సహచరులతో దేశం కోసం ఉరికంబ మెక్కడం అనే చర్య అతులిత ధైర్య కిరీటాన్ని అలంకరించింది. ఆ యువకుల దేశభక్తి, క్రియాశీలాల్ని గురించి ఎంతగా పొగడ్తలు వర్షించినా – వాటన్నింటితో నేను ఏకీభవిస్తాను. మనం (మేము) వారిలాగా మన ధైర్య శక్తిని వినియోగించక పోయినా – వారి త్యాగాన్ని, ధైర్యాన్ని, అపార సాహసాన్నీ ప్రశంసించాల్సిందే!"

– మహాత్మాగాంధి

కందుల నారాయణమ్మ
1వ వార్డు కౌన్సిలర్

యండ్లా కాశయ్య
2వ వార్డు కౌన్సిలర్

యండ్లా కాశయ్య
2వ వార్డు కౌన్సిలర్

నందిగం సుస్మితా భూషణకుమారి
3వ వార్డు కౌన్సిలర్

చెరుకుపల్లి నాగమణి
4వ వార్డు కౌన్సిలర్

కొమ్ము యోగమ్మ
5వ వార్డు కౌన్సిలర్

జలకూరి సత్యవతి
6వ వార్డు కౌన్సిలర్

జి. నాగకాశీనాయక్
7వ వార్డు కౌన్సిలర్

ప్రగతి పథంలో

మార్కాపురం పురపాలకసంఘం

మార్కాపురం, ప్రకాశంజిల్లా.

పిన్నిక చక్రపాణియాదవ్
8వ వార్డు కౌన్సిలర్

టి. లక్ష్మిసుబ్బయ్య
15వ వార్డు కౌన్సిలర్

కొప్పుల శ్రీనివాసులు
9వ వార్డు కౌన్సిలర్

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి
ఎం.పి.,

శ్రీ కె.పి.కొండారెడ్డి
ఎమ్మెల్యే, మార్కాపురం
ఎక్స్అఫీషియో మెంబర్

శ్రీ కరికాల్ వళవన్
జిల్లా కలెక్టర్

శ్రీ జక్కా లక్ష్మీప్రకాశరావు
మున్సిపల్ ఛైర్మన్,
మార్కాపురం

శ్రీ షేక్ షేక్షావలి
మున్సిపల్ వైస్ ఛైర్మన్,
మార్కాపురం

మద్దెల శ్రీనివాసులు (బుజ్జి)
16వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చీఫ్‌విప్

మద్దెల శ్రీనివాసులు (బుజ్జి)
16వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చీఫ్‌విప్

దూదేకుల చిన్నఫకీర్‌సాహెబ్
10వ వార్డు కౌన్సిలర్

చిలకపాటి పొట్టిచెన్నయ్య
17వ వార్డు కౌన్సిలర్

పొదిలి కోటమ్మ
11వ వార్డు కౌన్సిలర్

బలభద్రుని రామయ్య
18వ వార్డు కౌన్సిలర్

పఠాన్ అమీరుల్లాఖాన్
12వ వార్డు కౌన్సిలర్

పఠాన్ అమీరుల్లాఖాన్
12వ వార్డు కౌన్సిలర్

గోనుగుంట్ల బిపిన్‌చంద్రపాల్
19వ వార్డు కౌన్సిలర్

మార్కాపురం మున్సిపాలిటీ 2000-2001 వార్షిక సంవత్సరంనుండి ఇప్పటివరకు ఆయావార్డులలో అభివృద్ధిపనుల నిమిత్తం వివిధగ్రాంటులద్వారా మంజూరైన నిధులు

1వ వార్డు	12,67,500-00	13వ వార్డు	3,43,000-00
2వ వార్డు	1,31,800-00	14వ వార్డు	8,29,150-00
3వ వార్డు	6,35,000-00	15వ వార్డు	7,62,000-00
4వ వార్డు	12,36,700-00	16వ వార్డు	7,94,400-00
5వ వార్డు	10,31,000-00	17వ వార్డు	4,77,920-00
6వ వార్డు	18,65,550-00	18వ వార్డు	7,06,120-00
7వ వార్డు	23,98,000-00	19వ వార్డు	5,63,000-00
8వవార్డు	19,76,120-00	20వ వార్డు	5,40,600-00
9వ వార్డు	29,40,300-00	21వ వార్డు	12,09,400-00
10వ వార్డు	15,53,000-00	22వ వార్డు	7,28,000-00
11వ వార్డు	2,75,000-00	23వ వార్డు	7,04,100-00
12వ వార్డు	5,25,000-00	24వ వార్డు	2,77,64,640-00

పట్టణములో ప్రధాన రహదారులలో ఎస్.వి. ల్యాంపులు బిగించుటకు	4,00,000-00
వై పాలెం రోడ్డులోని పాత పోస్టాఫీసు రోడ్డు, కంభం రోడ్డు మరియు పూల సుబ్బయ్య కాలనీ ఆర్చి రోడ్డులలో సి.ఎం. అస్యూరెన్స్ గ్రాంట్‌తో కాలువలు నిర్మించుట (పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్)	22,00,000-00
మున్సిపల్ స్కూళ్ళనందు ఫర్నిచర్ కొనుగోలుకు జనరల్ ఫండ్ నుండి ఖర్చు చేసింది	1,50,000-00
మొత్తం	3,05,14,640-00

ఆకుల సావిత్రి
13వ వార్డు కౌన్సిలర్

ఆకుల సావిత్రి
13వ వార్డు కౌన్సిలర్



ఎ.వి. రమణి
మున్సిపల్ కమిషనర్

బొంతల మల్లేశ్వరి
20వ వార్డు కౌన్సిలర్

పూసల బాలకోటయ్య
14వ వార్డు కౌన్సిలర్

బాసాని విజయలక్ష్మి
22వ వార్డు కౌన్సిలర్

షేక్ ఖాసిం
23వ వార్డు కౌన్సిలర్

కుంచగిరి చెన్నారెడ్డి
కో-ఆప్షన్ మెంబర్

కుంచగిరి చెన్నారెడ్డి
కో-ఆప్షన్ మెంబర్

మొఘల్ ఉస్మాన్‌బేగ్
కో-ఆప్షన్ మెంబర్

వెల్లంకి కామేశ్వరి
కో-ఆప్షన్ మెంబర్

వెల్లంకి కామేశ్వరి
కో-ఆప్షన్ మెంబర్

టి. వెంకట సత్యనారాయణ
21వ వార్డు కౌన్సిలర్

టి. వెంకట సత్యనారాయణ
21వ వార్డు కౌన్సిలర్

32A

Best Compliments From...

SREE VASAVI AGENCIES

Prop: **Golla Vasudeva Rao**

Markapur, Cumbum, Prakasam Dist.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

55వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక ప్రచురిస్తున్న ప్రత్యేక స్పెషల్‌కు ఇవే మా శుభాకాంక్షలు...

వుండేల ఈశ్వరరెడ్డి
B.Sc
శానిటరీ ఇన్‌స్పెక్టర్
మార్కాపురం మున్సిపాలిటీ

కె. మాల్యాద్రి
ఎ.ఇ.
మార్కాపురం మున్సిపాలిటీ

అభివృద్ధి పథంలో

గణపవరం గ్రామపంచాయతి

త్రిపురాంతకం (మం), ప్రకాశంజిల్లా

చేసిన అభివృద్ధి కార్యక్రమాలు : 1.ఎస్.సి.కాలనీలో పనికి ఆహారపథకం క్రింద రు.1,00,000లతో గణపవరం నుండి యానాదికాలనీ రోడ్డు నిర్మాణం, 2) ఎస్.జి.ఎస్.వై. క్రింద దూపాటి చిన అంకయ్య ఇంటినుండి మాచర్ల మోషియ్య ఇంటివరకు, ఒ.సి.కాలనీలో లక్ష్మయ్య ఇంటినుండి బోయ వెంకటేశ్వర్లు ఇంటివరకు మరియు బి.సి. కాలనీలో పలుగురాతి హనుమయ్య ఇంటివద్దనుండి బాలరాజు ఇంటివరకు రోడ్డు పనులు చేయడంజరిగింది. 3) బావి రిపేర్లు చేయడం జరిగింది, 4) బస్టాండ్‌లో బోరు రిపేర్లు, ప్లాట్‌ఫారం నిర్మాణం, 5) వీధిలైట్లు వేయడం జరిగింది. (మండలంలో మొదటిస్థానంలో బెస్ట్ అనిపించిన పంచాయతి)

లక్ష్యాలు : 1. కోదాన్ ఇంటివద్దనుండి వీరమల్లయ్య ఇంటివరకు సైడ్ డ్రైన్స్, 2) మాల వెంకట నర్సయ్య ఇంటివద్ద బావి, అగస్టీన్‌సార్ ఇంటివద్ద బావి రిపేర్లు, ఎస్.సి.కాలనీలో పూర్తి డ్రైయిన్స్, కె.జి. రోడ్డువద్ద బస్టాండ్ నిర్మాణం, 5. కమ్యూనిటీ హాలు నిర్మాణం, 6. గ్రామంలో కుళాయిల ఏర్పాటు

వార్డు మెంబర్లు

- పులగొర్ల వెంకయ్య
- తాళ్ళూరి సుబ్బయ్య
- తిరపతి మూర్తెమ్మ
- మాచర్ల చినసుందరరావు
- బత్తుల మూర్తెమ్మ
- గుంటక వెంకటేశ్వరరెడ్డి
- నూనె వీరమల్లారెడ్డి
- మాచర్ల చిన తిపురయ్య
- జెన్నెపోగు యోహాను
- మండాది అమరమ్మ

డా॥ మన్నె రవీంద్ర
జడ్.పి.వైస్ ఛైర్మన్

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి
ఎం.పి., ఒంగోలు

శ్రీ ఎం. నాసరరెడ్డి
ఎం.పి.పి., త్రిపురాంతకం

శ్రీ బి.వి.ఎస్.సాయికుమార్
ఎం.పి.డి.ఒ., త్రిపురాంతకం

మాచర్ల సుందరమ్మ
సర్పంచ్

శ్రీ ఎం. నాగేశ్వరరావు
గ్రామ టి.డి.పి. నాయకులు

శ్రీ అలవాల చెన్నారెడ్డి
మాజీ సర్పంచ్

శ్రీ నూనె చరభారెడ్డి
మాజీ సర్పంచ్

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు

ఇవే మా స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు...

☎ (08816) 34483, 33514

స్థాపితం : 1942

మీనా

బ్రెడ్స్, బన్స్ & రస్క్స్

శ్రీ మీనా

బిస్కెట్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ.

16-3-1, మీనా రోడ్డు, పోస్టు బాక్సు నెం.: 60

భీమవరం -534 201, ప॥గో॥జిల్లా.

Best Compliments

Ph : 08594 - 43533

Jaya Rao Purimitla, M.A., B.Ed.,

ORPHAN HOME

INDIAN GOSPEL & SOCIAL SERVICE VOLUNTARY ORGANISATION

H.No. 8-515, Indira Colony, Parchur-523 169. Prakasam Dt., A.P.

పూర్వ ... సేకరణ

స్ఫూర్తి : ...

... విక్రమ్, ...

... Cell : ...2055065

100 కోట్ల భారతీయుల ఆకలి తీర్చుటకై శ్రమించే రైతుసోదరులకు

S.R. ఆగ్రోటెక్ వారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

నాణ్యమైన విత్తనములకు ప్రసిద్ధి

అంకూర్ విత్తనం గుప్పెడు - పంట పండును బండెడు

అంకూర్ సీడ్స్ వారి సరిక్రొత్త హైబ్రిడ్ ప్రత్తి

గీత - అక్క - సీత

అంకూర్ సీడ్స్ వారి అద్భుత మిర్చి వంగడాలు

అంకూర్ = 228 - శృతి - మాత

ఫోన్ : 321125

S.R. ఆగ్రోటెక్

రాజాగారితోట, టి.టి.డి. కళ్యాణమండపం ఎదుట, గుంటూరు.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

55వ స్వాతంత్ర్య దినోత్సవసందర్భంగా ప్రత్యేక సంచిక విడుదల చేస్తున్న ప్రజాశక్తి దినపత్రికకు ఇవే మా శుభాకాంక్షలు...

సిహెచ్.రఘునాథరావు
బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్
మార్కాపురం మున్సిపాలిటీ

సయ్యద్ నూర్‌సాహెబ్
టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్
మార్కాపురం మున్సిపాలిటీ

Best Compliments

A.V. RAMBABU

Special Class Contractor

Jawahar Nagar, Markapur-523 316
Ph : 08596-22606,
24924 (R), 25555 (O)

ప్రజాశక్తి ప్రచురిస్తున్న ఆగస్టు 15 స్పెషల్‌కు స్వాగతం...

అభివృద్ధి పథంలో

కంభాలదిన్నె గ్రామపంచాయతి

పామూరు మండలం,
ప్రకాశంజిల్లా.

సిహెచ్. ఆదిలక్ష్మమ్మ
సర్పంచ్

ఎ. సుబ్బమ్మ
ఉపసర్పంచ్

సర్పంచ్: సిహెచ్. ఆదిలక్ష్మమ్మ ఉపసర్పంచ్: ఎ. సుబ్బమ్మ

పాలకవర్గం

సిహెచ్. వెంకటకృష్ణయ్య, పొన్నగంటి కొండలరావు, పిచ్చాల మాలకొండయ్య, పిచ్చాల తిరుపతిరెడ్డి, ఒంగోలు ఏసాక్, నీలం కొండమ్మ, గోళ్ళ లక్ష్మమ్మ, కోళ్ళపల్లి పెదవెంగమ్మ, మోడి మాలకొండయ్య, నీలం స్వర్ణకుమారి, పోలుబోయిన నరసింహ

అభివృద్ధి కార్యక్రమాలు: + 24 లక్షల రూపాయలతో కంభాలదిన్నె పైలెట్‌ప్రాజెక్టు కింద రక్షిత మంచినీటి పథకం మంజూరు + వీధిలైట్లు 3 మంజూరు + పనికి ఆహార పథకంకింద కంభాలదిన్నె, రజాసాహెబ్‌పేట, రేణిమడుగు గ్రామాల్లో 8పనులు పూర్తి + కంభాలదిన్నెగ్రామానికి టెలిఫోన్‌సౌకర్యం కల్పించడమైనది. + ఖమ్మం మెట్టువారి సహకారంతో కంభాలదిన్నెలో చెట్లు నాటించడమైనది.

చేయవలసిన పనులు: + సిమెంట్ రోడ్లు, డ్రైన్‌నిర్మాణం + గ్రావెల్‌రోడ్లు వేయించుట + రేణిమడుగు గ్రామంలో గ్రావెల్ రోడ్లు వేయించుట

అభివృద్ధిపథంలో

పి.నాయుడుపాలెం గ్రామపంచాయతి

చీమకుర్తిమండలం, ప్రకాశంజిల్లా.

శ్రీ క్రిష్టిపాటి వెంకటేశ్వరరెడ్డి
కాంగ్రెస్ మాజీ ఎం.పి.పి

శ్రీ కె. పెద్దవెంకటేశ్వరరెడ్డి
మాజీ సర్పంచ్

శ్రీ బూచేపల్లి సుబ్బారెడ్డి
కాంగ్రెస్ ఎంపిపి, చీమకుర్తి

శ్రీ కూరాకుల రాఘవరెడ్డి
సర్పంచ్, పి.నాయుడుపాలెం

కూరాకుల రాఘవరెడ్డి : సర్పంచ్ ఇస్తర్ల ఏడుకొండలు : ఉపసర్పంచ్

సభ్యులు

శ్రీమతి టి. మరియమ్మ
కేశవరపు గిరి
శ్రీమతి మామిడి పిచ్చమ్మ
పచ్చా వెంకట్రావు
ఇనకల్లు సుబ్బారెడ్డి
పొదలకూరి కోటయ్య
బిరుదుల లింగయ్య
శ్రీమతి దమ్మాలపాటి అంజమ్మ
శ్రీమతి ఇజ్జగిరి అక్కమ్మ

అభివృద్ధిపనులు : గ్రామంలో రోడ్లను అభివృద్ధిపరచడం జరిగింది. 2) బోర్లను వేయించడంద్వారా మంచినీటి సమస్య తీర్చడం జరిగింది. 3) అగ్రహారంనుండి నాయుడుపాలెం మీదుగా పాటిమీదపాలెం వరకు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. 4)ఎస్.సి.కార్పొరేషన్ ద్వారా ఎస్.సి., ఎస్.టి. వర్గాల అభ్యున్నతికి కృషి. 5)ఎత్తిపోతల పథకం ద్వారా పొలాలకు నీటిసౌకర్యం కల్పించడం6) గ్రామంలో డ్రైనేజీ అభివృద్ధిపరచుట.



స్వతంత్రదేశాల నాగరిక అధికార యంత్రాంగం నుండి ఆశించవచ్చుననే నేను విశ్వసిస్తున్నాను. కొంత కాలం ఖైదీగా వుండే వారి పరిస్థితి వేరు. కాని అయ్యా నా ముందింకా యాభై ఏళ్ళున్నాయి. దయచేసి నన్ను భారతీయ జైలుకు పంపండి. అక్కడ నాకు శిక్షా కాలం తగ్గవచ్చు. ప్రతి నాలుగు నెలలకొకసారి నా వాళ్ళు చూడటానికి వస్తారు. అన్నిటికన్నా ముఖ్యంగా 14 ఏళ్ళలో విడుదలయ్యే నైతిక హక్కు (చట్ట బద్ధమైన హక్కు కానప్పటికీ) వుంటుంది. అలాగే మరిన్ని ఉత్తరాలు రాసుకోవచ్చు. అనేక చిన్నపాటి సౌకర్యాలూ వుంటాయి. నన్ను భారతీయ జైలుకు పంపని పక్షంలో అయిదేళ్ళ తరువాత తనవారిని కలుసుకునే ఇతర ఖైదీలవలె నన్ను కూడా విడుదల చేసి బయటకు పంపాలి. ఇదిగానీ దయచేస్తే ఇతరుల దోషాలకు కాక నా దోషాలకు నేను బాధ్యుడిగా వుంటాను. నేను ఇలా మిమ్మల్ని కోరడం ఎంత దయనీయమో నాకు తెలుసు. ఇది ప్రతి మానవుని ప్రాథమిక హక్కు. బయటకు వెళ్ళే అవకాశాలు నాకు చాలా తక్కువ. చివరి విషయమేమిటంటే 1911లో నేను క్షమాభిక్ష దరఖాస్తును పంపుకోవడం గురించీ, దాని మంజూరీకై భారత ప్రభుత్వానికి పంపటం గురించి మీ సన్నిధికి నేను గుర్తు చేసుకోవచ్చా?

భారత రాజకీయాలలోని తాజా పరిణామమూ, సఖ్యతతో కూడిన ప్రభుత్వ విధానాలూ రాజ్యాంగ పథాన్ని మరో మారు తెరిచాయి. ఈనాడు భారత శ్రేయస్సును, మానవతను హృదయపూర్వకంగా కోరుకునే ఏ ఒక్కరూ గుడ్డిగా ముళ్ళబాటలో అడుగుపెట్టరు. ఈ బాటయే 1906-1907లో ఉద్వేగపూరిత, నిరాశామయ పరిస్థితిలో శాంతి, పురోగమన పథం నుండి మమ్మల్ని తప్పించింది. కనుక ప్రభుత్వం దానికున్న పలు ప్రయోజనాల రీత్యా దయతో నన్ను విడిచి పెడితే పురోగతికి అత్యంతావశ్యకమైన రాజ్యాంగానికి, ఆంగ్ల ప్రభుత్వానికి విధేయతను ప్రగాఢంగా వ్యక్తం చేసే వారిలో నేనూ ఒకడిగా వుంటాను. మేము జైళ్ళలో వున్నంత వరకు ఘనమైన ప్రభువుల వారి విధేయ పాలితులకు చెందిన వందల, వేల ఇళ్ళల్లో నిజమైన ఉత్సాహం, సంతోషమూ వుండజాలవు. మేముగాని విడుదలైతే, సహజంగానే ప్రజలు ఉత్సాహంతో పొంగి పోతారు. ఏ రకంగా ప్రతీకారం తీర్చుకోవాలి అనేదాని కన్నా, ఏ రకంగా క్షమించాలి అన్న దృక్పథాన్ని ఏ ప్రభుత్వమైతే కలిగివుంటుందో ఆ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలుపుకుంటారు. పైగా నేను రాజ్యాంగబద్ధమైన మార్గానికి మారినందున భారత దేశంలోనూ, విదేశాలలోను వుంటూ అపమార్గం పట్టిన యువకులు ఎవరైతే ఒకప్పుడు నన్ను మార్గదర్శిగా భావించారో వారందరూ సక్రమమార్గంలోకి తిరిగి వస్తారు. నా పరివర్తన మనస్సాక్షి పూర్వకమైనది. గనుక ఏ స్థాయిలోనైనా ప్రభుత్వానికి సేవలు అందించేందుకు నేను సిద్ధంగా వున్నాను. నా భవిష్యత్ ప్రవర్తన కూడా ఇలానే వుండగలదని చెబుతున్నాను. నన్ను జైలులో వుంచటంవలన మీకు ఏమీ సమకూరదు. సర్వశక్తి సంపన్నుడు మాత్రమే దయతో వుండగలడు. దారి తప్పిన కుమారుడు ప్రభుత్వమనే సంరక్షకుని ద్వారం వద్దకు తప్ప ఇంకెక్కడికి తిరిగి రాగలడు?"- ఇలా సాగింది సావర్కార్ లేఖాయానం. వీర్‌సావర్కార్ త్యాగచరిత ఎంతటి ఘనమైనదో తెలుసుకోవడానికి ఇదొక మచ్చుతునక మాత్రమే. అటువంటి వ్యక్తిని భగత్‌సింగ్‌తో పోల్చడం ఎవరిని వంచించడానికి? జలియన్ వాలాబాగ్ మారణ హోమంలో ప్రజల రక్తంతో తడిసిన మట్టిని పిడికిలితో తీసుకుని బ్రిటిష్ పాలకులపై ప్రతీకారం తీర్చుకుంటానని భగత్ సింగ్ ప్రతిజ్ఞ చేశాడు. ఆ మారణ హోమం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. రెండురోజులపాటు నిద్రాహారాలు మానేసి బ్రిటిష్ ముష్కరులకు ఎలా గుణపాఠం చెప్పాలా అన్నదాని గురించే ఆలోచించాడు. సావర్కార్ ఎప్పుడైనా ఇలా ఆలోచించాడా?

ఒక సారి కుటుంబ సభ్యులు పెళ్ళి ప్రస్తావన తీసుకువచ్చినప్పుడు భగత్ సింగ్ దానిని నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తూ " ఈ బానిస దేశంలో నా పెళ్లంటూ జరిగితే అది దేశ సేవకై మరణించడంలోనే. ఆ పెళ్లి ఊరేగింపు వేలాది విప్లవ హృదయులతో సాగుతుంది. దేశ దాస్య విముక్తి కోసం ఆహుతైనవారే నా పెళ్లికి పెద్దలుగా వ్యవహరిస్తారని సగర్వంగా చాటాడు. మరి వీర్ సావర్కార్ నుంచి ఇటువంటి భావాలు కలలోనైనా వూహించగలమా? కొద్ది రోజులు కుటుంబానికి దూరంగా వుండేసరికే సావర్కార్ జైలులో విలవిలలాడిపోయారు.

భగత్‌సింగ్ ఒక వైపు విప్లవకారులను సంఘటిత పరుస్తూనే మరోవైపు జర్నలిస్టుగాను, ఉపాధ్యాయునిగాను కొంతకాలంపాటు పని చేశాడు. ఆ కాలంలో తనకు వచ్చిన జీతభత్యాలలో కొద్ది భాగాన్ని మాత్రమే తన తిండికి ఖర్చు పెట్టి మిగతా మొత్తాన్ని అంతటినీ విప్లవ సంఘాల కార్యకర్తలకోసం వెచ్చిస్తుండే వాడు. సాధారణంగా తన తిండి, బట్టలు, నిద్ర సుఖాల గురించి భగత్ సింగ్ అంతగా పట్టించుకునేవాడు కాదు. బ్రిటిష్ పాలనలో ప్రజలెదుర్కొంటున్న కడగండ్ల గురించే ఆయన ఆలోచనంతా. స్వాతంత్ర్యం ఒకరిస్తే వచ్చే పండో, వరమో, భిక్షో కాదని, ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ జన్మతః వున్న హక్కేననీ, దాన్ని వశం చేసుకోవడం పౌరుషం గల జాతి ప్రప్రథమ కర్తవ్యం అని భగత్‌సింగ్ ఉద్ఘాటించాడు.

వీర్ సావర్కారేమో తనను జైలునుంచి విడుదల జేస్తే బ్రిటిష్ ప్రభుత్వానికి విధేయంగా నడుచుకుంటానని, "దారి తప్పిన" తన అనుచరులనూ తన బాటలోనే నడిచేట్లు చూస్తానని చెప్పాడు. ఆహా! ఎంత దేశభక్తి.

1928లో సైమన్ కమిషన్ భారత దేశ పర్యటనకు వచ్చినప్పుడు వారిని వెనక్కు తరిమికొట్టాలని భగత్‌సింగ్ పిలుపునిచ్చాడు. వీర సావర్కార్ ఎన్నడైనా ఇటువంటి చర్య చేపట్టారా? ఇవన్నీ చరిత్రకు తెలుసు. ఆ చరిత్రను నిర్మించిన ప్రజలకు తెలుసు. భగత్ సింగ్ చరిత్రలోను, ప్రజల మనసుల్లోను తిరుగులేని స్థానం సంపాదించుకున్నారు. కీలక సమయాల్లో పరీక్షకు నిలవలేని పిరికిపందలు కాలగర్భంలో కలిసిపోతారు. ఇది చరిత్ర చెబుతున్న సత్యం. అద్వానీ గారు దీనిని గుర్తించాలి.

"భగత్‌సింగ్ అనే యువకుడు హఠాత్తుగా ప్రజల నివాళులందుకుంటూ, వారికి మార్గదర్శి అయ్యాడు. మామూలుగా అహింసావాదాన్ని బోధించే మహాత్మాగాంధి కూడా ఈనాడు భగత్‌సింగును కీర్తిస్తున్నాడు. బొంబాయి, షోలాపూర్, పెషావర్, మరెన్నో ప్రాంతాల్లో వందలాది మంది ప్రాణత్యాగాలు చేసినా - భగత్‌సింగ్ చూపిన ధైర్య సాహసాలూ, త్రికరణశుద్ధీ, ప్రాణాంకితం అనన్యసాధ్యాలు. అతులిత అగ్రశేణికి చెందాయి. 'దేశం కోసం ఎలా మరణించాలి' అనే పాఠాల్ని మనం భగత్‌సింగ్ నుంచి నేర్చుకోవాలి. ఆయన కుటుంబం మన జాతి కోసం చేసిన త్యాగాల్ని ఎన్నటికీ మరువబోము"

- జవహర్‌లాల్ నెహ్రూ

"ఒక మనిషిని మరొకడు దోచుకోడానికి అవకాశం లేని న్యాయ సమ్మతమైన సాంఘిక, రాజకీయ, ఆర్థిక వ్యవస్థను స్థాపించడం కొరకే మేం విప్లవాన్ని ఆరాధిస్తున్నాం!"

- సర్దార్ భగత్‌సింగ్

భారతదేశ చరిత్ర, సంస్కృతికి మైనారిటీల సేవలు

అస్ఘర్ ఆలీ ఇంజనీర్

భారతదేశం ఆశ్చర్యం కలిగించేంత వైవిధ్యం(భిన్నత్వం) కలిగింది. దేశంలో సంపద్వంతమైన సంస్కృతి, సంప్రదాయాలకు తామే కారకులమని ఏ జాతి చెప్పుకునే అవకాశం లేదు. ఉత్తర, దక్షిణ భారతదేశమంతటా బహుళ సంస్కృతి వారసత్వంగా వస్తున్నది. ఎంతో వైవిధ్యం వున్నప్పటికీ దేశ సమైక్యత కొనసాగుతూనే వున్నది. దేశంలో నాయకులు ప్రత్యేకించి దేశ స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన వారు ఎల్లప్పుడూ "భిన్నత్వంలో ఏకత్వం" పట్ల గర్వపడుతుంటారు.

బహుభాషలు, మతాలు, సంస్కృతులు కలిగి వున్నప్పటికీ మన నాయకులు ఆధునిక భారతదేశ నిర్మాణంలో విజయం సాధించారు. వాస్తవంగా ఈ వైవిధ్యాన్ని మనం ఒక ధర్మంగా, శక్తిగా రూపొందించుకున్నాము. పశ్చిమదేశాలలో బహుతావాదం (ప్ల్యూడలిజం)ను ఆధునిక శకం నిర్మాణం తర్వాత మాత్రమే ప్రజలు ఆమోదించారు. ఇటీవల వరకు అమెరికాలో వైవిధ్యం లేదా భిన్నత్వం అవాంఛనీయమని కేవలం ఏకసంస్కృతి గొప్పదని భావించేవారు. ఐరోపా నాగరిక ప్రపంచం నుంచి ఎక్కువగా అక్కడికి కాందిశీకులుగా వెళ్లడం మూలంగానే ఇది సాధ్యమైంది. ద్వితీయ ప్రపంచయుద్ధం లేదా వలసవాద రాజ్యాల శకం అనంతరం ఎక్కువగా ఆసియా, ఆఫ్రికా దేశాల నుంచి ప్రజలు అమెరికాకు వలసవెళ్లారు. కరిగే పాత్ర మోడల్‌గా వున్న సమాజం స్థానే మొజాయిక్ (భిన్న అంశాలు కలిసి వుండడం) మోడల్‌ను ప్రవేశపెట్టారు. భారతదేశ సమాజం అనేక శతాబ్దాలుగా మొజాయిక్ మోడల్‌ను అనుసరిస్తూ వస్తున్నది. ఈ తరహా విధానం అనుసరించడం వల్లనే సమాజం ఎంతో సంపద్వంతంగానూ, శోభాయమానంగాను రూపొందింది. మతపరమైన మైనారిటీల పాత్ర ప్రాముఖ్యతను కూడా మన రాజ్యాంగ నిర్మాతలు గుర్తించినందునే వారికి కొన్ని ప్రత్యేక హక్కులను (ఆర్టికల్స్ 25నుంచి 30 వరకు) కల్పించారు. ఆర్టికల్ 25 ఇలా తెలియజేస్తున్నది. "ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి నైతికధర్మం, ఆరోగ్యం, ఈ విభాగంలోని ఇంకా ఇతర అంశాలకు సంబంధించి ప్రజలందరికీ అంతరాత్మానుసారం స్వేచ్ఛ, మతాన్ని అంగీకరించడం, ఆచరించడం, ప్రచారం చేయడంలో స్వేచ్ఛ వుంటుంది". ఆర్టికల్ 26 మత కార్యకలాపాల నిర్వహణకు హామీ ఇస్తున్నది. అలాగే ఆర్టికల్ 29 భాష, సాంస్కృతిక మైనారిటీల హక్కులకు హామీనిస్తున్నది. ఆర్టికల్ 30 సాంస్కృతిక, భాషా మైనారిటీలు తమ సొంత సంస్థలను స్థాపించుకునేందుకు హక్కును కల్పించింది.

"భారతదేశ సంస్కృతి బహుళ సంస్కృతుల సమ్మేళనం. భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం తర్వాత వివిధ మతాలు అనేక రంగాలు సంపద్వంతం గావడానికి దోహదం చేశాయి. స్వాతంత్ర్య పోరాటంలో ఏ ఒక్క మతానికి చెందినవారు



తర్వాత కూడా ప్రజాస్వామ్య, రాజకీయ సంస్కృతి నిర్మాణంలో మైనారిటీలతో సహా అన్ని మతాల పాత్ర ఎంతో వుంది. అలా దోహదం చేసిన వారిలో కొంతమందిని మనం ఇక్కడ ప్రస్తావించుకోవచ్చు. విద్యావంతులైన ఆధునిక ముస్లింలు, ఉలేమాలు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని ఎంతగానో పోరాటానికి దోహదం చేశారు. మౌలా మహమ్మదుల్ హుస్సేన్ నుంచి మౌలానా హుస్సేన్ అహ్మద్ వరకు ఎంతోమంది ఆదర్శవంతులైన వారు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఉద్యమానికి పరిపుష్టిని చేకూర్చారు.

రెండు దేశాల వేర్పాటు సిద్ధాంతాన్ని మౌలానా మదానీ గట్టిగా వ్యతిరేకించారు. ఆయన ఒక పుస్తకం కూడా వ్రాశారు. "ముత్తహిద ఖమియ్యాత్ ఔర్ ఇస్లాం'' (మిశ్రమ సంస్కృతి-ఇస్లాం) అనే పుస్తకంలో ఆయన ఖురాన్ గ్రంథం నుంచి కూడా విషయాలను ఉదహరిస్తూ రెండు దేశాల సిద్ధాంతం న్యాయమైనది కాదని గట్టిగా చెప్పారు. ప్రాఫెట్ (మతప్రవక్త) మదీనా ప్రజలకోసం రూపొందించిన ఒడంబడిక. "మిసాయిక్-ఎ-మదీన" నుంచి ఈ క్రింది అంశాన్ని వుదహరించారు. అందులో ఆయన యూదులు, క్రైస్తవులు, పగాన్ గిరిజన తెగలు, ముస్లింలు అందరూ కలిసి రాజ్యాన్ని ఏర్పరిచారు. ప్రతి మతానికి, తెగకు తాము సొంత మతాన్ని, ఆచారాలను అనుసరించేందుకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. అదే సమయంలో సిటీ స్టేట్‌ను (ఆనాటి రాజ్యాలు) నడపడానికి ఒక మతంతో మరొక మతం సహకరించుకోవాలి. ఇతరుల దాడుల నుంచి అన్ని మతాలకు రక్షణ కల్పించడం జరిగింది. అందువల్ల రెండు దేశాల సిద్ధాంతాన్ని తిరస్కరించి ఆధునిక స్వతంత్ర సెక్యులర్ భారతదేశాన్ని నిర్మించాలన్న ఆశయాన్ని చెప్పడానికి అదొక బలమైన వాదనగా పేర్కొనవచ్చు.

దేశ విభజన అనంతరం, తిరిగి విశ్వాసాన్ని పాదుకొల్పి దేశ రాజకీయ కార్యకలాపాలలో పూర్తిగా భాగస్వాములు కావడానికి మదానీలాంటి మతప్రవక్తనుంచి ముస్లింలకు ప్రోత్సాహం అవసరమైంది. వారు తమ మతాన్ని స్వేచ్ఛగా ఆచరించవచ్చునని, ప్రభుత్వం అలాంటి కార్యకలాపాలలో జోక్యం చేసుకోబోదని మౌలానా ముస్లింలకు వివరించారు.

దేశ నిర్మాణంలో ఆయన సేవలు ఎంతో విలువైనవి. 1962లో ఆయన చనిపోయినప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన అంత్యక్రియల సందర్భంగా నెహ్రూ చేసిన ప్రసంగం ప్రతి ఒక్కరిని కదిలిస్తుంది.

మౌలానా అబ్దుల్ కలామ్ అజాద్ మరో విశిష్టవ్యక్తి. ఆయన గొప్ప ఇస్లాం పండితులు. అన్ని మతాలతో కూడిన సెక్యులర్ రాజ్యం లక్ష్యంగల మేధావి. సమకాలీన సమాజానికి అన్వయిస్తూ ఖురాన్‌పైన అజాద్ ఒక వ్యాఖ్యానం వ్రాశారు. ముస్లింల దృక్పథంతో భారతదేశంలో సెక్యులర్ సమాజాన్ని మరింత సంపద్వంతం చేసేందుకు అది దోహదం చేసింది.

భారతదేశంలోని బహుళ మతాల సమ్మేళనం సమాజానికి ఎంతైనా అవసరమైన మత సమైక్యతను తెలియజేసే వహాదత్-ఎ-దిన్ భావనకు తన వ్యాఖ్యానం ఆయన పొందుపరిచారు.

అజాద్ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసి దేశంలో విద్యారంగాన్ని ఆరోగ్యకరమైన విధంగా రూపొందించారు. ఆయన శాస్త్ర, సాంకేతిక రంగాలలో పరిశోధనలను ప్రోత్సహించారు. అంతేకాదు భారతీయ శాస్త్ర పరిశోధనా మండలిని (సి.ఎస్.ఐ.ఆర్) నెలకొల్పారు. ఆ సంస్థ ప్రథమ డైరెక్టర్‌గా సుప్రసిద్ధ

WITH BEST
COMPLIMENTS FROM



DXN
for Health & Wealth

DAEHSAN TRADING (INDIA) PVT. LTD.,
ANDHRA PRADESH BRANCH
VIJAYAWADA.
PH : 661561, 662561

రైతు సోదరులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో....

శ్రీలక్ష్మి శ్రీనివాస ఆగ్రోసీడ్స్

రాఘవయ్యపార్కు ఎదురుగా, బందరురోడ్డు, విజయవాడ.
ఫోన్ : 0866-573561

డిస్ట్రిబ్యూటర్స్	పత్తి	మొక్కజొన్న	మిర్చి	హైబ్రీడ్ కూరగాయలు
1. అడ్వాంటా ఇండియా లిమిటెడ్	PAC-101	PAC-9735	-	-
2. మోన్‌శాంటో ఇండియా లిమిటెడ్	బి.టి.	కార్గిల్-900ఎం హైషెల్	-	-
3. సెమినీస్ వెజిటబుల్ సీడ్స్ (ఐ) లి.	-	-	వండర్ హాట్ రవీంద్ర	టమాటా అరుణ లత
4. కావేరి సీడ్ కంపెనీ (ప్రై)లి.	బుల్లెట్, అగ్ని	244	-	-
5. నూజివీడు సీడ్స్ లిమిటెడ్	బన్ని	-	పట్నాదుహాట్	-
6. నంది సీడ్స్ (ప్రై) లిమిటెడ్	సందీప్ రత్నం	-	-	-
7. నూసన్ జెనెటిక్ రీసెర్స్ లి.	సిగ్మా	-	-	-
8. నిర్మల్ సీడ్స్ (ప్రై) లిమిటెడ్	ఐశ్వర్య	-	మైనా	బెండ-147
9. నర్మదా క్రాప్ టెక్నాలజీస్ (ప్రై) లి. మరియు పి.డి.ఎస్.	-	-	చంద్రా	-
లీడ్‌బెటర్ సీడ్స్ (ప్రై) లి.	-	-	రెడ్‌హాట్	బెండ LBH-55
తులసీ సీడ్స్ (ప్రై) లిమిటెడ్	శ్రీతులసి	-	మధుబాల	-
స్పిక్ లిమిటెడ్	SPCH-3	C-103	-	-
సింజెంటా (ఐ) లిమిటెడ్	S-35	ముక్త	రోషిణి అగ్నిరేఖ	-
బీజోశీతల్ సీడ్స్ (ప్రై) లి.	-	-	273, 304	కూర గాయలు

ప్రజాశక్తి ప్రచురిస్తున్న
ఆగస్టు 15 స్పెషల్‌కు స్వాగతం...

ప్రభుత్వ బాలుర S.C. హాస్టల్

పామూరు, పామూరుమండలం.
ప్రకాశంజిల్లా.

జి. వీరభద్రయ్య
వార్డెన్

ఎం.వి.ఎం.డి.ఎం. ప్రసాద్
డిప్యూటీ ఆఫ్ సోషల్
డైరెక్టర్,ఒంగోలు

2000-01 విద్యాసం॥లో 7వతరగతిలో అత్యధిక మార్కులుసాధించిన గొట్టిముక్కల వెన్నకృష్ణ 495/600
2001-2002 విద్యా సంవత్సరంలో అత్యధికమార్కులు సాధించిన కేశపల్లి జాన్‌పీటర్ 487/600

విద్యార్థులకు అభినందనలు

- విద్యార్థుల మానసిక వికాసం కల్పించడానికి టి.వి. ప్రసారాలు
- ప్రతిరోజూ స్టడీ అవర్స్ నిర్వహించుట -విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ
- ప్రతిరోజూ వార్తా పత్రికల్లోని వార్తలు చదివించటం

ఇట్లు
జి. వీరభద్రయ్య S.C. హాస్టల్ H.W.O.,
పామూరు, ప్రకాశంజిల్లా.

స్వాతంత్ర్య సాధనకోసం అశువులు బాసిన అమరులకు జోహార్లు అర్పిస్తూ...
త్యాగమూర్తుల ఆశయాల సాధనకై సమైక్యంగా పోరాడదాం!!
శాంతి, సౌభ్రాతృత్వాన్ని కాపాడుదాం-లౌకిక రాజ్యాన్ని నిర్మిద్దాం!!

అభివృద్ధిపథంలో వ్యవసాయ మార్కెట్‌కమిటీ

కనిగిరి, ప్రకాశంజిల్లా

చిట్టాబత్తిని పిచ్చిరెడ్డి
అధ్యక్షులు

పాలకవర్గం
అధ్యక్షులు
చిట్టాబత్తిని పిచ్చిరెడ్డి
ఉపాధ్యక్షులు
గర్రె సుబ్రహ్మణ్యం

డైరెక్టర్లు: షేక్ సిలార్‌సాహెబ్, పైడిమర్రి వెంకటేశ్వర్లు, దాసరి మాలకొండయ్య, డి.ఈశ్వరమ్మ, వేమన బ్రహ్మయ్య, జి. చెంచయ్య, డి.మల్లికార్జునరావు, జె.పుల్లమ్మ, వి.వి.మనోహర్‌రావు (సర్పంచ్) టి. దిలీప్‌కుమార్, అసిసెంట్ డైరెక్టర్ (అగ్రికల్చర్), కనిగిరి

శుభాకాంక్షలతో...
జి. చంద్రశేఖరరావు
కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, కనిగిరి
మరియు సిబ్బంది



దిలీప్ కుమార్

శాస్త్రవేత్త అలీజహీర్ పనిచేశారు. ఆయనకు కార్యదర్శిగా మరో ప్రముఖ విద్యావేత్త ఖ్వాజా గులామస్ సైదిన్‌ను ఎంచుకున్నారు. అంతేకాదు మహాత్మాగాంధీ సూచనమేరకు ప్రాథమిక విద్యకు సంబంధించిన వార్ధా పథకాన్ని రూపొందించడంలో డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌కు ఖ్వాజా సహకరించారు. ఉన్నతవిద్యా విధానాన్ని రూపొందించడంలో గులామస్ సైదిన్ ముద్ర స్పష్టంగా తెలుస్తుంది.

బహుళ మతాల సమాజం పట్ల అచంచల విశ్వాసంగల అజాద్ పాకిస్తాన్ వేర్పాటును గట్టిగా వ్యతిరేకించారు. ప్రత్యేక పాకిస్తాన్ కావాలని కోరుకున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక గ్రూపు ముస్లింలకు, ప్రత్యేక రాజ్యంలో తీవ్రమైన జాతుల సమస్యలు ఎదురవుతాయని, అప్పుడు నిస్సహాయులవుతారని అజాద్ తీవ్రంగా హెచ్చరించారు. ఆయన చెప్పినట్లుగానే వారు నేడు నిస్సహాయులుగానే వున్నారు. (అజాద్ ఊహించినట్లుగానే యు.పి., బీహార్‌ల నుంచి వెళ్లిన కాందిశీకులు (ముజహర్లు) నేడు తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు)

అయితే భారతదేశంలోని ముస్లింలకు మంచి భవిష్యత్ పట్ల ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ స్నాతకోత్సవంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ఆయన ఇలా అన్నారు. "ఈ రోజు మనస్సులలో ఏమివుందో, మీ భవిష్యత్‌ను గూర్చి మీరు ఏమనుకుంటున్నారో నాకు తెలియదు. నూతన అనుభవాలను పొందడానికి తలుపులు మూసివేయాలా లేదా గేట్లు తెరవాలా అన్న సందేహం మీకు అందుతున్నదా? తెరుచుకుని వున్న తలుపులు మూతపడుతున్నాయని మీరు భావిస్తున్నారని అనుకుంటున్నాను. అయితే మూతపడిన తలుపులు ఇప్పుడు తెరుచుకుంటున్నట్లు నేను గమనిస్తున్నాను..... మీరు, నేను వింటున్నది భిన్నంగా వున్నది. మీరు తలుపులు మూసివేసినట్లు వింటున్నారు. నేను తలుపులు తెరిచినట్లు వింటున్నాను".

దేశ విభజన సందర్భంగా జరిగిన అల్లర్ల సందర్భంగా అభద్రత ఏర్పడిందని భావిస్తున్న ముస్లింలనుద్దేశించి ఆయన ఇలా అన్నారు. "చుక్కలు క్రింద పడిపోవచ్చు. అయితే సూర్యుడు ఇంకా వెలుగుతూనే వుంటాడు. ఆ సూర్యుని కిరణాలను కొన్ని తీసుకుని మీ చీకటి జీవితాలపైన ప్రసరింపజేసుకోండి". "ఈ దేశం మాది, మేము ఈ దేశానికి చెందినవారమే. ఈ దేశ భవిష్యత్‌కు సంబంధించి తీసుకున్న లక్ష్యం మన ఆమోదం లేకుండా పరిపూర్తి కాదు అని ప్రతిజ్ఞ తీసుకోవాలి" అని వారిని కోరారు.

మరో విశిష్టవ్యక్తి రఫీ అహమ్మద్ కిద్వాయ్. ఆయన సేవలు కూడా అజాద్‌వలే నిరుపమానమైనవి. బహుళ మతాల భారత జాతీయత పట్ల ఆయనకు అచంచలమైన విశ్వాసం వుంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో రేషన్ విధానాన్ని చక్కగా తీర్చిదిద్దడంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆదివారం పోస్టల్ సెలవురోజుగా రూపొందించింది ఆయనే. ఆయన

మదానీ, అజాద్‌ల తర్వాత మంచిపండితుడు, సంస్కృతిగల వ్యక్తి డాక్టర్ జాకీర్ హుస్సేన్. అజాద్ వలే గాకుండా డాక్టర్ హుస్సేన్ ఆధునిక విద్యావేత్త. ఆయన పి.హెచ్.డి. జర్మనీలో చేసి వచ్చారు. ప్రాథమిక విద్యకు సంబంధించిన వార్ధా పథకాన్ని రూపకల్పన చేయడంలో మహాత్మాగాంధీకి చాలా సన్నిహితంగా వుండి సహకరించారు. అలాగే బహుళమతాల భారత జాతీయత పట్ల కూడా ఆయన విశ్వాసం అచంచలమైనది. అజాద్‌వలెనే ఆధునిక సమకాలీన భారతదేశ నిర్మాణంలో ఆయన కూడా అగ్రభాగాన నిలిచారు. ఆయన సుప్రసిద్ధ విద్యావేత్త, జాతీయభావాలు వ్యాప్తి చేసే జామియ మిలియ ఇస్లామియా యూనివర్సిటీని అత్యంత అంకిత భావంతో నెలకొల్పారు.

నిర్ణయాలు చాలా చక్కగా వుంటాయని ఎల్లప్పుడూ ఆయనకు నెహ్రూ ఎంతో విలువనిచ్చేవారు. ముఖ్యమైన అంశాలలో ఆయన సంప్రదించేవారు.

మదానీ, అజాద్‌ల తర్వాత మంచిపండితుడు, సంస్కృతిగల వ్యక్తి డాక్టర్ జాకీర్ హుస్సేన్. అజాద్ వలే గాకుండా డాక్టర్ హుస్సేన్ ఆధునిక విద్యావేత్త. ఆయన పి.హెచ్.డి. జర్మనీలో చేసి వచ్చారు. ప్రాథమిక విద్యకు సంబంధించిన వార్ధా పథకాన్ని రూపకల్పన చేయడంలో మహాత్మాగాంధీకి చాలా సన్నిహితంగా వుండి సహకరించారు. అలాగే బహుళమతాల భారత జాతీయత పట్ల కూడా ఆయన విశ్వాసం అచంచలమైనది. అజాద్‌వలెనే ఆధునిక సమకాలీన భారతదేశ నిర్మాణంలో ఆయన కూడా అగ్రభాగాన నిలిచారు. ఆయన సుప్రసిద్ధ విద్యావేత్త, జాతీయభావాలు వ్యాప్తి చేసే జామియ మిలియ ఇస్లామియా యూనివర్సిటీని అత్యంత అంకిత భావంతో నెలకొల్పారు. నేడది పూర్తి స్థాయి సెంట్రల్ యూనివర్సిటీగా రూపొందింది. ఆయన చాలాకాలం పాటు ఆ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా పనిచేశారు. అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవీ బాధ్యతలు చేపట్టవలసిందిగా మౌలానాఅజాద్ ఆయనను పిలిపించే వరకు ఇస్లామియా యూనివర్సిటీ వి.సి.గా వున్నారు. బీహార్ గవర్నర్‌గా నియమితులయ్యే వరకు ఆయన తన విద్యుక్త ధర్మాన్ని వి.సి.గా ఎంతో చక్కగా నిర్వర్తించారు. ఆ తర్వాత ఆయన ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా అత్యున్నత స్థానాలను అలంకరించారు. ఆయన నిరాడంబరుడు. ఆయన అంకిత భావంతో పనిచేసి తాను అలంకరించిన అన్ని పదవులకు వన్నె తెచ్చారు. ఆయన నిర్వహించిన బాధ్యతలన్నింటా నిజాయితీగా పరిపూర్ణ వ్యక్తిత్వంతో పనిచేశారు. సెక్యులర్, సామాజిక న్యాయం భావాల వ్యాప్తిలో ఆయన ఎవరికీ తీసిపోలేదు.

అనేక పదవులలో సమర్థవంతంగా పనిచేసిన తర్వాత ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవినలంకరించారు. అలాగే భారత ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన హిదయతుల్లా ఆ తర్వాత ఉపరాష్ట్రపతి పదవినలంకరించారు. బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన ఎం.సి.చాగ్లా అనంతరం కేంద్రవిద్యా శాఖా మంత్రి అయ్యారు.

పంజాబ్‌కు చెందిన సిక్కు రాజనీతివేత్త జైల్‌సింగ్ కేంద్రంలో హోంశాఖ మంత్రిగా పనిచేసి అనంతరం రాష్ట్రపతిగా చేశారు. ముస్లింలతో పోల్చినప్పుడు చాలా తక్కువగా అంటే మూడు శాతం మాత్రమే ఉన్న సిక్కుల సేవలు వివిధ రంగాలలో అపారమైనవి. గోధుమ ఉత్పత్తిలో దేశంలోకెల్లా అన్ని రాష్ట్రాలలోనూ పంజాబ్ అగ్రస్థానంలో వున్నది. సస్యవిప్లవం విజయవంతంగావడానికి వాస్తవంగా సిక్కు రైతాంగం కృషి ఎనలేనిది. సిక్కు సైనికులు, అధికారులు లేని భారతసైన్యాన్ని వూహించలేం. 1960, 1970 దశకాలలో భారతదేశం చేసిన యుద్ధాలలో సిక్కులు అత్యంత ధైర్యసాహసాలతో పోరాడారు. 1971 యుద్ధంలో తూర్పు పాకిస్తాన్‌ను విముక్తం చేసిన సందర్భంగా సైన్యానికి నాయకత్వం వహించింది, చీఫ్ కమాండర్‌గా పనిచేసింది లెఫ్టినెంట్ జనరల్ జగ్‌జిత్‌సింగ్ అరోరా సిక్కు మతస్థుడు.

సైనిక దళాలలోని పలు ఉన్నత పదవులలో క్రైస్తవులు, పారసీలు పనిచేశారు. →

పారశీలలో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా, ఎయిర్ మార్షల్ ఎం.ఎం.ఇంజనీర్‌లు ఎన్నదగినవారు. జనరల్ జె.ఎఫ్.ఆర్.జాకబ్, లెఫ్టినెంట్ జనరల్ కె.పి.కాండెత్, జనరల్ జె.హెచ్.రోడ్రిగిస్, ఎయిర్ వైస్-మ్యార్షల్ డేనియల్‌కేలు, ఎయిర్ చీఫ్ మార్షల్ డెనిస్ లాంఘుంటైన్ తదితర అధికారులు మాత్రమే పనిచేశారు. అలా పనిచేసిన వారిలో చీఫ్ అఫ్ ది ఎయిర్ స్టాఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఐ.హెచ్.లతీఫ్ లాంటి వారున్నారు. ఆయన ఆ తరువాత మహారాష్ట్ర గవర్నర్‌గా కూడా పనిచేశారు. మాతృదేశ సేవలో అనేక మంది ముస్లిం యోధులు ప్రాణాలర్పించారు. అలాంటి వారిలో కాశ్మీర్‌లో బ్రిగేడియర్ ఉస్మాన్, కంపెనీ కమాండర్ మాస్టర్ హవల్దార్ అబ్దుల్‌హమీద్ వున్నారు. హమీద్‌కు చనిపోయిన తర్వాత వీరచక్ర అవార్డును బహుకరించారు. సైనిక దళాలలో ఇంకా మేజర్ ఖమీర్‌షేన్, మేజర్ బి.ఎస్.ఇబ్రహీంలాంటి వారు పనిచేశారు. వీరంతా తమ వృత్తిలో అచంచలమైన అంకితభావంతో సమర్థవంతంగా పనిచేసి అవార్డులు పొందారు. 1965లో జరిగిన యుద్ధంలో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా హవల్దార్ అబ్దుల్‌హమీద్ అత్యంత వీరోచిత పోరాటం నిర్వహించారు.

సాంస్కృతిక రంగం సంపద్వంతం గావడానికి కూడా ముస్లింలు బ్రహ్మాండంగా కృషి చేశారు. ఉత్తర భారతదేశంలో ప్రసిద్ధి చెందిన బహుళ సంస్కృతికి చిహ్నంగా గంగా-జెమినీ-తహజీబ్ ప్రసిద్ధి చెందింది. ఆ భాష హిందూ-ముస్లిం సంస్కృతులను పుణికి పుచ్చుకున్నది. హిందువులు, ముస్లింలు, సిక్కులు, కాశ్మీర్ పండిట్‌లు, క్రైస్తవులు, జైనులు ఈ భాష ద్వారా ఎంతో సేవ చేశారు. మున్షీ ప్రేమ్‌చంద్, రాజేందర్‌సింగ్ బేడీ, కృష్ణచంద్ర, దయాశంకర్‌సీమ్, ఫక్‌బస్గ్, తిలోక్‌చంద్ మెహరూమ్, జగన్నాథ్ అజాద్, ఫిరక్‌గోరఖ్ లాంటివారు ఎనలేని సేవలు చేసినవారిలో వున్నారు. ఉర్దూలో అనేకమంది, మీర్ తఖ్‌మీర్, గాలిబ్, ఇక్బాల్ లాంటి కవులు ఉద్భవించారు. గాలిబ్‌ను గొప్ప కవి గోథేతో పోల్చవచ్చు. స్వాతంత్ర్యానంతర కాలంలో భారతదేశ సాహితీ రంగాన్ని ఉర్దూ సుసంపన్నం చేసింది. సర్దార్ జాఫ్రి, మజ్రూ సుల్తాన్‌పురి, జాన్ నిస్సార్ అక్తర్, సహీర్ లుథియన్వి, మజీజ్, ఖైఫీ అజ్మీలాంటి కవులు పేర్కొనదగినవారు. ఉర్దూ గీతాల రచనలో బెకల్ ఉత్సాహి మంచి ప్రసిద్ధులు. ఆయన ఉర్దూ, హిందీ భాషలు కలిసిన సృజనాత్మక రచనలలో లబ్ధప్రతిష్ఠులు. భారత పద్యసాహిత్యంలో విశేషకృషి సలిపిన సర్దార్ జాఫ్రికి ఇటీవల ప్రభుత్వం జ్ఞానపీఠ్ అవార్డు ఇచ్చి సత్కరించింది. సాహిత్య విమర్శలో కృషి చేసిన షంషూర్ రెహమాన్ ఫరూఖికి సర్వస్వతిసమ్మాన్ ఇచ్చారు.

అనేక మంది ముస్లింలు, క్రైస్తవులు, ఇతర మైనారిటీలకు చెందిన వారు భారతీయ సాహిత్యరంగాన్ని సుసంపన్నం చేయడానికి తమవంతు పాత్ర నిర్వహించారు. మరఠ్వాడా యూనివర్సిటీలో పనిచేసే ప్రొఫెసర్ పఠాన్ మహారాష్ట్రలోని కవుల మీద బ్రహ్మాండంగా పరిశోధనలు సాగించి మరాఠీ సాహిత్యంలో అనేక అవార్డులు పొందారు. అరుదుగా జరిగే మహారాష్ట్ర సాహిత్య సమ్మేళన్‌కు ఆయన అధ్యక్షత వహించారు. చెన్నైకి చెందిన జస్టిస్ ఎం.ఎం.ఇస్మాయిల్ తమిళంలో సుప్రసిద్ధ రచయిత. హైదరాబాద్‌కు చెందిన ఎం.టి.ఖాన్ తెలుగులో ప్రముఖ రచయితగా పేరుపొందారు. అలాగే కుమారి సార అబూబేకర్‌కు కన్నడ సాహిత్యంలో విశిష్టస్థానం వుంది. మహారాష్ట్రలో గులామ్ దస్తగిర్ బిరాజ్‌ధర్ గొప్ప సంస్కృతపండితుడు. సంగీత కళాకారులుగా, గాయకులుగా మైనారిటీలకు చెందినవారు విశేష కృషి చేశారు. కె.జె.ఏసుదాస్ కేరళలో క్రైస్తవ

సాంస్కృతిక రంగం సంపద్వంతం గావడానికి కూడా ముస్లింలు బ్రహ్మాండంగా కృషి చేశారు. ఉత్తర భారతదేశంలో ప్రసిద్ధి చెందిన బహుళ సంస్కృతికి చిహ్నంగా గంగా-జెమినీ-తహజీబ్ ప్రసిద్ధి చెందింది. ఆ భాష హిందూ-ముస్లిం సంస్కృతులను పుణికి పుచ్చుకున్నది. హిందువులు, ముస్లింలు, సిక్కులు, కాశ్మీర్ పండిట్‌లు, క్రైస్తవులు, జైనులు ఈ భాష ద్వారా ఎంతో సేవ చేశారు. మున్షీ ప్రేమ్‌చంద్, రాజేందర్‌సింగ్ బేడీ, కృష్ణచంద్ర, దయాశంకర్‌సీమ్, ఫక్‌బస్గ్, తిలోక్‌చంద్ మెహరూమ్, జగన్నాథ్ అజాద్, ఫిరక్‌గోరఖ్ లాంటివారు ఎనలేని సేవలు చేసినవారిలో వున్నారు. ఉర్దూలో అనేకమంది, మీర్ తఖ్‌మీర్, గాలిబ్, ఇక్బాల్ లాంటి కవులు ఉద్భవించారు. గాలిబ్‌ను గొప్ప కవి గోథేతో పోల్చవచ్చు. స్వాతంత్ర్యానంతర కాలంలో భారతదేశ సాహితీ రంగాన్ని ఉర్దూ సుసంపన్నం చేసింది.

మతారాధకుడైనప్పటికీ హిందూ భక్తిగీతాలను ఆలపించడంలో సుప్రసిద్ధులు. స్వతంత్ర భారతదేశంలో సినిమా రంగంలో వీరు చేసిన కృషిని విస్మరించలేము.

సినిమా దర్శకుడుగా, నిర్మాతగా మహబూబ్‌ఖాన్ ప్రసిద్ధి చెందిన వారు. ఆయన నిర్మించిన 'మదర్ ఇండియా' ఒక దృశ్యకావ్యంగా పరిగణిస్తారు. ఆయన సొంతంగా స్టూడియో స్థాపించి అందులో అనేక ఉత్తమ చిత్రాలను రూపొందించారు. మరో ప్రముఖుడు కమల్ అమ్రోహి. ఆయన 'దాయిరా' లాంటి అనేక ప్రముఖ సినిమాలు నిర్మించారు. ఇంకా ముజఫర్


మహ్మద్ ఇక్బాల్

ఆలీ, సొహ్రాబ్‌మోడి లాంటి వారున్నారు. మోడి పార్సీ. ఆయన స్వాతంత్ర్య సంగ్రామం పైన 'పొరస్' లాంటి బ్రహ్మాండమైన చిత్రాన్ని నిర్మించారు. స్వతహాగా ఆయన గొప్ప నటుడు.

నటనలో దిలీప్ కుమార్ (యూసఫ్‌ఖాన్) ఒక యోధుడు. ఇంకా జానీవాకర్, మెహమూద్, మౌఖ్రి, రహమాన్, ఇఫ్తికర్‌లాంటి పాత్రోచిత నటులు హిందీ చిత్రసీమలో వెలుగొందారు. మరో ప్రముఖ నటుడు డేవిడ్. హిందీ ప్రేక్షకులు ఎప్పటికీ మరువలేని నటుడు ఆయన. సురయ్యా ప్రముఖ నటుడేగాక మంచి గాయకుడు. ఇంకా మీనాకుమారి, నర్గీస్, నిమ్మి, మధుబాల, ముంతాజ్, తబసుమ్, షబ్నాఅజ్మీలాంటి సుప్రసిద్ధ నటీమణులు సినీ ప్రేక్షకుల హృదయాలపైన చెరగని ముద్ర వేశారు.

నేపథ్యగాయకులలో సురయ్యా, మహ్మద్ రఫీ, తలత్ మహ్మద్‌లతో మరెవరినైనా పోల్చడం కష్టమే అవుతుంది. నేపథ్య గాయకులలో మహ్మద్ రఫీ స్థానం శాశ్వతమైంది. గజల్స్ ఆలపించడంలో తలత్ మహ్మద్ ప్రసిద్ధులు. పాటల రచయితలలో మజ్రూ సుల్తాన్‌పురి, ఖైఫిఅజ్మీ, షహీర్ లుథియన్వి, షకీల్ సేవలు నిరుపమానమైనవి. నౌషద్ గొప్ప సంగీత విద్వాంసుడు. ఆయన సంగీతం అందించిన అనేక పాటలు హిట్ అయ్యాయి.

శాస్త్రీయ సంగీతంలో సైతం మైనారిటీలు ఎనలేని కృషి చేశారు. బిస్మిల్లాఖాన్ (షెహనాయ్ వాయిద్యకారుడు) పేరు తెలియని వారెవరుంటారు? అలాగే తబలా వాయిద్యకారుడు జాకీర్ హుస్సేన్ సుప్రసిద్ధుడు. ఉస్తాద్ బడే గులామ్ అలీఖాన్, హఫీజ్‌ఖాన్, అల్లావుద్దీన్‌ఖాన్, అమీర్‌ఖాన్, అల్లారఖా, ఉస్తాద్ →

అంజాద్ అలీఖాన్, ఉస్తాద్ అలీ అక్బర్‌ఖాన్‌లాంటి సంగీత విద్వాంసులకు శాస్త్రీయ సంగీత రంగంలో చిరస్థానం వుంది.

ఇతర లలిత కళల్లోనూ పలువురు ప్రసిద్ధులున్నారు. బరోడ్‌కమ్‌కు చెందిన గులామ్ షేక్, అయుబ్ మెహతా, ఎం.ఎఫ్.హుస్సేన్‌లాంటివారు అంతర్జాతీయ ఖ్యాతి పొందిన కళాకారులు. వీరు అనేక దేశాలలో ప్రదర్శనలు ఇచ్చారు. ఇక రంగస్థలంలో హబీబ్ తన్వీర్, నసీరుద్దీన్‌షా లాంటివారు ఎంతో విశిష్టమైన స్థానం కలిగివున్నారు. మరాఠీ రంగస్థలాన్ని జబ్బర్ పటేల్ సుసంపన్నం చేశారు. వీధి నాటకాల ప్రదర్శనలో కీర్తి గాంచిన సఫ్దర్ హష్మి ఘజియాబాద్‌లో ప్రదర్శన ఇస్తూ తన ప్రాణాలర్పించారు.

సైన్స్ రంగంలోను ముస్లింల కృషి తక్కువేమీ కాదు. అగ్ని క్షిపణి రూపొందించడంలో డా॥ఎ.పి.జె.అబ్దుల్‌కలామ్ అత్యంత కీలకపాత్ర వహించారు.

జర్నలిజంలో సైతం ముస్లింలు, ఇతర మైనారిటీలు ఎంతో కృషి చేసినవారున్నారు. స్వాతంత్ర్యానికి ముందు బొంబాయి క్రానికల్ ఎడిటర్‌గా పనిచేసిన బరెల్వి సుప్రసిద్ధ పత్రికా రచయిత. సమకాలీన భారతదేశ సమాజంలో అన్ని భాషలలోనూ మైనారిటీలకు చెందిన ప్రముఖులైన జర్నలిస్టులున్నారు.

అలాగే క్రీడారంగంలో సైతం ముస్లింల పాత్ర తక్కువేమీ కాదు. ముస్లింల నుంచి సుప్రసిద్ధ క్రికెట్ క్రీడాకారులు నవాబ్‌పటౌడి, ముస్తాక్ హుసేన్, అర్షద్ యాకుబ్, ఫరూక్ ఇంజనీర్, అబిద్‌అలీ, సయ్యద్ కిర్మాణి, మహమ్మద్ అజారుద్దీన్, గులామ్ అహ్మద్, అబ్బాస్ అలీ బేగ్, సలీమ్ దురాని, బిషన్‌సింగ్ బేడి, రోజర్ బిన్ని, ఎన్.జె.కాంట్రాక్టర్, పాలీ‌ఉమ్రిగర్, మణీందర్‌సింగ్ లాంటివారున్నారు. ఫుట్‌బాల్‌లోనూ నయీముద్దీన్, మొహమ్మద్ హబీబ్, హమీద్‌ఖాన్, తాజ్ మహ్మద్, పి.డి.ఎ.సలేహ్, జర్నాల్‌సింగ్‌లు ప్రముఖులు. హాకీలో అస్లాం షేర్‌ఖాన్ లాంటివారు ఎంతో కీర్తి సంపాదించారు. సిక్కు క్రీడాకారులు ప్రగతిసింగ్, ప్రీతిపాల్‌సింగ్ లాంటివారు ప్రసిద్ధిచెందినవారు. లెస్లీకేడ్లియస్ హాకీలో ప్రముఖ క్రీడాకారుడు. పరుగుపందెంలో మిల్కాసింగ్ లాంటివారు పలువురు పతకాలు సాధించారు. బిలియర్డ్స్‌లో విల్సన్ జాన్స్, మైఖేల్ ఫెరీరాలు ప్రముఖులు.

ఫారసీలు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ పరిశ్రమల నిర్మాణంలో వీరి పాత్ర అపారంగా చెప్పుకోదగింది. భారతదేశంలో వారి సంఖ్య దాదాపు 60 వేలు వుంటుంది. అయితే టాటాలాంటి సంస్థల పారిశ్రామిక భాగస్వామ్యం చాలా గొప్పది. అలాగే గోద్రేజ్, నస్లివాడియా లాంటివారు గొప్ప పారిశ్రామికవేత్తలు. అలాగే ఎస్.ఒబెరాయ్ భారతదేశంలోనేగాక దక్షిణాసియా దేశాలలో అనేక చోట్ల ఫైవ్‌స్టార్ హోటళ్ళను నిర్మించారు. రౌనక్‌సింగ్ మరో ప్రముఖ పారిశ్రామికవేత్త.

ముస్లింలలో మనకు పెద్ద పెద్ద

కైఫీ అజ్మీ

పారిశ్రామికవేత్తలు కనిపించరు. అందుకు చారిత్రక కారణాలున్నాయి. మధ్యయుగాల నుంచి కూడా ముస్లిం పాలకులు సంప్రదాయంగా ఫ్యూడల్ మనస్తత్వంతో వున్నారు. వారికి వాణిజ్య, వ్యాపార మనస్తత్వం లేదు. క్రింది కులాల నుంచి ముస్లింలుగా మారినవారు ఎక్కువగా పట్టణ ప్రాంతాలలో చేతివృత్తులవారిగానూ, పల్లెల్లో వ్యవసాయ వృత్తిలోనూ స్థిరపడిపోయారు. గుజరాత్‌లో మూడు రకాల ముస్లిం జాతుల వారున్నారు. వారు భోజాంలు, బోహ్రాలు, మెమాన్‌లు. వారు సంప్రదాయంగా వ్యాపారం చేస్తూ వస్తున్నారు. వీరిలో కొద్దిమంది పరిశ్రమల రంగంలోనూ, బ్యాంక్‌లు, ఇన్స్యూరెన్స్, షిప్పింగ్ రంగాలలోనూ ప్రవేశించారు. అయితే వారు ఆ తర్వాత ఇక్కడ హిందూ పారిశ్రామికవేత్తలతో పోటీ కష్టమని భావించి పాకిస్తాన్‌కు వెళ్ళిపోయారు. అయితే మొత్తంమీద చూసినట్లయితే భారతదేశ ముస్లింలలో బూర్జువా వర్గం తక్కువే.

ఈ విషయాన్ని పరిశీలిస్తే గత 50 ఏళ్ళ కాలంలో అన్ని రంగాలలోనూ మైనారిటీల కృషి గణనీయమైందని స్పష్టమవుతున్నది. వీరంతా తమ పాత్రను నిర్వహించకపోతే భారతదేశం ఇప్పుడున్న రీతిలో ఉండేది కాదు. ఎంతో సుసంపన్నమైన భిన్నత్వం కలిగివున్నందునే అది సుస్థాపితంగా వుంది. బహుళరంగాలను సుసంపన్నం చేయడం ఏ ఒక్కజాతివల్ల జరిగే పనికాదు. ❖

పత్తి విత్తనమై మొలకెత్తినా...



మట్టిని నమ్ముకున్న మాకు మిగిలేదెప్పుడూ
మరణమామిడాకుల తోరణాల స్వాగతాలే
సాలు సాలుకూ శరీరస్వేదం
పుడమి తనువులో ఇంకిపోయి
నేనో హరిత వనమైనపుడు
నా ఆశల శాఖల్ని
ఆకుపచ్చ పురుగు తొలిచేస్తుంది
మనిషి మట్టిలో
పత్తివిత్తనమై మొలకెత్తినా
పురుగుల్ని చంపలేని కల్తీ మందులు
కడుపులోని అవయవాల్ని మాత్రం
ఆకలిగొన్న సింహంలా ఆరగిస్తాయి
పత్తిపూలు తెల్లని కన్నులై వికసించి
మార్కెట్లో ఫలితపు ధర కోసం నీరసించి
రాజకీయ రాబందుల క్రీడల్లో
తెగుళ్ళు సోకిన ఆకునై ముడుచుకు
పోతుంటాను
రంగుల కలలవ్వాల్సిన మా జీవితాల్ని
రాజ్యమెపుడు రావణకాష్టం చేస్తూనే ఉంది
దేశం సిగ్గును బారెడు బట్టతో కప్పే మాకు
సిగ్గు బిల్లంత గోచీ గుడ్డకరువై
గుండె చెరువై బతుకు బరువయ్యింది
గుడ్డలనందించే మా గొంతులకు
ఉరితాళ్ళెలా ఉంటున్నాయో సమాధానం
కావాలి
కష్టం విలువ తెలియని మీకు కార్లెలా
వచ్చాయో
తెల్లబంగారంగా రూపాంతరం చెందిన
మా నెత్తురు సుక్కల కష్టాన్ని
అనుభవిస్తున్నదెవరో, అభివృద్ధి చెందిందెవరో
ఆరని మా చితిమంటల సాక్షిగా లెక్కలు
కావాలి

- నూకపంగు వెంకయ్య

ప్రపంచీకరణ ప్రత్యామ్నాయాలు

అఖిలేష్ చంద్ర ప్రభాకర్

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరివర్తనలో ఉంది. జాతీయ ఆర్థిక వ్యవస్థలు ప్రపంచీకరణ దశకు అనుగుణంగా మలుచుకుంటున్నాయి. జాతీయపెట్టుబడి దారీ వ్యవస్థ, ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థగా మార్పు చెందటమే ప్రపంచీకరణ అని చెబుతారు. ఈ పరిణామం పట్ల విశ్వాసం కలిగి ఆశావాదులుగా ఉన్నవారు ఈ క్రమం ఇంటర్‌నెట్ ద్వారా' ప్రపంచమే ఒక కుగ్రామంగా మారడానికి దారితీస్తుందని, అంతకంతకు పెరిగే పాధార్థిక సంపద ప్రజల జీవన స్థితిగతులను మెరుగు పరుస్తుందని భావిస్తారు. ఈ పరిణామం పట్ల ఆందోళన చెందేవారు, కార్పొరేట్ నిరంకుశత్వం ప్రబలుతుందని, అసమానతలు తీవ్రమవుతాయని, పర్యావరణం ధ్వంసమవుతుందని, ఉపాధి హరించబడుతుందని, ఉద్యోగాలకు కోతబడుతుందని, మానవజాతిలోని ఆరోగ్యకరమైన నైతిక విలువలు దిగజారుతాయని చెబుతారు. బహుళజాతి సంస్థల ప్రయోజనాలు నేడు ఈ ప్రపంచీకరణను ముందుకు తీసుకువెళ్తున్నాయి. కోకోకోలా, డిస్నీ, మెక్‌డొనాల్డ్, మైక్రోసాఫ్ట్, అలాగే సోనీ ఈ పరిణామానికి ప్రతీకలుగా ఉన్నాయి. ప్రపంచీకరణ వాతావరణంలో నూతన విధానాలను, నూతన వాణిజ్య సంప్రదాయాలను, నూతన ఆలోచనా పద్ధతులను, ఆహార అలవాట్లను నూతన ఆశలను, ఆకాంక్షలను ఈ బహుళజాతి సంస్థలు సృష్టిస్తున్నాయి.

ప్రపంచీకరణ చారిత్రిక పూర్వరంగం

పెట్టుబడి దారీ వ్యవస్థ, వలసవాదం, సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణల మధ్య చారిత్రక అంతస్సంబంధం ఉందన్న విషయాన్ని మనం విస్మరించకూడదు. పెట్టుబడిదారీ రాజ్యాల ప్రపంచ విస్తరణకు సామ్రాజ్యవాదం దోహదపడిందని చాలా మంది విశ్వసిస్తారు. వలసవాదం అంటే 'ప్రత్యక్ష రాజకీయ పెత్తనం'. సామ్రాజ్యవాదం ఈ పెత్తనాన్ని మరింత విస్తృతంగా అమలు పరుస్తుంది. ఈ పెత్తనం వ్యవస్థాగతంగా ఉండవచ్చు, లేక పోవచ్చు. ప్రత్యక్షంగా ఉండవచ్చు, పరోక్షంగా ఉండవచ్చు. రాజకీయంగా ఉండవచ్చు. ఆర్థికంగా ఉండవచ్చు. వలసల కోసం పోటీ అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ వ్యవస్థ లక్ష్యమని లెనిన్ చెప్పారు. తమ ఆర్థిక వ్యవస్థలను పెంచుకోవడానికి, ముడి సరుకులను సంపాదించుకోవడానికి, శ్రమశక్తి వనరుల కోసం, మిగులు పెట్టుబడుల వినియోగం కోసం, మిగులు సరుకుల మార్కెట్ కోసం పెట్టుబడి దారీ రాజ్యాలకు వలసలు అవసరమవుతాయి. సంపద పరంగా అభివృద్ధి చెందిన, వెనుకబడిన రాజ్యాల మధ్య అసమాన సంబంధాన్ని సామ్రాజ్యవాదం సూచిస్తుంది. కష్టపడకుండా సంపాదన పొందే వారిని ఈ వ్యవస్థ విపరీతంగా తయారుచేస్తుంది. ఇటువంటి వారు ఎటువంటి ఉత్పాదక కార్యక్రమంలోను పాలుపంచుకోరు.

ఉత్పత్తి, పెట్టుబడి పెద్ద ఎత్తున కేంద్రీకృతమైన పరిస్థితిలో సామ్రాజ్యవాదం ఆవిర్భవిస్తుంది. ఈ క్రమం గుత్త సంస్థలు ఏర్పడటానికి దారితీస్తుంది. బ్యాంక్ పెట్టుబడి, పారిశ్రామిక పెట్టుబడి కలిపి ఫైనాన్స్ పెట్టుబడిగా రూపొందుతుంది. బడా ఫైనాన్స్ సంస్థలు రంగంలోకి రావడంతో సరుకుల ఎగుమతికి భిన్నంగా పెట్టుబడులకు ఎగుమతి జరుగుతుంది. పారిశ్రామిక గుత్త సంస్థలు, పెట్టుబడిదారీ కూటములు ఏర్పడతాయి. పెట్టుబడిదారీ రాజ్యాల మధ్య ప్రపంచ భూభాగ పంపిణీ సంపూర్ణంగా జరుగుతుంది.

అతి కొద్ది సంఖ్యలో ఉన్న బలమైన రాజ్యాలు ఆఫ్రికా, ఆసియాలోని విస్తారమైన ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడాన్ని మనం చూశాం. సామ్రాజ్యవాదమంటే పశ్చిమదేశాలు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో విస్తారమైన భూభాగాలను ఆక్రమించుకోవడం అన్న అర్థం ఏర్పడింది.

వాన్‌హావెక్, మిల్టన్ ఫ్రీడ్‌మెన్‌ల నేతృత్వంలో చికాగో విశ్వవిద్యాలయం నయాఉదారవాదం (నయా సామ్రాజ్యవాదం)కు సైద్ధాంతిక పరమైన స్వరూపాన్ని కల్పించింది. తమ అభిప్రాయాలను, సిద్ధాంతాలను ప్రపంచ వ్యాపితంగా బలోపేతంగా ప్రచారం చెయ్యడానికి అంతర్జాతీయ ఫౌండేషన్లు, రీసెర్చి సంస్థలు, ప్రచురణలు, మేధావులు, రచయితలు, ప్రచార నిపుణులతో పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నారు. నయా ఉదారవాదాన్ని ముందుకు తీసుకు వెళ్ళేవారు విలక్షణమైన సామాజిక డార్విన్ వాదులుగా కనిపిస్తారు. మానవులంతా సమానంగా ఉండరన్నది ఈ సిద్ధాంతం. కొందరు బలంగా, మరికొందరు బలహీనంగా ఉంటారు. అయితే ఇది ఒకరకంగా లాభమే. బలమైన వారు అధిక సంపన్నులై అంతిమంగా సమాజం మొత్తానికి ప్రయోజనం చేకూర్చుతారు అన్నది ఈ సిద్ధాంతం. బలహీనులు, అవిద్యావంతులు ఉన్నారంటే అది వారితప్పే, సమాజం బాధ్యత ఏమీలేదు అని ఈ సిద్ధాంతం చెబుతుంది.

విజేతలే ఎప్పుడూ విజయం సాధిస్తారు. పరాజితులు తమ పరాధీనతను అంగీకరించి దానికి లోబడి ఉండాలి. చారిత్రక అనుభం దీన్నే చెబుతుంది. పరాధీనతను బ్రద్దలు కొట్టుకొని బయటపడటం చాలా కష్టమైన పని. పరాధీన సిద్ధాంతం గురించి ఎమ్మాన్యుయేల్, సమీర్ అమిన్, గుండర్‌ఫ్రాంక్ లాంటి పురోగామి రచయితలు చాలా చెప్పారు. పెట్టుబడిదారీ వ్యవస్థ చరిత్రకు, వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి, వెనుకబాటు తనం, అసమానతల చరిత్రకు మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని వారు వివరించారు.

అసమానతల పరిశీలన

ఇరవయ్యవ శతాబ్దం చివరి రెండు దశాబ్దాల్లో పేద, ధనిక దేశాల మధ్య అంతరాలు మరింత పెరిగాయి. సామ్రాజ్యవాద ప్రేరేపిత ప్రపంచీకరణ ఫలితం ఇది. పేద, ధనిక దేశాల మధ్య అంతరాలను చారిత్రకంగా పరిశీలిస్తే క్రింది అంశాలు కనిపిస్తాయి. 1820లో అతి ధనిక, నిరుపేద దేశం మధ్య అంతరం 3:1గా ఉంది, 1913లో ఇది 11:1కి, 1950లో 35:1కి, 1973లో 44:1కి, 1992లో 72:1కి పెరిగింది. 1997లో ఇది 74:1, 2001లో 78:1గా ఉంది. 1994-98 మధ్యకాలంలో ప్రపంచంలోని 200 మంది అతి సంపన్నులు తమ సంపదను రెట్టింపు చేసుకున్నారు. వీరి సంపద లక్షకోట్ల డాలర్లు (50 లక్షల కోట్ల రూపాయలు)కు పెరిగింది. ఈ 200 మంది ఆదాయం ప్రపంచ జనాభాలో 41 శాతం మంది ఆదాయం కన్నా ఎక్కువ. ప్రపంచంలోని ముగ్గురు అతిపెద్ద ధనవంతుల ఆస్తులు ప్రపంచంలో 60 కోట్ల జనాభా కలిగిన 4

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో... ✆ 658008 (4 Lines)

ఫ్యామిలీ హాస్పిటల్

తల్లీపిల్లల వైద్యశాల ఎదురుగా, డోర్నకల్ రోడ్,
సూర్యారావుపేట, విజయవాడ-520 002.

డా॥ జి. సురేంద్ర M.D., DCH., పిల్లల వైద్య నిపుణులు	డా॥ జి. అరుణా సురేంద్ర MBBS., DGO. ప్రసూతి, స్త్రీ వ్యాధి నిపుణులు
డా॥ బి. వెంకటేశ్వరరావు M.S., జనరల్ సర్జన్	డా॥ కె. శ్రీధర్ M.D., జనరల్ మెడిసిన్

జనరల్ కేసులకు, గర్భిణీ స్త్రీలకూ, పసిపిల్లలకు ఇంటెన్సివ్ కేర్ యూనిట్స్,
24గం॥ల ఎమర్జన్సీ సర్వీసెస్, బయోకెమికల్ లేబొరేటరీ,
24 గం॥ల మెడికల్ షాపు, అల్ట్రాసౌండ్ స్కానింగ్

ఆదివారం శెలవు. అత్యవసర కేసులు అన్ని వేళల చూడబడును.

ప్రియమైన సభ్యులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

జయలక్ష్మి నగర్ ఇండిపెండెంట్ హౌసెస్

100 శాతం వాస్తు, ప్రామాణికమైన కొలతలు
పూర్తి ఆధునిక సదుపాయాలు, నాలుగువైపుల వెంటిలేషన్,
సుప్రసిద్ధులైన ఆర్కిటెక్ట్‌ల ఆధ్వర్యంలో నిర్మాణం

శ్రీ గురు కుబేర కన్‌స్ట్రక్షన్స్

అహల్యా టవర్స్, నగరంపాలెం, గుంటూరు-4. ఫోన్స్: 222150, 211456

ఉత్తమ విలువలతో వ్యాపారరంగంలో గత 2 దశాబ్దాలుగా
నమ్మకమైన సేవలందిస్తున్న "శ్రీగురు కుబేర"లో సభ్యులుగా చేరండి.
అత్యవసర, ఆర్థిక అవసరాలను అధిగమించండి.
షార్ట్‌టర్మ్, లాంగ్‌టర్మ్ మరియు డైలీ చిట్స్‌లో సభ్యులుగా చేరండి

V.C.R. REDDY Chairman	G. KRISHNA Managing Director

శ్రీగురు కుబేర ఫైనాన్స్ అండ్ చిట్స్ ప్రై. లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీసు: అహల్యా టవర్స్, నగరంపాలెం, గుంటూరు-4
బ్రాంచి ఆఫీస్: పరానిటవర్స్, ఫస్ట్ ఫ్లోర్, సుభాష్ థియేటర్ వద్ద,
ముషీరాబాద్, హైదరాబాద్.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

పందిళ్ళపల్లి గ్రామపంచాయతి

వేటపాలెం మండలం, ప్రకాశంజిల్లా.

శ్రీమతి పృథివి వెంకట మోహనకుమారి
సర్పంచ్

శ్రీ జి. వీరాంజనేయులు
పంచాయతి కార్యదర్శి

శ్రీమతి పృథివి వెంకట మోహనకుమారి, సర్పంచ్

వార్డు సభ్యులు: చంద్రశేఖర్-ఉపసర్పంచ్, శ్రీమతి కె.శైలజ, శ్రీమతి పి. విజయలక్ష్మి, పి. వెంకాయమ్మ, ఎస్.చంద్రశేఖర రావు, పి.సుధాకరబాబు, వై.వెంకటేశ్వర్లు, పి.మధుసూదన రావు, టి.రవికుమార్, ఎం.దానియేలు, పి.సూర్యచంద్రప్రకాశ రావు, బి.మోహనరావు, శ్రీమతి ఎం. ఈశ్వరమ్మ, బి.రాముడు

అభివృద్ధి పనులు

1. గ్రామపంచాయతి ఏరియాలో కొత్తవీధులకు వీధిలైట్లు ఏర్పాటు చేయుట, 2.ఎస్.జి.ఆర్.వై. గ్రాంట్లతో రోడ్లు నిర్మాణము 3. మంచినీటికి బావులు నిర్మాణము చేయుట, 4.వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణములు ప్రోత్సహించుట, 5. కూరగాయల మార్కెట్ అభివృద్ధిపరచుట

55వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు..
శాంతి భద్రతలతో ప్రజలు
కళకళలాడాలని ఆశిస్తూ

ఎస్.రాఘువ

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్

హనుమాన్‌జంక్షన్, మరియు సర్కిల్ స్టాఫ్

నాగేశ్వరరావు రైటర్	ప్రసాద్ టైపిస్ట్

ఇస్మాయిల్
డ్రైవర్

40

నిరుపేద దేశాల ఆదాయం కన్నా అధికం. ప్రపంచంలోనే అతి పెద్ద ధనవంతుడు బిల్‌గేట్స్ ఆస్తుల విలువ 60 కోట్ల డాలర్లు (3000 కోట్ల రూపాయలు). ఇది గాటెమాలా, ఎల్‌సాల్వెడార్, కోస్టారికా, పనామా, హోండురాస్, నికరాగువా, బెలిజ్, జమైకా, బొలీవియాల స్థూల జాతీయ ఉత్పత్తి కన్నా అధికం. అమెరికా జనాభాలో అతి సంపన్నులైన 1 శాతం ప్రజలు 1970 వ దశకం నుండి తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకున్నారు. మొత్తం ఆస్తుల్లో ఈ ఒక్క శాతం ప్రజలే 40 శాతం కలిగి ఉన్నారు. నేడు అమెరికాలో అతి సంపన్నులైన 1 శాతం ప్రజల చేతిలో, దిగువ స్థాయిలోని 95 శాతం ప్రజల చేతిలో కన్నా ఎక్కువ ఆస్తులున్నాయి. ఇంకా చెప్పాలంటే దిగువ 50 శాతం ప్రజల నిజ ఆదాయాలు ఈ కాలంలో తగ్గిపోయాయి.

ప్రపంచ బ్యాంకు 1991 నివేదిక ఇలా పేర్కొంది "ప్రపంచ జనాభాలో 20 శాతంగా ఉన్న అభివృద్ధి చెందిన దేశాలు 80 శాతం ప్రపంచ ఉత్పత్తికి, 80 శాతం కన్నా ఎక్కువ ప్రపంచ వాణిజ్యానికి, దాదాపు మొత్తం పెట్టుబడుల, సాంకేతిక పరిజ్ఞానాల ఎగుమతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి." ప్రపంచ బ్యాంకు 1999 నివేదిక ఇలా పేర్కొంది. "ప్రపంచ జనాభాలో 85 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వర్ధమాన దేశాల ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 21.7 శాతానికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ ఎగుమతుల్లో వర్ధమాన దేశాలవాటా 1983లో 27.5 శాతం ఉండగా 1998లో 23.8 శాతానికి పడిపోయింది.

మొత్తం 152 వర్ధమాన దేశాలుండగా, వీటిలో 48 దేశాలు మరీ పేద దేశాలు. వీటిని నిరుపేద దేశాలుగా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. డబ్ల్యుటిఒలో 145 వర్ధమాన దేశాలుంటే వాటిలో 30 నిరుపేద దేశాలు. వర్ధమాన దేశాలు 1999లో ప్రపంచ ఎగుమతుల్లో 20 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తుండగా, అభివృద్ధి చెందిన దేశాలు 71 శాతం ఎగుమతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయని డబ్ల్యు.టి.ఒ. పేర్కొంది.

తృతీయ ప్రపంచ దేశాలకు ఆహార భద్రత, ఉపాధి చాలా కీలకమైన అంశాలు. గత ఏడాది నవంబరులో దోహాలో జరిగిన డబ్ల్యు.టి.ఒ. మినిస్టీరియల్ సమావేశంలో ఆఫ్రికాదేశాల ప్రతినిధులు వ్యవసాయం తమకు జీవన్మరణ సమస్య అని చెప్పారు. 60 శాతం పైగా జనాభా వ్యవసాయంపై ఆధారపడిన భారతదేశం పరిస్థితీ అంతే.

1999-2000 ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం 9361 డాలర్లు అంతకు మించిన తలసరి ఆదాయం కల్గిన దేశాలను సంపన్న దేశాలుగా పరిగణిస్తున్నారు. 760 డాలర్లు అంతకన్నా తక్కువ తలసరి ఆదాయం కల్గిన దేశాలను నిరుపేద దేశాలుగా పరిగణిస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో 15 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న సంపన్న దేశాలు 78.3 శాతం ప్రపంచ స్థూల ఉత్పత్తికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ ఎగుమతుల్లో ఈ దేశాల వాటా 1983-1998 మధ్య కాలంలో 72.5 శాతం నుండి 76.2 శాతానికి పెరిగింది.

నిజం చెప్పాలంటే జి-8 దేశాలు (రష్యాతో సహా) అమెరికా, జర్మనీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, ఇటలీ, కెనడా, జపాన్‌లు ప్రపంచంలోని అతి సంపన్న దేశాలు. కేవలం ఈ 8 దేశాలే 64.8 శాతం ప్రపంచ స్థూల ఉత్పత్తికి, 48.9 శాతం ప్రపంచ ఎగుమతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. వీటి జనాభా మాత్రం ప్రపంచ జనాభాలో 11.6 శాతం మాత్రమే. 59.6 శాతం ప్రపంచ జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న నిరుపేద దేశాలు ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 6.3 శాతానికి, ప్రపంచ ఎగుమతుల్లో 6.2 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఇవి 1999-2000 ప్రపంచ బ్యాంకు నివేదికలో 1998 సంవత్సరానికి సంబంధించిన లెక్కలు.

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి సంస్థ (యు.ఎన్.డి.పి) దారిద్ర్య గణాంకాలు (1999) ప్రకారం, "ప్రపంచంలోని 48 నిరుపేద దేశాలు 10 శాతం ప్రపంచ జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ వాణిజ్యంలో వీటి వాటా 1978లో 0.6 శాతం ఉండగా, 1998లో 0.3 శాతానికి అంటే సగానికి సగం పడిపోయింది" అమెరికా ప్రపంచంలోనే అతి సంపన్నమైన దేశం. ప్రపంచ జనాభాలో 4.6 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది. ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 28.5 శాతానికి, ప్రపంచ ఎగుమతుల్లో 12.6 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నది. భారతదేశం కేవలం 430 డాలర్ల తలసరి ఆదాయంతో పేదదేశాల్లో ఒకటిగా ఉంది. ప్రపంచ జనాభాలో 16.6 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 1.3 శాతానికి, ప్రపంచ ఎగుమతుల్లో 0.6 శాతానికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నది.

వ్యవసాయ, ప్రాథమిక ఉత్పత్తులను మాత్రమే ప్రధానంగా ఎగుమతి చేసే వర్ధమాన దేశాలు ప్రతికూల వాణిజ్య సరళికి గురయ్యాయి. బహుళజాతి సంస్థలపై ఐక్యరాజ్యసమితి కమిషన్ నివేదిక (1991) ప్రకారం "ప్రపంచంలోని అతి పెద్ద 500 కంపెనీలు ప్రపంచ ఎగుమతుల్లో 70 శాతానికి, విదేశీ పెట్టుబడుల్లో 80 శాతానికి, ప్రపంచ స్థూల ఉత్పత్తిలో 30 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. అమెరికాలోని ముగ్గురు అతి పెద్ద ధనవంతులు బిల్‌గేట్స్, వారెన్ బఫే, పాల్ అలెన్‌లు 48 నిరుపేద దేశాల మొత్తం జాతీయ ఉత్పత్తి కన్నా అధిక సంపద కలిగిఉన్నారు.

ప్రపంచ శ్రామిక సంస్థ (ఐ.ఎల్.ఒ) నివేదిక (1990-99) ప్రకారం ప్రపంచ శ్రామిక శక్తిలో 300 కోట్ల మందికి పూర్తి ఉపాధి లభించడం లేదు. 14 కోట్ల మంది పూర్తి నిరుద్యోగులుగా ఉన్నారు. 1998 అంతానికి నిరుద్యోగుల సంఖ్య మరో కోటి పెరుగుతుందని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. ఎగుమతి నుద్దేశించిన వ్యవసాయంలో బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున ప్రవేశించడంతో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం నుండి వెళ్ళగొట్టబడే ప్రమాదం కనిపిస్తూనే ఉంది. సామాజికంగా దీని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. సరళీకరణ విధానాలను అత్యుత్సాహంగా వ్యవసాయ రంగంలో సైతం అమలు పర్చిన అనేక వర్ధమాన దేశాలలో దుష్ఫలితాలు స్పష్టమవుతూనే ఉన్నాయి. డబ్ల్యు.టి.ఒ. ఒప్పందం తర్వాత వ్యవసాయ రంగంలో సంపన్న దేశాలు ఇస్తున్న సబ్సిడీలు పెరిగాయి. 1994లో 27600 కోట్ల డాలర్లుగా ఉన్న సబ్సిడీలు ప్రస్తుతం 32500 కోట్ల డాలర్లకు పెరిగాయి. దీని ఫలితంగా సంపన్న దేశాల నుండి కారుచౌకగా వ్యవసాయ సరుకులు దిగుమతి అయి భారత్ వంటి వర్ధమాన దేశాలను తీవ్రంగా దెబ్బతీస్తాయి. వ్యవసాయ రంగంలో కేవలం 5-10 శాతం జనాభా మాత్రమే పనిచేస్తున్న సంపన్న దేశాలకు ఇది కేవలం వాణిజ్యపరమైన అంశం మాత్రమే.

తృతీయ ప్రపంచ దేశాలకు ఆహార భద్రత, ఉపాధి చాలా కీలకమైన అంశాలు. గత ఏడాది నవంబరులో దోహాలో జరిగిన డబ్ల్యు.టి.ఒ. మినిస్టీరియల్ సమావేశంలో ఆఫ్రికాదేశాల ప్రతినిధులు వ్యవసాయం తమకు జీవన్మరణ సమస్య అని చెప్పారు. 60 శాతం పైగా జనాభా వ్యవసాయంపై ఆధారపడిన భారతదేశం పరిస్థితీ అంతే.

ప్రపంచ జనాభాలో ఐదో వంతుకు పైగా ప్రజలు రోజుకు కేవలం ఒకటి రెండు డాలర్ల ఆదాయంతో బ్రతకాల్సి వస్తున్నది. ఆర్థిక అనిశ్చితి, ఉద్యోగ, ఆదాయ అభద్రత, నేరాలు, ఆరోగ్యానికి ప్రమాదాలు, ఆహార అభద్రత, సాంస్కృతిక వైవిధ్యాన్ని కోల్పోవడం, సామాజిక జీవన విచ్ఛిన్నం, పర్యావరణం క్షీణించడం బాగా అధికమయ్యాయని యు.ఎన్.డి.పి. నివేదిక పేర్కొంది. అంతర్జాతీయ దారిద్ర్యరేఖ రోజుకు 1 డాలరు ఆదాయం కన్నా తక్కువ లభించే వారు ప్రపంచ జనాభాలో ఐదవ వంతుకు పైగా అంటే 130 కోట్ల మంది ఉన్నారు. రోజుకు రెండు డాలర్ల చాలీ చాలని ఆదాయం లభించేవారు మరో 160 కోట్ల మంది ఉన్నారు. 1990వ దశకం ద్వితీయార్థంలో ప్రపంచంలో పనిచేయాలనుకునే జనాభాలో మూడోవంతు మంది పాక్షికంగాను, సంపూర్ణంగాను నిరుద్యోగులుగా ఉన్నారని →

నివేదిక తెలిపింది.

1997లో ఐదేళ్ళకు లోపు పిల్లల మరణాలు ప్రతి వెయ్యి మందికి సంపన్న దేశాలలో 8 కాగా, వర్ధమాన దేశాలలో 169గా ఉంది. 1999లో సంపన్న దేశాలలో ప్రతి లక్ష జనాభాకు 244 మంది వుండగా, వర్ధమాన దేశాలలో కేవలం 13 మంది మాత్రమే ఉన్నారు. 1997 నాటికి వర్ధమాన దేశాలలో 41 శాతం జనాభాకు రక్షిత మంచినీటి సదుపాయం లేదు, 57 శాతం ప్రజలకు పారిశుధ్య సదుపాయాలు లేవు, వర్ధమాన దేశాలలో ఐదేళ్ళలోపు పిల్లల్లో 40 శాతం మంది ఉండవలసిన దానికన్నా తక్కువ బరువులో ఉన్నారు. వర్ధమాన దేశాల ప్రజల తలసరి రోజువారీ సగటు క్యాలరీలు 1996లో 2090గా ఉంది. 1970 నుండి ఈ అంకెలో మార్పులేదు. ప్రపంచ వ్యాపితంగా 84 కోట్ల మంది పౌష్టికాహారలోపంతో బాధపడుతున్నారు. 1997లో నిరుపేద దేశాల విదేశీ రుణాలు స్థూలజాతీయ ఉత్పత్తిలో 92.3 శాతంగా ఉన్నాయి.

అసమానతలకు ఉమ్మడి కారణాలు

ప్రపంచ వ్యాపితంగా అసమానతలు తీవ్రం కావడానికి కొన్ని ఉమ్మడి కారణాలున్నాయని స్పష్టమవుతుంది. వలసవాద వారసత్వాలయిన భూకేంద్రీకరణ లాంటి వ్యవస్థాగత సమస్యలకు సరళీకరణ విధానాలను సంస్కరణలను ఉద్ధృతం చేయడం ఈ పరిస్థితికి కారణమయ్యాయి. ఉదాహరణకు దేశీయ బ్యాంకింగ్ రంగాన్ని సరళతరం చెయ్యడం, స్వల్పకాలిక పెట్టుబడులతో సహా అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడులకు అవరోధాలు తొలగించడం వల్ల ఫైనాన్స్ రంగంలో ఆదాయాలు పెరిగిన ఫలితంగా అసమానతలు తీవ్రమయ్యాయి. అంతర్జాతీయ ఫైనాన్స్ సంక్షోభాలు పెరగటం కూడా దీనికి కారణం. శ్రామిక మార్కెట్ వ్యవస్థలో మార్పులు. వేతన అసమానతలకు దారితీశాయి. విధాన నిర్ణేతలు ఈ ఆదాయ అసమానతలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. దీర్ఘకాలంలో ఈ అసమానతలు సరి అవుతాయన్నది వారి అభిప్రాయం. అభివృద్ధిని వేగవంతం చెయ్యడానికి ప్రధానంగా నయా ఉదారవాద విధానాలపై ఆధారపడుతున్నారు. వాణిజ్య సరళీకరణ, సాంకేతిక పరిజ్ఞాన అంశాలు ఆదాయ అసమానతలు పెంచే నూతన అంశాలు. మొత్తంగా ప్రపంచీకరణ, ప్రత్యేకించి వాణిజ్య సరళీకరణ ఆదాయ అసమానతలను పెంచుతాయని ప్రజలు గుర్తిస్తున్నారు. అమెరికా, ఐరోపాలలో కార్మిక ప్రదర్శనలు, ఆందోళనలు, రాజకీయ వత్తిళ్ళు ఈ అంశాన్ని ధృవీకరిస్తున్నాయి. పేద దేశాలపై ప్రపంచీకరణ ప్రభావం కూడా ప్రత్యేకత సంతరించుకున్నది. డబ్ల్యు.టి.ఒ., ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంకు, జి-8 సమావేశాలను నిరసిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరపడం దీన్నే సూచిస్తున్నది.

రెండవ అంశం, పెరుగుతున్న వేతన అసమానతలు, సాంకేతిక మార్పుల ఫలితమని చెబుతున్నారు. నూతన సాంకేతిక విధానాలు నైపుణ్యాన్ని కోరతాయి. అటువంటి నైపుణ్యం కలిగిన వారికి అధిక వేతనాలు లభిస్తాయి. ఫలితంగా వేతన అసమానతలు తీవ్రమవుతాయి. నూతన సాంకేతిక పద్ధతులు శ్రామికులను పనినుండి తొలగిస్తాయి. ఈ విధంగా ఆదాయ పంపిణీ మారిపోతుంది. వర్ధమాన దేశాలలో శ్రామిక శక్తి అధికంగా వినియోగింపబడే వ్యవసాయం నుండి, మాన్యుఫ్యాక్చరింగ్ నుండి వైదొలగడం, సంపన్న దేశాలలో సర్వీసు రంగానికి మళ్ళడంలో ఈ పరిణామం ప్రతిబింబిస్తున్నది.

మూడవ అంశం, వాణిజ్య, శ్రామిక మార్కెట్ సరళీకరణలు, ప్రైవేటీకరణల కన్నా దేశీయ, అంతర్జాతీయ ఫైనాన్స్ వ్యవస్థ సరళీకరణ వల్ల ఆదాయ అసమానతలు అధికంగా పెరిగాయి. నిజ వడ్డీరేట్లు పెరగడం ప్రభుత్వంతో సహా అప్పులు తీసుకునే వారందరిపై భారాన్ని పెంచింది. ప్రభుత్వ రుణాలపై వడ్డీ చెల్లింపులు విపరీతంగా పెరిగాయి. అత్యధిక వర్ధమాన దేశాలు సామాజిక ఖర్చులకు బదులు వడ్డీ చెల్లింపులకు అధిక మొత్తాలను కేటాయించవలసివస్తున్నది. పెట్టుబడుల పద్ధతిలో కూడా సరళీకరణ ఆదాయ అసమానతలను మరింతగా పెంచింది. శ్రామిక మార్కెట్ వ్యవస్థలు, సామాజిక భద్రతా ఏర్పాట్లు బలహీనంగా ఉన్న దేశాలలో దీని ప్రభావం మరింత అధికంగా కనిపిస్తుంది.

ఇప్పటి వరకు చెప్పుకున్న దారిద్ర్యం విస్తరించడం, ఆదాయ అసమానతలు తీవ్రమవడం సమస్యలు ఒక మౌలిక ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. ప్రపంచ కుగ్రామం ఏర్పాటు, అసమానతల మధ్య సంబంధమేమిటన్నదే ఈ మౌలిక ప్రశ్న. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జేమ్స్ వుల్ఫెన్సన్ సియాటిల్‌లో డబ్ల్యు.టి.ఒ. తృతీయ మినిస్టీరియల్ సమావేశంలో ప్రసంగిస్తూ ఇలా చెప్పారు. ప్రపంచం ఒక కుగ్రామంగా మారిందని అంటున్నారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ఒక కుటుంబం మాదిరిగా చర్చించుకోవాలి. ఈ చర్చను నడిపించడానికి వుల్ఫెన్సన్ నాలుగు సూత్రాలను చెప్పారు. మొదటిది, ప్రపంచ వాణిజ్యం ద్వారా లభించిన ప్రయోజనాలను అందుకోవడంలో పేదవారిని కూడా భాగస్వాములను చెయ్యాలి. ఇది కేవలం నైతిక పరమైన అవసరం నేడు. ఆచరణ రీత్యా కూడా అత్యవసరం. రెండవది, వాణిజ్యపరమైన చర్యలతో సహా జాతీయ, అంతర్జాతీయ విధాన అంశాల మధ్య అంతర్ సంబంధాన్ని గుర్తించాలి. ప్రపంచంలోని పిల్లలందరికీ మెరుగైన భవిష్యత్తు నందించే కృషిలో వాణిజ్యం అనేది అంతర్భాగమని గుర్తించాలి. మూడవది, నూతన అభివృద్ధి దశ సంప్రతింపులను కేవలం పరస్పర రాయితీలు ఇచ్చిపుచ్చుకునే చర్చలకే పరిమితం చెయ్యరాదు. పట్టు విడుపులతో, సృజనాత్మకంగా వ్యవహరించాలి. వర్ధమాన దేశాలకు నిజంగా ప్రయోజనకరమైన ప్రపంచ వాణిజ్య వ్యవస్థ కోసం కృషి చెయ్యాలి. నాల్గవది, ప్రతి ఒక్కరినీ నిజంగా కలుపుకుపోయే వ్యవస్థ కోసం కృషి చెయ్యాలి. నేటి పర పరస్పరాధారిత ప్రపంచ ఆర్థిక, రాజకీయ భౌగోళిక వాతావరణంలో నిరుపేదల సంక్షేమం గురించి ఆలోచించకపోతే సంపన్నుల పరిస్థితి కూడా భద్రంగా ఉండదు.

వర్ధమాన దేశాల మధ్య సాంకేతిక రంగంలో ఇటువంటి సహకారం మరింత అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నిపుణులను పరస్పరం పంపుకోవడమే కాకుండా, పరిశోధనా సంస్థల మధ్య కూడా సహకారం అభివృద్ధి చెందాల్సి ఉంది. వర్ధమాన దేశాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని శాస్త్ర, సాంకేతిక పరిశోధనా సంస్థలను బలోపేతం చేయాల్సి వుంది. ఈ రకమైన చర్యలు సాంకేతిక సహకారాన్ని పెంపొందించి, ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి.

అమెరికా వాణిజ్య ప్రతినిధి చార్లిన్ బార్షెవ్స్కీ తదుపరి దఫా చర్చల్లో విస్తృతమైన అమెరికా లక్ష్యాలు నాల్గింటిని పేర్కొన్నారు. వ్యవసాయం, సర్వీసులు, పారిశ్రామిక ఉత్పత్తుల వాణిజ్యంలో అవరోధాలను తొలగించడం, వర్ధమాన దేశాల ప్రపంచ వాణిజ్య వ్యవస్థలో మరింత విలీనం చేయడం, ఎలక్ట్రానిక్ వాణిజ్యం, ప్రసారాలపై సుంకాలను నిరోధించడం, బయోటెక్నాలజీ రెగ్యులేషన్‌లో తగిన ప్రక్రియను ప్రారంభించడం, పర్యావరణ సమస్యలు అనేవి ఆయన పేర్కొన్న అమెరికా లక్ష్యాలు.

మరకేష్ ఒప్పందం తర్వాత డబ్ల్యు.టి.ఒ. స్థాపించబడింది. ఈ సంస్థ 1995 జనవరి 1 నుండి ఉనికిలోకి వచ్చింది. వాణిజ్యం, సుంకాల సాధారణ ఒప్పందం (గాట్) ఉరుగ్వే దఫా చర్చల ఫలితంగా ఇది రూపుదాల్చింది. ఉరుగ్వే దఫా చర్చలు 1986 నుండి 1994 వరకు జరిగాయి. 1994 ఏప్రిల్ 15న మరకేష్ సమావేశంలో 135 దేశాలు గాట్ నుండి డబ్ల్యు.టి.ఒ.కు మార్పు చెందాలని అంగీకరించాయి. నూతన సంస్థ గాట్ మాదిరిగా సరుకుల వాణిజ్యానికే పరిమితం కాకుండా 29

కొత్త అంశాలకు కూడా విస్తరిస్తుంది. సర్వీసు రంగంలో వాణిజ్యం, మేధోపరమైన హక్కులు, పెట్టుబడులకు సంబంధించిన వాణిజ్య అంశాలు, వ్యవసాయం, జౌళి, వాణిజ్యంలో సాంకేతిక అవరోధాలు మొదలైనవి ఈ నూతన అంశాలు.

వర్ధమాన దేశాలు ఆశించినట్లుగా సంపన్న దేశాల మార్కెట్లలో ప్రవేశించడానికి ఈ సంప్రతింపుల వల్ల అవకాశం లభించలేదు. అత్యధిక వర్ధమాన దేశాలకు ఈ అంశం తీవ్రమైన అశాభంగం కల్గించింది. ఉదాహరణకు వ్యవసాయం, జౌళి రంగాలలో ఒప్పందంలోని పదజాలం సంపన్న దేశాలు ఈ రంగాలలో సబ్సిడీలివ్వడాన్ని, దిగుమతులు నిరోధించడాన్ని కొనసాగించేందుకు అనుమతించేదిగా ఉంది. ఇదే సమయంలో మేధో హక్కులు, వాణిజ్య సంబంధిత పెట్టుబడి అంశాలు భారతదేశంలో వర్ధమాన దేశాలు స్వతంత్రంగా పారిశ్రామికాభివృద్ధి సాధించడాన్ని నిరోధించేవిగా ఉన్నాయి. సియాటిల్‌లో చర్చల వైఫల్యం ఆర్థిక రంగంలో ప్రచ్ఛన్న యుద్ధం అంతమవక పోగా మరింత తీవ్రమయినట్లు తెలియచేస్తుంది. ఈ చర్చలు వాణిజ్యం, పెట్టుబడులు అసమానంగా ప్రవహించడాన్ని శాశ్వతం చేసే పాత్రను నిర్వహించాయి. ఒకవేళ పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం వర్ధమాన దేశాలకు ప్రవహించిందన్న వాటివల్ల లాభపడిందెవ్వరు? అక్కడి పేద ప్రజలకు ఏమైనా ప్రయోజనం చేకూరిందా?

సాంకేతిక శాస్త్ర విజ్ఞానాన్ని బదిలీ చేసే సమస్య ప్రధానమైనది. సంపన్న దేశాల వద్ద ఈ విజ్ఞాన సంపద పుష్కలంగా ఉంది. ఆ పరిజ్ఞానాన్ని అందించితే వర్ధమాన దేశాలు కూడా వేగవంతంగా పారిశ్రామికాభివృద్ధి సాధిస్తాయి. ఈ పరిజ్ఞానాన్ని ఎగుమతి చేయడం కూడా సులువు. ఐరోపా, ఉత్తర అమెరికాకు చెందిన సంపన్న దేశాల్లో విజ్ఞానం బదిలీ మాటలకే పరిమితం అవుతున్నది తప్ప ఆచరణలో బదలాయింపు జరగటం లేదు. వాటి వ్యూహాత్మక ప్రయోజనాల రీత్యా ఈ విధంగా విజ్ఞానాన్ని తామే దాచుకుంటున్నాయి.

ప్రపంచ వాణిజ్యంలో సంపన్న దేశాలకు లాభం కల్గిస్తూ, వర్ధమాన దేశాలకు హానికల్గించే ఇంకా అనేక అంశాలున్నాయి. ఇప్పటికీ చాలా వర్ధమాన దేశాలలో అత్యధిక ప్రజానీకానికి వ్యవసాయమే జీవనోపాధిగా ఉంది. ఆహార భద్రత అవసరాల రీత్యా ఆదేశాలలో ఈ రంగాన్ని రక్షించుకోవలసిన అవసరం ఉంది. శ్రమ ఖర్చు తక్కువగా ఉండటం వల్ల ఈ దేశాలు చౌకగా వ్యవసాయాధారిత సరుకులను ఉత్పత్తి చేసి అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడగలవు. శ్రామిక ప్రమాణాల పేరుతో అమెరికా మొండి పట్టుదల, వ్యవసాయ రంగాన్ని సళతరం చేయడానికి అమెరికా నిరాకరించడం వల్ల ప్రపంచ వ్యవసాయ వాణిజ్యం సాఫీగా జరగటం లేదు. నిజానికి ఐరోపాయూనీయన్ లాంటి సంపన్న దేశాలలోనే వ్యవసాయ దిగుమతులపై అధిక సుంకాలు విధిస్తున్నారు. ఈ దిగుమతి సుంకాలు చాలా సరుకులకు 500 నుండి 600 శాతం వరకు ఉన్నాయి.

అసమానతా సవాళ్ళు - వర్ధమాన దేశాలేం చెయ్యాలి?

గ్లోబల్ విలేజ్ సిద్ధాంత పరిరక్షకులు ఆదాయ అసమానతలను తొలగించాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ఈ పరిస్థితిలో వర్ధమాన దేశాలు ఏం చెయ్యాలి? ప్రపంచీకరణ దశలో ఏ తరహా అభివృద్ధి మార్గాన్ని చేపట్టాలన్న దానిపై అవగాహన ఏర్పరుచుకోవడం ఈ విషయంలో మొట్టమొదట తీసుకోవలసిన చర్య. ఆ అవగాహనను ప్రపంచవ్యాపితంగాను, ప్రాంతీయంగానూ అమలు పరచడానికి వ్యూహాన్ని రూపొందించుకోవడం రెండవ చర్య. గ్లోబల్ విలేజిలో భాగస్వాములు కావలసిన అవసరాన్ని గుర్తిస్తూ ఈ ప్రయత్నం చెయ్యాలి. మొదట ప్రాంతీయంగాను, ఆ తర్వాత దేశవ్యాపితంగా, అనంతరం అంతర్జాతీయంగా అంటే వర్ధమాన దేశాల మధ్య, చివరిగా ప్రపంచవ్యాపితంగా ఈ వ్యూహాన్ని అమలు పరిచే మార్గాన్ని నిర్దేశించుకోవాలి.

స్థానిక ఆర్థిక వ్యవస్థ అంటే ప్రాంతీయంగా పనిచేసే సంస్థలు, కార్మికులు ఉంటారు. స్థానికంగా పన్నులు చెల్లిస్తారు. స్థానిక మార్కెట్లలో పోటీపడతారు. అక్కడి జనజీవన అభివృద్ధికి పాటుపడతారు. స్థానిక మార్కెట్లంటే, స్థానికంగా లభించే వనరులతో స్థానిక అవసరాల కోసం, స్థానిక యాజమాన్యాల ఆధీనంలో పని చేసే యూనిట్లు ఉన్న వ్యవస్థ. అంతే కాకుండాప్పుడు కొత్తగా కనిపెట్టే అంశమూ, వేల సంవత్సరాలుగా మానవజాతి ఉమ్మడిగా సంపాదించిన జిజ్ఞాస వారసత్వం ఆధారంగానే జరుగుతుంది. అందువల్ల సమాచారాన్ని, విజ్ఞానాన్ని స్వేచ్ఛగా పంచుకోవడం అన్నది సాధారణ సూత్రంగా ఉండాలి. మూడవ అంశం, ఈ వ్యూహం సాధారణ ప్రజల అవసరాలను గుర్తించాలి, మెరుగైన జీవనం కోసం వారి ఆకాంక్షలను గమనంలోకి తీసుకోవాలి. మార్కెట్ ప్రోత్సాహకాలను, విద్య, పౌర సదుపాయాలను వినియోగించుకోవాలి. ఈ అవసరాలను నెరవేర్చుకోవడానికి స్థానికవనరులను వినియోగించాలని సూచించాలి. ఈ కర్తవ్యం "ప్రజలకోసం ఉద్దేశించిన అభివృద్ధి పంథా" ఆవశ్యకతను ముందుకు తెస్తున్నది.

ప్రజా అభివృద్ధి పంథా

ప్రజా అభివృద్ధి పంథా అనేది అభివృద్ధి క్రమం నిరంతరాయంగా కొనసాగటానికి ప్రాధాన్యతనిస్తుంది. ఈ నిరంతరాయత అనేది ప్రజల కోసం ఆ అభివృద్ధి ఉపయోగపడటంపైనే ఆధారపడుతుంది. ఈ పంథా గురించి రాసిన రచయితలు ఈ విధానం పెద్ద, మధ్య, చిన్న తరహా గ్రామాల నెట్‌వర్క్‌గా ఉండాలని చెప్పారు. గ్రామం అనేది ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి కేంద్రంగా ఉండాలని నొక్కిచెప్పారు. ప్రజాసైనిక, సాంకేతిక విజ్ఞానం ఈ పంథాకు పునాదిగా ఉండాలి. చేతివృత్తుల వారు, కమ్మరివారు ఇంకా ఇతరులు - ఇలాంటి గ్రామీణ పేదలను ప్రాంతం వారీగా సంఘటితం చెయ్యాలి. వీరి ఉత్పత్తులు స్థానికంగా వినియోగించబడతాయి, పంపిణీ అవుతాయి. వీరిని తాలూకా ప్రాతిపదికన సంఘటితం చేయవచ్చునని దినేష్ అగ్రాల్ చెబుతారు. గ్రామీణ పేదలు తమ మధ్య సంబంధాలను పెంపొందించుకొని, ప్రాథమిక, ద్వితీయ రంగాలలో ఉత్పత్తిని పెంచి, స్థానికంగా విలువను జతచేయడం, ప్రస్తుత వుత్పత్తులను సాంకేతికంగా అభివృద్ధి చేసుకోవడం ప్రధానంగా చేసుకొని ఈ దిశలో సాగిపోవాలి. చిన్న ఉత్పత్తిదారుల మధ్య పోటీని నివారించాలని, వనరులు, మార్కెట్ అందుబాటుకు మెరుగు పరచుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీచేసి ప్రాంతాల వారీగా భారీ ఉత్పత్తి వ్యవస్థలను ఏర్పాటు చేయడానికి భూమిలేని పేదలు, చేతివృత్తులవారు, పేదరైతులను సంఘటితం చేయాలని ఆయన చెబుతారు.

పోటీ పరిస్థితుల్లో స్వయం ఉపాధి కల్గిన చిన్న ఉత్పత్తిదారులు వనరుల లభ్యతకోసం ఒక్క చోటికి రావడమే కాకుండా, ఉత్పత్తిదారులుగా రూపొందాలి. ప్రతికూల పోటీని తట్టుకోవాలంటే భారీ స్థాయిలో ఉత్పత్తి చేయాలి. దీన్ని సాధించాలంటే గ్రామీణ చిన్న ఉత్పత్తి దారులను ప్రణాళికాబద్ధంగా ఒక నెట్‌వర్క్‌గా అభివృద్ధి చెయ్యాలి, సాంకేతికంగా ముందుకు సాగాలి. పరస్పరం సహకరించుకొని అనవసర ఉత్పత్తిని →

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు
ముఖ్యమంత్రి

శ్రీ దామచర్ల ఆంజనేయులు
రాష్ట్ర మార్కెటింగ్, గిడ్డంగుల శాఖమంత్రి

శ్రీ దామచర్ల పూర్ణచంద్రరావు
టుబాకో బోర్డు చైర్మన్

మాపట్ల ఎంతో నమ్మకముంచి సమున్నతస్థానంకల్పించి, నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్‌గా, ఎ.పి. హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపిక చేసిన స్వర్ణాంధ్ర సృష్టికర్త, రాష్ట్ర ముఖ్యమంత్రి **గౌ॥ నారా చంద్రబాబు నాయుడు**గార్కి, నిరంతరం మా వెన్నంటి ఉండి మాకు సహకారం అందిస్తున్న సహృదయులు, పెద్దలు, రాష్ట్ర మంత్రివర్యులు **శ్రీ దామచర్ల ఆంజనేయులు**గార్కి, **శ్రీ దామచర్ల పూర్ణచంద్రరావు**గార్కి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

కరేటి శ్రీనివాసులు, డైరెక్టర్
ఎ.పి. హౌసింగ్ కార్పొరేషన్
శింగరాయకొండ
ప్రకాశంజిల్లా

నాదెండ్ల సూర్యప్రకాశరావు బి.కాం.,
డైరెక్టర్
ఎ.పి. నాయీబ్రాహ్మణ ఫెడరేషన్
శింగరాయకొండ, ప్రకాశంజిల్లా

55వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

నాగార్జునసాగర్ కుడికాల్వల సూపరింటెండింగ్ ఇంజనీర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు



ఎం. గంగాధరరావు
Superintending
Engineer
Nagarjuna Sagar
Right Canals

ఎం. బసవయ్య
Executive
Engineer
Monitoring Division
Narsaraopet

ఎం. శ్రీరాములు
Executive
Engineer
Quality Control
Division
Narsaraopet

వి. వెంకట రత్నం
Executive Engineer
O & M Division
Sattenapalli

డి. సుకుమార్
Executive Engineer
O & M Division
Macherla

అధిగమించాలి. గ్రామీణ పేదలు తమ ఉత్పత్తి స్థాయిని విస్తృతిని పెంచుకోవటానికి, ఒక సమగ్ర ఉత్పత్తి కేంద్రంగా రూపొందాలి. స్థానిక ఆర్థిక వ్యవస్థ తాలూకు ప్రాతిపదికన వివిధ వృత్తులలో పనిచేసే గ్రామీణ పేదలను సంఘటితం చెయ్యాలి. దీనిలో వ్యవసాయ కార్మికులు, చిన్న, సన్నకారు రైతులు, చర్మకారులు, చిన్న ఉత్పత్తిదారులు, నేత, అద్దకం మొదలైన పనివారు, బుట్టలు, చాపలు అల్లేవారు, పశుపోషకులు, పౌల్ట్రీ, చేపలపెంపకం, గీతపనివారు ఇలా పలు వృత్తులకు చెందినవారు ఈ నెట్‌వర్క్‌లో భాగస్వాములుగా ఉండాలి. అలాగే ద్వితీయ ఉత్పత్తిదారులు ఫుడ్ ప్రాసెసింగ్, కమ్మరి, వడ్రంగం, కుండలతయారీ, తాపీపని, ఇతర ఇంజనీరింగ్ చేతివృత్తిదారులు, సైకిల్ రిక్షా కార్మికులతో సహా హమాలీలు మొదలైనవారు ఈ స్థానిక ఆర్థికవ్యవస్థలో భాగస్వాములుగా ఉండాలి. ఈ వ్యవస్థ కార్మికులు పూర్తి భాగస్వాములుగా, ప్రతిఫలాన్ని సమంగా పంపిణీ చేసుకునే విధంగా, విధాన నిర్ణయాలలో భాగస్వాములుగా ఉండాలి.

ప్రపంచ అసమానతలు – వర్ధమాన దేశాల మధ్య సహకారం

స్థానిక ఆర్థిక వ్యవస్థకు అది కూడా సాంకేతిక విజ్ఞానరంగంలో బలోపేతం చేయడం ప్రపంచీకరణ వాతావరణంలో అసమానతలను తగ్గించడానికి మొదటి అంశంగా ఉపయోగపడుతుంది. సాంకేతిక రంగంలో ప్రపంచంలో తాము వెనకబడటాన్ని వర్ధమానదేశాలు తమ మధ్య తాము సమీకరించుకోవడం ద్వారా అధిగమించి ప్రపంచ సాంకేతిక రంగంలో తమ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించవచ్చు. సాంకేతి కరంగంలో సమీకరించుకోవలసిన ఆవశ్యకతను ఈ అంశం ముందుకు తెస్తున్నది.

ఈ రంగంలో వర్ధమాన దేశాల మధ్య ఇప్పటికే కొంత కృషి జరుగుతున్నది. మెరుగుపరిచిన వంగడాలు, బయోగ్యాస్, సౌరశక్తి మంచినీటి చేపల పెంపకం, చీడపీడల నివారణ మొదలైన అంశాలలో వర్ధమాన దేశాలు సహకరించుకుంటున్నాయి. ఈ తరహా సహకారం ద్వైపాక్షికంగాను, ప్రాంతీయపరంగాను కూడా జరుగుతోంది.

ఉమ్మడి సంస్థల స్థాపన ద్వారా కూడా ఈ సహకారం అమలవుతున్నది. ఉదాహరణకు భారతదేశం ఇతర వర్ధమాన దేశాలలో 160 ఉమ్మడి సంస్థలను స్థాపించింది. గల్ఫ్‌లోని చమురు ఉత్పత్తి దేశాలు, ఆసియాన్ దేశాలు కూడా ఉమ్మడి సంస్థల స్థాపన ద్వారా తమ పరిశ్రమలను అభివృద్ధి చేసుకుంటున్నాయి. కొన్ని దేశాలు టీచర్లను, డాక్టర్లను, ఇతర నిపుణులను కూడా ఇతర వర్ధమాన దేశాలకు పంపుతున్నాయి. నిధులుండి, సాంకేతిక పరిజ్ఞానం లేని మధ్య ఆసియాకు చెందిన చమురు ఉత్పత్తి దేశాల కోసం ఇతర వర్ధమాన దేశాలకు చెందిన సంస్థలు ఇంజనీరింగ్ కార్పొరేషన్లను కూడా స్థాపిస్తున్నాయి.

వర్ధమాన దేశాల మధ్య సాంకేతిక రంగంలో ఇటువంటి సహకారం మరింత అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నిపుణులను పరస్పరం పంపుకోవడమే కాకుండా, పరిశోధనా సంస్థల మధ్య కూడా సహకారం అభివృద్ధి చెందాల్సి ఉంది. వర్ధమాన దేశాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని శాస్త్ర, సాంకేతిక పరిశోధనా సంస్థలను బలోపేతం చేయాల్సి వుంది. ఈ రకమైన చర్యలు సాంకేతిక సహకారాన్ని పెంపొందించి, ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి.

చివరిగా ఈ చర్చ సారాంశం ఏమిటంటే ప్రపంచీకరణ వాతావరణంలో అసమానతలు పెరుగుతున్నాయి. ఈ అసమానతలను అధిగమించాలంటే స్థానిక వనరులతో, స్థానిక అవసరాలకోసం, స్థానికంగా ఉత్పత్తి చేసుకోవాలి. స్థానిక అవసరాలు పోను మిగిలిన ఉత్పత్తిని ప్రాంతీయ, జాతీయ, ప్రపంచమార్కెట్‌లో అమ్ముకోవాలి. ❖

సరళీకృతం

పుచ్చపువ్వుల అందం వెన్నెలంతయినా
కొప్పులో ముడుచుకోరు
వెన్నెల్లో ఎడారి అందంగా వున్నా
యుగళగీతాలు పాడాలనుకోరు
అయితే అమ్ముడుపోయిన ఒంటెలరాయుళ్లు
ఇసుక అలలను గుండెకు హత్తుకుంటారు
జీవితమంటే పోరాటమని తెలిసిన వాడు
పుచ్చపువ్వుల్ని ఎడారి వెన్నెల్ని
ఇంటికి కాపలా కాయమని శాసిస్తాడు.
బోలుతనం నిండిన దొంగపిలకాయలు
'దోపిడి'కి లాటిన్ లేబిల్స్ తగిలిస్తారు
అన్నమూ మనిషి శ్రమ సాధనం వుత్పత్తి
అన్నింటిపై గుత్తాధిపత్యం సాధిస్తారు
'దోపిడిపిల్ల' వున్నంత అందంగా
స్వేదభారతి ఉండదు
పట్టుచీర కట్టిన ప్రపంచ సుందరి
ఆర్థిక నేరస్తులకు అమృతం పంచుతుంది
ఎడారి వెన్నెల్లో మనిషిని నిలబెట్టి
రంగుల వంచన అమెరికన్ నృత్యం చేస్తుంది
ఉమ్మెత్త పువ్వుల్లా పైసలు పిచ్చిగా ప్రవహిస్తాయి
దేశం కోణంగి వేషం కడుతుంది
పైసల వలయంలో చిక్కిన సగటు ప్రాణి
ఒయాసిస్సుల వెదుకులాటలో
ఇసుక దుప్పటికప్పుకుంటాడు
మరో జన్మకోసం బిగ్గరగా ఏడుస్తాడు
హెలికాప్టర్ నుండి సన్నని స్వరంలో
ఓదార్పు 'గీత' మూల్గులు
'సర్వేజనాఃసుఖినోభవంతు' అంటూ సరళీకృతం

- ఎస్.మునిసుందరం

స్వాతంత్ర్యానంతర భారతదేశంలో మతతత్వం

హసన్ అబ్దుల్లా

1947లో జరిగిన మత ఘర్షణల ప్రత్యేక లక్షణమేమంటే అవి దేశంలోని అత్యధిక ప్రాంతంలో విస్తరించివున్నాయి. అయితే ఈ ఘర్షణలు ముందుగా పథకం ప్రకారం జరిగినవి కావు. అలాగే మొత్తంగా పూర్తి సమన్వయంతో జరిగినవి కూడా కాదు. స్థానికంగా మతతత్వ వాదులు / ఫాసిస్టులు / పచ్చి అభివృద్ధి నిరోధకులు (లూటీలు చేయడాన్ని, ప్రజలను చంపడాన్ని సమర్థించుకొనే వరకూ వారు వెళ్ళగలిగారు) తమ సిద్ధాంతంలోని దారుణమైన కోణాలను పచ్చి అభివృద్ధి నిరోధకులు తమతోటి మతవాద యువకుల ద్వారా అమలు చేశారు. ఆంగ్లేయులను దేశం నుంచి పారద్రోలడంలో విజయం పొందిన జాతీయ సంగ్రామ నాయకులు తమతోటి పౌరులపై మతతత్వ హింస జరుపుతున్న వారిని నిరోధించలేకపోయారు.

ప్రభుత్వం సమర్థవంతంగా జోక్యంచేసుకోవడంలో విఫలమయిందని పరిగణించబడింది. అయినప్పటికీ మొత్తం మీద ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించినట్లు పరిగణించబడింది. ప్రజల స్థాయిలో మతతత్వ హింస అవకాశ వాదంగా పరిగణనలోకి తీసుకోబడింది. మతతత్వ సిద్ధాంతానికి ఆమోదయోగ్యత చాలా స్వల్పంగా వుంది. మత ప్రాతిపదికన అంటే ముస్లిం మత ఆధారంగా దేశంగా ఏర్పాటు కాబోయే పాకిస్తాన్ ప్రభుత్వం సైతం మత విధానానికి సంబంధించిన విషయాల్లో తటస్థంగా వుంటానని పదేపదే నొక్కి చెప్పింది.

భారతదేశం చర్చల ద్వారా పరిష్కారం చేసుకొన్నందున, స్వాతంత్ర్యం దేశ విభజనతో (మతంపేరిట) ముడిబడి వున్నందున రాజ్యాధికారాన్ని సమర్థవంతంగా చేపట్టాల్సి వున్నందున మత ఘర్షణలను జరగకుండా చూడటం / అడ్డుకోవడం చేయలేక పోయారని అర్థం చేసుకొన్నారు. 1947 నాటి మత ఘర్షణలు సున్నిత మనస్కులను కుదిపేశాయి. అందువల్ల దేశ విభజనానంతరం పెద్ద ఎత్తున అభ్యుదయ సాహిత్య సృష్టి జరిగింది. అందుచేత మన స్వాతంత్ర్యం ఉమ్మడి వారసత్వంగా లభించింది. అంతేగాక స్వాతంత్ర్య పోరాటంలో స్పష్టమైన వైరుధ్యం వుంది. దేశ ప్రజలను విదేశీ పాలన నుంచి విముక్తి చేయడం ద్వారా వారి జీవన పరిస్థితులను మెరుగుపరచాలని భావించింది. అయితే అదే సందర్భంలో రాజ్యాధికారం అదే ప్రజల చేతిలో ఉండాలనుకోలేదు. ఎందుకంటే దానివల్ల ధనిక వర్గం నష్టపోతుంది.

మత హింస, మతతత్వవాదం నేపథ్యంలో భారతదేశ గాథను అర్థంచేసుకోవాలంటే భారతీయ మతతత్వ వాద చరిత్రలో 1947 అనేది ఒక మైలురాయని చెప్పకనే చెప్పుకోవలసి వుంటుంది.

లౌకిక, ప్రజాతంత్ర - అనంతరం సోషలిస్టు - భారతదేశం నిరంతరాయంగా మతతత్వ హింసగా చెప్పబడేదాన్ని చవిచూస్తూనే వుంది. మత ఘర్షణల సంఖ్య తీవ్రత, భౌగోళికస్థానం, వాటి తక్షణ కారణాలు, రెచ్చగొట్టడాలు అనేవి విభిన్నంగా వుంటున్నాయి.

> స్వతంత్ర భారతదేశంలోని మత హింస కథనంతా వివరంగా చెప్పడమో లేక నూరిపోయడమో నాఉద్దేశం కాదు. ప్రస్తుత చర్చలో రాజ్యం పాత్ర, మతతత్వ హింసను గురించి వివరిస్తే సరిపోతుంది. అది మత ఘర్షణల సందర్భంలో పాక్షిక పాత్రను నిర్వహించింది. కాలక్రమంలో రాజ్యంలోని వివిధ అంశాలు మతతత్వ పూరితమైనప్పటికీ మొత్తం మీద రాజ్యం నిర్ణయాత్మకంగానూ, భారీగానూ పక్షపాతంగా లేదు.

ప్రపంచ వ్యాప్తంగా చెల్లుబాటయ్యే అంశమేమంటే ఈ మతఘర్షణలను రెచ్చగొట్టేవారు మాత్రం శిక్షించబడటం లేదు. అనేక సందర్భాల్లో కొన్ని ప్రత్యేకమైన మత ఘర్షణలకు సంబంధించి విచారణా కమిషన్లను ఏర్పాటు చేశారు. ఆ కమిషన్లు చేసిన సిఫార్సులను అమలు చేయడం మాట అటుంచి నివేదికలు తరచుగా బహిర్గతమయ్యాయి.

స్వతంత్ర భారతదేశంలోని మత హింస కథనంతా వివరంగా చెప్పడమో లేక నూరిపోయడమో నాఉద్దేశం కాదు. ప్రస్తుత చర్చలో రాజ్యం పాత్ర, మతతత్వ హింసను గురించి వివరిస్తే సరిపోతుంది. అది మత ఘర్షణల సందర్భంలో పాక్షిక పాత్రను నిర్వహించింది. కాలక్రమంలో రాజ్యంలోని వివిధ అంశాలు మతతత్వ పూరితమైనప్పటికీ మొత్తం మీద రాజ్యం నిర్ణయాత్మకంగానూ, భారీగానూ పక్షపాతంగా లేదు. అయినప్పటికీ సమాజం, రాజ్యం మతహింసను విస్తృతంగా క్షమించడంగానీ లేదా మతహింసకు పాల్పడిన వారిని భౌతికంగా లేదా తగిన శిక్ష విధించడం ద్వారా అడ్డుకోవడం గానీ లేదా రాజ్యం సమర్థవంతంగా జోక్యం చేసుకోవడం వంటివి జరగలేదు. దానితో అభివృద్ధి నిరోధక శక్తులు 1970 దశకం మధ్య భాగం నుంచి బాగా పుంజుకున్నాయి.

మతతత్వంలో మూలమలుపు

భారతీయ మతతత్వ చరిత్రలో 1984 మరో మైలురాయి. 24 నుంచి దాదాపు 48 గంటల పాటు సిక్కులపై జరిగిన ఊచకోతను అడ్డుకోకుండా ప్రభుత్వం చూస్తూ కూర్చుంది. దేశ ప్రధానిగా వున్న రాజీవ్‌గాంధీ ఈ హింసను సమర్థిస్తూ "పెద్ద చెట్టు కూలిపోయినప్పుడు ప్రకంపనలు రావడం సహజమేనని" అన్నారు. ఈ ఘర్షణలు వాటంతటవే చెలరేగాయి. మతం రీత్యా సిక్కులైన ఇద్దరు భద్రతా జవాన్లు ఇందిరా గాంధీని హత్య చేయగానే ఈ మారణకాండ జరిగింది. ఈ ఘర్షణలకు ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లు జరగలేదు. అయితే అదే సమయంలో మతతత్వ సిద్ధాంతం మాత్రం మత హింసకు పునాదులను వేసుకొంది. పంజాబ్‌లో సిక్కు వేర్పాటువాద ఉద్యమం వ్యాపించిన నాటి నుంచి అది సిక్కు వ్యతిరేక రూపాన్ని తీసుకొంది. భింద్రన్‌వాలే వ్యవహారం, ఆపరేషన్ బ్లూస్టార్ అనేవి మనస్మృతుల్నించి తొలగిపోవు. ఉదారవాద బూర్జువా కాంగ్రెస్ పార్టీ తన స్వల్పకాలిక ప్రయోజనాల కోసం మతతత్వాన్ని వాడుకోగలననుకొంది. ఇది దేశంలో పరిస్థితిని మరింతగా దిగజార్చింది. సిక్కు మతం కూడా హిందూ మతంలోని ఒక శాఖగా భావించబడుతున్నందున సిక్కు వ్యతిరేకతను పట్టుకొని మతతత్వం ఎంతో దూరం వెళ్ళలేకపోయింది. కుష్వంత్ సింగ్ (ఆయన సిక్కు ఉగ్రవాదుల లిస్టులో ఉన్నారు). తో సహా సిక్కు ప్రముఖుల ప్రతినిధి బృందం 1984 ఘర్షణలు జరిగిన వెంటనే రాష్ట్రపతిని

Cell : 9392055065

With Best Compliments From...

కేర్ సూపర్ స్పెషాలిటీస్
ఎమర్జన్సీ మరియు ట్రామా సెంటర్

29-29-6, పొగాకు బ్యారన్లవీధి,
సూర్యారావుపేట, విజయవాడ-2.
ఫోన్స్: 431866, 432700, 430416

డా॥ ఎన్. సుబ్బారావు
M.D., D.C., CARD
FILA (USA) FCCP
Senior Physician
&
Cardiologist

డా॥ ఎన్. మురళీకృష్ణ
M.D., D.N.B., FCCP
Fecard (SASMS)
Interventional
Cardiologist &
Critical Care
Specialist (NIMS), Hyd.

With Best Compliments From...

HOTEL Grand Residency

Block-E, Challapalli Bangalow, Prakasam Road,
VIJAYAWADA-2. Ph: 668505, Tele Fax: 0866-653336

ORCHIDS Summit Senate

WE ADD MORE FLAVOUR
TO YOUR COMFORT

N. Krishna Kishore
M.B.A.,
N. Krishna Mohan
B.E.,

High Society
VINTAGE
BAR & RESTAURANT

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు



స్వాతంత్ర్య సాధనకోసం
అసువులుబాసిన
ఎందరో త్యాగధనులు
స్మరిస్తూ జపిస్తూ తరిస్తూ
వారి ఆశయాల బాటలో మనం

లేళ్ళ అప్పిరెడ్డి
పి.సి.సి. కార్యదర్శి

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...



స్వాతంత్ర్యమే
నా జన్మహక్కని
పోరాడిన అమరవీరుల
త్యాగాలను స్మరిద్దాం!



ఐ. పిచ్చిరెడ్డి, సర్పంచ్
మర్రిపూడి గ్రామపంచాయతి,
మర్రిపూడి మండలం, ప్రకాశంజిల్లా.



కలుసుకునేందుకు వెళ్ళింది. అప్పుడు రాష్ట్రం పూర్తిగా మతతత్వ పూరితం కాలేదు. పైగా రాష్ట్ర పగ్గాలు ఉదారవాద బూర్జువా కాంగ్రెస్ చేతిలో వున్నందున త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. భారతీయ సమాజంలో దిగజారుడు కొనసాగింది. దానితో భారతీయ మతతత్వం మరింతగా బలం పుంజుకోవడం ప్రారంభించింది.

కాలం గడిచేకొద్దీ భారతీయ సమాజంలోని వైరుధ్యాలు తీవ్రరూపం దాల్చాయి. అత్యంత ముఖ్యమైన వైరుధ్యమేమంటే సమానత్వం అనేది కేవలం కాగితాలకే పరిమితమయింది. ఆచరణలో అది ఏమాత్రం అమలులో లేదు. బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజానుకూల సమాజంలో మాత్రమే సమానత్వం సాధ్యం. కమ్యూనిస్టు రాజకీయాలు పార్లమెంటరీ రంగం నుంచి పౌర సమాజం వైపు మారని ఇటువంటి పరిస్థితిలో అది సాధ్యం కాదు. బలమైన ప్రగతి శీల ఉద్యమం లేకుండా మతతత్వం వైపు సమాజం పరుగులిడకుండా ఆపజాలం.

ప్రభుత్వ యంత్రాంగం పాల్గొననప్పటికీ అనేక మారణకాండలు జరగడంలో రహస్య తోడ్పాటు నిచ్చింది. అనేక సందర్భాలలో తక్షణ ఆర్థిక ప్రయోజనాలు కూడా వున్నాయి. సాధారణంగా ఆటవికత మాత్రం బాగా పెరిగింది. భాగల్‌పూర్‌లోని అనేక మందిని అంధులను చేసిన సంఘటనను ఎవరైనా మర్చిపోతారని నేననుకోవడం లేదు. దేశవ్యాప్తంగా మతహింస పెరిగిపోతూనే వుంది. ఛాందసత్వం బాగా పెరిగిపోతూనే వుంది. ఒక చెట్టుకొమ్మపై నగ్నంగా కూర్చొని వున్న బాబాను ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ కూడా సందర్శించి ఆయనతో ఒక్క తన్ను తన్నించుకున్నాడు (అబాబా ఆశీర్వదించే పద్ధతి అది).

ఈ అభివృద్ధి కేక్‌కు ఎల్లప్పుడూ రెండు పార్శ్వాలుంటాయి. అవి పూర్తిగా పరస్పరం విశిష్టమైనవి కానప్పటికీ అవి <u>దాని పరిమాణం, గుణం</u> పరిమాణానికి సంబంధించి సామ్రాజ్యవాద వ్యతిరేక, స్వావలంబన సిద్ధాంతం చాలా కీలకమైనవి. ఇక కేక్‌ను పంచుకోవడమనేది అందులో ఏమున్నదనే దానిపై ఆధారపడివుంటుంది. మరో విధంగా చెప్పాలంటే అది మన ప్రాధాన్యతలను సూచిస్తుంది. పూర్తిగా పార్లమెంటరీ రాజకీయాలపైనే దృష్టిపుంచితే అది నష్టపోయిన వారికి అనుకూలంగా మన ప్రాధాన్యతలను నిర్ణయించలేదు. నిర్ణయించజాలదు. ఇలా చేస్తే మనం అభివృద్ధిలోని రెండు పార్శ్వాలనూ తప్పుగా అంచనా వేసినవారమవుతాము. ప్రకృతి కొంత శూన్యాన్ని ఏర్పరచుకొని వుంటుంది. దానిని ఆక్రమించుకొనేందుకు అభివృద్ధి నిరోధకాలకు మతతత్వం చక్కటి సాధనంగా వుంటుంది. అందువల్ల సమాజం నెమ్మదిగానైనా సరే ఫాసిజంవైపునకు జరుగుతూ వుంటుంది.

ముస్లిం పర్సనల్ లాతో ముడిబడి వున్న షాబానో కేసు, రామజన్మభూమి ప్రచారం మతతత్వం ప్రబలడానికి ప్రధాన కారణాలని ఇటీవలి కాలంలో కొందరు వ్యాఖ్యాతలు భావిస్తున్నారు. ఇవి కేవలం పైకి కన్పించే అంశాలే తప్ప దానికి కారణాలు కావని నా అభిప్రాయం. ఒకవేళ ఈ కారణాలు అక్కడ లేనప్పటికీ మతతత్వాన్ని వ్యాపింపజేసేందుకు, మానవ మారణహోమాన్ని సాగించేందుకూ వారు ఇతర కారణాలను కనిపెట్టగలరు. దీనికి ప్రధాన కారణం పాలకవర్గాలు తమ అత్యున్నత స్థానాన్ని నిలుపుకోవాలనే కోరిక మినహా మరొకటి కాదు.

బూర్జువా ఉదారవాది అయిన రాజీవ్‌గాంధీ కూడా అధికారంలో కొనసాగేందుకు మతతత్వాన్ని ఉపయోగించుకోవాలని చూశారు. (ఆయన కాషాయదళాలను, ముస్లింలను యిద్దరినీ బుజ్జగించారు). అయితే కాంగ్రెస్ సైద్ధాంతికంగా మతతత్వ సంస్థ కానప్పటికీ అధికారం పచ్చి అభివృద్ధి నిరోధకుల చేతిలోకి వెళ్ళింది. కాలం గడిచేకొద్దీ కాంగ్రెస్ సైద్ధాంతికంగా మతతత్వాని అనుసరించనప్పటికీ మరింత మతతత్వ పూరితమయింది. దానితో అధికారం కూడా సైద్ధాంతికంగా మతతత్వ సంస్థ, ఫాసిస్టు సంఘ్ పరివార్‌లో భాగమైన బి.జె.పి.కి బదలీ అయింది.

మత హింసకుసంబంధించిన అనేక ముఖ్యమైన సంఘటనలు 1984 నుంచి జరిగాయి. పి.ఎ.సి. ఆపరేషన్ మర్డర్ పేరిట 15 ఏళ్ళ క్రితం జరిపిన మాలియానా మారణ కాండ, 1991-92 నాటి ముంబాయి మత ఘర్షణలు భారతీయ మతతత్వంలో పరిణామాత్మక మార్పులు జరిగాయనడానికి స్పష్టమైన సంకేతాలు. మత హింసకు ఎల్లప్పుడూ సిద్ధంగా వుండే పరిస్థితులు, దానికి సామాజిక ఆమోదయోగ్యం పెరగడం అనేవి ఇతర సంకేతాలు. ఇక్కడ చెప్పదలచుకున్న దేమంటే మత హింస అనేదానికి సమాజంలోని భాగంగా ఆమోద యోగ్యత లభించడం పెరిగింది. అదే విధంగా ఈ రకమైన హింసకు పాల్పడిన వారిని శిక్షించేందుకు ప్రయత్నాలేమీ జరగడం లేదు.

సామ్రాజ్యవాదం అత్యధికంగా పట్టు సాధించడం, అధికారం ప్రధానంగా ఫైనాన్స్ పెట్టుబడి, దాని ఏజెంట్లు అయిన బూర్జువావర్గం చేతిలో వుండటంతో సమాజం తీవ్రమైన మతతత్వం అంటే ఫాసిజం వైపునకు సాగుతోంది. సమాజంలో సైద్ధాంతికంగానూ, ఇతర విధాలుగానూ విప్లవకర జోక్యం లేకుండా దీనిని అడ్డుకోజాలం. నిరంకుశత్వం, ఫాసిజం - పోటా, గుజరాత్ భారతీయ ఆస్తులనుఅమ్మడం, విదేశీ పెట్టుబడి భారతదేశంలో పెత్తనం చెలాయించేలా అనుమతించడంతో అవినాభావ సంబంధముంది.

గుజరాత్‌లో ఫాసిజం

గుజరాత్ 2002 - అనేకకారణాల రీత్యా పరిణామాత్మకంగా భిన్నమైంది.

→

– ఇది ముఖ్యమంత్రి స్థాయినుంచే చక్కటి పథకం ప్రకారం, సహకారయుతంగా జరిగింది. (గోద్రా రైలు మారణకాండను కె.ఎన్. పణిక్కర్ (ది హిందూ) మాటలలోనే చూద్దాం. గుజరాత్ మారణ కాండకు అదొకకారణం కాదు ఒక అవకాశం).

– ఆ మారణకాండకు సమర్ధనీయత లభించింది. నేరంచేస్తూ, లూటీలు,హత్య చేస్తూ పట్టుబడిన కొద్ది మందిని విడిపించేందుకు తాముకృషి చేయగలమని వివిధ సంఘ్ పరివార్ సంస్థలకు చెందిన ప్రముఖులు చెబుతున్నారు.

– రాష్ట్ర యంత్రాంగం ఆ మూడు రోజులూ విధ్వంస కారులతో కుమ్మక్కవడం, విధ్వంసంలో పాలుపంచుకోవడం ద్వారా తన బాధ్యతలను విస్మరించింది.

– రాష్ట్రంలోని అత్యధిక ప్రాంతాల్లో జాతిపరమైన మారణకాండ జరిపేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా జరిగాయి. ముస్లిం ప్రజలు గుజరాత్‌లో సాధారణ పౌరులుగా నివసించకుండా చూడటమే దీని ప్రధాన ఉద్దేశం. ఒక వేళ అక్కడే వుండాలనుకున్నా వారు ద్వితీయ తరగతి పౌరులుగా మాత్రమే వుండాలి.

– సైద్ధాంతిక ఏర్పాట్లు చాలా కాలంగా జరిగాయి. అత్యధిక భాగం ప్రజలు హింసలో పాల్గొనకపోయినప్పటికీ ఫాసిస్టు సిద్ధాంతానికి అనుగుణంగా మారారు.

– ముస్లింలకు సంబంధించిన వ్యాపార సంస్థల జాబితాను ఒక మార్కెటింగ్ సంస్థ ద్వారా తయారుచేయించారు. ఈ దోపిడీ గ్యాంగ్‌ల నాయకులు తమ సమన్వయ కేంద్రాలతో మొబైల్ ఫోన్లపై నిరంతర సంబంధాలను కలిగి వున్నారు.

– ప్రముఖ గ్యాంగ్ సభ్యులు ఆయుధాలు ఉపయోగించడంలోనూ, వంట గ్యాస్ సిలిండర్లు, ఇతర పరికరాలతో సన్నద్ధమై ట్రక్కులలో వచ్చారు.

కాలం గడిచేకొద్దీ భారతీయ సమాజంలోని వైరుధ్యాలు తీవ్రరూపం దాల్చాయి. అత్యంత ముఖ్యమైన వైరుధ్యమేమంటే సమానత్వం అనేది కేవలం కాగితాలకే పరిమితమయింది. ఆచరణలో అది ఏమాత్రం అమలులో లేదు. బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజానుకూల సమాజంలో మాత్రమే సమానత్వం సాధ్యం. కమ్యూనిస్టు రాజకీయాలు పార్లమెంటరీ రంగం నుంచి పౌర సమాజం వైపు మారని ఇటువంటి పరిస్థితిలో అది సాధ్యం కాదు. బలమైన ప్రగతి శీల ఉద్యమం లేకుండా మతతత్వం వైపు సమాజం పరుగులిడకుండా ఆపజాలం.

– తమ విధ్వంసాన్ని సాగించేందుకు వారేమీ హడావిడి పడలేదు. సామూహిక అత్యాచారాలు, హత్యలు, లూటీలు, దహనకాండను తాపీగా కొనసాగించారు.

– వారు హిందువుల ఆస్తులను ముట్టుకోలేదు. హిందూ ముస్లింల ఉమ్మడి ఆస్తులను మాత్రం వదలలేదు. అలాగే మతాంతర వివాహం చేసుకొన్నవారి ఇళ్ళను కూడా వదల లేదు.

– మారణకాండలో మహిళలు, పిల్లలు కూడా పాల్గొన్నారు. ఫాసిస్టు సిద్ధాంతం ఎంతగా విస్తరించిందో దీన్ని బట్టి తెలుస్తోంది.

– మారణకాండ జరిగిన తీరు ఒక ఉత్సవంలా సాగింది. దీనిని బట్టి ఫాసిస్టు సిద్ధాంతం ఎంత లోతుగా వేళ్లూనిందో తెలుస్తుంది.

– గోద్రా బాధితుల పట్ల, అనంతరం జరిగిన హింసాకాండ బాధితులపట్ల వివక్ష చూపారు. ప్రాథమికంగా అనేక రకాల నష్ట పరిహారాలను ప్రకటించడం, దానిని సమర్థించు కోవడం ఈ వివక్షను చెప్పకనే చెబుతున్నాయి.

– నిరంతర హింస, రాష్ట్ర ప్రభుత్వ పాక్షిక పాత్ర కొనసాగింది. (ఇది రాసే నాటికి నెల రోజుల నుంచి)

– బెంగుళూరు సదస్సు అనంతరం మైనారిటీలకు మంచి ప్రవర్తనా సూత్రాలను ఆర్‌ఎస్‌ఎస్ ప్రకటించింది. గుజరాత్ 2002 చర్చను ముగించే ముందు మరలా కె.ఎన్. పణిక్కర్‌ను ఉదహరిస్తాను.

"…. సంఘ పరివార్ నేతృత్వంలో పూర్తిగా హిందూ రాజ్యం వస్తే భవిష్యత్‌లో నరేంద్ర మోడీ గుజరాత్ ఒక నమూనాగా వుంటుంది. బోస్నియాలో మాదిరిగా భారతదేశం పౌర యుద్ధంలో నాశనం చేయబడకపోతే దేశంలో మరెక్కడా గుజరాత్ తరహా సంఘటనలు జరగవు…"

నిశ్శబ్ద లోలకం

చరిత్ర సౌధాల మీద
నరమేథపు నగిషీలు చెక్కుతున్న మనిషి
మారణ వృక్షానికి ఉయ్యాలను కట్టి
మతశిశువును ఊపుతున్నాడు
కాపాడవలసిన చేతులతోనే
కపాల మోక్షాన్ని ప్రసాదిస్తున్నాడు
జీవితం రాజకీయ స్వార్థంగా ఘనీభవించినపుడు
మతం మారణహోమం సృష్టించడం కొత్తేమీ కాదు -
మనిషిలో మనిషి మరణించినప్పుడల్లా
మతం కొత్త ముఖం తొడుక్కుంటూనే ఉంటుంది
అధికారం కళ్ళు మూసుకుంటే
మతోన్మాదులు మారణాయుధాలకు
'మోడీ' కడతారు
అమాయకులెందరో
గ్రీష్మంలో ఆకుల్లా రాలిపోతే
అమ్మమట్టితో అనుబంధాన్ని వదులుకొని
శిబిరాల్లోకి వలసపోయి
అనూహ్యంగా ఆఖరి శ్వాస విడిచేవాళ్ళు కొందరైతే
ముంగిట్లో ముగ్గు గీతల్లా
అదృశ్యమైపోయే వాళ్లు ఇంకొందరు -



రైళ్ళుమనుషుల్నే గాదు
శవాల్ని కూడ తరలిస్తుంటాయి.
పగ, ప్రతీకారం పంజా విసిరినపుడు
నేలంతా విషాదం వ్యాపిస్తుంది.
జీవితం కలల బోగీలో ప్రయాణిస్తున్నపుడు
మృత్యువు అగ్ని గోళమై మండుతుంది.
ఎవరికి వాళ్ళే కన్నీటి ఊటిలో
ఉప్పెనలై కొట్టుకుపోతారు.
రాతియుగం నాటి ఆయుధాలకు మాటలొచ్చి
రాక్షసంగా రక్తపాతాన్ని చిమ్ముతుంటే
జాలిపడి ఓదార్చే గుండె సైతం
కత్తిగాటుకు గుర్రై కంటిరెప్పల్ని కోల్పోతుంది
కన్నీళ్ళ సాక్షిగా చెబుతున్నాను
జీవితం ఇవాళ
చావుబతుకుల మధ్య
లోలకంలా వేలాడుతుంది
ఇపుడు చావడం వార్తకాదు
బతికి బట్టకట్టడం వార్త!

- ఉల్చి

55వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

పి. శరత్‌బాబు S.I.

పి. శరత్‌బాబు, S.I.

హనుమాన్‌జంక్షన్ పోలీస్‌స్టేషన్
కృష్ణాజిల్లా.

పిల్లలు తప్పటం వారి లోపంకాదు... వారికి సరైనరీతిలో బోధించకపోవటమే లోపం...

మీ పిల్లలు నిజమైన భవిష్యత్‌కు "కాసరాజు గ్రూప్ విద్యాసంస్థల" కానుక
★ డైరెక్ట్ 10, ఇంటర్, డిగ్రీ (ఆంధ్రా, కాకతీయ యూనివర్శిటీలు) ★ ఇంటర్ MPC, Bi.P.C, M.E.C., C.E.C., H.E.C.. ★ డిగ్రీ B.A., B.Com, M.A., M.Com ★ బాలబాలికలకు వేరు వేరు హాస్టల్ వసతి కలదు

పూర్తి వివరాలకు

స్నేహా అకాడమి

విజయవాడ-7, ఫోన్ : 636337

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

✆: 577181
677818 (ఆఫీస్)
663818 (రెసి)

24 సంవత్సరాలుగా ఖాతాదారుల సేవలో

మా - మీ

సత్యాం ట్రాన్స్‌పోర్ట్స్



ప్రొప్రయిటర్ : **వి. సాయిబాబు**
సెల్ : 9848110416

అన్నివేళలా మినీ ట్రాన్స్‌పోర్టు ట్రక్కులు లభించును.

అడ్రస్
డోర్ నెం. 27-14-45 రాజగోపాలాచారి స్ట్రీట్
గవర్నర్‌పేట, విజయవాడ - 520 002

ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలం
స్వాతంత్ర్య ఫలం!!
త్యాగమూర్తుల త్యాగాలను
స్మరించుకుంటూ
స్వతంత్ర భారతాన్ని కాపాడుదాం!!

డి. పార్థసారథి

మండల రెవెన్యూ అధికారి



మరియు **సిబ్బంది**
కనిగిరి, ప్రకాశంజిల్లా.

With Best Compliments :

SREE DURGA GRAFIX

PRINTER'S PROVIDERS

**1-1-79, 'C' Block, Bhagyanagar Comml. Complex,
Behind Sapthagiri Theatre, R.T.C. "X" Roads,
Hyderabad - 20. ☎ : 6581522, 7602300**

Head Office

**26-2-40, Andhra Ratna Road,
Opp. Syndicate Bank, Gandhi Nagar,
Vijayawada - 520 003. ☎ : 576463.**

Prop : **P.S.S. Narayana Raju**

50

సహజ వనరులతోనే సమగ్రాభివృద్ధి

ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ కరికాల్ వళవన్

జిల్లాలో ఉన్న సహజ వనరులను సద్వినియోగం చేసుకుంటేనే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమని కలెక్టరు కరికాల వళవన్ చెప్పారు. ప్రజాశక్తి స్వాతంత్ర్య దినోత్సవం ప్రత్యేక సంచికకు కలెక్టరు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. సహజ వనరుల సద్వినియోగానికి ప్రణాళికలు కూడా రూపొందించినట్లు కలెక్టరు చెప్పారు. భూమి, నీరు, ఖనిజ సంపదలనూ, మానవ శక్తిని సరయినరీతిలో అనుసంధానం చేసినపుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మానవశక్తిని ఇప్పటి వరకూ సరైన రీతిలో వినియోగించడం లేదన్నారు. జిల్లా అభివృద్ధి గురించి అనేక అంశాలు ప్రస్తావించారు.

ప్రశ్న: జిల్లా అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు ఏమిటి?

జవాబు: జిల్లా అభివృద్ధికి రెండు మార్గాలున్నాయి. అవి భూమి, నీరు, ఖనిజసంపదలను సక్రమంగా వినియోగించి ఉత్పత్తిని పెంచడం. అదే సందర్భంలో మానవశక్తిని సక్రమంగా వినియోగించడం. లక్షలాది మంది కార్మికులూ, మేధావులున్నారు. ఇప్పటి వరకూ సరయిన అవగహనా, ముందస్తు ప్రణాళిక లేక అడ్డదారిలో పోతున్నారు. వారిని సక్రమమయిన బాటలో నడిపించాల్సి ఉంది. జిల్లాలో బంజరు భూములు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాము. సుమారు లక్షన్నర ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయి. కొంత సాగులో ఉన్నా దిగుబడులు లేవు. వీటి అభివృద్ధికి ఇరిగేషన్ ప్రణాళికలను తయారుచేసి అనుసంధానం చేయడం జరుగుతుంది. మండలాల వారిగా భూమి ఎంత? ఏ భూమిలో ఏ పంట వేయాలీ? ఏ రకం వేయాలి? అనే అంశాలపై వ్యవసాయశాఖ ప్రణాళికలు రూపొందించింది. భూములపై ఆదాయం లేనిచోట పాడి పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. ఇక మెట్ట ప్రాంతాలలో పండ్లతోటలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిని ప్రవేశ పెట్టి సబ్సిడీలు కూడా అందించడం జరుగుతుంది. భూమి, మానవశక్తి కలిస్తేనే అభివృద్ధి సాధ్యం. అపుడే పేదరికం పోతుంది. పేదల్లో చైతన్యం కోసం చదువుల పండుగద్వారా బడిఈడు పిల్లను స్కూలు రప్పించడం జరుగుతోంది. వారికి తొలుత మంచి విద్యను అందిస్తున్నామనే నమ్మకం కలిగించాలి. అపుడే చదువులో బాధ్యత పెరుగుతోంది. అంతే కాకుండా జిల్లా అభివృద్ధికి ముఖ్యంగా పంచసూత్రాలు అమలు చేయాల్సి వుంది. చిన్నకుటుంబం, పొదుపు, పిల్లలను బడికి పంపడం, పెద్దల విద్య, పరిసరాల పరిశుభ్రత ప్రధానాంశాలుగా చెప్పవచ్చు. ఇవి పాటించిన వారికే భవిష్యత్తుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తాం.

ప్రశ్న: కరువుపరిస్థితులను ఎదుర్కొనేందుకు శాశ్వత ప్రణాళికలు?

జవాబు: కరువు పరిస్థితులు ఏటా తలెత్తుతున్నాయి. వాటిని అధిగమించాలంటే నీటి వనరులు అభివృద్ధికి చర్యలు అవసరం. ఒంగోలు డివిజన్‌లో సాగర్ నీటి వనరులను పెంచడం జరుగుతోంది. మన్నేరులో చెక్‌డ్యాం ఏర్పాటు చేసి కందుకూరు ప్రాంతానికి తాగునీటి సమస్య నివారిస్తాం. గుండ్లకమ్మలో బాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించి మార్కాపురానికి నీటి సౌకర్యం కల్పిస్తాం. ఒంగోలుకు రెండో సమ్మర్‌స్టోరేజి ట్యాంకు అవసరం. దానికి రూ.11 కోట్లు మంజూరయ్యాయి. మరో రూ.11 కోట్లు అవసరం. నిధులు రాగానే పనులు చేపడతాం. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారానికి రూ.390 కోట్లు అవసరం. భూగర్భ జలాలు ఫ్లోరిన్ పీడిత మయం కావడంతో వాగులు, నదులు, చెరువులకు పైపులైన్లు వేసి నీటిని సరఫరా చేయాలి. నాలుగేళ్లలో తాగునీటి సమస్య ఉండదు. పైలెట్ పథకం కింద దశలవారిగా తాగునీటి పథకాలు నిర్మిస్తాము. ఇకరైతులకూ కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతుక్లబ్బుల ద్వారా శిక్షణ, సూచనలు ఇస్తున్నారు. ప్రత్యామ్నాయ ప్రణాళికలూ, విత్తనాల సరఫరాకు చర్యలు తీసుకుంటున్నాం. ఇక పశుగ్రాసం కొరత తీర్చేందుకు సబ్సిడీపై విత్తనాలు సరఫరా, గడ్డి, దాణా అందించేందుకు ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగింది. ప్రత్యామ్నాయంగా పండ్ల తోటలను ప్రోత్సహిస్తాం.

ప్రశ్న:చివరి భూములను నీరు అందించేందుకు చర్యలు?

జవాబు: సాగర్ కాలువలు పరిధిలో చివరి భూములకు నీటి సమస్య ఉంది. సుమారు 60వేల ఎకరాలు ఆయకట్టుకు నీరందటం లేదు. ఇందుకోసం ప్రణాళిక రూపొందించాం. రెగ్యులేటరి కమిటి, ఆయకట్టు అభివృద్ధి కమిటి అని రెండు కమిటీలను ఏర్పాటు చేశాం. రెగ్యులేటరి కమిటిలో రెవిన్యూ అధికారులు ఉంటారు. ఆయకట్టు అభివృద్ధి కమిటిలో వ్యవసాయాధికారి, విఇఓ, తదితరులుంటారు. ఆయకట్టు రైతుల పంటల పరిస్థితి, ఎంత నీరు అవసరమో వంటి వివరాలు అభివృద్ధి కమిటి సేకరించి రెగ్యులేటరీ కమిటికి నివేదిస్తుంది. ఆ ప్రకారం రెగ్యులేటరీ కమిటి నీటి పంపిణీకి చర్యలు తీసుకొంటుంది.

ప్రశ్న: విత్తన సమస్య పరిష్కారానికి ప్రణాళికలు?

జవాబు: ఎపీ సీడ్ సంస్థ ద్వారా రైంతాంగానికి అవసరమయిన విత్తనాలు అందించడం జరుగుతోంది. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమయిన విత్తనాలు అందిస్తాం. నాణ్యమయిన విత్తనాలు తెప్పించి అందిస్తాం. ప్రాంతాల వారీగా వర్ష శాతాన్ని బట్టి ఏ విత్తనాలు వేయాలో వీటిని రైతులకు సరఫరా చేస్తాం.

ప్రశ్న:జిల్లా ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ముందస్తు చర్యలు ఏమిటి?

జవాబు: ప్రజల ఆరోగాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపైనే ఉంది. వైద్యశాఖతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, మిగతా గ్రూపుల సహకారం కూడా తీసుకొంటాం. ముందు జాగ్రత్త చర్యలు అన్వేషించడం జరుగును. పిల్లలకు పౌష్టికాహారం అందుతుందా లేదా అనేది పరిశీలించే అంగన్‌వాడి కేంద్రాల ద్వారా అందించడం జరుగుతుంది.

ప్రశ్న: ఉపాధి కల్పనకు చర్యలు?

జవాబు: భూమిని పూర్తిగా సద్వినియోగం చేసుకొంటేనే ఉపాధి కలుగుతుంది. ఆగ్రో పరిశ్రమలు స్థాపించడం, ముడి పదార్థాలను సద్వినియోగం చేసుకోని వినియోగ వస్తువుల రూపంలో మార్కెట్‌లోకి వెళ్లే పరిశ్రమలు స్థాపించడం అవసరం. పర్యాటక అభివృద్ధి ద్వారా కూడా పరిశ్రమలు రావచ్చు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు పెరిగితేనే ఉపాధి లభిస్తుంది.

- ఎస్‌వి బ్రహ్మాం,
ప్రజాశక్తి ప్రతినిధి, ఒంగోలు

ఒంగోలు అభివృద్ధికి రూ.14కోట్లు విడుదల

మున్సిపల్ ఛైర్మన్ యక్కల తులసీరావు

ఒంగోలు పట్టణాభివృద్ధికి రూ.14.20 కోట్లతో వివిధ పనులు చేపడుతున్నట్లు మున్సిపల్‌ఛైర్మన్ యక్కల తులసీరావు తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ డిఎఫ్ఐడి నిధులతో వివిధ అభివృద్ధి పనులు నిర్వహించేందుకు వీలు కలుగుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ రకాల గ్రాంట్లు మంజూరయ్యాయన్నారు. ఈనెలలో రూ.4.80 కోట్లతో డిఎఫ్ఐడి నిధులు విడుదల అవుతాయన్నారు. మురికివాడల సర్వే పూర్తి చేశామని నివేదికను ఉన్నతాధికారులకు పంపామన్నారు. మురికివాడల అభివృద్ధికి డిఎఫ్ఐడి నిధులు మంజూరయ్యాయని, ఉత్తర్వులు వచ్చాయన్నారు. ఇఎస్ఎ పథకం కింద త్వరలో రూ.10కోట్లు విడుదలవుతున్నట్లు చెప్పారు. ఈ నిధులలో రూ. 4.20 కోట్లు కేంద్ర ప్రభుత్వం, రూ. 2.80కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా రూ. 3 కోట్లు రుణం మంజూరయినట్లు ఆయన తెలిపారు. ఇందుకు అవసరమయిన అంచనాలు పూర్తి చేసినట్లు వివరించారు. ఈ నిధుల్లో 40శాతం కమర్షియల్ కాంప్లెక్సులకు, 30శాతం శ్మశాన వాటికలకు,కమ్యూనిటీ భవనాలకు, 30 శాతం వీధిదీపాలు, మురికి కాలువలకు ఉపయోగిస్తామన్నారు. పట్టణంలో నీటి సమస్య తీర్చేందుకు ప్రాధ్యాన్యత ఇస్తామన్నారు. పోలీస్‌క్వార్టర్సుకు, సమతానగర్, వెంకటేశ్వకాలనీ, గాంధీనగర్ తదితర కాలనీలకుమంచినీటి సమస్య తీర్చేందుకు పోలీస్‌క్వార్టర్సులో ఓవర్‌హెడ్ ట్యాంకును నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇందుకు గాను రూ.60లక్షల నిధులు కేటాయించామని తెలిపారు. ట్యాంకు నిర్మాణపనులుకూడా చురుగ్గా జరుగుతున్నాయన్నారు. నీటి ఎద్దడి నివారించేందుకు అదనంగా రెండుకోట్ల రూపాయలు కావాలని ప్రతిపాదనలు పంపగా కోటి రూపాయలు మంజూరయ్యాయన్నారు. రెండో సమ్మర్‌స్టోరేజి ట్యాంకు మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. తన ఐదు సంవత్సరాల పాలనలోపు ట్యాంకు నిర్మాణ పనులుపూర్తి చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు ఆయన చెప్పారు. పట్టణంలో 561 బోరింగులు ఉండగా అదనంగా 64మంజూరు చేసినట్లు చెప్పారు. ఇవేకాకుండా మున్సిపల్ పాఠశాలలన్నింటిలో బోరింగులు వేస్తున్నామన్నారు. పట్టణంలో స్టేడియం నిర్మించేందుకు కర్నూలురోడ్డులోని మున్సిపాలిటీకి చెందిన 20 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఐటిసి సంస్థ సౌజన్యంతో రూ 10లక్షల వ్యయంతో చర్చిసెంటరు నుంచి రాజధాని సెంటరు వరకూ రోడ్డుమధ్యలో డివైడర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో వేస్తున్న సిమెంటు రోడ్ల పనులను ఆకస్మికంగా తనిఖీచేస్తూ నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లను హెచ్చరిస్తున్నట్లు ఆయనచెప్పారు. ట్రాఫిక్‌సమస్య లేకుండా కూడలి ప్రాంతాలను సమస్య లేకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. పట్టణంలోని పార్కులను సుందరంగా తీర్చిదిద్దేందుకు హైదరాబాదునుంచి నిపుణులను రప్పిస్తున్నామన్నారు.

- ఎం.అంజయ్య,
ప్రజాశక్తి విలేకరి,ఒంగోలు

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

కోట హరిప్రసాద్, ఎం.కాం.
సర్పంచ్, పర్చూరు గ్రామపంచాయతి
పర్చూరు, ప్రకాశంజిల్లా.

కోట హరిప్రసాద్

అభిమానులకు, కార్యకర్తలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

పూషడపు నాగమల్లేశ్వరరావు
నూజివీడు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్

శ్రీ కోటగిరి హనుమంతరావు
ఎం.ఎల్.ఎ., నూజివీడు.

పూషడపు నాగమల్లేశ్వరరావు నూజివీడు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్,
బాపులపాడు, కృష్ణాజిల్లా. ఫోన్: 43381.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

ప్రభుత్వ ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాల
చింతల, దోర్నాల మండలం, ప్రకాశం జిల్లా.

1. ITDA, (PGT) (PO)శ్రీశైలం వారి సహకారంతో సర్వతోముఖాభివృద్ధికి చెందుతున్న చింతల ఆశ్రమ పాఠశాల 2. చదువుల పండుగ సందర్భంగా బడిమానేసిన విద్యార్థులను పాఠశాలలో చేర్చుకుని నిలుపుదల చేయుటకు కృషిచేసిన పాఠశాల 3. విద్యార్థుల శారీరక, మానసిక, నైతిక, ఆరోగ్య విలువలను పెంపొందించుటకు అవిరళ కృషిచేయుచున్న పాఠశాల 4. సూపర్ వైజింగ్‌స్టడీ.

ఉపాధ్యాయ బృందం : 1. వి.సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు 2. డి.వెంకయ్య 3.జె.సి.హెచ్.ప్రభాకరరావు 4. శ్రీమతి యు.సిహెచ్.గంగమ్మ, 5. వి.బాలగురుస్వామి, 6. ఎ. శేషయ్య 7. డి.పోతన్న, వి.కన్నయ్య SCRP రిసోర్స్ పర్సన్

నాన్ టీచింగ్ స్టాఫ్
1. ఎం.అంకన్న -కామాటి
2. బి.వెంకటయ్య -వాచ్‌మన్
3. బి.ముగెన్న -వంట మనిషి
4. జె.పోలయ్య - హెడ్‌మ్యాన్



వి.సుబ్బారావు
ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల చింతల, దోర్నాల మండలం, ప్రకాశం జిల్లా.

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

ఫోన్ : 556162

బొమ్మిడాల క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్

A Unit of

గుంటూరు క్యాన్సర్ కేర్ సెంటర్ లిమిటెడ్

పెదకాకాని, గుంటూరు - 522 509 (ఆం. ప్ర.)

ఇరిడియం బ్రాకీథెరపి ద్వారా క్యాన్సర్ కణితికి అతిదగ్గరలో ఎక్కువ రేడియేషన్ (సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా) ఇచ్చు వైద్య సదుపాయము. ఇది మనరాష్ట్రంలో అతికొద్ది హాస్పిటల్స్‌లోనే కలదు.

FACILITIES AVAILABLE

రేడియో థెరపి, బ్రాకీథెరపి, సర్జరీ, కిమోథెరపి, ఇమ్యునోథెరపి, 30 పడకల అధునాతన వార్డు (A.C., & Special Rooms & Gen. Wards) లేబొరేటరీ, ఇ.సి.జి., అంబులెన్స్, 300 M.A. X-Ray Machine, Canteen, S.T.D., 24 గంటల వైద్య సదుపాయం కలదు.

ఈ క్రిందివానిలో మీ కేదైనా ఉన్నట్లయితే
★ చాలా రోజులుగా ఉన్న అజీర్ణ వ్యాధి? అసహజమైన రక్తస్రావం ★ శరీరంలో ఏ భాగములోనైనా ముఖ్యముగా స్థనములలో ఎదుగుచున్న గడ్డ ★ పెరుగుచున్న పుట్టు మచ్చలు ★ పులిపిరికాయలు ★ ఎదుగుచున్న కంతులు ★ మింగుట కష్టముగా ఉన్నదా? ★ మానకుండా ఉన్న పుండు? ★ గొంతు బొంగురుపోయి తగ్గకున్నా?

రేడియేషన్ ఖర్చు ఇతర ప్రైవేట్ కాన్సర్ హాస్పిటల్ కన్నా తక్కువ.
తెల్లకార్డు పేషెంట్లకు రాయితీ కలదు.

అది కాన్సర్ కావచ్చు త్వరగా తెలుసుకొంటే పూర్తిగా నయం చేసుకోవచ్చు.
వెంటనే మీ డాక్టరును సంప్రదించండి

CANCER DETECTED IN THE EARLY STAGE, IS TOTALLY CURABLE LET US FIGHT TOGETHER AGAINST CANCER

నిరంతర విద్యా కార్యక్రమం, ప్రకాశంజిల్లా.

ప్రకాశం జిల్లాకు 1437 నిరంతర విద్యా కేంద్రాలు మరియు 159 నోడల్ నిరంతర విద్యా కేంద్రాలు మంజూరు అయినవి. నిరంతర విద్యా కేంద్రాలు ఏర్పాటుకు ఈ క్రింది తెలిపిన విషయాలు గ్రామ స్థాయిలో ప్రజలు సమకూర్చుకొన్నచో నిరంతర విద్యా కేంద్రాలు ఏర్పాటు చేయుటకు వీలౌతుంది.

- 2000 జనాభాకు ఒక నిరంతర విద్యా కేంద్రము - నిరంతర విద్యాకేంద్రంలో చేరేవారు సంవత్సరమునకు రు.10/- సభ్యత్వ రుసుము చెల్లించాలి. - సభ్యులనుండి నిరంతర విద్యా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. - కమిటి వారు ప్రేరక్‌ను ఎంపిక చేసుకోవాలి. - 10వ తరగతి పాసయిన వారిని ప్రేరక్‌గా ఎంపిక చేసుకోవాలి. - కమిటీవారు గ్రామపెద్దల నుండి /దాతల నుండి లేదా గ్రామ పంచాయతికి వచ్చు నిధుల నుండిగాని నిరంతర విద్యా కేంద్రానికి రు.10,000/-లు మూల నిధిగా 5 సంవత్సరములు బ్యాంకునందు ఫిక్సిడ్‌గా డిపాజిట్ చేయవలయును. - నిరంతర విద్యా కేంద్రాన్ని గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఏ స్వచ్ఛంద సంస్థయినా దత్తత తీసుకొనవచ్చును. పైన పేర్కొన్న సమాచారముతో అదనముగా ఏదైననూ కావలసినచో మండల లిటరసీ ఆర్గనైజరు గాని లేదా జిల్లా సాక్షరతా సమితిలో గాని పొందవచ్చును.

నిరంతర విద్యా పథకం -లక్ష్యాలు: 1. నెరవేర్చుకున్న అక్షరాస్యతా నైపుణ్యాలను మర్చిపోకుండా నిలుపు చేసుకోవడానికి, ప్రాథమిక అక్షరాస్యతనుదాటి చదువును కొనసాగించటానికి సదుపాయాలు కల్పించడం. 2. జీవన స్థితిగతులను, జీవనస్థాయిని మెరుగుపరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కలిగించడం, 3. సమాజంలోని వెనుకబడిన వర్గాలవారు అభివృద్ధి కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొనేటట్లు చేయడం, అందుకు తోడ్పడే విధంగా అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందించడం 4. జాతీయ సమైక్యత, పర్యావరణ పరిరక్షణ, అభివృద్ధి, స్త్రీ సమానత్వం, చిన్నకుటుంబం, ఆవశ్యకత మొదలైన జాతీయ అంశాలపట్ల, ప్రజా సమస్యల పట్ల సరైన అవగాహనను కల్పించడం. 5. వృత్తివిద్యా నైపుణ్యాలను పెంచే స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలు అవగాహన శిబిరాలు నిర్వహించి తద్వారా ఆర్థికాభివృద్ధిని, సంక్షేమాన్ని సాధించటం, ఉత్పాదక శక్తిని పెంచడం. 6. అభివృద్ధి కార్యకలాపాలకు, నిరంతర విద్యకు మధ్య సంబంధాలు ఏర్పడేట్లు అనుబంధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం. 7. గ్రంథాలయాలను, రీడింగ్ రూమ్‌లను ఏర్పాటుచేసి తద్వారా అక్షరాస్యతా కృషికి అభ్యసన సమాజ ఆవిర్భావానికి అనువైన వాతావరణాన్ని కల్పించడం. 8. సామాజికులంతా కలసి పాల్గొనే విధంగా సాంస్కృతిక వినోద కార్యక్రమాలను నిర్వహించడం.

లబ్ధిదారులు: 1. టి.ఎల్.సి./ పి.ఎల్.సి.ల స్త్రీ విద్యల ద్వారా ప్రాథమిక అక్షరాస్యత/ పోస్టు లిటరసీ పూర్తి చేసిన నూతన అక్షరాస్యులు 2. మధ్యలో బడి మానివేసిన వారు. 3. ప్రాథమిక పాఠశాలలో చదువు పూర్తిచేసిన వారు. 4. అనియత విద్యా కార్యక్రమంలో చదువు పూర్తి చేసినవారు 5. జీవన పర్యంత విద్యావకాశాలను వినియోగించుకోదలచినవారందరూ జిల్లాలోని విద్యావంతులు, దాతలు, మేధావులు, విద్యాపోషకులు వారి వారి జన్మస్థలాలలో నిరంతర విద్యా కేంద్రాల ఏర్పాటుకు ప్రోత్సహించి విద్యాభివృద్ధి పెంపొందడానికి సహకరిస్తారని ఆశిస్తూ..

చావా బోస్ ఎం.ఎ., బి.ఎల్., ఎన్.ఇ., బి.ఇడి.,
ఉప సంచాలకులు/ కార్యదర్శి
జిల్లా సాక్షరతా సమితి, ఒంగోలు.

ఆర్. కరికాల్ వలవన్, ఐ.ఎ.ఎస్.,
కలెక్టర్ మరియు అధ్యక్షులు
జిల్లా సాక్షరతా సమితి, ఒంగోలు.

పుల్లరి ఉద్యమ సారథి కన్నెగంటి

**"కన్నెగంటి హనుమంతు కోరమీసం ద్రిప్పి
పలనాటి ప్రజలచే పన్నులెగబెట్టించె
బలియిచ్చే హనుమంతునూ
పలనాడు పరప్రభుత్వపు గుండ్లకూ"**

స్వాతంత్ర్యం కోసం బ్రిటీషువారి నెరిదించి పోరాడి ప్రాణాలర్పించిన వీర నాయకులలో పల్నాటి ప్రాంతానికి చెందిన కన్నెగంటి హనుమంతు ఒకరు. దేశమాత దాస్యశృంఖలాలను తెంచేందుకు తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన పల్నాటి వీరునికి దేశమాత ఎంతో రుణపడి ఉంది. సహాయ నిరాకరణోద్యమం దేశవ్యాప్తంగా తారాస్థాయిలో జరుగుతున్న రోజుల్లో పల్నాటి ప్రాంతంలో 'పుల్లరి' ఉద్యమాన్ని కొనసాగించి బ్రిటీషు వారి తుపాకి గుళ్లకు బలై ధృవతారగా నిలిచారు. స్వాతంత్ర్యానికి పూర్వం పల్నాటి ప్రాంతంలో వ్యవసాయం అంతా వర్షాధారం మీదనే ఆధారపడి ఉండేడి. మార్క్సిస్టు తత్వవేత్త పటివుల శివయ్య చెప్పినట్లు కొండలు, గుట్టలతో ఉండే పల్నాడు అంతా వెలని మాగాణమే. అయితే పల్నాడు తూకాలో ఆనాడు చెప్పుకోతగినంతగా అటవీ ప్రాంతం ఉండేది. దీంతో పశుపోషణ పల్నాడు ప్రజలకు ప్రధాన వృత్తిగా మారిందని చెప్పవచ్చు. కాలం సాఫీగా జరిగిపోతున్న తరుణంలో బ్రిటీష్ వలస రాజ్యం 1878లో అటవీ చట్టాన్ని ప్రవేశపెట్టింది. దీంతో అటవీ భూములన్నీ వారి వశమయ్యాయి. దీంతో ఫారెస్ట్ అధికారుల జులుం ప్రారంభమైంది. ఆ తరువాత కాలంలో కొన్ని సంవత్సరాలకు 'పుల్లరి' (పన్ను) చట్టం సృష్టించారు. దీంతో అడవిలో మేతకు తోలే పశువుకు 'పుల్లరి' చెల్లించాల్సి వచ్చింది. పల్నాడు ప్రాంతంలో 1919-1921 మధ్య కాలంలో తీవ్ర క్షామం వచ్చింది. పశువులను సైతం బతికించుకోవటం కష్టంగా మారింది. ఆవుకు ముప్పావలా, గేదెకు రూపాయిన్నర పుల్లరి చెల్లించాలని నిర్ణయించారు. పుల్లరి చెల్లించలేక జూలకల్లు, కల్లగుంట రైతాంగం పశువులను తెగనమ్ముకున్నారు. ఈ తరుణంలో పల్నాటి రైతాంగానికి పన్నుల నిరాకరణే ఏకైక ప్రత్యామ్నాయంగా తయారైంది. ఈ దశలో పల్నాటి బిడ్డ కన్నెగంటి హనుమంతు ప్రజలను చైతన్యపరచి 'పుల్లరి' చెల్లించకుండా బ్రిటీష్ ప్రభుత్వంపై తిరుగుబాటుకు నాంది పలికాడు. పల్నాడులో రేగుతున్న పుల్లరి నిరాకరణోద్యమం గురించి గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ దృష్టికి వచ్చింది. ఆ సమయంలో కారంపూడిలో జరిగిన పల్నాటి మహాసభ పుల్లరి నిరాకరణకు తీర్మానం చేయటం జరిగింది. హనుమంతు నేతృత్వంలో ఆయన స్వగ్రామమైన మించాలపాడులోను, ఇతర ప్రాంతాలలోను ప్రజలు పుల్లరి నిరాకరోద్యమంలో పాల్గొనేందుకు ముందుకు వచ్చారు. శిస్తు వసూళ్లకు గ్రామాలకు వచ్చిన బ్రిటీష్ అధికారులకు ప్రజల నుండి పరాభవాలు ఎదురయ్యాయి. ఈ క్రమంలో పుల్లరి ఉద్యమం తీవ్రరూపం దాల్చటంతో హనుమంతుపై బ్రిటీష్ అధికారులు కత్తిగట్టారు. పల్నాటి పరిస్థితుల పరిశీలనకు కాంగ్రెస్ కమిటీ ఉన్నవ లక్ష్మీనారాయణ, మాడభూషి వేదాంతం లక్ష్మీనరసింహాచార్యులను ఒక కమిటీగా ఏర్పాటు చేసి పల్నాడుకు పంపింది. ఈ కమిటీ పల్నాటి పరిస్థితులను పరిశీలించి అప్పటి గుంటూరు జిల్లా కలెక్టర్ రూథర్‌ఫర్డ్‌కు సమస్యలు విన్నవించింది. బ్రిటీష్ ప్రభుత్వం నిర్ద్వందంగా వారి పరిష్కారాన్ని తిరస్కరించింది. అంతకు ముందు 1922 ఫిబ్రవరి 18న రామాపురం, జంగమేశ్వరపురం గ్రామాలలో పుల్లరి వసూలుకు మంది మార్బలంతో అధికారులు వెళ్లగా పుల్లరి చెల్లింపునకుప్రజలు నిరాకరించటంతో కలెక్టర్ దొర వచ్చారు. పన్నులకు బదులుగా పశువులను స్వాధీనం చేసుకున్నారు. అయితే గ్రామాలకు వచ్చిన కలెక్టర్ దొరకు కాఫీ నీళ్లు కూడా ఇవ్వకపోవటంతో ఉగ్రరూరం దాల్చాడు. దీంతో కలెక్టర్ రూథర్డ్‌ఫర్డ్ మాచర్లకు వెళ్లి రైతులను హెచ్చరించేందుకు దండోరా వేసే వాళ్లను పిలవగా అందుకు ఎవరూ ముందుకు రాలేదు. దీనికిఆగ్రహించిన కలెక్టర్ పల్నాటి ఉద్యమాన్ని పరిశీలించేందుకు మాచర్ల వెళ్లిన మాడభూషి, ఉన్నవలపై జామీను కేసులు ఎందుకు నమోదుచేయరాదో స్వయంగా వచ్చి చెప్పుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించటంతో బ్రిటీష్ ప్రభుత్వంపై తిరగబడిన ప్రజలు తమ నాయకులిద్దరినీ మేళతాళాలతో గుర్రాలపై ఊరేగించారు. దీంతో ఆగ్రహించిన కలెక్టర్ వీరిరువురికీ ఏడాది పాటు జైలుశిక్ష విధించాడు. అయినా ఉద్యమం ఆగలేదు సరికదా ఉన్నవ లక్ష్మీనారాయణ సతీమణి లక్ష్మీభాయి ఉద్యమం నడిపే బాధ్యతలు స్వీకరించటంతో ఉద్యమం ఉగ్రరూపం దాల్చింది. దీంతో బ్రిటీష్ పాలకులు రామాపురం, పొందుగల, జంగమేశ్వరపురం, జెట్టిపాలెం, పాపయ్యపాలెం గ్రామాలపై మూకుమ్మడి దాడులు జరిపి ప్రజలను వివిధ శిక్షలతో విపరీతంగా వేధించారు. మహిళలపై అమానుషంగా ప్రవర్తించి అత్యాచారాలకు సైతం ఒడిగట్టారు. తుపాకులతో కాల్చివేస్తామని బెదిరించి పైశాచికంగా రాత్రి సమయాల్లో గ్రామాలపై మెరుపుదాడులు చేసి ప్రజల ధన, మాన, ప్రాణాలను కొల్లగొట్టారు. బ్రిటీష్ పాలకుల దౌర్జన్యానికి భయపడిన ప్రజలు ఉద్యమం వైపు వెళ్లేందుకు జంకే పరిస్థితి వచ్చింది. ఆ సమయంలో కన్నెగంటి హనుమంతు ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు ప్రజలను కార్యోన్ముకుల్ని చేశాడు. అతని స్వగ్రామం మించాలపాడులోనే కాక పరిసర గ్రామ ప్రజలందరూ హనుమంతుకు వెన్నుదన్నుగా నిలబడ్డారు. తిరిగి ఉధృతమైన ఉద్యమాన్ని చూసి బెదిరిన కలెక్టర్ రూథర్‌ఫర్డ్ కోలగుట్ల గ్రామాధికారి సదాశివరామయ్యను హనుమంతు దగ్గరకు దూతగా పంపి ప్రభుత్వానికి అనుకూలంగా మారితే జమిందారును చేస్తామంటూ వర్తమానం పంపాడు. దీనిని నిర్ద్వందంగా తిరస్కరించిన హనుమంతును ఏదో రకంగా హతమార్చాలనే ఉద్దేశ్యంతో బ్రిటీష్ పాలకులు మహాశివరాత్రి రోజైన 1922 ఫిబ్రవరి 22వ తేదీన వందలాది మంది పోలీసులతో హనుమంతు స్వగ్రామం మించాలపాడును చుట్టుముట్టారు. ఇదే సమయంలో దుర్గి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాఘవయ్య నాయకుడు ఆధ్వర్యంలో 22 మంది కానిస్టేబుళ్లు,ఫారెస్ట్ రేంజర్ నాయకత్వంలో అటవీ సిబ్బంది వేర్వేరు దారుల గుండా గ్రామానికి దక్షిణం వైపున ఉన్న మంచినీటి బావి వద్ద కాపు కాశారు. నీరు తాగేందుకు అక్కడకువచ్చిన పశువులను సాయుధులైన పోలీసులు ముట్టడించి బందెల దొడ్డికి తోలుకెళ్లుండగా హనుమంతు అల్లుడు పసుపులేటి చిన్నయ్య అడ్డుతగలటంతో ఆ విషయాన్ని తెలుసుకున్న హనుమంతు నిరాయుధుడిగా పోలీసులతో తలపడటానికి బయలు దేరగా ఆయన వెంట గ్రామ ప్రజలందరూ అనుసరించారు. హనుమంతుని అంతం చేయాలన్న పన్నాగంతో ఉన్న బ్రిటీష్ పాలకులు గ్రామాధికారి అండతో కోలగుట్ల గ్రామ సమీపంలో వాగువద్ద పోలీసు బందోబస్తుతో మాటువేశారు. రైతులతో సహా వస్తున్న హనుమంతును పోలీసులు చూసి 'దగ్గరకు వస్తే మనల్ని బతకనివ్వడు కాల్చి వేయండి' అని పురమాయించారు. తాను సామరస్యంగా మాట్లాడేందుకు వస్తున్నానని

డా॥ పి. పాల్ M.B.B.S., D.O.

డయాబెటిక్ రెటినోపతి-లేజర్‌ట్రీట్‌మెంట్ (అరవింద కంటి ఆసుపత్రి-మధురై), మైక్రోసర్జరీ, IOL ఆపరేషన్ (ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్)
కుట్టు లేకుండా IOL ఆపరేషన్ చేయబడును.

మమత కంటి ఆసుపత్రి

Centre for Diabetic Eye Care, Vision Enhancement & Rehabilitation
నరసింహారావునాయుడువీధి, నక్కలరోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్స్ : 653962, 654496 (H), 658088 (R)

అన్నిరకముల కంటి జబ్బులకు వైద్యము చేయబడును. ప్రత్యేకతలు : ★ డయాబెటిస్ (షుగర్‌వ్యాధి) బి.పి.రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు మరియు వైద్యము చేయబడును. ★ IOL (Manvalphaco) ఆపరేషన్లు కుట్టులేకుండా చేయబడును. ★ మందదృష్టి (Lowvision) వున్నవారికి ప్రత్యేక పద్ధతులతో దృష్టి వృద్ధి కలిగించబడును.

ప్రతి సోమవారం తెల్లరేషన్‌కార్డు వున్నవారికి ఒ.పి. ఫీజులో 50% రాయితీతో పరీక్ష చేయబడును. ఆపరేషన్‌లో 25% రాయితీ ఇవ్వబడును.

55వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

రైతుల నేస్తాలు - రేఖా స్ప్రేయర్స్

నమ్మకమైన స్ప్రేయర్స్ విడిభాగములకు సంప్రదించండి

రేఖా అగ్రిప్లాస్ లిమిటెడ్

29-16-9, పీసపాటివారివీధి, సూర్యారావుపేట, విజయవాడ-520 002. ✆ (ఆ)433559, (రె)534183

శాంతి సౌభ్రాతృత్వాలకు పాటుపడదాం!
స్వాతంత్ర్య ఫలాలను అందుకుందాం!!



డి. నరహరి

M.Sc., M.Phil
సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
కనిగిరి, ప్రకాశంజిల్లా.

ప్రజాశక్తి ప్రచురిస్తున్న ఆగస్టు 15 స్పెషల్‌కు స్వాగతం...

ప్రభుత్వ బి.సి. బాలుర హాస్టల్

పామూరు :: ప్రకాశంజిల్లా

బి.సి. వెల్ఫేర్ బాలుర హాస్టల్స్‌లో 7వ తరగతి కామన్ పరీక్షా ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం - పామూరు మండల 2వ స్థానం సాధించిన విద్యార్థి కె. కృష్ణకు అభినందనలు

2000-2001 విద్యాసంవత్సరంలో జిల్లాఫస్ట్ యు.ప్రసాద్ 537/600 ముగ్గురు విద్యార్థులు 500 పైగా మార్కులుసాధించారు

2001-02 విద్యా సం॥ 7వ తరగతి జిల్లాఫస్ట్‌మరియుమండల-2 ర్యాంకు కె.కృష్ణ 554/600 8మందికి 500పైన మార్కులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు

ఇట్లు సిహెచ్. రంగారావు, బి.సి. హాస్టల్‌వెల్ఫేర్ ఆఫీసర్, పామూరు

ప్రజాశక్తి ప్రచురిస్తున్న 55వ స్వాతంత్ర్యదినోత్సవ స్పెషల్‌కు స్వాగతం

చిలంకూరు వాటర్‌షెడ్

చిలంకూరు, పామూరు మండలం, ప్రకాశంజిల్లా.

శ్రీ ముక్కు కాశిరెడ్డి
జడ్.పి. ఛైర్మన్

అసోసియేట్ ప్రెసిడెంట్:
మిరియం పార్వతి

సెక్రటరీ:
ఎన్.వి. లక్ష్మి

శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి
ఎం.పి., ఒంగోలు

మెంబర్లు:

షేక్ మీరాబి, గంథం సునీత, దేవరాజుగట్టు ధనమ్మ
జొన్నలగడ్డ తిరుపతమ్మ, చిన గురవయ్య (మాజీ సర్పంచ్), చిలంకూరు.
నెలకుర్తి వెంకటేశ్వర్లు మండల టి.డి.పి. సహాయ కార్యదర్శి
మిరియం రామారావు, టి.డి.పి. నాయకులు
గరికపాటి వెంకటసుబ్బయ్య, టి.డి.పి. నాయకులు

అభినందనలతో... **నెలకుర్తి వెంకటేశ్వర్లు**
చిలంకూరు, పామూరు మండలం, ప్రకాశంజిల్లా.

కొండపి మండలం పశుసంవర్ధక శాఖ

ప్రకాశంజిల్లా.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల రైతు సోదరులకు పశుసంవర్ధక శాఖ తరపున మా శుభాకాంక్షలు...

బి. రవి
వెటర్నరీ అసిస్టెంట్, సర్జన్ & అధ్యక్షులు
ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్
అసోసియేషన్, ప్రకాశంజిల్లా

కె.సుధీర్‌బాబు
పశు వైద్యాధికారి
కొండపి

ఆర్. విజయకుమార్
వెటర్నరీ అసిస్టెంట్
ముప్పవరం

పసుపులేటి సూరిబాబు లైవ్‌స్టాక్ అసిస్టెంట్, కొండపి
పుల్లకూర మహేంద్రనాథ్ అటెండర్, కొండపి
బద్దిపూడి సుబ్బారావు అటెండర్, కె.ఉప్పలపాడు

సామ్రాజ్యవాదుల ఆదేశాలను ధిక్కరించిన కొండా వెంకటప్పయ్యపంతులు

బ్రిటీషు సామ్రాజ్యవాదుల ఆదేశాలను ధిక్కరించి ఉప్పు సత్యాగ్రహం సందర్భంగా తన ఇంటి ఆవరణలో వందలాది పొయ్యిలు పెట్టించి సముద్రపు నీరుతెప్పించి ఉప్పును తయారు చేయించిన మహానుభావుడు, దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు. వేలాది మంది ఉప్పు పొట్లాలు కట్టుకుని, నల్లజెండాలు చేబూని గుంటూరు నగరం యావత్తూ జాతీయగీతాలతో హోరెత్తేలా ఉద్యమించిన మహనీయుడు వెంకటప్పయ్య పంతులు.

కొండా వెంకటప్పయ్య పంతులు 1866 ఫిబ్రవరి 22వ తేదీన గుంటూరులో జన్మించారు. చిరుప్రాయం నుండే ఆయన దేశభక్తి, కళలపట్ల ఆసక్తిని ప్రదర్శించేవారు. రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో ఎఫ్.ఎ. చదివిన అనంతరం ఉన్నత విద్యకోసం మద్రాసు క్రిష్టియన్ కళాశాలలో చేరారు. 1997లో మద్రాసులో జరిగిన మూడవ జాతీయ కాంగ్రెస్ మహాసభలో ఆయన వాలెంటీర్‌గా పనిచేశారు. మహాసభలో ప్రముఖుల ప్రసంగాలు ఆయనపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. బి.ఎల్. పరీక్షలలో ఆయన ఫస్ట్ గ్రేడ్‌లో పాసయ్యారు. ప్రజాహిత కార్యక్రమాలకు కేంద్రంగా ఉన్న బందరులో 1894లో ఆయన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. తెలుగు ప్రజానీకంలో దేశభక్తి భావాన్ని ప్రజ్వలింపచేసిన కృష్ణా పత్రికకు 1920లో ఆయన ముఖ్య సంపాదకులుగా పనిచేశారు. అవినీతి, అక్రమాలకు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా ఆయన రాసిన సంపాదకీయాలు తీవ్ర సంచలనం సృష్టించాయి. పునర్వివాహ సంస్కరణల కోసం కృషి చేసి బందరు, గుంటూరు నగరాలలో మంచిపేరు సంపాదించారు. నాడు బందరులోని నోబుల్ కళాశాలలో ఉపాధ్యాయుడుగా ఉన్న ప్రముఖ సంఘ సంస్కర్త రఘుపతి వెంకటరత్నంనాయుడు, నోబుల్ కళాశాలకు సర్వస్వం త్యాగం చేసిన కోపల్లె హనుమంతరావు, కృష్ణా పత్రిక ద్వారా సామాజాన్ని జాగృతం చేసిన ముట్నూరి కృష్ణారావు, భోగరాజు పట్టాభిసీతారామయ్యలతో ఆయనకు మంచి స్నేహం కుదిరింది. న్యాయవాద వృత్తిలో వెంకటప్పయ్య ధనార్జనకేకాక, నైతిక ఉద్ధరణకు ప్రాధాన్యమిచ్చారు. అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహసభకు ఆయన కృష్ణా జిల్లా ప్రతినిధిగా హాజరయ్యారు. 1905లో గుంటూరు జిల్లా ఏర్పడిన తరువాత ఆయన తన మకాం గుంటూరుకు మార్చారు. 1906లో కలకత్తాలో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభకు హాజరయ్యారు. స్త్రీ విద్యావ్యాప్తి కోసం పూనాలో ఉన్న మహిళా విద్యాలయం తరహాలో ఒక విద్యాలయాన్ని ఏర్పాటు చేయటానికి ఆయన విశేష కృషి సల్పి కొంత మొత్తంలో విరాళాలను సేకరించారు. తాను సేకరించిన ధనంతో ఆయన వేటపాలెంలో కొన్ని భవనాలను నిర్మించారు. కానీ తగినన్ని విరాళాలు వసూలు కాకపోవటంతో ఆ కార్యక్రమం మధ్యలో ముగించాల్సి వచ్చింది. గుంటూరులో ఉన్నవ లక్ష్మీనారాయణ దంపతులు స్థాపించిన శారదా నికేతన్‌కు ఆయన 10వేల రూపాయల ఆస్తిని విరాళంగా అందజేశారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం కృషిచేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఆంధ్రోద్యమం అనే గ్రంథాన్ని రచించారు. అనిబిసెంట్ ప్రారంభించిన హోమ్‌రూల్ లీగ్ ఉద్యమాన్ని బలపరిచి విస్తృతంగా ప్రచారం చేశారు. ఆయన న్యాయవాద వృత్తిని విడిచి మద్రాసు శాసనసభకు జరిగిన ఎన్నికలలో ఆయన జస్టిస్ పార్టీ అభ్యర్థిని ఓడించారు. ఆయన శాసనసభ్యులుగా ఉన్నప్పుడు పౌరగ్రంథాలయాలకు గ్రాంటులు ఇప్పించటమే కాక, మహిళలు ప్రయివేటుగా మెట్రిక్ పరీక్షలు రాసేందుకు కృషి చేశారు. అనంతరం ఆయన పన్నుల సహాయ నిరాకరణోద్యమం, చీరాల – పేరాల ఉద్యమం, పుల్లరి, సత్యాగ్రహం, పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమాలలో ప్రముఖపాత్ర వహించారు. ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొండా వెంకటప్పయ్య, ప్రధాన కార్యదర్శిగా గొల్లపూడి సీతారామశాస్త్రిలు ఎన్నికైన తరువాత రాష్ట్రంలో సహాయ నిరాకరణోద్యమం ఉప్పెనలా ఎగిసింది. అప్పటి నుండి కొండా వెంకటప్పయ్యకు దేశభక్తి అనే బిరుదు వ్యాప్తిలోకి వచ్చింది. 1921లో విజయవాడలో అఖిలభారత కాంగ్రెస్ మహాసభకు హాజరవ్వటానికి వచ్చిన మహాత్మాగాంధీతో కలిసి ఆయన పలు ప్రాంతాలలో పర్యటించారు. వెంకటప్పయ్య ఆధ్వర్యంలో రాష్ట్రంలో విదేశీవస్తు బహిష్కరణ ఉద్యమం ఉధృతంగా సాగింది. గుంటూరులో నాడు ఆయన నేతృత్వంలో స్వరాజ్య రథోత్సవం అత్యంత కన్నుల పండువగా జరిగింది. వందలాది మంది స్త్రీలు జాతీయగీతాలు పాడుతూ చేనేత వస్త్రాలు ధరించి రథాన్ని లాగారు. గయా కాంగ్రెస్ మహాసభ జరిగిన తర్వాత చిత్తరంజన్‌దాస్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయటంతో మధ్యేమార్గంగా వెంకటప్పయ్య ఎన్నికయ్యారు. 1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ మహాసభ ఆహ్వానసంఘ అధ్యక్షుడిగా ఆయన ఎన్నికయ్యారు. ఖద్దరు వ్యాప్తి కోసం ఆయన సీతారామశాస్త్రితో ఇటింటా తిరిగి విస్తృత ప్రచారం చేశారు. హరిజనోద్ధరణ కార్యక్రమంలో భాగంగా ఆయన మంతెనవారిపాలెం, కోవూరు గ్రామాలలో హరిజనుల దేవాలయ ప్రవేశం కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుంటూరుకు సైమన్ వచ్చిన సందర్భంగా ఆయన నాటి మున్సిపల్ ఛైర్మన్ నడింపల్లి నరసింహారావు, ఉన్నవ లక్ష్మీనారాయణలతో కలిసి నిర్వహించిన నగర హర్తాళ్ విజయవంతమైంది. రౌండ్ టేబుల్ సమావేశం విఫలమైన తరువాత నిర్వహించిన సత్యాగ్రహంలో ఆయన ప్రముఖపాత్ర వహించారు. పలుమార్లు అరెస్టయి జైలుకు వెళ్లారు. 1937లో మద్రాసు శాసనసభకుజు జరిగిన ఎన్నికలలో విజయం సాధించారు. జైలుశిక్ష అనుభవిస్తున్నప్పుడు ఆయన పలు గ్రంథాలు రచించారు. 1947లో ఆయన వెంకటేశ్వర సేవానందలహరి అనే పద్య కావ్యాన్ని రచించారు. దేశసేవలో తన తుది శ్వాస వరకూ గడిపిన వెంకటప్పయ్య 1949 ఆగస్టు 15వ తేదీన కన్నుమూశారు.

పుల్లరి ఉద్యమ సారథి కన్నెగంటి

సంజ్ఞా సూచనంగా హనుమంతు చెయ్యిపైకి ఎత్తినప్పటికీ పట్టించుకోకుండా చుట్టుముట్టిన పోలీసులు హనుమంతును నిర్దాక్షిణ్యగా కాల్చివేశారు. ఇది చూసిన హనుమంతు పాలేరు యల్లంపల్లి శేషు అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. శరీరం తుపాకి తూట్లతో రక్తం ఓడుతున్నా లెక్కచేయకుండా 'అమాయక ప్రజలపై కాల్పులు జరపవద్దు' అని ఎలుగెత్తి అరున్నా పల్నాటి ప్రజల ముద్దుబిడ్డ నేలకొరిగాడు. బ్రిటీష్ పోలీసుల కాల్పుల్లో తొమ్మిది మంది స్త్రీలతో సహా 28 మంది క్షతగాత్రులయ్యారు. కొన ఊపిరితో 'దాహం...దాహం..' అంటున్న హనుమంతును కనికరం లేకుండా పోలీసులు తుపాకి మడమలతో గొంతుపై పొడిచారు. 'వందేమాతరం' అంటూ పల్నాటి వీరుడి ప్రాణం అనంతవాయువుల్లో కలిసి పోయింది. హనుమంతు శవాన్ని బంధువులకు ఇవ్వటానికి నిరాకరించిన బ్రిటీషు పోలీసులు కోలగుట్ల సమీపంలో దండెవాగు ఒడ్డున ఖననం చేశారు. ఇదే ప్రాంతంలో ప్రజలు కన్నెగంటి హనుమంతుకి సమాధిని ఏర్పాటుచేశారు. ప్రస్తుతం సమాధి శిథిలావస్తకు చేరినప్పటికీ ఇప్పటి పాలకులు దానిని గూర్చి పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రజలకు అండగా నిలిచి పుల్లరి ఉద్యమాన్ని నడిపిన యోధుడిని ఇప్పటి పాలకులు మరువటం విచారకరం.

కృష్ణాజిల్లా స్వాతంత్ర్య సంగ్రామ చరిత్ర

ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా మండలం ప్రాచీన నాగరికతకు, సంస్కృతికి నిలయమై, అనేకవిధాల చరిత్ర ప్రసిద్ధి చెందింది. భారత స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభమైననాటికి, ఇప్పటి కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలు - కృష్ణా మండలంగా పిలవబడేవి. పూర్వకాలంలో దీనికి 'కర్మనాడు' అనే పేరు కూడా ఉంది.

ప్రాచీన కాలంలో ఆంధ్ర సామ్రాజ్యాలకు ఆయువుపట్టు అయిన కృష్ణా మండలం ఆధునిక కాలంలో స్వాతంత్ర్య పోరాటాలకు పుట్టినిల్లు కావడం విశేషం. గమనార్హం. దేశ ఆర్థిక, రాజకీయ, సాహిత్య, కళారంగాలలో అనాదిగా ప్రముఖ స్థానం అలంకరిస్తూ, ప్రధాన పాత్ర వహిస్తూ వచ్చిన కృష్ణామండలం 1850 దశకంలో ప్రపంచ మహా మేధావి, కమ్యూనిస్టు సిద్ధాంత తత్వవేత్త అయిన కారల్‌మార్క్స్ దృష్టిని ఆకర్షించడం ఆయన భారతదేశం గురించి రాసిన లేఖలలో అది చోటు చేసుకోవడం ఇందుకు ఒక నిదర్శనం.

బౌద్ధమతానికి సుక్షేత్రం

క్రీస్తుకు పూర్వం 400 సంవత్సరాల ప్రాంతంలో ఆంధ్ర సామ్రాజ్యం అవతరించక మునుపే కృష్ణా మండలం బౌద్ధ మతానికి సుక్షేత్రం అయింది. ఈ మండలంలో నేటికీ చారిత్రక అవశేషాలుగా మిగిలిన అనేక బౌద్ధ క్షేత్రాలే అందుకు సాక్షిభూతాలు.

చరిత్ర ప్రసిద్ధి చెందిన బౌద్ధ క్షేత్రం, నాగార్జున విశ్వవిద్యాలయ కేంద్రమైన విజయపురి మొదలు ఇప్పటి కృష్ణాజిల్లా మొవ్వ తాలూకాలోని ఘంటసాల వరకు విస్తరించి ఉన్న ఈ కృష్ణామండలంలో కృష్ణానదికి ఇరువైపుల అనేక బౌద్ధ క్షేత్రాలు వెలిశాయి. వీటిలో అమరావతి, ఘంటసాల క్షేత్రాలు ప్రధానమైనవి.

సిద్ధ నాగార్జునుని జన్మస్థలం జగ్గయ్యపేట

ఆచార్య నాగార్జునుని ముఖ్య శిష్యుడు, మూలికా వైద్య నిపుణుడుగా గణతికెక్కిన సిద్ధ నాగార్జునుని జన్మస్థలం కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట. అక్కడ ఆయన నిర్మించిన బౌద్ధ స్తూపం నేటికీ పర్యాటకుల దృష్టిని ఆకర్షిస్తున్నది. కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోని రామిరెడ్డిపల్లి, విజయవాడ సమీపంలోని మొగల్రాజపురంలో కొండ గుహలు, గుడివాడ, చిగురుకోట, గుడిమెట్ల, అల్లూరు, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు తాలూకాలోని గుంటుపల్లి మున్నగు గ్రామాలలో నేటికీ మనకు కన్పిస్తున్న బౌద్ధ చిహ్నాలను బట్టి కృష్ణా మండలంలో బౌద్ధ మతం వ్యాప్తి విస్తృతి ఎంతో మనకు అర్థమవుతుంది.

ధీశక్తికి, ధైర్యసాహసాలకు లోటులేని పోతుగడ్డ

ధీశక్తికి, ధైర్యసాహసాలకు, పరాక్రమానికి లోటులేని పోతుగడ్డ కాబట్టే, కృష్ణా మండలం ఆంధ్ర సామ్రాజ్యానికి పురిటిగడ్డ కాగలిగింది. కృష్ణాజిల్లా మొవ్వ తాలూకాలోని కృష్ణానదీ తీరాన గల శ్రీకాకుళం క్రీస్తుకు పూర్వం 400 సంవత్సరాల ప్రాంతంలో ఆంధ్ర విష్ణువు స్థాపించిన, ఆంధ్ర సామ్రాజ్యానికి రాజధాని అయింది. తొలి ఆంధ్ర రాజ్యాధిపతులు ఇక్కణ్ణుంచి సేవా వాహినులతో బయలుదేరి బీహార్, హైదరాబాద్, మధ్యప్రదేశ్ ప్రాంతాలను జయించారు.

బెజవాడ ప్రశస్తి

ఇంద్రకీలాద్రి పర్వతంగా పిలువబడే బెజవాడ కొండపైన అర్జునుడు తపస్సు చేసి పాశుపతాస్త్రం సంపాదించాడన్న స్థల పురాణ గాథను అటుంచినా, విష్ణు కుండినుల కాలంలో నిర్మితమైన కనకదుర్గ ఆలయం, మల్లిఖార్జునాలయం, ఈ ప్రాంతపు ప్రాచీన ప్రాభవానికి ప్రత్యక్ష తార్కాణం.

వివిధ రాజ్యాల రాజధానులకు కృష్ణా మండలమే నిలయం

శాతావాహన రాజుల అనంతరం, ఆంధ్ర సామ్రాజ్యానికి అధిపతులైన అనేక మంది రాజులు తమ రాజ్యాల రాజధానులను కృష్ణా మండలంలోనే ఏర్పాటు చేసుకున్నారు. ఇక్ష్వాకుల రాజధాని విజయపురి, బృహత్పలాయనుల రాజధాని కృష్ణాజిల్లా దివి తాలూకా కోడూరు. శాలంకాయనుల రాజధాని ఏలూరు సమీపంలోని వేంగిపురం, కొల్లేటికోట, పెదవేగి, చినవేగి. విష్ణుకుండినుల రాజధాని వినుకొండ. తూర్పు చాళిక్యుల రాజధాని వెంగివంటి చారిత్రక ప్రదేశాలన్నీ ఈ మండలంలోనివే.

క్రీస్తుకు పూర్వమే ఘంటసాలకు ఖ్యాతి

ఈ మండలంలోని కంటకశైలం (ఘంటసాల) క్రీస్తుకు పూర్వమే ప్రధానమైన రేవు పట్టణంగా రాణించింది. ఇటలీ తదితర యూరోపియన్ దేశాలకు, జావా, సుమిత్రా, బోర్నియా, సయాం, కాంబోడియా వంటి తూర్పు ఆసియా దేశాలకు ఈ రేవు నుంచి పెద్దఎత్తున వ్యాపారం సాగింది. క్రీ.శ. రెండవ శతాబ్దానికి చెందిన సుప్రసిద్ధ ఈజిప్షియన్ ఖగోళ శాస్త్రజ్ఞుడు తొలమీ రచనలోనూ, అలాగే సుప్రసిద్ధ ఫ్రెంచి చరిత్రకారుడు దూబ్రియల్ రచించిన 'దక్కన్ పూర్వ చరిత్ర' గ్రంథంలోనూ ఈ చారిత్రిక వాస్తవం ఉదహరించబడింది.

కంటకశైలం రేవు నుంచి, దాని పక్కనే గల గూడూరు రేవు నుంచి సరుకులు మాత్రమే కాక ఆంధ్రుల నాగరికత కూడా జావా, సుమత్రా, బోర్నియా, సయాం, కాంబోడియా వంటి తూర్పు ఆసియా దేశాలకు తరలివెళ్ళినట్లు, ఆ దేశాలలో నేటికీ ఆంధ్రదేశపు పట్టణాల పేరులు, ఆంధ్ర నాగరికత చిహ్నాలు స్పష్టంగా కన్పిస్తున్నాయని దూబ్రియల్ వివరించాడు.

ఘంటసాల గ్రామంలోని పాటిదిబ్బల తవ్వుతుంటే బయల్పడుతున్న బంగారు నాణేలు (ఒకవైపున రోమ్ చక్రవర్తి బొమ్మ, రెండవ వైపున సముద్రదేవుని బొమ్మ గలవి) అలనాడు ఇటలీ దేశంతో జరిపిన వాణిజ్యానికి ప్రత్యక్ష నిదర్శనం. క్రీ.శ. 13వ శతాబ్దం వరకు కంటకశైలం (ఘంటసాల) రేవు పట్టణంగా విరాజిల్లింది.

కృష్ణా మండలం ఆడపడుచు కడుపున పుట్టిన వీరనారి రుద్రమాంబ

కాకతీయ చక్రవర్తి గజపతి కృష్ణాజిల్లా దివి తాలూకా తలగడ దీవి వద్ద జరిగిన యుద్ధంలో కృష్ణా మండల వాసులు ప్రదర్శించిన పరాక్రమం చూసి పరవశుడై ఈ మండలానికి చెందిన ఇద్దరు ఆడపడుచులను జాయప సేనాని సోదరీమణులను అర్ధాంగులుగా పరిగ్రహించాడు. వారిలో ఒకరి కడుపున పుట్టిన రాణి రుద్రమాంబ కాకతీయ సామ్రాజ్యాధి నేతగా రాణించి, మహిళా లోకానికే చిరస్థాయిగా వెలుగొందే వన్నె తెచ్చి పెట్టింది.

సంస్కృతీ సంపద నిలయం

కృష్ణా మండలం ఆంధ్ర సామ్రాజ్యానికి, నాగరికతకు అయువు పట్టు కావడమేకాదు, తెలుగు సంస్కృతీ సంపదకు కూడా నిలయమై భాసించింది. అన్నమయ్యతో సరితూగగలిగిన పద కవి క్షేత్రయ్య జన్మస్థలం కృష్ణాజిల్లా మొవ్వ. అలాగే భరత నాట్యాచార్యుడు సిద్ధేంద్ర మహాయోగి కర్మభూమి కృష్ణాజిల్లా కూచిపూడి.

ఇలాంటి సుసంపన్నమైన ప్రాచీన సంస్కృతీ సంపద, నాగరికత, చరిత్ర కలిగిన ఈ కృష్ణామండలం ఆధునిక కాలంలో బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కూడా అగ్రశేణిగా నిలబడి, అత్యంత ప్రముఖమైన పాత్ర నిర్వహించింది.

తొలి రైతు పోరాటాలు

భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో భారత స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభం కావడానికి పూర్వమే, కృష్ణామండలంలో 19వ శతాబ్దం చివరి భాగంలో కృష్ణాజిల్లా ఉయ్యూరు సమీప గ్రామమైన గండిగుంటకు చెందిన దండమూడి రామబ్రహ్మం నాయకత్వంలో, బ్రిటీష్ పాలకులకు, తేబాదారులైన జమిందారులకు వ్యతిరేకంగా చారిత్రాత్మకమైన రైతు పోరాటం సాగించబడింది. 'నాగలి మేడిని భూమిలో తిరగవేసి, పాతే ఉద్యమం'గా అది పిలువబడింది. అలా పాతిన నాగలి మేడుకలు ఆకులు తొడిగినట్లు కథలు ప్రచారంలోకి వచ్చాయి. మహాత్మాగాంధీ కంటే మునుపే, కృష్ణా మండలం రైతులు సాగించిన సత్యాగ్రహ పోరాటం అది. వ్యవసాయ భూములు బీడులుగా మారడంతో, బ్రిటిష్ ప్రభుత్వం రైతులకు తలవంచవలసి వచ్చింది. అటు తరువాత 20వ శతాబ్దం ప్రారంభంలో కృష్ణాజిల్లా ముస్తాబాద గ్రామానికి చెందిన కడియాల చంద్రయ్య, రైతుల తరఫున జమిందారులకు వ్యతిరేకంగా న్యాయస్థానాలలో నడిపిన 'లీగల్ పోరాటం' ప్రత్యేకంగా పేర్కొనదగింది. ●

తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో....

తిరుమలశెట్టి వెంకటేశ్వరరావు

ఎం.ఎ., ఎం.ఇడి., ఎం.ఆర్.పి.

పర్చూరు, ప్రకాశంజిల్లా.



55వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

వల్లమూడి పూర్ణచంద్రరావు

ఇన్‌ఛార్జి ఎం.డి.ఓ.

బాపులపాడు, కృష్ణాజిల్లా.

మరియు బాపులపాడు మండల పరిషత్ సిబ్బంది

ఎన్.వి. కృష్ణ

పంచాయతిరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్,

బాపులపాడు, కృష్ణాజిల్లా.

LIC పాలసీదారులకు

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు...

పి. అరవింద, LIC ఏజంట్

829-65ఎ (మార్కాపూర్ డివిజన్)

W/O **పి.వి. మల్లిఖార్జునరావు**

కూచిపూడి, మర్రిపూడి మండలం, ప్రకాశంజిల్లా.

ఫోన్: (08499) 40662.

(డి.ఓ.-నరసింహారావు)

స్థాపితం : 2000 ప్రజాశక్తి ప్రచురిస్తున్న ఆగస్టు 15 స్పెషల్‌కు స్వాగతం

అక్షర సంపదల నిలయం ప్రతిభా పాటవాల ఆలయం

శ్రీ చైతన్య రెసిడెన్షియల్ స్కూల్

ఎస్.బి.ఐ.రోడ్డు, పామూరు - ప్రకాశంజిల్లా. ఫోన్: 47063

తాలూకా స్థాయిలో స్థాపించిన మొదటి సం॥లోనే SSCలో 100శాతం ఫలితాలు సాధించిన ఏకైక విద్యాసంస్థ

2001-2002 విద్యాసం॥ SSC పరీక్షా ఫలితాలు	పరీక్షకు హాజరైనవారు	43	ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన మా విద్యార్థినీ విద్యార్థులకు ఇవే మా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
	పాసైనవారు	43	
	ఫస్ట్‌క్లాస్	37	
	సెకండ్‌క్లాస్	2	
	థర్డ్‌క్లాస్	4	

శ్రీ చైతన్య, పామూరు

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

Off..22219,22834

Resi.. 22464

SUDHA GAS AGENCIES

MARKAPUR 523316

Prop. *D. Subrahmanyam*

Distributors:

"INDANE" (L.P.G)

† Institute of Correspondence Education †

UNIVERSITY OF MADRAS

(Accrediated at the "Five Star Level"by NAAC)

STUDY CENTRE - VIJAYAWADA

PRABHAS COLLEGE (Rama Educational Society)

Main Road, Kedareswarapet, VIJAYAWADA-3. Ph : 532525, 539596

ADMISSION NOTICE 2002-03 & 2003

MCA, M.SC (IT), MBA, M.ED,

M.A., M.Com, M.Sc (Psy), M.Sc (M), M. Music, M.Lis

With / without qualification *Entrance Test : 13-10-2002*

B.A., B.COM, B.SC (M), B.B.A. & B.C.A.

Contact Classes & Exams at Vijayawada. *Subject to condition*

Co-ordinator

మా ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

మీ చిన్నారి పాపల ఉజ్వల భవిష్యత్తుకు చేయూతనివ్వండి

నంబూరు చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్ ఆఫీస్ : డోర్ నెం. 6-15-31, ఫస్ట్‌ఫ్లోర్, 15/1, అరండల్‌పేట,

గుంటూరు - 522 002. ఫోన్స్ : 220290, 220277, 231761

మతసామరస్యానికి ప్రతీక 'పరిటాల'

ప్రస్తుత స్వతంత్ర భారతావనిలో అధికారాన్ని సాధించడానికీ, నిలబెట్టుకోవ డానికీ, స్వప్రయోజనాలను నెరవేర్చుకోవడానికీ... ఇలా అన్నిరకాల వ్యవహారాలకు మతం సోపానంగా మారిపోయింది. ఆఖరికి భారతదేశంలోని అత్యున్నత పదవులకు సైతం మతాన్ని ఎరగా చూపి ప్రయోజనాన్ని పొందడానికి రాజకీయ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయి. మతాన్ని పావుగా చేసుకొని వేలాదిమంది ప్రజల మానప్రాణాలను బలితీసుకుంటున్నాయి. లౌకికవాదానికి మరో పేరైన భారతదేశాన్ని ఒక మత రాజ్యంగా మార్చడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇటువంటి మతమౌఢ్యులతో నేటి దేశ పరిస్థితి అధ్వానంగా తయారై ప్రజల జీవనం దుర్భరంగా మారింది. కానీ అయిదున్నర దశాబ్దాల క్రితమే కులమతాలకు అతీతంగా, జాతీయతా భావనను అణువణువునా నింపుకొని ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం పోరాడిన కొందరు దేశభక్తుల చరిత్ర ఎప్పటికీ చిరస్మరణీయం. మనదేశంలో ఉన్న లక్షలాది పల్లెల్లో కృష్ణాజిల్లాలోని పరిటాల ఒకటి . స్వాతంత్ర్యోద్యమంలో ఎందరో గొప్ప నాయకుల ఉద్యమాలవల్ల పేరొందిన అనేక గ్రామాలు, పట్టణాలలాగానే 'పరిటాల' కూడా చరిత్రలో అంతకుమించిన స్థానాన్ని పొందింది. నేటి తరంలోని ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఆ ఊరికథ తెలుసుకోవాలి.

అది 1947వ సంవత్సరం తెల్లదొరల దాస్యంలో మగ్గుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలంతో, మరెందరో అమరవీరుల బలిదానాలతో బ్రిటిష్ పరిపాలన నుండి భారతదేశం విముక్తి అయ్యి యావత్ భారతీయులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకుంటున్న సమయం. ఎర్రకోటమీద త్రివర్ణపతాకం రెపరెపలాడుతున్నా, నైజాం దురహంకార నిరంకుశత్వం కింద బానిసత్వాన్నే అనుభవిస్తోంది పరిటాల. ప్రతి భారతీయుడు సంపూర్ణ స్వేచ్ఛావాయువులను పీలుస్తూ జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో తెలంగాణా గుండెలమీద కుంపటిలాగా నైజాంనవాబు అధికారలాలసత్వం భారతదేశంలో భాగం కావటానికి నిరాకరించింది. సహజంగానే నైజాం పాలన కింద ఉన్న పరిటాల అస్వతంత్రంగానే మిగిలిపోయింది. అసంతృప్తితో కుమిలిపోయింది. ఆ ఆత్మగౌరవ భావనలో నుంచి, ఆ స్వాభిమాన ప్రేరణలో నుంచి ఒక తెగింపు మాదిరాజు దేవరాజై, షేక్ మౌలా అయి ఎందరో, మరెందరో అజ్ఞాతయోధుల రణాన్ని నాదమై దద్దరిల్లింది. స్వామిరామానంద తీర్థను స్ఫూర్తిగా తీసుకొని 'మా కొద్దీ నైజాం దొరతనం' అని కదం తొక్కి స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని చాటుతూ అనాటి వరంగల్ జిల్లాలో భాగమైన పరిటాల దాని చుట్టుప్రక్కల గ్రామాలు భుజం భుజం కలిపి కదిలాయి. మేం స్వతంత్రభారతంలో భాగమని ప్రతి పల్లెవాసి దేశభక్తితో ఎలుగెత్తిచాటారు. నైజాం నవాబు ముస్లిం మతస్తుడైనప్పటికీ ఆ పల్లెల్లో ఉన్న ముస్లిం సోదరులంతా ఈ పోరుబాటలో రాజీలేని భారతీయతనే ప్రదర్శించారు. అయిదున్నర దశాబ్దాల క్రితమే మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. హిందూ, ముస్లింలు అంతా కలిసి పరిటాల యావత్తు పోరాట స్ఫూర్తిని నిలిపారు.

పరిటాల, బత్తినపాడు, గని ఆత్కూరు, మోగులూరు, ఉస్తేపల్లి, మల్లపల్లి, కొడవటిగల్లు ఈ ఏడు గ్రామాలను కలిపి ఆనాడు ఖానాత్ తాలూకాగా వ్యవహరించేవారు. నైజాం పత్తేదారుగా ఉన్న జాగీర్దార్ కంబ్లియార్ జంగ్ బహదూర్ ఏలేవాడు. గ్రామీణులను పీల్చిపిప్పిచేసి డబ్బులు వసూళ్ళు చేయటం, దౌర్జన్యంతో వారిని అణగతొక్కడం ఇతని విధి. ఈ ప్రాంత పోరాట వీరులు కలిసికట్టుగా క్రమశిక్షణతో కులమత విభేదాలకు అతీతంగా సమరశంఖం పూరించారు. పోలీస్ స్టేషన్లు, తాలూకా కార్యాలయాలను ముట్టడించారు. జంగ్‌బహుదూర్‌ని అతని సేనలను ఖానత్ తాలూకా పొలిమేరల అవతలకి తరిమితరిమి కొట్టారు. నైజాం అధికారాన్ని సవాలు చేస్తూ 1947 నవంబర్ 15న ఏడు గ్రామాలతో సర్వస్వతంత్ర సత్తాక గణతంత్ర రాజ్యమైన 'పరిటాల రిపబ్లిక్'ని ఏర్పాటు చేసుకున్నారు. వారిలో విద్యావంతుడు, స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించిన 'మాదిరాజు దేవరాజు'ను ప్రజలు 'పరిటాల రిపబ్లిక్' అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ప్రజలంతా కలిసి తమకంటూ ఒక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నారు. ఏడు గ్రామాలనుండి పద్నాలుగుమంది ప్రతినిధులను ప్రజలు ఎన్నుకొని వారికి ఆరాజ్య పరిపాలన బాధ్యతలను అప్పగించారు. రెవెన్యూ, సైనిక, విదేశీ వ్యవహారాల తదితర వ్యవస్థలను రూపకల్పన చేసుకొని ఏదేశ ప్రభుత్వానికి తీసిపోని రీతిలో తమ పరిపాలన వ్యవస్థను నడిపించుకున్నారు. ఈ గ్రామాలను ఎంతో క్రమశిక్షణతో నడిపించుకుంటున్న ఈ వ్యవహారాన్ని నెహ్రూ, గాంధీలవరకు స్థానిక నాయకులు తీసుకువెళ్ళారు. ఆనాటి జాతీయ నాయకులు ఎంతో ఆసక్తిగా దీని గురించి తెలుసుకున్నారు. ఈ తిరుగుబాటును సహించలేని నైజాం కర్కశత్వంనుంచి రజాకారుల విధ్వంసంనుంచి అడ్డుకొని పరిటాల రిపబ్లిక్‌ను భారతదేశంలో విలీనం చేయమని ఆనాటి పరిటాల రిపబ్లిక్ విదేశీ వ్యవహారాల ప్రతినిధి అయిన మాదిరాజు సీతారామారావు, ఇతర కొంతమంది రాయబారులను మహాత్మాగాంధీ వద్దకు పంపారు. బయటినుంచి వచ్చిన కొందరు నాయకులు ఈ పరిటాల రిపబ్లిక్‌లో మతమౌఢ్యానికి ఊపిరిపోసి, కలతలు రేపి, హింస, విధ్వంసాలను సృష్టించి తమ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నించారు. కానీ పరిటాల ప్రజలముందు ఆ నాయకుల ఎత్తులు పారలేదు. ఆటలు సాగలేదు. ఏడాదిన్నరకాలం అనంతరం భారత సైన్యం సర్దార్‌వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో పోలీస్ యాక్షన్‌తో నైజాంను లొంగతీసుకున్న తర్వాత పరిటాల రిపబ్లిక్ కూడా యావత్ నైజాం రాజ్యంతోపాటుగా స్వతంత్ర భారతావనిలో భాగమైంది. ప్రభుత్వం పంపిన ఇద్దరు తహశీల్దారుల సమక్షంలో నందిగామ తాలూకాలో ఈ రిపబ్లిక్‌ను విలీనం చేశారు. ఈ ఏడాదిన్నరకాలం పరిపాలనలో వారు మద్యనిషేధాన్ని అమలు చేశారు. దొంగతనాలు లేకుండా చేశారు. కాపుసారా బట్టీలను ధ్వంసంచేశారు. కళ్ళు ఎర్రజేస్తే ప్రజలు ఆనాడు కలిసికట్టుగా నాయకుల మాట ఆచరించేవారు. నేటి పరిస్థితి అందుకు పూర్తిగా వ్యతిరేకం. ఆనాటి రిపబ్లిక్ అధ్యక్షుడు మాదిరాజు దేవరాజు ఆయనతో ఈ ఉద్యమంలో పాల్గొన్న ముస్లిం సహచరులు షేక్ మౌలా తదితరులు పరిటాలలోనే అక్కడే ఇంకా ఆనాటి పరిస్థితులను నెమరువేసుకుంటూ జీవిస్తున్నారు. నేటి రాజకీయాలను వారు అసహ్యించుకుంటున్నారు.

స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేయండి

ఈ మహోజ్వల ఘట్టానికి చరిత్రలో లభించిన స్థానం ఏమిటి? నాయకగణం, జనం ఎవరూ ఈ వాస్తవ గాథనుంచి స్ఫూర్తిని పొందిన దాఖలాలు లేవు. ఉంటే అయోధ్య బిక్కుబిక్కుమనదు. గుజరాత్ విద్వేషంలో దహించుకుపోదు. పరిటాల రిపబ్లిక్ కోసం పోరాడిన ఎందరో యోధుల జీవితాలు అజ్ఞాతంగానే మిగిలిపోయాయి. వారికన్నీరు అనామకంగానే ఇంకిపోయింది. ఎందరో యోధులు తాము పోరాడి సాధించిన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మతోన్మాదుల స్వార్థప్రయోజనాలకు బలవుతున్నాయంటూ విచారిస్తున్నారు. ఇప్పుడు వారందరి కోరిక ఒక్కటే పరిటాల గ్రామాన్ని చారిత్రక స్థలంగా పరిగణించాలని పరిటాల పంచాయతీ కార్యాలయంవద్ద స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేసి భావితరాలకు పరిటాల ఖ్యాతిని తెలియజేయాలని అందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- విస్సా శేషగిరిరావు

స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు...



శ్రీ కాటూరి నారాయణ స్వామి
మాజీ ఎం.పి.

55వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పూజ్యులు, గురుతుల్యులు శ్రీ కాటూరి నారాయణస్వామి, మాజీ ఎం.పి.గారికి, మర్రిపూడి మండల ప్రజలకు శుభాకాంక్షలతో...



రేగుల వీరనారాయణ
మండల ఉపాధ్యక్షులు,
మర్రిపూడి, ప్రకాశంజిల్లా.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...

నక్కలపాలెం గ్రామ పంచాయతి

ఇంకొల్లు మండలం, ప్రకాశంజిల్లా.

సర్పంచ్:
గొర్రెముచ్చు నిర్మల
నక్కలపాలెం

1. సంవత్సరకాలంలో పంచాయతి భవన నిర్మాణం
2. పైలెట్ ప్రాజెక్టు నిర్మాణం.
3. 1 కిలోమీటరు సిమెంట్‌రోడ్డు నిర్మాణం.
4. ఇంటింటికి పైపులైను నిర్మాణం.

నిరంతరం గ్రామాభివృద్ధే మా ధ్యేయం. నేను ఎన్నికై సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా గ్రామపంచాయతి ప్రజలకు శుభాకాంక్షలు...

With Best Compliments From ...

PANDA™



UPS, INVERTERS, VOLTAGE STABILIZERS

Manufacturers
PADS

56-11-21, Opp. : J.C. Nagar Road
Patamata, Vijayawada-520 010, A.P. **Ph : 555097**

55వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, ప్రజాశక్తి సబ్‌సెంటర్ ప్రారంభం సందర్భంగా మా శుభాకాంక్షలు...

★ ఆధునిక పరికరాలతో నిరంతరం రోగులసేవకై అంకితభావంగల నిష్ణాతులైన డాక్టర్ల బృందం పర్యవేక్షణలో
★ అందరికీ అందుబాటులో ★ ప్రశాంతమైన వాతావరణంలో
★ 24 గంటలూ అందుబాటులో వుండే డాక్టర్లు ★ అంబులెన్స్ సౌకర్యం కలదు

నాగార్జున హాస్పిటల్

కానూరు, విజయవాడ-7

Ph: (0866) 554701, 6 lines Helpline 554030

JI'REH TRADING COMPUTERS

Mfg : Computer Stationary, Furniture & ExWel Bateries
R.O.D.No.39-8-2, Paidaiah St., Labbipet, Vijayawada-520 010

Vijayawada	✆	: 0866-489643, 625193
Rajahmundry		: 0833-421765
Eluru		: 08812-34490
Vizag		: 98481 14007

కృష్ణాజిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఆర్.మీనా తెలిపారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుల మనోభావాలను మననం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. 55వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'ప్రజాశక్తి ప్రతినిధి'తో ఆయన మాట్లాడుతూ వివిధ పథకాల ద్వారా చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు, అక్కడి ప్రజలకు సరసమైన ధరలకు నిత్యావసర సరుకులు సరఫరా చేసేందుకు 'గృహమిత్ర' పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. కృష్ణా డెల్టాలో నదీ జలాల కొరత కారణంగా పెరిగిపోతున్న లవణ సాంద్రతను తగ్గించేందుకు పరివాహక ప్రాంతంలోని మంచినీటి డ్రెయిన్లలో రీఛార్జి బావుల పైలెట్ ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా చేపట్టామని తెలిపారు. ఈ ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని చెప్పారు. జిల్లాలో మంచినీటి సమస్య అంతగా లేదని ఇటీవల కురిసిన వర్షాలతో ఖరీఫ్ సాగు 66 శాతం పూర్తయిందని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికీ, ఫైళ్ల క్లియరెన్సుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో 80 వేల పెండింగ్ ఫైళ్లు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 27 వేలకు తగ్గిందని, వీటిని కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అమలు చేయనున్న ఆదరణ పథకం ద్వారా జిల్లాలో 4.16 కోట్లు విలువగల పనిముట్లను 4,077 మంది లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ చెప్పారు. అలాగే వెనుక బడిన తరగతుల మహిళల కోసం 'మైక్రో క్రెడిట్ ఫైనాన్స్ పథకం' ప్రవేశపెట్టి మహిళాశక్తి సంఘాలకు 50.20 లక్షల టర్మ్‌లోన్లు మంజూరుచేశామన్నారు. గృహ నిర్మాణ పథకం ద్వారా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరంలో 24,474 గృహ నిర్మాణాలు చేపట్టామని, అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహ నిర్మాణ సంస్థలో ఉన్న బకాయిల వసూళ్లకు లక్ష్యాలు నిర్ణయించి ఆ దిశగా రుణ వసూలు జరుపుతున్నామని ఆయన తెలిపారు. 6 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 1.20 లక్షలు వసూలు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రణాళికలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఈ ఏడాది జిల్లాలో 2,250 గ్రూపులకు 2.25 కోట్ల రూపాయలు మ్యాచింగ్ గ్రాంటు అందించాలని లక్ష్యం పెట్టుకొని, ఇప్పటివరకూ 2 వేల గ్రూపులకు 2 కోట్ల రూపాయల మ్యాచింగ్ గ్రాంటు అందించామని చెప్పారు. అలాగే 4,570 స్వయం సహాయక గ్రూపులకు వివిధ బ్యాంకుల ద్వారా 16 కోట్ల రూపాయల రుణ సహాయం అందించాలని లక్ష్యం

ప్రజాశక్తితో కలెక్టర్ బి.ఆర్.మీనా

పెట్టుకోగా, ఆ లక్ష్యాన్ని అధిగమించామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతకోసం, బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడం కోసం ప్రజల సహకారంతో కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 2005 నాటికి పూర్తి అక్షరాస్యత సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునివ్వగా, 2003 నాటికే జిల్లాలో పూర్తి అక్షరాస్యత సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అక్షరకృష్ణ పేరుతో జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యతా కార్యక్రమం 1994లో ప్రారంభించామన్నారు. జిల్లాలో అప్పటికి 4.54 లక్షల మంది నిరక్షరాస్యులు ఉండగా, వీరిలో సగానికిపైగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగాచేశామన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు సర్వశిక్షాభియాన్ ద్వారా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. దానిలో భాగంగానే 6 కోట్ల రూపాయలతో అదనపు తరగతి గదుల నిర్మాణం జరుగుతోందని ఆయన తెలిపారు. వర్షాభావంతో ఈ ఏడాది ఖరీఫ్ సాగు మొదట్లో కష్టాల పాలయ్యిందని, ప్రస్తుతం వాతావరణం అనుకూలించడంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్‌లో 3,53,300 హెక్టార్లలో వివిధ పంటలు సాగు కావాల్సి ఉండగా, ఇప్పటికే 2,55,483 హెక్టార్లలో సాగు పూర్తయిందన్నారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి ఆశించిన మేర లేదన్నారు. చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన 594 సిఎంఇవై గ్రూపు సభ్యులను ప్రోత్సహిస్తూ 12 కోట్ల ఆర్థిక సహాయం అందజేయనున్నామని తెలిపారు. గత ఏడాది ఆగస్టులో జరిగిన పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు గ్రామ పరిపాలనా వ్యవస్థపై శిక్షణ ఇచ్చి గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఏడాది జనవరిలో ప్రారంభించిన గ్రామ కార్యదర్శుల వ్యవస్థ మంచి ఫలితాలను ఇస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సేవలు గ్రామ కార్యదర్శుల ద్వారా ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. 'పనికి ఆహార పథకం' కింద జిల్లాలో 1.25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంతో 25 వేల పనులు చేపట్టి వాటిల్లో 18 వేల పనులు ప్రారంభించి 14 వేల పనులు పూర్తి చేశామన్నారు.

రైతులు చైతన్యవంతులు కావాలి

శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఆగ్రో సీడ్స్ అధినేత ఎం.శ్రీనివాస్

వ్యవసాయ రంగం రోజురోజుకి దెబ్బతింటుందని, దీనికి ప్రభుత్వ యంత్రాంగం, రైతాంగం కూడా కారణమని, కావున రైతులు చైతన్యవంతులు కావాలని శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఆగ్రో సీడ్స్ అధినేత ఎం.శ్రీనివాస్ అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ వాతావరణం వ్యవసాయరంగానికి ప్రతికూలంగా ఉందని ప్రభుత్వం ప్రత్యామ్నాయ వనరులు కల్పించకపోవడంతో సాగు భూమి బీడు భూమిగా తయారవుతుందని అన్నారు. అదేవిధంగా రైతాంగం కూడా కరువు సంభవించినప్పుడు ఏ రకమైన పంటలు వేయాలో, సాగు చేసేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ వనరులు సమకూర్చుకునేందుకు తగిన ఆలోచన, కృషి చేయటం లేదని అన్నారు. మెట్ట ప్రాంత రైతులు రైతు క్లబ్బులుగా ఏర్పడి, వారికి సరిపడా చెరువును ఏర్పాటు చేసుకుంటే కరువుతో సంబంధం లేకుండా నిర్దిష్ట కాలంలో పంటలు పండించవచ్చని శ్రీనివాస్ పేర్కొన్నారు. పంట పండిన తర్వాత సస్యరక్షణలో చాలా జాగ్రత్తలు రైతులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో రైతాంగం తీవ్ర దోపిడీకి గురవుతూ, విపరీతమైన నష్టాలను చవిచూస్తుందన్నారు. పురుగు మందుల వాడకంలో రైతులకు అవగాహన లేక ఏ మందులు పడితే ఆ మందులు వాడుతున్నారని, ఆఖరికి డీలర్ చెప్పిన మందులను, వాడుతుండటంతో వారు ఎంతో నష్టపోతున్నారని తెలిపారు. సేంద్రియ ఎరువులతోపాటు పొలాల్లో పక్షులు వాలడానికి అనువైన కర్రలు పాతాలని, ఇవి పురుగులను చంపి తినేస్తాయని, తద్వారా పైరుకు పురుగు బెడద ఉండదన్నారు. అంతేగాక వేపనూనె ఆముదం వంటివి ఉపయోగించి పురుగు నుండి పంటను రక్షించవచ్చని అన్నారు. ప్రభుత్వాధికారులు విత్తనాలు జర్మినేషన్ చేసేటప్పుడు క్రతు శిక్షణ చర్యలు కంపెనీలపై కాకుండా డీలర్లపై తీసుకోవడం సమంజసం కాదని శ్రీనివాస్ తెలిపారు.

55వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

వి. రామారావు

దుర్గా ట్రేడర్స్

Ph : 222244

గుంటగ్రౌండ్ ఎదుట, కొత్తపేట, గుంటూరు

హరీష్ ట్రేడర్స్

Ph : 323744, 683744

పద్మజా పెట్రోలుబంక్ దగ్గర, మంగళగిరిరోడ్డు, గుంటూరు

హరీష్, B.Com., B.L. రాజేష్, B.Com., BPED

55వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు..

గీతాంజలి జూనియర్ కళాశాల

రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ (ఆర్.సి.నెం.2516/ఇ1-2)

హనుమాన్‌జంక్షన్, కృష్ణాజిల్లా, ఫోన్ : 44996

M.P.C., Bi.P.C., C.E.C., M.E.C., H.E.C.

(ఇంగ్లీషు & తెలుగు మీడియం)

హాస్టల్ వసతి కలదు

వి.డి.ఎస్. ప్రసాద్, ఎం.ఎ.

కరస్పాండెంట్

స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ప్రజానీకానికి ఇవే నా శుభాకాంక్షలు...

మొక్కలు పెంచండి

కాలుష్యాన్ని అరికట్టండి

ఎన్. వెంకటరావు

ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్

నూజివీడు - కృష్ణాజిల్లా.

ప్రజాశక్తి 55వ స్వాతంత్ర్యదినోత్సవ ప్రత్యేక సంచిక విడుదల సందర్భంగా స్వాగతం...

ప్రజానీకానికి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు...

Ph: 32731

పి. చంద్రశేఖర్ డి.ఇ.

ఎ.పి. హౌసింగ్ కార్పొరేషన్,

నూజివీడు-521 207, కృష్ణాజిల్లా.

55వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు...

శాంతిభద్రతలతో ప్రజలు జీవించాలని ఆశిస్తూ...

డి.సత్యనారాయణ, S.I.

వీరవల్లి పోలీస్‌స్టేషన్, కృష్ణాజిల్లా.

మరియు

సిహెచ్. మధుసూదనరావు	HC 804	నాగేశ్వరరావు	PC 1458
ఎం.డి. అన్వార్	PC 590	బి. శివనాగేశ్వరరావు	PC 1103
సిహెచ్. నాగేంద్రం	PC 706	వి.ఎం.ఎస్. రాజు	PC 1577
కె.వి. సుబ్బారావు	PC 728	ఎం. శ్రీనివాసరావు	PC 1158
వి. శ్యామ్	PC 1300	బి.వి.ఆర్. తులసీరావు	PC 1037
కె. సుబ్బారావు	PC 1341	జె. రామకృష్ణ	PC 1881

శుభాకాంక్షలతో...

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు

ఎం.ఎల్.ఎ., నందిగామ

స్వర్గీయ దేవినేని వెంకట రమణ

మాజీ మంత్రివర్యులు

నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు అభినందనలు తెలియజేస్తూ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలతో...

మీ

గురజాల అజయ్ సర్పంచ్

చౌటపల్లి, వీరులపాడు మండలం, కృష్ణాజిల్లా.

62

బ్రిటీషువారిని గడగడలాడించిన

పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం

భారత స్వాతంత్ర్యపోరాటంలో బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన ఉద్యమాల్లో ప్రధానమైంది. పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం. భారత చరిత్ర పుటల్లోనే గాక లండన్‌లో సైతం సువర్ణాక్షరాలతో లిఖితమై నిలిచిన ఈఉద్యమ రథసారథి స్వర్గీయ పర్వతనేని వీరయ్య చౌదరి.

అప్పట్లో జాతిపిత మహాత్మగాంధి పర్యవేక్షణలో వల్లభాయిపటేల్ నాయకత్వాన గుజరాత్‌లోని బార్డోలిలో భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో బీహార్‌లోని చంపారణ్‌లో జరిగిన పన్నుల నిరాకరణోద్యమం కన్నా ఎక్కువగా ఒక మధ్యతరగతి రైతుకుటుంబీకుడు సామాన్య విద్యాభ్యాసంతో ఉద్యమం నడపటం గర్వించదగిన విషయం. పర్వతనేని వీరయ్య చౌదరి 1921లో ఆరువేల మంది సైనికులను సమీకరించి బ్రిటీష్ సైన్యాన్ని, పాలనా వ్యవస్థను స్థంభింపజేయటం జరిగింది. అప్పట్లో ఆయన్ను ఆంధ్రా శివాజీ అన్ని పిలిచేవారు.

జీవిత విశేషాలు

వీరయ్య చౌదరి 1885 అక్టోబరు 4న పర్వతనేని అంకయ్య, లక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. కొద్దిపాటి చదువుతోనే చిన్నతనం నుండి సంగీత అభ్యసించి గాన విద్యయందు సుప్రసిద్ధుడయ్యాడు. చిన్ననాటి నుండే సాంఘీక కార్యక్రమాల్లో పాల్గొంటూ తన మిత్రబృందంతో కలిసి గ్రామాల్లో పోస్టాఫీసు, పాఠశాలల స్థాపనకు కృషిచేశారు. 1921 జనవరిలో జిల్లా కాంగ్రెస్ సంఘం వీరయ్య చౌదరిని ఫిర్కా ప్రచారకునిగా నియమించింది. అయన 100 సంఘాలు స్థాపించారు. 1921లో గాంధీజి సహాయ నిరాకరణోద్యమంలో శాసనోల్లంఘనాన్ని ప్రారంభించడానికి సంకల్పించారు. ఆసమయంలో రాజకీయ పరిస్థితి, ప్రజల హృదయాల్లో రగులుతున్న స్వాతంత్ర్య సముపార్జన తృష్ణ పన్నుల నిరాకరణోద్యమానికి పురికొల్పాయి. గాంధీ అప్పటిలో వైస్రాయ్‌కి పంపిన లేఖలో బార్డొలితో పాటు పెదనందిపాడు ఫిర్యా నూరు గ్రామాల సమిష్టి శాసనోల్లంఘనాన్ని తాను అంగీకరిస్తున్నట్లు తెలిపారు. ఈనేపథ్యంలో వీరయ్య విదేశీ వస్త్రాలను బహిష్కరించుట, మద్యపాన నిషేదం వంటి కార్యక్రమాలను ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతం చేశారు. గ్రామోద్యోగుల సహకారం లేనిదే పన్నులు వసూలు చేయటం ప్రభుత్వానికి సాధ్యపడదని ఉద్యమం ఆశించిన విధంగా సఫలీకృతం అగుటకు వారి సహాయ సహకారాలను కోరారు. అప్పటికే బ్రిటీషు ప్రభుత్వంతో ఎడముఖం పెడముఖంగా ఉన్న గ్రామోద్యోగులు 1921 డిసెంబర్ 28న శాంతి సైన్యంలో ఉద్యమ రథసారథి సభకు వెళ్లి వారితో సంప్రదించారు. గ్రామోద్యోగులకు రాజీనామా పెట్టిన అనంతరం వారి పదవులు వేరొకరు చేయుటకు వీలులేకుండా వీరయ్య చౌదరి హామీ ఇవ్వటంతో గ్రామోద్యోగులు పదవుల రాజీనామా నిర్ణయం జరిగింది. దీనికి స్పందించి అప్పటికప్పుడే 20 మంది గ్రామోద్యోగులు తన రాజీనామాలు సమర్పించారు. అనంతరం నెల రోజుల్లోనే 80మంది రాజీనామా చేశారు. అనంతరం 1921 డిసెంబర్ 31న పెదనందిపాడు సమీపంలోని పాలపర్రు గ్రామంలో బ్రిటీష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ రైతు సభ జరిగింది. ఈసభకు 10వేల మంది రైతులు హాజరయ్యారు. గ్రామోద్యోగుల రాజీనామా, పన్నుల నిరాకరణోద్యమంతో బ్రిటీష్ ప్రభుత్వ పునాదులు కదిలినట్టయింది. ఈఉద్యమం బ్రిటీషు సామ్రాజ్య పునాదుల్ని పెకిలించిందని అప్పటి గవర్నర్ లార్డ్ వెల్టింగ్‌టన్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వెంటనే తంతి పంపి సైన్యాన్ని రప్పించారు. గ్రామాల్లో శిస్తు కట్టనివారి అస్తులు జప్తుచేసిన పక్షంలో ఆ ఆస్తులు ఎవ్వరూ కొనుగోలు చేయకుండా కట్టడి చేశారు. ముమ్మరంగా సాగుతున్న ఉద్యమాన్ని నీరుకార్చడానికి స్థానిక పరిస్థితులు తెలిసిన సహకార శాఖ సూపర్‌వైజర్ జంపాల వెంకటేశంను డిప్యూటీ కలెక్టర్‌గా ప్రమోషన్ ఇచ్చి పెదనందిపాడుకు పంపారు. ఆయన పర్వతనేనికి మిత్రుడు. మిత్రుని ఉద్యమాన్ని అణచవలసిన మరొక మిత్రుని భుజస్కందాలపై పెట్టి ఆనాడే బ్రిటీషు ప్రభుత్వం తన రాజనీతిని చాటుకున్నది. అయినప్పటికీ గ్రామాల్లో ఉద్యమంలో మార్పురాలేదు. ఉద్యమం ఇనుమంత కూడా ఆగలేదు. పర్చూరులో మరఫిరంగులు మోహరించినట్లు కబురు అందింది. అయినా రైతుల మనస్సుల్లోని ధృఢ సంకల్పం చెక్కు చెదరలేదు. మాజీ గ్రామోద్యోగుల నుండి పుస్తకాలు స్వాధీనం చేసుకున్నారు. పన్నుల వసూలుకు కొత్తవారిని నియమించారు. ఈవిషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు వీరయ్య చౌదరి ఆదేశాల మేరకు ఇంటి నెంబరు, గుర్తులు చెరిపివేశారు. దీంతో ఎవరి ఆస్తి ఏదో, ఏ ఆస్తిని జప్తు చేయాలో అర్థంగాక ప్రభుత్వానికి అయోమయ పరిస్థితి నెలకొంది. రోజు రోజుకీ ఉద్యమం ఉధృతం కావటంతో 1922 జనవరి మొదటి వారంలో రోడ్డు బాగాలేనందున మరఫిరంగులను పర్చూరు గ్రామంలో నిలిపి కొందరు సిపాయిలు, సాయుధ పోలీసులతో వర్గీసు అనే అధికారి ఆధ్వర్యంలో బ్రిటీష్ సైన్యాన్ని పెదనందిపాడు పక్కన గల చింతలతోపులో దించారు. వీరిపై అధికారాన్ని జంపాల వెంకటేశుకు అప్పగించారు. సైన్యం ఉద్యమ పరిస్థితిని పరిశీలించేందుకు రూదర్‌ఫర్డ్ అనే జిల్లా కలెక్టర్ పెదనందిపాడు వచ్చారు. అయితే పెదనందిపాడు గురించి తెలియని రూదర్‌ఫర్డ్ ఒక బాలుడ్ని సమాచారంకోసం బెదిరించారు. అయినా ఆబాలుడు నోరు విప్పకపోవటంతో సిగ్గుపడిన రూదర్‌ఫర్డ్ తిరిగి వెళ్లిపోయారు. దీంతో భగ్గుమన్న రూదర్‌ఫర్డ్ ఉద్యమాన్ని అణచడానికి జప్తు ప్రారంభించాలని ఆదేశించారు. మద్రాసు ప్రభుత్వ చట్టసభలో రికవరీ చట్టాన్ని అమలు చేశారు. ఈనేపథ్యంలో పన్నుల నిరాకరణోద్యమం లండన్‌లోని బ్రిటీషు పార్లమెంట్‌లో చర్చనీయాంశమైంది. సైనికులు గ్రామాల్లో అస్తులను జప్తు చేయసాగారు. అయితే వాటిని మోసుకుపోవటానికి కూలీలు రాకపోవటంతో ఆశాభంగం కల్గింది. బ్రిటీషు సైన్యం దౌర్జన్యాలకు దిగటంతో ప్రజల్లో ఉద్రేగం పెరిగింది. బ్రిటిషు సైనికుల వల్ల హాని జరగకుండా స్త్రీలను బైటికిరావద్దని శాంతి సైన్యం కట్టడి చేసింది. శాంతి సైన్యం గ్రామాల్లో ప్రతి వందగజాలకు ఒకరు చొప్పున నిలబడి కాపలా కాశారు. బ్రిటీష్ సిపాయిలు ఎంలాంటి నీచకృత్యాలు చేసినా శాంతి సైన్యం ఒర్పుతో వారి ఎత్తులు సాగనివ్వ లేదు. కొందరు శాంతి సైనికులు చెట్టపై వుండి బ్రిటీషు సైన్యం రాకపోకలను సైగల ద్వారా ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి చేరవేసేవారు. వెంటనే ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తమైవుండేవారు.

ఉద్యమం ఆగినతీరు

ఇంత ఉధృతంగా నిరాటంకంగా సాగిపోతున్న ఉద్యమం కొందరి పెద్దల స్వార్థంతో ఆగిపోయింది. కాంగ్రెస్ పార్టీ పెద్దలు పూర్తిగా సహకరించనందున ఉద్యమానికి ఎదురుదెబ్బ తగిలిందని ఈప్రాంత ప్రజలు చెప్తుంటారు. ఉద్యమ రోజుల్లో ఒకరిద్దరు తప్ప మిగతా కాంగ్రెస్ నాయకులు సహకరించలేదనే విమర్శ నేటికీ ఈప్రాంతంలో వుంది. ఈపరిస్థితుల్లో 1922 జనవరి 26న గుంటూరులో కొండా వెంకటప్పయ్య ఇంటిలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఆసమావేశానికి ఢిల్లీ షరతులతో కూడిన విధంగా ఉద్యమాన్ని జయప్రదంగా సాగించే అవకాశం వున్నదని మీరు నమ్మితే నేను అడ్డురానని గాంధీజి సందేశం పంపి ఉద్యమం నీరుగార్చటానికి కారకుడైనట్లు ఆరోపణలున్నాయి. ఉద్యమం కొనసాగించటానికి అవకాశం వున్నదో, లేదో పరిశీలించటానికి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘం సమావేశంలో ఒక కమిటీని నియమించారు. 1922 ఫిబ్రవరి 11న కాంగ్రెస్ గుంటూరులో సమావేశమై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆదేశం మేరకు పన్నుల నిరాకరణోద్యమాన్ని విరమించాలని తీర్మానించారు. దీంతో ఈప్రాంత ప్రజలు హతాశులయ్యారు. గ్రామోద్యోగులు మళ్లీ తమ విధులకు హాజరయ్యారు. ప్రజలు పన్నులు చెల్లించారు. అంతలోనే వీరయ్య చౌదరిని పోలీసులు అరెస్ట్ చేసి గుంటూరు తరలించారు. అనంతరం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై బార్డోలి ఉద్యమం కూడా విరమించాలని తీర్మానించారు. ఆతరువాత వీరయ్య చౌదరి ఉద్యమాల జోలికి పోకుండా సంగీత కచేరీలతో ప్రజలను ఉత్తేజపరుస్తూ కాలం గడిపారు. 1970 ఫిబ్రవరి 6న ఆయన కన్నుమూశారు.

మిల్కోమా డెయిరీ

రిజిష్టర్డ్ ఆఫీస్: 54-20-6, ఫస్ట్‌లైన్, శ్రీ కనకదుర్గా గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ-8, ఫోన్స్: 541184, 542731

సేల్స్ ఆఫీస్: గొట్టిపాటి కాంప్లెక్స్, రింగ్‌రోడ్, విజయవాడ-8, ఫోన్: 486554

డెయిరీ: ఏపూరు, హనుమాన్‌జంక్షన్, పెదపాడు మండలం, పశ్చిమగోదావరిజిల్లా. ఫోన్: (08656) 42278

గత ఆరు సంవత్సరములుగా కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో పాల ఉత్పత్తిదారుల శ్రేయస్సే ధ్యేయంగా నాణ్యతకు మరోపేరుగా వినియోగదారుల ప్రశంసలనందుకున్న "మిల్కోమా డెయిరీ" స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

మిల్కోమా ఉత్పత్తులు: పాలు, నెయ్యి, ఫ్లావర్డ్ మిల్క్

With Best Compliments :

Prop : **R.K. SHROFF**

Dealers :
OFFSET PRINTING & BLOCK MAKING MATERIALS

☎ 572028
622028
622029

TechNova

Konica

COW & PHONIX BLANKET

PRINTO GRAPH

B.O. : 26-7-21, Parvatamvari Veedhi,
Gandhi Nagar, Vijayawada - 520 003.

H.O. : 10 Ellis Road, Mount Road,
Madras - 600 002. Ph : 8523782

ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...

నక్షత్రాలు ఎన్ని వున్నా స్వాతి నక్షత్రం ప్రత్యేకత వేరు!
రియల్ ఎస్టేట్స్ ఎన్ని వున్నా "స్వాతి హౌసింగ్" ప్రత్యేకతే వేరు!

SHE

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు
ఎం.ఎల్.ఎ., చిలకలూరిపేట

స్వాతి హౌసింగ్ ఎంటర్ ప్రైజెస్



శ్రీ కందిమళ్ళ నారాయణమూర్తి
ఎం.డి.

4వ అంతస్తు, కుబేరా టవర్స్, 15/1 అరండల్‌పేట,
గుంటూరు - 522 002. ఫోన్: 230476

శ్రీ షేక్ నూర్ అహ్మద్
M.Com., B.L.
మేనేజర్

శ్రీ వసంతపురం సాంబశివరావు
డెవలప్‌మెంట్ మేనేజర్

ఫోన్స్: 631221, 491140, 492817

ఆర్థోకేర్ హాస్పిటల్

కీళ్ళు మరియు ఎముకల ప్రత్యేక హాస్పిటల్ + అత్యవసర కేసులు అన్నివేళలా చూడబడును.

మధుకళామంటపం దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ-520 010

అన్నిరకముల ట్రామా(Accident) కేసులకు అత్యంత ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో శస్త్రచికిత్సలు చేయబడును.

Specialities

- Closed Interlocking nailing (క్లోజ్‌డ్ ఇంటర్ లాకింగ్ నెయిలింగ్)
- Ilizarov technique (ఇలిజారావ్ టెక్నిక్)
- Limb lengthening (కాళ్ళు పొడుగు చేయుటం)
- Joint Replacement (కీళ్ళ మార్పిడి)
- Latest siemens multimobile X-Ray Unit(X-RaY)
- Image intensifier(C-ARM)

Dr. K.SATYA KUMAR M.S(Ortho)
Trauma & Orthopedic Surgeon

పైన పేర్కొన్న చికిత్సా విధానాలేకాక కీళ్ళ నొప్పులకు, వెన్నునొప్పులకు, పోలియో పేషంట్లకు అన్ని సదుపాయములతో చికిత్స చేయబడును.

శుభాకాంక్షలతో...

మంచి రుచిగల అన్నిరకాల బేకరి ఉత్పత్తులకు దర్శించండి
ఆర్డర్లపై ఫంక్షన్లకు కావలసిన బేకరి ఉత్పత్తులు సప్లయ్ చేయబడును.

నవరంగ్ బేకరి

కాంగ్రెస్ ఆఫీసురోడ్, విజయవాడ-2.
ఫోన్: 576908

న్యాయమైన ధరలు!
నాణ్యమైన సరకులు!!

పరిశుభ్రపరచిన పచారి సరకులు మరియు నవరంగ్ బేకరి వారి ఉత్పత్తులు లభించును.

న్యూమోడరన్ సూపర్ మార్కెట్ A/c

సాలార్ బాగ్, బెంజిసర్కిల్,
విజయవాడ-10. ఫోన్: 482626, 472233

శుభాకాంక్షలతో

కీసర గ్రామపంచాయతీ

కంచికచర్ల మండలం, కృష్ణాజిల్లా

సర్పంచ్

కె. నరసింహారావు

కె. నరసింహారావు
సర్పంచ్

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు
ఎం.ఎల్.ఎ., నందిగామ

సభ్యులు : పత్తిపాటి భిక్షాలు, వైస్ ప్రెసిడెంట్
మీసాల కాంతమ్మ, గేడచర్ల మల్లమ్మ, చెరకుమల్లి వెంకటేశ్వరరావు,
రామిరెడ్డి కుమారి, కాసాని వీరాస్వామి, గారపాటి పుల్లయ్య,
గోడ జయరాజు, నేలపాటి సామ్రాజ్యం, శ్రీరాం తిరుపతిరావు.

అభివృద్ధి కార్యక్రమాలు :

- పనికి ఆహార పథకం కింద సైడ్ డ్రైన్స్, జంగిల్ క్లీనింగ్
- ప్రధాన రహదార్ల అభివృద్ధి
- మంచినీటి సౌకర్యం కోసం కృషి
- ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేవిధంగా కృషి

ఎయిడ్స్... ఎయిడ్స్... ఎయిడ్స్...

ఎయిడ్స్ వ్యాధి
చికిత్స కొరకు
సంప్రదించండి

డాక్టర్ కొత్తరపు రవీంద్ర
M.B.B.S., D.V.
సుఖవ్యాధుల నిపుణులు

కె.ఆర్. పాలీ క్లినిక్ & ఎయిడ్స్ రీసెర్చ్ సెంటర్

నక్కలరోడ్, సూర్యారావుపేట, విజయవాడ-2.

Phones: (0866) 439430, 439200, 639200
Cell: (O) 9848115017

ఎయిడ్స్ ఒక సుఖవ్యాధి రూపకం అని మరువకండి
అది సంక్రమించకుండా జాగ్రత్తపడండి

ప్రతినెల వండర్ న్యూస్ మాస పత్రికలో 16,17 పేజీలు చూడండి

D.P.A.P., M.D.T-V

బేస్తవారిపేట, ప్రకాశంజిల్లా.

డి.పి.ఎ.పి. పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ కరికాలవలవన్ జడ్.పి.ఛైర్మన్ శ్రీ కాశిరెడ్డి

సమాచారం : MDT-V, DPAP బేస్తవారిపేట పరిధిలో బేస్తవారిపేట, కంభం, అర్ధవీడు, రాచర్ల, గిద్దలూరు, కొమరోలు మండలాలలో 55 వాటర్‌షెడ్‌లకుగాను 27 పూర్తికాగా, 28 నిర్మాణంలో వున్నవి. ఇందుకోసం రు.5,34,28,836లు విడుదల కాగా, రు.3,43,53,371ల పనులు జరిగినవి. MDT పరిధిలో నీరు-మీరు కార్యక్రమం క్రింద 3 ఫేస్‌లలో కంభం నియోజకవర్గంలో రు.85,27,019లు, గిద్దలూరు నియోజకవర్గంలో రు.1,34,09,780ల పనులు జరిగినవి.

పనికి ఆహారపథకం క్రింద ఆరు మండలాల పరిధిలో 367 పనులకు రు.1,21,08,058లు ఖర్చు అయినవి.

నీటితో నిండిన వాటర్‌షెడ్

RIDF-VIII కార్యక్రమం క్రింద 13 గ్రామాలలో 913 పనులకు రు.75లక్షలతో ప్రణాళికను రూపొందించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనోపాదుల పథకం (DFID) క్రింద మరో 44 వాటర్‌షెడ్లు మంజూరు చేయడమైనది.

శ్రీ కందుల నాగార్జునరెడ్డి
ఎం.ఎల్.ఎ., కంభం

శ్రీమతి పిడతల సాయికల్పనారెడ్డి
ఎం.ఎల్.ఎ., గిద్దలూరు

శ్రీ వై. రమేష్‌బాబు
కో-ఆర్డినేటర్
MDT-V, DPAP,. B.Peta

కుటుంబానికి బహుసాయం, రైతు మిత్రులకు వ్యవసాయం,
కుమార్ పంప్స్‌తో నోప్రాబ్లమ్
అందిస్తోంది స్వచ్ఛమైన జలాలు! అందుకుంటోంది అందరి ప్రశంసలు!!
Kumar
PUMPS
25
SILVER JUBILEE
YEARS
1973-1998
Kumar ®
IS:7538
ISI
నాణ్యతతో
ఉచిత
సర్వీసు
కలదు
"కుమార్ పంప్స్" నో ప్రాబ్లమ్, అత్యధిక ప్రజాదరణ పొందిన పిస్టన్ పంపులు
జెట్ పంపులు, మోనో బ్లాకులు, మోటారు పంపులనే వాడండి.
కుమార్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్
ఇండస్ట్రియల్ ఎస్టేట్, తెనాలి- 522 202
Fax: 08644-26478, 20494(F)
website.www.kumar.pumps com. E-mail kumar-sigcw@yahoo.com

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

వేటపాలెం మండల ప్రజానీకానికి
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

ఆమంచి కృష్ణమోహన్
జడ్.పి.టి.సి. మెంబర్

వేటపాలెం మండల సర్వతో ముఖాభివృద్ధికి పాటుపడుతూ, బడుగు వర్గాల సంక్షేమానికి కృషిచేస్తూ , ఆదర్శమండలంగా తీర్చిదిద్దడంలో జిల్లా ప్రాదేశిక సభ్యునిగా నావంతు సహాయ, సహకారాలందిస్తానని విజ్ఞప్తి చేస్తూ...

సదా
ప్రజాసేవలో

ఆమంచి కృష్ణమోహన్
జడ్.పి.టి.సి. మెంబర్
వేటపాలెం మండలం.

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

గాదె వీరారెడ్డి
నీటిసంఘం అధ్యక్షులు

వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి
సి.ఎల్.పి.నేత

గాదె వీరారెడ్డి
నీటి సంఘం అధ్యక్షులు
రామచంద్రాపురం, మామిళ్ళ చెరువు,
ఎ.కొండూరు మండలం, కృష్ణాజిల్లా.

అభివృద్ధి పనులు :

1. 44 వేల రూపాయల జనరల్ ఫండ్‌తో 2 తూములు మరమ్మతులు చేయుట
2. 40వేల రూపాయల జనరల్‌ఫండ్‌తో చివరి భూములకు నీరు అందించుటకు పంటకాలువలు మరమ్మతులు చేయించుట.
3. ఎ.పి. 3 గ్రాంటు 2 లక్షల 65 వేలతో కళంగి బాగుచేయుట (మరమ్మతులు) కళంగికి - కట్టకు మధ్య సైడ్ వాల్స్ నిర్మాణం : కట్టపై జంగిల్ నరికించి గ్రావెల్ తోలుట.
4. పనికి ఆహారపథకం క్రింద రు.50వేల రూపాయలతో పనులుచేయుట.

ప్రజానీకానికి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు..



తాతినేని దేవేంద్రరావు

1. రు.3.50 లక్షలతో డ్రైనేజి, మెటల్ రోడ్డు నిర్మాణం
2. ఎస్.ఎస్.డి.పి. గ్రాంటు క్రింద రు.2.90 లక్షలతో నాలుగు సిమెంటు రోడ్లు నిర్మాణం.
3. రు.50,000లతో 2 హ్యాండ్ బోర్లు, పబ్లిక్ కుళాయిలు వేయించుట.
4. ఎం.పి. ఎలిమెంటరీ స్కూల్‌ని అప్పర్‌ప్రైమరీగా మార్చుట
5. ఎస్.టి. కాలనీలో ఒక్కొక్క ఇంటిని రు.22,500/- వ్యయంతో 28 ఇళ్ళు నిర్మాణం.

తాతినేని దేవేంద్రరావు, 6వ వార్డు కౌన్సిలర్,
రామాయమ్మరావుపేట, నూజివీడు, కృష్ణాజిల్లా.
ఫోన్: 32324, 34224



తాతినేని పౌల్ట్రీ ఫారమ్స్

తుక్కులూరు, నూజివీడు మండలం,
కృష్ణాజిల్లా, ఫోన్స్ : 32528, 34540

ప్రొ॥ తాతినేని జగన్మోహనరావు

Best Compliments From...

DECCAN TOBACCO ENTERPRISES

(Export House Recognised by Government of India)

5-5-10, 1/4 Brodiepet, **GUNTUR** - 522 002, India

Phone : 91-863-231991, Fax: 91-863-354647

E-mail : infor@deccantobacco.com Web: www.deccantobacco.com

Cell : 9392055065

MOHAMMED KHAN & SONS JEWELLERS

GOLD, SILVER & PEARLS MERCHANTS

5-37-221, 4th Line, Brodipet, **GUNTUR** - 522 002, India

Phone: 91-863-230046, 233213

Best Compliments From:

RICH+

PROMOTING HIGHEST STANDARDS IN CHILD CARE

Dr. Ramarao's Institute of Child Health

Kasturibaipet, VIJAYAWADA - 520 010, A.P.

Phone : 0866-653666,666977,436577,**Emergency : 654999**

e-mail : rich_vij@rediffmail.com, Website : www.richhospital.com

OUR SERVICES

- 24 Bedded ICU with 8 Ventilators. (16 Bedded NICU +8 Bedded PICU)
- Fully Equipped Operation Theatre - Doing All Varieties of Complicated Neonatal & Paediatric Surgeries
- Providing Paediatric Subspeciality Services - Surgical Gastroenterology, Plastic Surgery Orthopaedeics & Trauma, ENT, Neurology,Neurosurgery,Nephrology & Cardiology.
- Round the Clock retrieval Services by trained retrieval team covering all areas of coastal A.P.(With fully equipped mobile ICU on wheels.
- Round the Clock Services-Casualty,Pharmacy,Lab,X-Ray & Ultra Sound.
- Excellent Nursing Care with trained Nursing Staff.
- 24Hrs. Junior Doctors,Junior & Senior Consultant Cover.

Dr.P.V. RAMA RAO

MD(Paed),MRCP(UK),MRCP CH (UK)

Chief Neonatologist & Paediatric Intensivist

PROMOTING HIGHEST STANDARDS IN CHILD CARE

67

శుభాకాంక్షలతో...

వారేవా!! రుచిలో అద్భుతం...
ఎల్లవేళలా అద్భుతం...

అపూర్వ పుస్తక ... రణ
స్ఫూర్తి : డా॥ వెలగా ... టప్పయ్య
అలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
తెనాలి. Cell : 9302055065

క్రేన్
వక్కపలుకులు

దీనికి సాటి మరొకటి లేదు

www.craneindia.com

68

Check List

Book Number	SSR03A930	Date	15/9/2021
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared	S. Amritha	Scanned	B. Sandhya
BOOK SIZE	H 10.8 W 7.7	Pages	82

Cutting

1) Sandhya
2) Yameena